
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

ఆదివారం 6 ఆగస్టు 2017 • 16



స్నేహితుడా.. స్నేహితుడా..!

నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

- మధ్య పేజీల్లో..



రెండు తప్ప..

యథావిధిగా ఎన్నికలు

తాజాగా మరో నోటిఫికేషన్ జారీ

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

కార్పొరేషన్ (కాకినాడ) : కాకినాడ నగరపాలక సంస్థలో విలీనం చేసిన మూడు గ్రామాలను చేర్చి రూపొందించిన 42,48 డివిజన్‌లను మినహాయించి 48 డివిజన్లకు యథావిధిగా ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు శనివారం రాత్రి ఎన్నికల సంఘం కమిషనర్ ఎన్ రమేష్‌కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. దీంతో నోటిఫికేషన్‌లోని షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు *- మిగతా 15లో*

నీళ్లోదిలారు!

తాగేవన్నీ మంచినీళ్లు కావు

వేలాదిగా పుట్టుకొచ్చిన వాటర్‌ప్లాంట్లు

వాటర్‌ప్లాంట్లుగా మారిన ఐస్‌ఫ్యాక్టరీలు

మినరల్ వాటర్ ప్లాంట్లు నిల్


ప్యూరిఫైడ్ పేరిట అమ్మకాలు

కేసు పెట్టినా..శిక్ష పడినా కథ మామూలే

జిల్లాలో బీఐఎస్ సర్టిఫికెట్ ఉన్నవి పదే

(ఆంధ్రజ్యోతి- రాజమహేంద్రవరం)

వట్టి నీళ్లు అమ్మేస్తున్నారు. బోరునీళ్లు, గోదావరినీళ్లు, కాలువల నీళ్లు ఏవి దొరికితే అవి కాస్త శుద్ధిచేసి అమ్మేస్తున్నారు. కొన్నిచోట్ల శుద్ధి కూడా చేయడంలేదు. వీటికి మినరల్ వాటర్ అని పేరు పెడుతున్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బీఐఎస్) సర్టిఫికేట్ కూడా తీసుకోవడంలేదు. తీసుకున్న వాటిలో కూడా నాణ్యతా లోపాలే. ఐఎస్ఐ మార్కు ఉన్నవాటిలో కూడా లోపాలు కనబడుతున్నాయి. ఇటీవల జిల్లావ్యాప్తంగా అధికారులు సుమారు 30 కేసుల వరకూ నమోదు చేశారు. కొందరికి శిక్ష పడింది. కొన్ని కేసులు కొట్టివేశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో నాలుగు, రామచంద్రపురంలో ఒకటి, ఆలమూరులో ఒకటి కోర్టు కేసులు నడుస్తున్నాయి. జిల్లాలో ఎక్కడ చూసినా వాటర్ అమ్మకాలు కనబడుతున్నాయి. చిన్నచిన్న షాపుల నుంచి స్కూళ్లు, కాలేజీలు, వివిధ ఆఫీసులు, దుకాణాలు, ఇలా ఎక్కడ చూసినా మినరల్ వాటర్ మోజు పెరిగింది. కానీ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం జిల్లాలో ఒక్క మినరల్ వాటర్‌ప్లాంటు కూడా *- మిగతా 15లో*



చిన్న షాపులో వాటర్ ప్లాంటు



ముంచిన మినుము

ధర దారుణంగా పడిపోయిన మినుము

గతేడాది బస్తా రూ.14,500, ఇపుడు రూ. 4,800

ఏ ధరకైనా అమ్ముదామంటే కొనేవాళ్లే లేరు

రైతుల వద్ద పేరుకుపోయిన నిల్వలు

జీఎస్టీ అస్పష్టతతో కొనేందుకు వ్యాపారుల జంకు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

గతేడాది ధర బాగుందని ఎక్కువమంది రైతులు మినుము పంట వైపు మొగ్గుచూపారు. వంద రోజులలో చేతికొచ్చే పంట కావడంతో చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు ఇటీవల మినుము సాగుపై మక్కువ చూపుతున్నారు. కలుపు మందులు, మినుము నూర్చే యంత్రాలు *- మిగతా 15లో*



కిర్లంపూడిలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలుపుతున్న ముద్రగడ

చెవిలో పువ్వులతో ముద్రగడ నిరసన

- వివరాలు 7లో



రాజమహేంద్రవరంలో జగన్ వ్యాఖ్యలకు నిరసన వ్యక్తంచేస్తున్న గోరంట్ల

జగన్ వ్యాఖ్యలపై నిరసన ర్యాలీ

- వివరాలు మెయిన్‌లో



రాష్ట్రస్థాయి అకాడమీలకు క్రీడాకారుల ఎంపికలు

- 16లో

జిల్లాలో లక్షా 85వేల

దీపం గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

జాయింట్ కలెక్టర్ మల్లికార్జున



రాయవరం: జిల్లాలో గత జూన్ నుంచి ఇప్పటివరకు లక్షా 85వేల దీపం గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు. శనివారం రాయవరంలో రైతుబజారు ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 31 రైతుబజారులు ఉండగా రాయవరం, తుని, కపిలేశ్వరపురం మండలం అంగరలో మూడు రైతుబజార్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు గాను రేషన్ దుకాణాల్లో అందజేశామన్నారు. సివిల్ సప్లయ్స్ అందించే రేషన్ పంపిణీలో వరుసగా మూడు నెలలపాటు వేలిముద్రలు పడనివారిని మూడు నెలల అనంతరం తొలగిస్తారనే వదంతులు అవాస్తవమన్నారు. ఆయన వెంట రామచంద్రపురం ఆర్డీవో కె.సుబ్బారావు, డీపీవో(ఎఫ్ఏసీ) టీవీఎస్‌జీ కుమార్ ఉన్నారు.

ఆధార్ అనుసంధానంపై అవగాహన శిబిరాలు

కలెక్టరేట్: జిల్లాలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో పాల్గొంటున్న కూలీలకు ఆధార్ అనుసంధానంతో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు వేతనం జమ చేసే ప్రక్రియపై ఈ నెల 1నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎల్‌డీఎం బీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కూలీల బ్యాంకుఖాతా, సెల్‌ఫోన్, ఆధార్ నెంబర్ల అనుసంధానం ద్వారా చేసిన పనులకు కూలి వివరాలను సమగ్రంగా తెలపడంతోపాటు జాప్యం లేకుండా వేతనాలు వారివారి ఖాతాలకు జమ అవుతాయన్నారు. కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పోలీస్ సిబ్బందికి వారాంతపు సెలవు కోరుతూ ఎస్పీకి వినతి

కాకినాడ క్రైం: జిల్లాలో పనిచేస్తోన్న పోలీస్ సిబ్బందికి వారాంతపు సెలవు మంజూరు చేయాలని పోలీస్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు జి.బలరామ్మూర్తి శనివారం ఎస్పీ విశాల్‌గున్నికి విన్నవించారు. ఈ సందర్భంగా బలరామ్మూర్తి మాట్లాడుతూ డీజీపీ నండూరి సాంబశివరావు గత నెల 25న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పనిచేస్తున్న సివిల్, ఏఆర్, వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తోన్న పోలీస్ సిబ్బందికి వారాంతపు సెలవును అమలు చేయాల్సి ఉందని, ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అమలవుతోందని ఎస్పీకి తెలిపామన్నారు. జిల్లాలో కూడా త్వరితగతిన సిబ్బందికి వారాంతపు సెలవు ఉత్తర్వులను జారీ చెయ్యాల్సిందిగా ఎస్పీకి విన్నవించినట్లు బలరామ్మూర్తి తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో సంఘ అధ్యక్షుడు బ్రహ్మాజీ, సభ్యులు ఎన్.సత్యనారాయణ, కేవీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పోలీస్ సిబ్బందికి ప్రధానమైన రోజుల్లో సెలవులు

జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి వారి పుట్టినరోజు, కుటుంబీకుల పుట్టినరోజు, సదరు ఉద్యోగుల పెళ్లి రోజులలో సిబ్బందిని సెలవుపై పంపించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఎస్పీ విశాల్‌గున్ని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సెలవులను సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారని ఎస్పీ విశాల్‌గున్ని ఆకాంక్షించారు.

రేపు సిద్దివినాయక ఆలయం మూసివేత

అయినవిల్లి: శ్రావణ పౌర్ణమి సోమవారం చంద్రగ్రహణం దృష్ట్యా అయినవిల్లి సిద్దివినాయకుని ఆలయం ఉదయం 11గంటల వరకు మూసివేయబడుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. మరుసటిరోజు మంగళవారం సంప్రోక్షణ, పుణ్యాహవచన కార్యక్రమాలు, అనంతరం ఉదయం 8గంటల నుంచి భక్తులకు దర్శనాలు యథావిధిగా జరుగుతాయన్నారు. భక్తుల రద్దీని పురస్కరించుకుని అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పలు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

వై.రామవరం: మండలంలో చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్ పర్యవేక్షణలో శనివారం పలు గ్రామాల్లో మీజిల్స్-రుబెల్లా వ్యాధుల నివారణకు వ్యాక్సిన్లు అందించారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్లు అందించారు. పీహెచ్‌సీ పరిధిలోని 65గ్రామాల్లో 4100మంది పిల్లలకు ఈ వ్యాక్సిన్లు అందించాల్సి ఉండగా ఇప్పటి వరకు 1500మందికి ఇచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు. పాఠశాలలో వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకే కాకుండా బయట గ్రామాల నుంచి వచ్చిన పిల్లలకు కూడా ఎంఆర్ వ్యాక్సిన్లు ఇస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో హెల్త్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు గృహాల మంజూరు



అడ్డతీగలలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

అడ్డతీగల: జీవోనెం.36 ప్రకారం అర్హులైన 15మందికి గృహాలు మంజూరయ్యాయని ఎంపీడీవో శ్రీనివాస్‌దొర తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ పప్పుల చిట్టమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాస్‌దొర అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. జీవో నెం.104 ప్రకారం ఏమైనా అభ్యంతరాలుంటే తెలపవచ్చని ఎంపీడీవో సభాముఖంగా సూచించారు. ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగేశ్వరరావు, ఎంపీటీసీ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

‘జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విరుద్ధం’

రంపచోడవరం: నంద్యాల వేదికగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు చట్ట విరుద్ధమని రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్ చెన్నం బాబూరమేష్ అన్నారు. శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షనేత స్వభావాన్ని మరిచి ఫ్యాక్షన్ స్వభావాన్ని బట్టబయలు చేశారన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిని ఉద్దేశించే ప్రజాస్యామ్య వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్న జగన్ ప్రజలను ఏవిధంగా రక్షిస్తారని ప్రశ్నించారు. 2019లో జగన్ జైలుకే గాని, అధికారానికి అర్హుడు కాదని అన్నారు. ఈ మూడేళ్ళలో కొత్త రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో చూపించాలని ఆహోరాత్రులు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తూలనాటడం అనడం రాష్ట్రప్రజలకు అవమానమని అన్నారు.

డొంకరాయి: ముఖ్యమంత్రి కావడమే జీవిత ఆశయంగా పగటి కలలు కనే జగన్ ఆ ముఖ్యమంత్రి పీఠాన్నే అవమానిస్తుండటం అతని నీచ సంస్కృతికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి కెవి.రమణ అన్నారు. నంద్యాల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జగన్ గుండాగిరి, రౌడీయిజం, అరాచక మనస్తత్వంతో తాను ఒక రాజకీయ నాయకుడునన్న కనీస స్పృహ లేకుండా మాట్లాడుతున్నారని, పరిస్థితి మారకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి బుద్ధిచెప్పడం ఖాయమని అన్నారు.

మారేడుమిల్లి: నంద్యాల బహిరంగ సభలో ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని టీడీపీ మండల కన్వీనర్ కాసగాన సూరిబాబు గౌడ్ అన్నారు. శనివారం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గంగాలమ్మ ఆలయంలో జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మనసులో ఉన్న ఉద్దేశ్యం బయటపడిందని, ఫ్యాక్షన్ రాజకీయాలు నడిపే నైజం మరోసారి రుజువైందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు బిశెట్టి అప్పాజీ, కె.సంకురుదొర, బసవ భుజంగరావు, ఏవీ సత్యనారాయణ, గొర్లె అనుధీప్, గొర్లె రత్నకుమారి, సోమరాజు, మల్లారెడ్డి, సూదికొండ గంగాధర్, భూమిరెడ్డి, రత్నాజీ పాల్గొన్నారు.



మారేడుమిల్లి గంగాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

టీపీవీడు లో పశువైద్య శిబిరం

ఎటపాక: మండల పరిధిలోని టీపీ వీడు (త్రిపురపెంటవీడు)గ్రామంలో శనివారం గౌరిదేవిపేట పశువైద్యాధికారిణి మాధవి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ నెల మొదటి శనివారం ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని ఆ గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని వైద్యాధికారిణి చెప్పారు. ఇందులో బాగంగా టీపీవీడులో వైద్య శిబిరంలో అవసరమైన పశువులకు వ్యాక్సిన్లు వేసి, మందులు అందజేశారు. వర్షాకాలంలో పశువులకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, రైతులు అప్రమత్తం ఉండి పశువులు ఆనార్యోగం పాలైన వెంటనే సమీప పశువైద్యశాలకు తీసుకెళ్లాలన్నారు. పశువులను కట్టేసే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో గోపాలమిత్ర కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడి ఎన్నిక పట్ల హర్షం

ఎటపాక: భారత ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికకావడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ ఉపరాష్ట్రపతిగా తెలుగురాష్ట్రం నుంచి వెంకయ్య నాయుడుకి అరుదైన గౌరవం దక్కిందని జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు పులుసు పుల్లారావు అన్నారు. ఆయన సేవలతో దేశం ముందజలో ఉంటుందన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో నరేష్, రమేష్, రాము ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మారేడుమిల్లి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్

మారేడుమిల్లి: పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని మారేడుమిల్లి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ భసీర్ అన్నారు. శనివారం మండలంలోని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్ష్య కార్యదర్శులు, ఏఎంసీ డైరెక్టర్ షేక్ సుభానితో కలిసి స్థానిక పీహెచ్‌సీలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు డి.సుందరపాల్, కంగుల కన్నప్పదొర, పల్లాల వీర్రాజురెడ్డి, లోతా మంగిరెడ్డి, బచ్చెల భూమిరెడ్డి, ఎస్.ప్రకాష్, కె.సోమరాజు, కె.సువర్ణరాజు, కె.సంకురుదొర, జానకీరెడ్డి, సోమాలమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు పి.వీరన్న, వి.గోపి పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలుచేయాలి

గంగవరం: మధ్యాహ్నభోజన పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ సక్రమంగా అమలుచేయాలని ఎంఈవో వై.మల్లేశ్వరరావు సూచించారు. శనివారం గంగవరంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వంటకాలు పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులు తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట హెచ్‌ఎం ఆశ, ఉపాధ్యాయురాలు నాగమణి ఉన్నారు.

అభివృద్ధికి దూరంగా ఆదివాసీలు

చింతూరు: ఆదివాసీలు అభివృద్ధికి దూరంగా ఉండిపోయారని, దీనికి పాలకులే కారణమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రచార కార్యదర్శి డుమ్మిరి సురేష్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో భాగంగా శనివారం కస్తూర్బా పాఠశాలలో ఆయన ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. రాజకీయ పార్టీలు ఆదివాసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటన్నా రంటూ సురేష్ ఆరోపించారు. వాటి కారణంగానే గిరిజనేతరులు ఏజెన్సీలోకి వలస వస్తున్నార న్నారు. రాజకీయ పార్టీలతో ఆదివాసీలకు ఒరిగిందేమీలేదన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలంతా ఏకమై ఉద్యమించాలన్నారు. ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవచ్చాన్నారు. తమ సంఘం నిరంతరం ఆదివాసీ యువతకు ఆదివాసీ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకసీ తారామయ్య, వంజం సుబ్బారావు, దూబిలక్ష్మణ్, ముత్యాలరెడ్డి, వంజంరాధ, సాయిప్రియ పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి



చింతూరులో అన్నప్రాసన నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

చింతూరు: పేగ సెక్టార్‌లో శనివారం అంగన్‌వాడీ ఉద్యోగులు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బిడ్డల సంరక్షణపై తల్లులకు అంగన్‌వాడీ సూపర్‌వైజరు రాధ అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు నిర్దేశిత సమయాలలో పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ప్రసవాలు ప్రభుత్వాసుపత్రులలో చేయించుకోవాలని, అందుకు అంగన్‌వాడీల సహకారం తీసుకోవచ్చన్నారు. అనంతరం అన్నప్రాసన, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు.

మారేడుమిల్లి: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు తప్పక పట్టించి, ఆరోగ్య వంతమైన జీవితాన్ని అందించాలని ఎంపీపీ కోండ్ల సీతామహాలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తహశీల్దారు యార్ఖాన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని, గుడ్డు, పాలు క్రమం తప్పక అందించాలని అన్నారు. సీడీపీవో కె.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగష్టు 1నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాల్లోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలసత్వం ప్రదర్శించవద్దని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలకు నేరుగా కోడిగుడ్లు సరఫరా

వరరామచంద్రాపురం: మండలంలోని అన్ని పాఠశాలలకు శనివారం నుంచి కోడిగుడ్లు సరఫరా చేయడం జరిగిందని మండల విద్యాశాఖాదికారి లక్ష్మినారారాయణ తెలిపారు. ఇప్పటి వరకు పాఠశాలల్లో వంట చేసేవాళ్ళు కిరాణా షాపుల నుంచి కొనుగోలు చేసేవారు. ప్రతి పాఠశాలకు క్రమం తప్పకుండా వారానికి మూడు రోజులు ప్రతి విద్యార్థికి కోడిగుడ్లు ఇవ్వాలనే లక్ష్యంతో కోడిగుడ్లు టెండర్ల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తోంది. మండలంలోని ఆశ్రమ పాఠశాలలు మినహా ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ పాఠశాలలకు సంబంధించి విఆర్‌పురం పాఠశాలకు శనివారం కోడిగుడ్లు సరఫరా చేసారు.

ఎండిపోతున్న పంటలకు వర్షంతో జీవం

ఎటపాక: వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండు ముఖం పట్టిన పంట పోలాలకు శనివారం కురిసిన వర్షంతో జీవం పోసినట్లైంది. దీంతో అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమై, వర్షం అందుకుంది. సాయంత్రం వరకు జల్లులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. దీంతో వరి, పత్తి పంటలకు, మిర్చి నారుమడులకు ఈ వర్షం మేలును చేకూర్చిందని అన్నదాతలు అంటున్నారు. మండలంలో వరిపంట సాగుచేసి 20 రోజులు అవుతోంది. అప్పటి నుంచి ప్రాజెక్టులు, చెరువులు, కాల్వల ఆయకట్టు ప్రాంతాలు మినహా మిగతా చోట్ల వర్షంపై ఆధారపడి వరిని సాగు చేసిన రైతులు సాగునీరు లేక కలవరపడుతున్నారు. ఈ నేపథ్యంలో వరుణుడు కరుణించడంతో పంటలకు నీరందింది. దీంతో అన్నదాతలు పొలాల బాట పట్టి కూలీలతో పంటలకు సస్య రక్షణ చర్యలు చేపడుతున్నారు.

వరరామచంద్రాపురం: మండలంలో శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో రైతుల్లో ఆనందం నెలకొంది. 15రోజులుగా వర్షాలు లేక వరినారు పైర్లు ఎండిపోయో పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు నిరుత్సాహానికి గురైనారు. చెరువుకు ఎగువ పొలాల్లో వరినార్లు పోసిన కొంతమంది రైతులు ఇంజన్లతో వరినార్లకు నీరు పెట్టేవారు. కొంతమంది రైతులు ముందుగా పడిన వర్షాలకు వరినాట్లు వేసారు. అలాగే అక్కడక్కడ పత్తి పంటకూడా వేసారు. ఈ వర్షం పంటలకు చాలా ఉప యోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

‘ఐక్యపోరాటాలతోనే గిరిజనాభివృద్ధి’

చింతూరు: ఐక్య పోరాటాలతోనే ఆదివాసీల అభివృద్ధి సాధ్యపడుతుందని ఏడుగురాళ్ళపల్లి సర్పంచ్ ఎడమ అర్జున్ అన్నారు. ఈ నెల తొమ్మిదిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం ఏడుగురాళ్ళపల్లి, బొడ్డుగూడెం ఆశ్రమపాఠశాలల్లో అర్జున్ ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక చట్టాలు రూపొందించినప్పటికీ అవి పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతోనే ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అర్జున్ పేర్కొన్నారు. ఆదివాసీలంతా ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. అటవీ హక్కుల చట్టం అమలు కాకపోవడంతో నేటికి పలు ప్రదేశాలలో ఆదివాసీలు తరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు రాలేదన్నారు. కార్యక్రమంలో ఏజన్సీ యువజన సంఘం నాయకులు వేక రాజకుమార్, ఉయిక కన్నారావు, వేకశంకర్, సుబ్బమ్మ, సవలం కన్నయ్య, మడివిరాజేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

రంపచోడవరం: ఈ నెల 8న రంపచోడవరంలో నిర్వహించే ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా సభ్యుడు ఐ.రమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవనంలో ఆదివాసీ విద్యార్థి, యువజన, మహిళా, రైతుకూలీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ, ప్రదర్శన ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కోండ్ల భానూప్రసాద్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలల వాసు పాల్గొన్నారు.

జడేరులో రామకృష్ణామిషన్ వైద్య శిబిరం

గంగవరం: మండలంలోని జడేరులో శనివారం రామకృష్ణామిషన్ సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణామిషన్ కార్యదర్శి నందాజీ మహరాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 153మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యులు పరాసర, రామారావు వైద్య సేవలందించారు. అలాగే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారలోపంతో ఉన్న పిల్లలకు పౌష్టికాహార ప్యాకెట్లు అందించారు.

ఆంధ్రజ్యోతి

5

మన్యసీమ

ఆదివారం
6/8/2017

ఆంధ్రజ్యోతి ప్రాంతీయం



11న కోయ నిఘంటువు ఆవిష్కరణ

చింతూరు: ఈ నెల 11న ఢిల్లీలో కోయ నిఘంటువు ఆవిష్కరించనున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడె మురళి పేర్కొన్నారు. శనివారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కోయ మేధావులంతా సమిష్టి కృషితో కోయనిఘంటువును తయారు చేశారని మురళి అన్నారు. ఢిల్లీలో నిర్వహించనున్న ఆవిష్కరణ కార్యక్రమానికి తమ సంఘం హాజరవుతుందని మురళి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించనున్న వ్యాసరచన పోటీలు ఆ యా ప్రాంతాల భాషపై పరిజ్ఞానం పెరిగే విధంగా నిర్వహించాలన్నారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరత ఉన్నప్పటికి నిర్వహణను ప్రభుత్వం మమ అనిపిస్తున్నదన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఆ కాస్త వేతనం కూడా సకాలంలో చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పులివీ రయ్య, తుర్రం రమేష్, సోడి రాజు, బొడ్డు రాజేష్, ఉర్మ రాంబాబు, మోసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టుకు 8న ఇంటర్వ్యూ

రంపచోడవరం: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల(బాలురు) ఇంటర్ వొకేషనల్ గ్రూపు ఎకౌంట్స్&టాక్సేషన్స్ బోధించడానికి ఎం.కాం., బీఈడీ, కంప్యూటర్(పీజీడీసీఏ) అర్హతలు కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏపీటీడబ్ల్యు కళాశాల ప్రిన్సిపాల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీన ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లు 94909 57242, 08864-243835ను సంప్రదించాలన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాదరావు

రంపచోడవరం: ఈనెల 9న జరుపుకొనే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఐదు ఐటీడీఏల ఆధ్వర్యంలో రాష్ట్రం అంతటా ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొండ్ల వరప్రసాదరావు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం స్థానిక ఆదివాసీ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న ఆదివాసీల దినోత్సవంగా గుర్తించిందన్నారు. ఐటీడీఏ అధికారులు ఈ దినోత్సవాన్ని గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలతో ఆదివాసీల గొప్పదనాన్ని చాటి చెప్పేలా ఘనంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పండా జగ్గారావుదొర, నైని లచ్చిరెడ్డి, డి.రామారావు, మనోజ్, కుమార్, చిన్నం విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి ప్రత్యేకాధికారుల కృషి

● పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలి ● ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ ● మండల ప్రత్యేకాధికారులతో సమావేశం

రంపచోడవరం: తమకు కేటాయించిన మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ గిరిజనాభివృద్ధికి కృషి చేస్తూ పరిపాలనలో పారదర్శకత తీసుకొని రావాలని ఐటీడీఏ పీవో ఎ.ఎస్ దినేష్‌కుమార్ మండల ప్రత్యేకాధికారులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐటీడీఏలో మండల ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించారు. పర్యటన నివేదికలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు వారానికి మూడుసార్లు మండల పరిధిలో పర్యటించి రెండు పంచాయితీలలో రెండు ఆవాసాలను ముందస్తు సమాచారాన్ని క్షేత్రస్థాయి అధికారులకు అందించి పర్యటించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యకర్త, ఆయా హాజరు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతతో అందిస్తున్నది లేనిది పరిశీలించాలని, పూర్వపు ప్రాథమిక విద్యాబోధన సరళిని గమనించాలన్నారు. త్రాగునీటి వ్యవస్థల తీరును గ్రామస్థుల ద్వారా ఆరా తీసి లోపాలుంటే నివేదికలో పొందుపర్చి సమర్పించాలన్నారు. పీహెచ్‌సీలు, ఆరోగ్య ఉపకేంద్రాలలో రక్తనమూనాల సేకరణ, మలేరియా పాజిటివ్ కేసుల వివరాలు, మందులు లభ్యత, రిఫరల్ కేసులకు మెరుగైన వైద్యం అందుతున్నదీ, లేనిది గమనించాలన్నారు. జీసీసీల ద్వారా నిర్వహించే డీఆర్ డిపోల రేషన్ సరుకులు పంపిణీ, నాణ్యతను, రిజిష్టర్లను పరిశీలించాలన్నారు. పర్యటనలలో గమనించిన అంశాలు, సిఫార్సులపై ఎప్పటికప్పుడు నివేదికలు ఐటీడీఏకు సమర్పించాలని, వాటిపై సంబంధిత శాఖల ద్వారా సరిదిద్దేచర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు, ఈఈ పికె.నాగేశ్వరరావు, ఏపీవో నాయుడు, ఏపీవో రబ్బరు వీరభద్రరావు, ఏడీఏ పాల్, డీఈఓ ప్రసాద్ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

రక్తహీనతపై అవగాహన కలిగించాలి

రంపచోడవరం: గిరిజన ప్రాంతాలలో రక్తహీనతను తరిమికొట్టేందుకు యువత ప్రతీ గ్రామం, ఆవాసాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఐటీడీఏ పీవో ఎఎస్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పీఎంఆర్‌సీలో ఏపీ ఆశ్రమ పాఠశాలల ఔట్ సోర్సింగ్ వర్కర్ల యూనియన్, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనత బాధపడుతున్న గిరిజనులు చాలామంది వున్నారని, వీరందరికి పరిసరాలలో లభించే ఆకుకూరాలు, కూరగాయలు వంటి పౌష్టికాహారాలు భుజించాలనే అవగాహన పెంపొందించాలని యువతకు సూచించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పలువుర్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. సీపీఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని, అన్ని వర్గాల వారు తగిన సహకారం అందించి చిన్నారుల ప్రాణాలు కాపాడాలని కోరారు. యువత గిరిజనాభివృద్ధికి ముందడుగు వేయాలన్నారు. కార్మికుల సంక్షేమ పరమావధిగా పనిచేసే తాము ఇటువంటి మంచి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడానికి ఐటీడీఏ పీవో దినేష్ కుమార్ మంచి ప్రోత్సాహాన్ని అందించారన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.కార్తిక్, తాటిపాక మధు, నక్కా కిషోర్, తోకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలివ్వొద్దు

తహసీల్దార్‌కు ఏఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను వినతి

ఎటపాక: ఎటపాకలో నివసిస్తున్న బంజారాలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దని, వారు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు పొందుటకు అర్హులు కాదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. శనివారం ఎటపాక తహసీల్దార్ ఎం.చింతామణికి లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ గతంలో ఇక్కడ పని చేసిన ఓ రెవెన్యూ అధికారి బంజారాల వద్ద సొమ్ములు దండుకుని ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని ఆరోపించారు. దీంతో ఏజెన్సీలోని అసలు ఆదివాసీలు ఉద్యోగాలు పొందుటలో నష్టపోతున్నారన్నారు. అసలు బంజారాలు ఎస్టీ లు కాదని, బంజారాలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇస్తే ఊరుకోమని, ఉద్యమిస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తామని, వారికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పండా రామకృష్ణ, ముర్రం ముత్యయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్ చింతామణికి వినతి పత్రం ఇస్తున్న శ్రీను

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

● 16 కాకినాడ నిరసనలో పాల్గొనాలి ● జిల్లా కార్యదర్శి గణేశ్వరావు

రాజవొమ్మంగి: ఏజెన్సీలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని, దీనికి ప్రతి గిరిజనుడు సిద్ధంగా ఉండాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరావు పలుపునిచ్చారు. రాజవొమ్మంగిలో శనివారం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్-గిరిజన సంఘం కార్యాలయాన్ని ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి గణేశ్వరావు మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్‌లోని అన్ని మండలాల్లో విష జ్వరాలు తీవ్రమవుతూ మరణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నా పాలకం వర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమన్నారు. అలాగే పౌష్టికాహారం లోపంతో ఏడాది నుంచి వందల సంఖ్యలో శిశువులు మృతి చెందుతున్నా ఎందుకు పెదవి కదపడం లేదని ప్రశ్నించారు. మండలంలో ఇటీవల సింగంపల్లి, చికిలింత, లోదొడ్డి, బోర్నగూడెం, అప్పన్నపాలెం గ్రామాల్లో మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే నిరసనలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సోముల కుశల, గిరిజన సంఘం నేతలు నర్సం చెంచలయ్య, నర్సం రాజుబాబు, వెల్లెం లక్ష్మణరెడ్డి, ముర్ల బుజ్జి, అర్జున్, నాగులపల్లి అర్జునుడు, పిలపర్తి వెంకటేశ్వరావు, మాడెం బాబి పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గణేశ్వరావు

'పోలవరం' సభ ఏర్పాట్లను పరిశీలించిన పీవో

కూనవరం: పోలవరం ముంపు మండలాల ప్రజలతో ఈ నెల 10న కూనవరంలోని శ్రీరాజ్యశ్రీ కళ్యాణ మండలంలో జరగబోయే సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం చింతూరు ఐటీడీఏ పీవో జి.చినబాబు పరిశీలించారు. కూనవరం చింతూరు, వరరామచంద్రాపురం, ఎటపాక, చింతూరు మండలాల నుంచి వచ్చే నిర్వాసిత ప్రజలు, రైతులు, వివిధ పార్టీల నాయకులు, నాలుగు మండలాల అధికారులతోపాటు రంపచోడవరం ఐటీడీఏ పీవో, పోలవరం ప్రత్యేక కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరవుతున్న దృష్ట్యా అక్కడి ఏర్పాట్లను పీవో చినబాబు స్వయంగా పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఆ సమావేశానికి వచ్చే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చింతూరు ఐటీడీఏ పీవో జి.చినబాబు అన్నారు.



పోలవరం సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో

'వనం-మనం'పై వ్యాసరచన పోటీలు

వై.రామవరం: వనం-మనం కార్యక్రమంలో భాగంగా వై.రామవరంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం అటవీశాఖాధికారులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డీఆర్వో ముర్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో మానవ ఒడిలో విద్యార్థుల పాత్రపై పలు రకాల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్రంచ్ గుడ్డ సత్యవతి, సెక్షన్ ఆఫీసర్ రామిరెడ్డి, ఎస్‌బీవో రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



పోటీలు నిర్వహిస్తున్న అటవీశాఖ సిబ్బంది

చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన

ముద్రగడ పాదయాత్రను మరోసారి అడ్డుకున్న పోలీసులు


కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు నాయకులు

కిర్లంపూడి: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన నిరవధిక పాదయాత్రను శనివారం మరోసారి పోలీసులు అడ్డుకున్నారు. ముద్రగడ యథావిధిగా ఉదయం 9.30 గంటలకు ఇంటి నుంచి తన అనుచరులతో రాగా గేటు వద్దకు వచ్చేసరికి పహారా కాస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో ముద్రగడ ఒక్కసారిగా పోలీసులపై మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం పాదయాత్రకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందన్నారు. పాదయాత్రకు సంబంధం లేని జీవోను సృష్టించి అడ్డుకుంటుందన్నారు. ఏదిఏమైనా పాదయాత్ర చేసి తీరతానని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు. అనంతరం ముద్రగడ, కాపు జేఏసీ నాయకులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపి ఇంట్లోకి వెనుదిరిగి వెళ్లారు. 11 గంటలకు ముద్రగడ, ఆయన సతీమణి పద్మావతి, కోడలు సిరి, మనుమరాలుతో పాటు కాపు జేఏసీ నాయకులు కంచాలపై గరిటెలతో మోగిస్తూ నిరసన తెలిపారు. కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, గౌతు స్వామి, నేరెళ్ల ప్రకాశ్, సర్పంచ్ నాగబాబు, కాశీబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.


జగ్గంపేటలో బంద్ నిర్వహించడంతో మూతపడిన దుకాణాలు

ముద్రగడను కలిసిన మహిళలు, కాపు నేతలు

ముద్రగడ పద్మనాభంను పలువురు కాపు నాయకులు, మహిళలు కలిసి సంఘీభావం తెలిపారు. చలో అమరావతి నిరవధిక పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు పెడతామని యువకులను బెదిరిస్తున్నారన్నారు. ప్రభుత్వ చర్యలను కాపు జాతి గమనిస్తోందన్నారు.

ఆరోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది..

కాలువలోకి దూకి ఆత్మహత్య

కాకినాడక్రైం: ఆరోగ్య సమస్యలతో మనస్తాపం చెందిన రాజోలు మండలం మెరకపాలెం గ్రామానికి చెందిన ఎనుమర్తి రామదాసు (58) శనివారం కాకినాడలో కాలువలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామ్‌దాస్ వ్యవసాయం చేస్తుంటాడు. కొంత కాలంగా హృద్రోగ సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు రామదాసుకు రాజోలు ఆస్పత్రిలో చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఈ నెల 2వ తేదీన కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి రామదాసు జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్నాడు. తన ఆరోగ్య సమస్యలతో కుటుంబ సభ్యులను బాధపెట్టడం ఇష్టంలేని అతను చనిపోవాలనుకుని నిర్ణయించాడు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వార్డు నుంచి బయటకు వచ్చి ఎటో వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకపోయింది. చివరికి రామ్‌దాస్ మృతదేహం ఇంద్రపాలెం లాకుల వద్ద కాలువలో కనిపించింది. సమాచారం అందుకున్న ఇంద్రపాలెం ఎస్‌ఐ డి.రామారావు మృతదేహాన్ని పరిశీలించారు. జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఇంద్రపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


రామదాసు (ఫైల్‌ఫొటో)


కాలువలో రామదాసు మృతదేహం

రూ.ఐదు వేల కోసం హత్యాయత్నం

రాజమహేంద్రవరంసిటీ: రూ.ఐదు వేల కోసం ఓ యువకుడిపై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. నల్గొండ జిల్లాకు చెందిన ఎన్.రమేష్ కొంతకాలం క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. రాజమహేంద్రవరం చేరుకుని ఇక్కడ హోటళ్లలోనూ, కేటరింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాత్రి వేళల్లో కళాకేంద్రం సమీపంలో సుబ్రహ్మణ్య మైదానంలో నిద్రిస్తుంటాడు. అతను సంపాదించిన ఐదు వేల రూపాయలు ఎప్పుడు దగ్గరే ఉంచుకుంటాడు. శనివారం మధ్యాహ్నం పుష్కరాల రేవులో స్నానం చేసేందుకు వెళ్తున్న రమేష్‌పై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఆనంతరం డబ్బులు లాక్కుని పారిపోయారు. ఇది బ్లేడ్‌బ్యాచ్ సభ్యుల పనేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రమేష్ గాయాలతోనే త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి జరిగిన విషయాన్ని వివరించాడు. పోలీసులు అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


తీవ్రంగా గాయపడ్డ రమేష్

స్కూల్ బస్సు కింద పడి బాలుడి మృతి


బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

కొత్తపల్లి: స్కూల్ బస్సు కింద పడి ముమ్మిడివారిపోడుకు చెందిన వనుం శివబాలసుబ్రహ్మణ్యం(4) అనే బాలుడు మృతిచెందాడు. బాల సుబ్రహ్మణ్యం కొత్త పెరుమాళ్ళపురం బిలియడ్స్ కాన్వెంటులో ఎల్‌కేజీ చదువుతున్నాడు. రోజూ బస్సులో స్కూల్‌కు వెళతాడు. ఈ క్రమంలో శనివారం స్కూల్ ముగిసిన తర్వాత శివ ఇంటి వద్ద బస్సు దిగాడు. ముందుకు నడుచుకు వెళ్తున్నాడు. అది గమనించని డ్రైవర్ బస్సును ముందుకు పోనీయడంతో శివ అక్కడికక్కడే మృతిచెందాడు. కొన్ని నిమిషాల్లో ఇంటికి వస్తాడనుకున్న కుమారుడు రాకపోవడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. కొత్తపల్లి ఎస్‌ఐ కడలి వెంకట సూర్యసత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో గృహిణి మృతి

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గృహిణి మృతి చెందారు. గుమ్మిలేరుకు చెందిన గుణ్ణం జ్యోతి (41) బైక్‌పై వెనక కూర్చుని గుమ్మిలేరు నుంచి మండపేట వెళుతుండగా వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బైక్‌పై నుంచి జారి పడిపోయింది. తలకు బలమైన గా యమై అక్కడికక్కడే మృతి చెందినట్టు ఆలమూరు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అట్రాసిటీ కేసులో ఒకరి అరెస్టు

ఆలమూరు: కులం పేరుతో దూషించిన నేరానికి ఆలమూరు పోలీసులు శనివారం ఒకరిని అరెస్టు చేశారు. శనివారం రామచంద్రపురం డీఎస్పీ ఎన్.మురళీకృష్ణ విచారణ వివరాలను వివరించారు. నర్సిపూడి సర్పంచ్ డెక్క పాటి పాపను అదే గ్రామానికి చెందిన మద్దిరెడ్డి కామరాజు కులంపేరుతో మే 20న దుర్భాషలాడినట్టు ఈ మేరకు మే 21న పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విచారణ చేసి శనివారం అరెస్టు చేసినట్టు డీఎస్పీ మురళీకృష్ణ చెప్పారు. మండపేట రూరల్ సీఐ కె.లక్ష్మణరెడ్డి, ఆలమూరు ఎస్‌ఐ పి.దొరరాజు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు మృతి

పలువురు టీడీపీ నేతల సంతాపం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ 26వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు(46) మృతి చెందారు. ఇటీవల పోశమ్మగండి ఆలయానికి వెళ్లిన ఆయన అక్కడ జరిగిన ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఆయన బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టడంతో కొద్దిరోజుల క్రితమే కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో శస్త్రచికిత్స చేశారు. శనివారం పరిస్థితి విషమించడంతో పల్లి శ్రీనివాసరావును ఐసీయూలోని వెంటిలేటర్‌పై ఉంచి వైద్యసేవలు అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. పల్లి శ్రీనివాసరావు టెంట్ హౌస్ వ్యాపారం చేస్తూ టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా కష్టపడి పనిచేసేవారు. 26వ డివిజన్ కార్పొరేటర్‌గా ఆయన ఎన్నికయ్యారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి అప్పారావు, సోము వీర్రాజు, మేయర్ పంతం రజనీ శేషసాయి, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, టీడీపీ కార్పొరేటర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఉదయం ఆయన పార్థివదేహానికి రాజమహేంద్రవరం కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

40 కిలోల గంజాయిని ఎవరికి అప్పజెప్పాలి?

అడ్డతీగల: అడ్డతీగల అటవీశాఖ పరిధిలో వై.రామవరం మండలం పనసలపాడు గ్రామసమీపంలో అటవీ శాఖాధికారులు కలప కోసం మాటు వేయడంతో ఆ రహదారి గుండా రెండు ద్విచక్ర వాహనాలు రావడం చూసి నిలిపారు. దీంతో దుండగులు ఆ రెండు ద్విచక్ర వాహనాలు వదిలి పరారయ్యారు. ఆ వాహనాల్లో 40 కిలోల గంజాయి ఉన్నట్టు అధికారులు గుర్తించి అడ్డతీగల అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. దీనిపై స్థానిక ఎక్సైజ్ అధికారులను స్వాధీనం చేసుకోవాలని పారెస్టు అధికారులు తెలపడంతో వై.రామవరం మండలం రంపచోడవరం ఎక్సైజ్ పరిధిలోకి వస్తుందని కేసు వారికి అప్పగించాలని అడ్డతీగల ఎక్సైజ్ అధికారులు వివరించారు. వెంటనే అడ్డతీగల పారెస్టు అధికారులు రంపచోడవరం ఎక్సైజ్ అధికారులను సంప్రదించగా వారు స్వాధీనం చేసుకోవడమని వై.రామవరం పోలీసులకు అప్పగించాలని సూచించారు. స్థానిక పారెస్టు కార్యాలయంలో ఉన్న గంజాయి ఎవరికి అప్పజెప్పాలో తెలియక తికమక పడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి తాము గుర్తించిన గంజాయిని స్వాధీనం చేసుకోవాలన్నారు.

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

అడ్డతీగల: అడ్డతీగల స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాస్ అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో మృతిచెందారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ చికిత్స నిమిత్తం కాకినాడ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. శ్రీనివాస్ మృతదేహాన్ని స్వస్థలమైన రాజవొమ్మంగి తరలించారు.


జిల్లాలో శ్రీ గంధం సాగు

రాజమహేంద్రవరం సిటీ: పూజాది కార్యక్రమాల్లోను, వివిధ రకాల ఔషధాల్లోను వినియోగించే శ్రీ గంధం(గంధపు చెట్టు) జగ్గంపేట మండలం రాజుపూడిలో మూడడుగుల మొక్కల సాగుగా దర్శనమిస్తున్నాయి. శ్రీ గంధం పామ్ ల్యాండ్‌లో 16 ఎకరాల్లో ఈ సాగు చేస్తున్నారు. జిల్లాకు చెందిన రైతు నిమ్మలపూడి విజయరామ చక్రవర్తి కర్నాటకలో ఉన్న వారి బంధువులు చేస్తున్న ఇదే సాగును చూసి ఇక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టారు. 12ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ పంట బంగారమని, టన్ను రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని రైతు చెబుతున్నారు.



● ప్రత్యేక శ్రద్ధతో శ్రీగంధం సాగు

నాది వ్యవసాయ కుటుంబం. కర్నాటకలోని మా బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ మావాళ్లంతా శ్రీగంధం సాగు చేయడం చూసి దానిపై ఆసక్తి కలిగింది. వెంటనే వారిని ఇక్కడకు తీసుకువచ్చి చూపిస్తే ఈ భూమి అనుకూలంగా ఉందని, సాగు చేయవచ్చని చెప్పారు. దీంతో 16 ఎకరాల్లో శ్రీగంధం సాగు చేస్తున్నా. ఇది మంచి ఆదాయాన్నిచ్చే పంట. కాకపోతే ఆలస్యమవుతుంది.



నిమ్మలపూడి విజయ రామచక్రవర్తి, రైతు

స్థానిక లారీలకు పని కల్పించాలి

లారీ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి



మాట్లాడుతున్న లారీ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి

మండపేట: మండపేటలో ఉన్న లారీ యూనియన్ లారీలకు స్థానిక పరిశ్రమలు, రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, పేపర్ మిల్లులల్లో కిరాయిలకు పని కల్పించాలని లారీ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. 1969లో మండపేటలో ఏర్పాటు చేసిన లారీ యూనియన్‌కు మంచి పేరుందన్నారు. ప్రస్తుతం పట్టణంలోని లారీ యూనియన్ పరిధిలో 120 లారీలు కిరాయిలు లేక మూలనపడి ఉన్నాయన్నారు. సుమారు 600 కుటుంబాలు ఉపాధి లేక వీధిన పడ్డాయన్నారు. ఇక్కడ పరిశ్రమల యజమానులు వారి లారీలతో పని చేసుకున్న మిగిలిన కొద్ది పనైనా కిరాయిలకు తమ యూనియన్ లారీలకు పని కల్పించాలని ఆయన కోరారు. పలు దఫాలు తమ సంఘం ద్వారా స్థానిక మిల్లర్స్ యూనియన్‌ను కలిసినా వారు స్పందించలేదన్నారు. తమ యూనియన్ నిర్ణయం మేరకు జిల్లాలో ఉన్న 30 లారీ యూనియన్ల నుంచి మండపేట పట్టణానికి సంబంధించి ఎటువంటి కిరాయిలకు పంపించకూడదని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు. స్థానిక మిల్లుల్లో కిరాయి పనులను బయటి ప్రాంతాలకు సరుకును తీసుకు వెళ్లేందుకు స్థానిక యూనియన్ లారీలను వినియోగించుకోవాలని అంత వరకు జిల్లాలోనే లారీలను మండపేటకు పంపించే పశ్నే లేదన్నారు. తమ సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. కష్టాల్లో ఉన్న లారీ పరిశ్రమను ఆదుకుని కిరాయి పనులు ఇప్పించాలని లేకుంటే యూనియన్ పరంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు లారీ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లా రాంబాబు, రాజోలు తాలూకా లారీ యూనియన్ అధ్యక్షుడు బొక్కా త్రిమూర్తులు, మండపేట లారీ యూనియన్ అధ్యక్షుడు గరికి పాటి శేషారావు, కార్యదర్శి కాయల రమేష్, దంగేటి నాగేశ్వరరావు, ఇంటి శ్రీను, మల్లికార్జునరావు, లారీ యూనియన్ సభ్యులు , కార్మికులు పాల్గొన్నారు.

కౌలుదారు కార్డులకు రూ.250 కోట్ల రుణాలు

● జేడీ కేవీఎస్‌వీ ప్రసాద్

కోటనందూరు: జిల్లాలో కౌలుదారుల కార్డుదారులందరికి రూ.250 కోట్ల రుణాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ జేడీ కేవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. శనివారం కోటనందూరులో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,05,154 కౌలుదారు కార్డులు ఇంత వరకు 64,832 కార్డుదారులకు రూ.184 కోట్ల రుణాలిచ్చా మన్నారు. మిగతా కార్డుదారులకు రుణాలిచ్చేం దుకు బ్యాంకర్లతో సమావేశాలు ఏర్పాటు చేశార న్నారు. త్వరగా కార్డుదారు లందరికి గ్రూపులుగా ఏర్పడి రైతు మిత్ర సంఘాలు, జాయింట్ గ్రూపులుగా ఏర్పడి రుణాలిచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.



జిల్లాలో 2.32 లక్షల హెక్టార్లలో వరిసాగు వేయాల్సి ఉండగా ఇంత వరకు 1.59 లక్షల హెక్టార్లల్లో వరినాట్లు వేశారన్నారు. మిగతావి త్వరగా వేసేందుకు చర్యలు చేపట్టామ న్నారు. జిల్లాలో ఇంతవరకు రూ.3884 కోట్ల రుణాలిచ్చామన్నారు. మిగతా రుణాలిచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆయన వెంట డీడీ మాధవరావు, వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు ఉన్నారు.

జిల్లాలో 553 ఓడీఎఫ్ గ్రామాలు

రాయవరం: జిల్లాలో 1069 గ్రామ పంచాయతీల్లో ఇప్పటివరకు 553లను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దామని మిగిలినగ్రామాలను డిసెంబరు నెలాఖరునాటికి పూర్తిచేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామని జిల్లా పంచాయతీ అధికారి(పూర్తి అదనపు బాధ్యతలు)టి వీఎస్‌జీకుమార్ తెలిపారు. శనివారం రాయవరం రైతుబజార్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆయన మాట్లాడారు. మార్చినెలాఖరునాటికి జిల్లాలో రూ.127 కోట్ల ఇంటిపన్నుల డిమాండ్ ఉండగా ఇప్పటివరకు రూ.74 కోట్లు వసూలైనట్టు చెప్పారు. 15 నుంచి 20 రోజుల్లో పంచాయతీ ట్యాక్స్ కలెక్షన్ల కంప్యూటరైజ్‌తోపాటు జియోసాధి ద్వారా జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో డ్రైనేజీలు జియో ట్యాగింగ్ చేశామన్నారు. పంచాయతీల్లో ఆదాయవనరులు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



డీపీవో టీవీఎస్‌జీ కుమార్



వివాహ ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న సూరిబాబురాజు

మున్సిపల్ వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందజేత

పెద్దాపురం: పెద్దాపురానికి చెందిన యువ జంటకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సూరిబాబురాజు మొట్ట మొదటి వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందజేశారు. పట్టణానికి చెందిన జాన భాస్కర్, కాలెపు సాయి ప్రసన్నలకు ఇటీవల పెళ్లి జరిగింది. వారి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికెట్ అందజేశారు. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు మాట్లాడుతూ 2002 వివాహ చట్టం ప్రకారం మున్సిపల్ పరిధిలో జరిగిన పెళ్లిని ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అధికారం దాఖలైందని చెప్పారు. ఏ కులస్థులైనా, పెద్దాపురం పరిధిలో పెళ్లి చేసుకున్న వారు 30 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే ఏవిధమైన రుసుము లేకుండా సర్టిఫికెట్ ఇస్తామని దావీదురాజు తెలిపారు. 30రోజులు దాటిన తరువాత రూ.వంద చలానా కట్టించుకుని ఈ సర్టిఫికెట్ జారీ చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీఆర్ శేషాద్రి, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏపీఎం విద్యార్థిని

రామచంద్రపురం: తిరుపతిలో జరిగే రాష్ట్ర స్వాతంత్ర్య వేడుకలకు స్థానిక వీఎస్ఎం కళాశాల నేవల్ ఎన్‌సీసీ విద్యార్థిని వై.శాంతి ఎంపికైంది. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్‌వి కిరణ్‌కుమార్, నేవల్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర స్వాతం త్ర్య వేడుకలలో జిల్లా నుంచి శాంతి ఒక్కరే ఎంపికైనట్టు తెలిపారు. ఎన్‌సీసీ గ్రూప్ కాకినాడలో నిర్వహించిన ఎంపికలో బీఎస్సీ ఫైనల్‌ఇయర్ విద్యార్థిని శాంతి ఉత్తమ పరేడ్ ప్రతిభను కనబరిచి ఈ వేడుకలకు ఎంపికైనట్టు వారు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్ పాల్గొనే వేడుకలకు శాంతి ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యక్షుడు మెర్ల నారాయణమూర్తి, అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు ఆమెను అభినందించారు.



ఎంపికైన శాంతి

ప్రమాదవశాత్తు పంటబోదెలోపడి వ్యక్తి మృతి

రాజోలు: పొదలాడలో పంటబోదెలో ప్రమాదవశాత్తుపడి యలమంచిలి మండలం పెదలంక గ్రామానికి చెందిన తాళ్ల నాగేశ్వరరావు(65) శనివారం మృతిచెందాడని ఏఎస్ఐ ఖజారానీ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం పెదలంకకు చెందిన నాగేశ్వరరావు శుక్రవారం కూలీ పనుల నిమిత్తం పొదలాడ వచ్చాడు. పొదలాడ లాకుసెంటర్‌లో పిల్లకాల్వ వద్ద నిలబడి ఉండగా ప్రమాదవశాత్తు జారిపడి పంటబోదెలో పడిపోయాడు. దీంతో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు గాలించారు. శనివారం ఉదయం నాగేశ్వరరావు మృతదేహం కాల్వలో తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ ఖజారానీ తెలిపారు.

ముస్తఫా..ముస్తఫా.. డోంట్ వర్రీ ముస్తఫా! దేశం ఒకసారి చుట్టొద్దాం! ముస్తఫా



దేశాటన: సంవత్సరానికి ఒక్కసారి.. అందరూ కలసి.. కుటుంబ బాధ్యతల నుంచి కాసేపు పక్కకు వచ్చి.. స్నేహితులతో కలిసి ఒక పదిరోజులు భారతదేశంలో దూరప్రాంతాలను చుట్టి వచ్చే మిత్రులు వీరు..

గౌవాహటిలోని కామాఖ్య అమ్మవారి దేవాలయం వద్ద చిత్రం (ఫైల్)



35ఏళ్ల స్నేహం వారిది.. హిమాలయాల్లో.. చైనా బోర్డర్ వద్ద..

కాకినాడ సిటీ: కాకినాడ, రాజమహేంద్రవరం, జిల్లాలోని పలుప్రాంతాల్లో ఉన్న 35 ఏళ్ల నాటి చిన్ననాటి మిత్రులందరూ నెలకి ఒకసారి ఒకరి ఇంట్లో కలుస్తారు. అక్కడే భోజనాలు చేస్తారు. ఆరోజున ప్రతి ఒక్కరూ రూ.500.. ఒక మిత్రుడికి ఇస్తారు..అలా ఒక ఫండ్ ఏర్పాటు చేస్తారు. ఏడాది తర్వాత అందరికీ సెలవులు, అవకాశం ఉన్నప్పుడు భారతదేశంలో అత్యంత దూర ప్రాంతాలను వారు ఎంచుకుంటారు.. చక్కగా వెళ్లి వస్తుంటారు. ఒకసారి ఉగాది పండుగ వీరి ప్రయాణం మధ్యలో వచ్చింది. ఉగాది పచ్చడికి కావల్సిన మామిడికాయలు, వేపపువ్వు, బెల్లం ఇలా సరంజామా అంతా వారితో తీసుకువెళ్లారు. సరిగ్గా ఆ రోజు రైలు ప్రయాణంలో ఉన్నారు. ఒక బ్రాహ్మణ మిత్రుడు శాస్త్రోక్తంగా పచ్చడి చేసి..అందరికీ పంచాగం చదివి వినిపించాడు. ఇంతకన్నా మధురమైన స్నేహం ఎక్కడ ఉంటుంది..అందుకే 35ఏళ్లయినా చెక్కుచెదరకుండా వారి స్నేహం నిలిచి ఉండటం విశేషం. వీళ్లందరూ కాకినాడలో జగన్నాథపురం పరిసర ప్రాంతాల్లో ఉండేవారు. ఒకేస్కూల్, ఒకే కాలేజీ ఇలా చదువు కొని..ఇప్పటివరకు వీరి స్నేహబంధాన్ని కొనసాగిస్తున్నారు. నామా సూర్యచంద్రరావు, సిరిపురపు శ్రీనివాస్, అయినాపురపు సూర్యనారాయణ, కె.హరేరామకృష్ణ, రాజాన సత్యనారాయణ, సింగంపల్లి కృష్ణ, పి.శ్రీనివాసరాజు, కె.తులసి అప్పారావు,పి.సాయిరాం, కె.వి.వి.ఆర్.కె.చౌదరి, ఇలా వీరి మిత్ర బృందం ఎక్కువే వీరితో పాటు ఎవరైనా పెద్దవాళ్లు, స్టూడెంట్స్, వస్తామంటే.. తీసుకువెళ్లిపోతుంటారు. అలా చిన్నాపెద్దా అందరూ కలసి..365 రోజులు కుటుంబంతో ఉన్న వీరు ఒక్క పదిరోజులు బయటకు వచ్చి...ఆనాటి చిన్ననాటి జ్ఞాపకాలు, జోక్స్, సంతోషాల మధ్య వారి ప్రయాణం సాగిస్తుంటారు. ఒక్క పదిరోజులు సంవత్సరానికి కావల్సినంత ఎనర్జీని ఇస్తుందని..ఆ మిత్రులు చెప్పడం విశేషం. అవే ప్రాంతాలకు వేసవి సెలవుల్లో మళ్లీ కుటుంబయాత్ర చేపడుతుంటారు. ఇదండీ ఈ మిత్రుల సంగతి..అందుకే వీరంటారు..ముస్తఫా..ముస్తఫా..డోంట్‌వర్రీ ముస్తఫా.. ఒకసారి దేశం చుట్టి వద్దాం ముస్తఫా..!

ఆనందాల 'ఆదివారం'..

నేడు ప్రపంచ సిస్టర్స్ డే, ప్రపంచ క్షమాగుణ దినోత్సవం


అమలాపురం రూరల్: చిన్నప్పుడు ఎప్పుడో పాఠశాలలో తీయించుకున్న గ్రూపు ఫొటోలు ఫేస్‌బుక్‌లు, వాట్సప్‌లలో చూసుకుంటూ ఎంతో ఆనందపడేవారున్నారు. స్నేహబంధం ఈనాటిది కాదు.. పురాణేతి హాసాల్లో చూస్తే ఎన్నో కనిపిస్తాయి.త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు సుగ్రీవుడితో స్నేహంచేసి సీతమ్మజాడ తెలుసుకున్నాడు. ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమాత్మునితో కుచేలునికి ఉన్న స్నేహం ఎంతో మధురమైనది. ఇక దుర్యోధనునితో స్నేహం చేసిన కర్ణుడు కౌరవపక్షాన మహాభారత యుద్ధంలో పాల్గొన్నాడు.ఇలా..చెప్పుకుంటూ పోతే ఎన్నో..

1935నుంచి ఆధునిక స్నేహితుల దినోత్సవం: మానవ సంబంధాల్లో స్నేహానికి ఉన్న ప్రాముఖ్యతను అమెరికా కాంగ్రెస్ సమావేశం గుర్తించింది.అందుకే 1935లో జరిగిన సమావేశంలో స్నేహానికి గుర్తుగా ఓ రోజును కేటాయిస్తూ కాంగ్రెస్ సమావేశం తీర్మానించింది. ప్రతీఏటా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని చేసుకోవాలని సమావేశం నిర్ణయించింది. నాటినుంచి ప్రతీఏటా ప్రపంచవ్యాప్తంగా మైత్రీ దినోత్సవం ఘనంగా చేసుకుంటున్నారు. 1935 ఆగస్టు 6న తొలిసారిగా అమెరికాలో ఫ్రెండ్‌షిప్ డే చేసుకున్నారు.

మొదటి ఆదివారం ప్రత్యేకతలెన్నో..: ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి.స్నేహితుల దినోత్సవం, అక్కాచెల్లెళ్ల దినోత్సవంతో పాటు ప్రపంచ క్షమాగుణ దినోత్సవం కూడా ఉంది.

ఆప్యాయతలు పంచే అక్కాచెల్లెళ్లు: సమాజంలో మానవతా విలువలు పెంపొందించేందుకు అక్కాచెల్లెళ్ల దినోత్సవం దోహదపడుతుంది. నేటితరం కుటుంబ సంబంధాలకు అంతకంతకూ దూరమవుతోంది. తల్లిదండ్రులు పిల్లల చదువులపైనే కాకుండా బంధుత్వాలపైదృష్టి సారించాల్సి ఉంది. మేనత్త.. మేనమామ.. అంటే ఏమిటో తెలియని పరిస్థితి నేడు. ఆ బంధాలను మరిచిపోకూడదనే అక్కాచెల్లెళ్ల దినోత్సవం. అక్కాచెల్లి అనుబంధం ఉంటేనే ఆ కుటుంబంలో నిండుదనం ఉంటుంది.

క్షమాగుణం అలవరుచుకోవాలి: మీలో పాపం చేయనివారు ఎవరో చెప్పండి.. అన్నాడో సినీ కవి. ఇది యదార్థం కూడా. శాంతియుత జీవనానికి క్షమాగుణాన్ని ప్రతీఒక్కరూ అలవరుచుకోవాలి. క్షమించమని అడగడంలో ఎంత నిజాయితీ ఉందో క్షమించగలిగితే అంతకు మించిన ఆనందం లభిస్తుంది. మానవ సంబంధాలను పెంపొందించే ఈ ఆదివారం యేడాదికి ఒక్కసారే వస్తుంది.ఆ ఒక్కరోజు విశిష్టతను ఏడాది పొడవునా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే ఈరోజు క్షమాపణ అడిగి..మీ బంధాన్ని పునఃప్రారంభించండి



కాకినాడ బీచ్‌లో విద్యార్థులు

ఫొటో: ప్రసాద్‌కాశి కాకినాడ

స్నేహితుడా..స్నేహితుడా..!

నేడు 'స్నేహితుల' దినోత్సవం

బంధు వర్గాలు, రక్త సంబంధీకులు ఎందరున్నా ప్రాణమిచ్చే ఆప్తమిత్రుడు ఒక్కడుంటే చాలు ఆ జీవితం ఆనందమయం. చిన్నతనంలో స్కూల్ డేస్ నుంచి సమాజంలో ప్రముఖమైన వ్యక్తులుగా ఎదిగిన వారు ఎందరో.. వారు ఉన్నత స్థితికి వెళ్ళినా వారి స్నేహితులను మరువక వారి అభివృద్ధికి కృషి చేసిన.. నిజమైన స్నేహితులు ఉన్న ఈ సమాజంలో స్నేహమంటే ప్రాణం పెట్టడం, స్నేహమంటే మిత్రుడి అభివృద్ధికి తోడ్పాటు నివ్వడం. అటువంటి స్నేహితుల దినోత్సవం నేడు..ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..



స్వచ్ఛమైన స్నేహం




స్నేహబంధమూ ఎంత మధురము.. అది చెరిగిపోదు..చెదిరిపోదు జీవితాంతము..






పాఠశాలలు, కళాశాలల నుంచి విడిపోతున్న సందర్భంలో స్నేహితుల భావోద్వేగాలు



వ్యాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో సందడి చేసే ఫ్రెండ్‌షిప్ డే సందేశాలు








అత్యున్నత స్థాయికి ఎదిగినా..విలువ తగ్గని స్నేహం

దేవిచౌక్ (రాజమహేంద్రవరం): మహానేతగా ఎదిగి అత్యున్నత స్థాయికి చేరినప్పటికీ ఆయన స్నేహానికిచ్చే విలువ ఇసుమంతైనా తగ్గలేదని భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు స్నేహితుడైన రాజమహేంద్రవరం వాసి బిక్కిన దామోదర ప్రసాద్ అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా అప్పటి రోజులను గుర్తు చేసుకుంటూ... 1972 ప్రాంతంలో ఆంధ్రాయూనివర్సిటీలో నేను ఎంఏ చదువుతూ ఉండగా ఆయన ఆర్ట్స్, కామర్స్, లా కలిపి ఉండే యూనియన్‌కు చైర్మన్‌గా పోటీచేసి ఎన్నికయ్యారు. అప్పట్లోనే ఆయనలో అపారమైన నాయకత్వ లక్షణాలు ఉండేవి. ఎంత బిజీగా ఉన్నప్పటికీ స్నేహితులను మాత్రం విడిచేవారు కాదు. నాకన్నా ఆయన రెండేళ్ళు సీనియర్ అయినప్పటికీ రూమ్ మేట్స్‌గా కూడా ఉన్నాం. ఆతర్వాత చదువు నిమిత్తం చెన్నైలో ఆశ్రయాన్ని ఆయనే ఇప్పించారు.అప్పుడప్పుడు అక్కడ నావద్దనే ఉండేవారు. సౌమ్యులే కాకుండా ఎప్పుడూ ఎవర్ని కోపగించుకునే వారు కాదు. ముక్కుసూటిగా మాట్లాడతారు. పంక్చువాలిటీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. అత్యంత మెమోరీ పవర్ ఆయన సొంతం. జై ఆంధ్రా మూమెంట్ ఉద్యమంలో విజయవాడలో అరెస్టు అయ్యారు. అప్పుడు జైలు నుంచే ఉతరాలు రాస్తూ ఉండేవారు. ఇప్పటికీ తరచూ ఫోన్లు చేస్తూ క్షేమసమాచారాన్ని ఆరా తీస్తారు. 'దాము' అని అప్యాయంగా పిలుస్తారు. మొదటిసారి మంత్రి అయిన వెంటనే మాఊరు తాటిపాక వచ్చారు. ఎప్పుడూ ఆయనతో నన్ను తిప్పుకునేవారు. ప్రతీ ఏడాది పెద్దపండక్కి ఇప్పటికీ అందర్ని పేరుపేరునా ఆయన ఆహ్వానిస్తారు. కుటుంబ విషయాలనుఅడిగి తెలుసుకొని ఆసరాగా ఉంటారు. ఆయనకు స్నేహితుడిగా ఉండటం గర్వకారణం అనిపిస్తుంది.



రాజమహేంద్రవరంలోని స్నేహితుడు బిక్కిన దామోదర ప్రసాద్ ఇంట్లో వెంకయ్యనాయుడు

ఆలీ-బాబాల.. స్నేహబంధం



బాబా, ఆలీ..22 ఏళ్ల స్నేహబంధం..

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరానికి చెందిన ఆలీ అతని స్నేహితుడు బాబాలు మిత్రత్వానికి 22 ఏళ్ళు. వీరి స్నేహబంధం బలపడి చుట్టరికంగా కూడా మారింది. టైలరింగ్ చేసే భాషా కుమారుడు ఆలీ అయితే, మెకానిక్‌గా పనిచేసే వ్యక్తి బాబా. చిన్ననాటి నుంచి వీరిద్దరూ ప్రాణ స్నేహితులు. సినిమా అవకాశాలు రావడం, ఉన్నతమైన స్థాయికి ఆలీ ఎదగడం జరిగినా స్నేహితుడిని మాత్రం ఎన్నడూ విడవలేదు.వెంట తీసుకుని వెళ్ళి తన పర్సనల్ మేనేజర్‌గా తీసుకున్నారు.

నా స్నేహితుడంటే నా కుటుంబమే...ఆలీ, ప్రముఖ సినీ నటుడు

బాబా నాకు ప్రాణమిత్రుడు. మా స్నేహబంధానికి 22 ఏళ్ళు. చదువుకునే రోజుల్లోనే ఇద్దరం మంచి స్నేహితులం. సినీ పరిశ్రమలోకి నేను వెడితే, బాబా మెకానిక్‌గా ఉండేవాడు. నా కష్టాల్లో, సుఖాల్లో తోడున్నాడు. నేనంటే ప్రాణం పెట్టే మిత్రుడు. అందుకే నేను సినీ పరిశ్రమలో ఎదుగుతూనే నా స్నేహితుడిని వెంట తెచ్చుకున్నాను. ఇంతకంటే ఆనందం ఏముంటుంది. స్నేహితులందరికీ ఫ్రెండ్స్‌షిఫ్‌డే శుభాకాంక్షలు.

● ఆలీ అంటే నా ప్రాణం: ఆలీ మిత్రుడు బాబా

నా చిన్ననాటి స్నేహితుడు. నా పురోభివృద్ధికి కారకుడు. నా స్నేహితుడు ఆలీ. ఆయనంటే నాకు ప్రాణం. నాకు ప్రాణస్నేహితుడిగా స్థానం కల్పించారు. ప్రతి విషయాన్ని నాతో చర్చిస్తాడు. ఇంతకన్నా ఏం కావాలి. మరుజన్మ అంటూ ఉంటే మళ్లీ మేమిద్దరం మిత్రులుగానే పుడతాం.

స్నేహం కోసం..

స్నేహితుల ఉన్నతి కోసం కృషి చేసిన డాక్టర్ స్నేహితుడు

కరప

స్నేహానికన్న మిన్న లోకానలేదురా.. అన్నాడు ఓ సినీ కవి. దాన్ని అక్షరసత్యంచేస్తూ స్నేహం కోసం..స్నేహితుల ఉన్నతి కోసం... కృషి చేసిన ఒక డాక్టర్ స్నేహితుడున్నాడు. కరప మండలం వేళంగి గ్రామానికి చెందిన బొండా సూర్యారావు కాకినాడలో ఆర్థోపెడిక్ వైద్యుడిగా సేవలందిస్తున్నారు. ఒక్క వైద్య వృత్తిలో రాణిస్తూనే మరోవైపు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే తన స్నేహితుల బాగోగులు చూసుకోవడం అతనికి పరిపాటి. ఈ క్రమంలో సాయం కోరి వచ్చే ఎంతోమంది స్నేహితులకు తనవంతు సహకారం అందిస్తూ ఆత్మసంతృప్తి పొందుతున్నారు. స్నేహితుల ఇళ్లల్లో జరిగే శుభకార్యాలకు వెళ్లి వారి అవసరాలను తీరుస్తూ వారికి చేదోడుగా నిలుస్తున్నారు. ఉపాధిలేక ఇబ్బందులు పడేవారికి జీవనోపాధి కల్పిస్తున్నారు. ఉచిత వైద్యశిబిరాలను నెలకొల్పుతూ అవసరమైనవారికి మందులు పంపిణీచేయడంతో పాటు..ఆపదలోఉన్న మిత్రులను ఆదుకోవడంలో సూర్యారావు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.

వ్యాపారంలో నష్టపోయిన మిత్రుడికి జీవనోపాధి..

మద్దాల శివశంకరవరప్రసాద్‌ది వేళంగి. వాటర్‌ప్లాంట్, ఫెస్టిసైడ్స్ వ్యాపారాలు చేసి నష్టాలు చవిచూశాడు. ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్య తప్ప వేరే గత్యంతరంలేని తరుణంలో స్నేహితుడికి వచ్చిన కష్టాన్ని తెలుసుకున్నాడు డాక్టర్ సూర్యారావు. వెంటనే అతన్ని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. జీవితంపై ఒక భరోసాను కల్పిస్తూ తన ఆసుపత్రిలోనే ఒక మెడికల్ షాపు బాధ్యతలు అప్పగించి అతని జీవనోపాధికి బాసటగా నిలిచారు. కష్టకాలంలో తనకు వెన్నుదన్నుగా నిలిచి జీవితంపై ఆశలు చిగురింపజేసి జీవనోపాధి కల్పించిన సూర్యారావుకు జీవితాంతం రుణపడి ఉంటానని శివశంకర వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



మిత్రులతో డాక్టర్ బొండా సూర్యారావు (నీలం షర్టు)

డాక్టర్ బొండా సూర్యారావు, కరప సర్పంచ్ పోలిశెట్టి తాతీలు

కరపసర్పంచ్‌కు వెన్నుదన్నుగా..

కరప సర్పంచ్ పోలిశెట్టి నారయ్య(తాతీలు)తో డాక్టర్ బొండా సూర్యారావుది 31ఏళ్ళ స్నేహబంధం. తాతీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి సూర్యారావు ఎంతో కృషిచేశారు. ఆపద సమయంలో తాతీలు వెన్నంటే ఉంటూ జీవనోపాధి కల్పించారు. సర్పంచ్ కాకముందు నుంచి తాతీలు పలు సేవాకార్యక్రమాలు చేస్తూవస్తున్నారు. అతనికి ఆర్థికంగా చేయూతనందించారు సూర్యారావు. తన జీవితంలో సూర్యారావు వంటి వ్యక్తిని చూడలేదని, ఆపద అంటే అందరి కంటే ముందుగా స్పందించే సహృదయుడని సర్పంచ్ తాతీలు కొనియాడారు. అతను నా స్నేహితుడు అయినందుకు ఎంతో గర్వంగా ఫీలవుతున్నానన్నారు. కరపలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం రోజున ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిని ఒప్పించి మరీ సర్పంచ్ ఛాంబర్‌ను స్నేహితుడైన బొండా సూర్యారావు చేతులమీదుగా ప్రారంభింపజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు తాతీలు.

వారి కలం స్నేహానికి..31 ఏళ్లు



రాష్ట్రాలు విడిపోయినా..వీడిపోని స్నేహం సలాది కృష్ణ, శంభు ప్రభాకర్

ప్రత్తిపాడు: ఒకరికొకరు తెలియకుండా కలం స్నేహంలో పరిచయమయ్యారు. ఆనాటి నుంచి నేటి వరకు వారి స్నేహబంధం మరింత అల్లుకుని పెరిగింది తప్ప ఇసుమంతైనా తగ్గలేదు. వారి కుటుంబాలు శుభకార్యాలు, పండుగలు కలిపి చేసుకునేంతగా వారి స్నేహం వర్ధిల్లుతోంది. ఏటా స్నేహితుల దినోత్సవం రోజున వారిద్దరూ కలుసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రత్తిపాడు ఈశ్వరఫోటో స్టూడియో అధినేత సలాది కృష్ణ, హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తున్న నాగరకర్నూలుకు చెందిన శంభు ప్రభాకర్. మూడు దశాబ్దాల క్రితం ఒక వారపత్రికలో కలం స్నేహం శీర్షిక ద్వారా కృష్ణ, ప్రభాకర్‌ల పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి దశాబ్దకాలం వరకు వారి మధ్య ఉత్తరాలే వీరిస్నేహానికి వారధిగా నిలిచాయి. అనంతరం శుభకార్యాలు, పండుగలకు కలుసుకునే వీరు తమ కుటుంబాలకు చెందిన బంధువులకు బాగా దగ్గరైపోయారు. ప్రభాకర్ కుటుంబం హైదరాబాద్ నుంచి జిల్లాకు వస్తే ప్రత్తిపాడులోని కృష్ణ కుటుంబం జిల్లాలోని పుణ్యక్షేత్రాలను దర్శనానికి తీసుకెళ్లడం జరుగుతుంది. కృష్ణ హైదరాబాద్ వెళితే అక్కడ ముఖ్య ప్రాంతాలకు తీసుకెళుతుంటారు. నిత్యం ఫోన్‌లో పలకరింపులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఒకరి కోసం మరొకరిగా వీరి స్నేహం పెనవేసుకుపోయింది. ప్రతిఏటా స్నేహితుల దినోత్సవాన్ని వీరిరువురు ఘనంగా నిర్వహించుకుని.. స్నేహమేరా జీవితమనే విధంగా ఆదర్శనీయమయ్యారు.



పసలపూడిలో స్నేహితులతో సినీ దర్శకుడు వంశీ

పసలపూడిలో మిత్రులను కలిసిన వంశీ

రాయవరం: సినీ దర్శకుడు, కథల రచయిత వంశీ శనివారం రాయవరం మండలం పసలపూడిలో చిన్ననాటి స్నేహితులను కలుసుకున్నారు. మాజీ జడ్పీటీసీ కర్రివెంకటరెడ్డి(కృష్ణ) ఇంటికి వచ్చిన సందర్భంగా తన చిన్ననాటి స్నేహితుడు కొవ్వూరి త్రినాధరెడ్డిని కలుసుకున్నారు. కొద్దిసేపు చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులతో కలిసి జ్ఞప్తిక తెచ్చుకుని వంశీ తెనేరు విందు స్వీకరించారు. ఈసందర్భంగా వంశీ విలేకరులతో మాట్లాడుతూ తాను తొలిసారిగా 1982లో మంచుపల్లకి చిత్రంకు దర్శకత్వం వహించానని, ఇప్పటివరకు 26చిత్రాలకు దర్శకత్వం వహించినట్లు చెప్పారు. త్వరలో పట్టణనేపథ్యంలో సినిమాచిత్రీకరించే ఆలోచన ఉందన్నారు. గోదావరి ప్రాంతం అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్జె కౌంటీని షుప నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్ల ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్


ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్టు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

అవార్డులు


ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఒలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

నివాళి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్,

మయోనైజ్



మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలి, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్లలో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.
● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్డు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్దేశిత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these
15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? = 60$
$\Rightarrow 175 - 320 + ? = 60$
$\Rightarrow ? = 320 + 60 - 175 = 205$
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
$= 127.25 + 618 = 745.25 \approx 744$
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
$= 50 \times 27 \div 30 = 45$
4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
$\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
$= \frac{1}{7}(6785 + 996.44)$
$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.
7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.
8. (2) Required average
$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.
9. (4) Required average
$= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km
10. (2) Required difference
$= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20
12. (1) The number series is :
$1^3 + 7^2 = 50$
$2^3 + 6^2 = 44$
$3^3 + 5^2 = 52$
$4^3 + 4^2 = 80$
$5^3 + 3^2 = 134$
$6^3 + 2^2 = 220$
$7^3 + 1^2 = \mathbf{344}$
13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
$220 + (1)^3 = 219$
$219 + (2)^3 = 223$
$223 + (-3)^3 = 196$
$196 + (4)^3 = 212$
$212 + (-5)^3 = \mathbf{87}$
15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17 : 9 : 4 = 34 : 18 : 8
$\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
$\Rightarrow a : b = 1 : 1$
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600
Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
= ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
$\Rightarrow 8(2a - b) = 60$
$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\,b \geq 2\,a$
$\Rightarrow b \geq \frac{4a}{3}$
Thus, minimum $b = \frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
$\Rightarrow a = \frac{45}{4}$ litres/min
$= 4 \times \frac{45}{12} = 15$ litres/min
Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు:
ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు:
ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్- బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఏలేశ్వరం: తమకు ఇళ్ల పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కొత్త యర్రవరం గ్రామానికి చెందిన మహిళలు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపులను కోరారు. శనివారం టీడీపీ జిల్లా నేత బస్వా ప్రసాద్, ఎంపీటీసీ మైరాల కనకారావు నేతృత్వంలో పలువురు మహిళలు యర్రవరం గ్రామం నుంచి పాదయాత్రగా లింగంపర్తి గ్రామంలోని ఎమ్మెల్యే వరుపుల స్వగృహానికి విచ్చేశారు. తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు వంటివి లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పి.అరుణ, ఎన్.ఈశ్వరి, పి.రాజారత్నం, వై.ప్రభావతి తదితర మహిళలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.



రౌతులపూడి మండలం పారుపాకలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు వర్గీయులు



కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

కొనసాగుతున్న ఆందోళనలు

రౌతులపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా పారుపాకలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆయన పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గెడ్డం నాగేశ్వరరావు, దివాణం, సూరిబాబు, కూరగాయల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరంలో: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా కత్తిపూడిలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కత్తిపూడి ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద నిరసన వ్యక్తం చేసి కొరలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అధికసంఖ్యలో మహిళలు, కాపు నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌతు సుబ్రహ్మణ్యం, గౌతు దొరబాబు, గౌతు వాసు, గాబు కృష్ణ, గౌతు కృష్ణారావు, రావూరి వెంకటేశ్వరరావు, జీలకర్ర లక్ష్మణ్, గౌతు బాలాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా శనివారం రాత్రి ధర్మవరం గ్రామంలోని పల్లపు వీధిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దీనికి నాయకత్వం వహించిన కాపు జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, సానా నూకరాజునాయుడు, పుణ్యమంతుల కామరాజు, దొడ్డిపట్ల సోమన్నదొర, అప్పలరాజు మాట్లాడుతూ పాదయాత్రకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవడం సమంజసంకాదన్నారు. ఆందోళనలో కాపు యువతతో పాటు పలువురు మహిళలు కొవ్వొత్తులతో ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు.



ప్రత్తిపాడు మండలం ధర్మవరం పల్లపు వీధిలో కొవ్వొత్తుల ప్రదర్శన దృశ్యం

లారీ బోల్తా...ఇద్దరికి గాయాలు

శంఖవరం: కత్తిపూడి 16వ నెంబరు జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రాజమండ్రి నుంచి తుని వైపు వెళుతున్న లారీకి బైక్ అడ్డురావడంతో తప్పించబోయి లారీ బోల్తా పడినట్లు తెలిపారు. అకస్మాత్తుగా బైక్ అడ్డురావడంతో లారీని అదుపు చేయడంలో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. లారీ బోల్తాపడిన ప్రదేశంలో అధిక సంఖ్యలో ప్రజలు ఉన్నారని వారు పరుగులు తీయడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఈ ప్రమాదంలో రెండు మోటారు బైక్‌లు లారీ కిందపడి ధ్వంసమవగా లారీ డ్రైవరుతో పాటు మరొకరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.





లింగంపర్తిలో సామూహిక సీమంతాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల తదితరులు

మాతాశిశు మరణాల నివారణకు కృషి చేద్దాం

ఏలేశ్వరం: మాతాశిశు మరణాల నివారణకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కోరారు. శనివారం లింగంపర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శంఖవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.సరస్వతి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాలు ప్రారంభించారు. మండలంలోని 20 మంది గర్భిణిలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా 20 మంది చిన్నారులకు అన్నప్రాసన, ఒకరు లేదా ఇద్దరు ఆడపిల్లలతో కు.ని. ఆపరేషన్ చేయించుకున్న 32 మంది మహిళలకు మంజూరైన బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, ఉపసర్పంచ్ ఎస్‌జివి సుబ్బరాజు, ప్రత్తిపాడు ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఎంఈవో వి.అబ్బాయి, ఆర్‌ఐ పుణ్యవతి, ఎంపీటీసీలు గుత్తుల సత్యవతి, ఆనాపు నాగభూషణం, బోండు వీరబాబు, నాగులాపల్లి బాబ్జి, వాగు బాబులు తదితరులు పాల్గొన్నారు.



లింగంపర్తిలో దాతలు అందజేసిన కంచాలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల, జడ్పీటీసీ జ్యోతుల

పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వాలి

ఏలేశ్వరం: తాము చదువుకున్న పాఠశాలలను అభివృద్ధి చేయాలన్న తలంపును ప్రతీ ఒక్కరూ అలవరుచుకుని ముందుకు రావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు అన్నారు. శనివారం వారు లింగంపర్తి గ్రామ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు వాగు బాబులు, మండల నాయకులు పులవర్తి శ్రీను, ఈతకోట బ్రదర్స్ తమ ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన స్టీల్ కంచాలు, క్యారమ్ బోర్డు వంటి పలు ఆట వస్తువులను ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులకు బహూకరించారు. పాఠశాల హెచ్‌ఎం కెవివి స్వర్ణలత తన ఆర్థిక సహకారంతో 50 స్టీల్ కంచాలను విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎం సుభాని, జ్యోతుల చినబాబు, వాగు బాబులు, పులవర్తి శ్రీను, ఆనాపు నాగభూషణం, తోటకూర వీరబాబు, హెచ్‌ఎం స్వర్ణలత, ఎంఈవో అబ్బాయి, విద్యాశాఖ సీఆర్పీ తోటకూర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వైసీపీ ప్రత్తిపాడు ఇన్‌చార్జి పర్వత

ప్రభుత్వానికి గుణపాఠం చెప్పండి

ప్రత్తిపాడు: ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని వైసీపీ ప్రత్తిపాడు ఇన్‌చార్జి పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ చెప్పారు. మండలంలోని పెదశంకర్లపూడి, లంపకలోవ, ఒమ్మంగి, ఉత్తరకంచి, రౌతుపాలెం గ్రామాల్లో శనివారం బూత్‌కమిటీల ఏర్పాటు సమావేశాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు బెహరా దొరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పర్వత మాట్లాడారు. సమావేశంలో వైసీపీ మండల నాయకుడు కోఆప్షన్ మెంబర్ దలే చిట్టిబాబు, రామిశెట్టి చినబాబు, రామిశెట్టి బులిరామకృష్ణ, రెడ్నం వాసు, నిమ్మల చక్రం, ఉమ్మిడి తాతాలు, ఏలేటి శ్రీను, శెట్టి సుబ్బారావు, సూరయ్య, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హజరత్ మౌలానా వార్షికోత్సవం

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో శనివారం హజరత్ మౌలానా హాసిన్ బాబా 13వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మహ్మద్ బషీరుద్దీన్, రమిజా హాసిన్‌బాబా వార్షికోత్సవ ప్రార్థనలు చేపట్టారు.



వైభవంగా సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం

ఏలేశ్వరం: పట్టణంలోని 12వ మున్సిపల్ వార్డు సామంతులవారి వీధిలో శనివారం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామివార్ల ఆలయ ప్రారంభోత్సవం, స్వామి, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సామంతుల రామన్న దంపతుల నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు రాగా ముఖ్య అతిథులుగా అన్నవరం ట్రస్టుబోర్డు మెంబర్లు లయన్ కొత్త కొండబాబు, శింగిలిదేవి సత్తిరాజు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ నడిశెట్టి తిరుపతిరావు, పవనగిరి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ తణుకు వెంకటరామయ్య, రాచపల్లి శ్రీరమణసేవాశ్రమం స్వాములు శ్రీరామానంద స్వామి, నిర్మలానందమాతాజీ తదితరులు హాజరయ్యారు. ముందుగా ఉత్సవ, మూల విరాట్ విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు. వేదపండితులు గాదావజుల సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణమూర్తి తదితరుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలతో షిర్డీ నుంచి తీసుకువచ్చిన శ్రీసాయిబాబా విగ్రహంతో పాటు సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ, విఘ్నేశ్వరస్వామివార్ల విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు. ఆధ్యాత్మిక కళాకారుడు ఆలమూరి సుబ్బారావు, ఆలయ నిర్మాణ, విగ్రహాల శిల్పకళాబ్రహ్మ విరోధుల రాంబాబు, స్వాములను, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు సామంతుల సూర్యకుమార్, మూది నారాయణస్వామి, విశ్వహిందూ ధర్మరక్షణ సమితి ప్రముఖ్ లయన్ అలమండ దుర్గాప్రసాద్, లయన్ సామంతుల వెంకటేశ్వరరావు, పర్వత పూర్ణచంద్రప్రసాద్, అలమండ చలమ్మయ్య, సాబే తమ్మారావు, సామంతుల భాస్కరరావు, కొప్పుల బాబ్జి, ఎల్లపు సూర్యనారాయణ తదితర ప్రముఖులతో పాటు ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఆశ్రమ స్వామీజీలు, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యులు, భక్తులు

ఏలూరులో పర్యటించిన ఆర్డీవో

ప్రత్తిపాడు: పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు శనివారం మండలంలోని ఏలూరు గ్రామంలో పర్యటించారు. ఏలూరులో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభకు విచ్చేసి మాట్లాడారు. లబ్ధిదారులు గృహనిర్మాణ పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా గజ్జనపూడి, శరభవరం, చింతలూరులో కూడా గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లో తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	నక్షత్రం

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

ఇన్‌స్పైర్‌కు జగ్గంపేట విద్యార్థిని ఎంపిక



జగ్గంపేట: కేంద్ర ప్రభుత్వమిచ్చే ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌లకు స్వామి వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని తమ్మనభవానీ లక్ష్మీదీప్తి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ రఘురామ్ తెలిపారు. ఇంటర్మీడియట్‌లో 985 మార్కులు సాధించినందుకు స్కాలర్‌షిప్‌కు ఎంపికైందని ఏటా రూ.80 వేలు చొప్పున ఐదేళ్లపాటు ఈ స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. భవానీలక్ష్మీదీప్తిని డాక్టర్ రఘురామ్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

జగ్గంపేటలో బంద్

కాపు జేఏసీ నాయకుల ఆందోళన



జగ్గంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

జగ్గంపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన నిరవధిక పాదయాత్రను అడ్డుకోవడాన్ని వ్యతి రేకిస్తూ శనివారం జగ్గంపేటలో కాపు జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. తుమ్మలపల్లి రమేష్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నికల ముందు చంద్రబాబు అధికారంలోకి రావడం కోసమే కాపులను బీసీల్లో చేరుస్తామని హామీలిచ్చి ఇప్పుడు తుంగలోకి తొక్కారని విమర్శించారు. హామీల అమలు కోసం ముద్ర గడ పాదయాత్ర చేస్తాననంటే పోలీసులతో అడ్డుకుంటు న్నారన్నారు. కాపుల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు. బంద్ కారణంగా జగ్గంపేటలో షాపులన్నీ మూతబడ్డాయి. కార్యక్రమంలో నక్కా సత్తిబాబు, కర్రి శ్రీను, నీలం వీరబాబు, వత్సవాయి బాబు, మాదావరపు వీరబాబు, గోకాడ ప్రసాద్, గంధం లక్ష్మణ్, కురుమళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

రాహుల్‌గాంధీపై దాడి అప్రజాస్వామికం

కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి

జగ్గంపేట: ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై దాడి అప్రజాస్వామికమని ఆ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్ అన్నారు. ఈఘటనను నిరసిస్తూ శనివారం శివగణేష్ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం విగ్రహం వద్ద నల్లజెండాలతో మండల అధ్యక్షుడు వత్సవాయి బాబు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడబాల కుందరాజు, నక్కా సత్తి బాబు, చంద్రమౌళి చిన్నా, నకిరెడ్డి ప్రసాద్, నకిరెడ్డి చక్రం, ఏవి సుధాకర్, కాటే జయ, వడ్లపాటి జయ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో విశ్వేశ్వర రావు

గృహశాఖ గ్రామసభలు

కిర్లంపూడి: మండలంలోని రామకృష్ణాపురం, గోనేడ, కృష్ణవరంపంచాయతీల్లో శనివారం గృహనిర్మాణ శాఖ గ్రామసభలు జరిగాయి. సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఏఈ సత్యనారాయణ ప్రజాసాధికార సర్వే-2016లో జాబితా ఆధారంగా గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఏవో మూడు బృందాలుగా ఈప్రాంతాల్లో గ్రామసభలు నిర్వ హించారన్నారు. కృష్ణవరం గ్రామసభకు పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు విచ్చేశారు. గృహాలు నిర్మించుకునేందుకు అర్హులు, అనర్హులను గ్రామసభల్లో గుర్తిస్తారన్నారు. లబ్ధిదారులు గ్రామసభలకు హాజరుకావాలన్నారు. కార్య క్రమంలో ఎంపీటీసీలు, కార్యదర్శులు, వీఆర్వోలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామలింగేశ్వర రావు

మద్యాన్ని నిషేధించాలి: కర్నాకుల

జగ్గంపేట రూరల్: మద్యాన్ని పూర్తిగా నిషేధించాలని ఏపీ రైతు కూలీసంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాకుల రామలింగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని రామవరం శివారున రంగవల్లినగర్‌లో ప్రగతిశీల మహిళా సంఘం(స్త్రీవిముక్తి) ప్రసన్నలక్ష్మి అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గుళ్లు, బడులు, ఇళ్లకు మధ్యలో మద్యం షాపులు, బార్ల నిర్వహణ జరపరాదని చట్టం చెపుతున్నా.. ధిక్కరించి మద్యంషాపులు నిర్వహిస్తున్నారన్నారు. జగ్గంపేటలో సాయిబాబా ఆలయానికి పక్కనే మద్యంషాపు ఏర్పాటు చేయడం, కొద్దిదూరంలో ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా మరో బ్రాందీ షాపు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిపై సంబంధితాధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.దుర్గ, అరవాలమ్మ, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటి ఆవరణలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు జేఏసీ నాయకులు, కాపు యువతతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి ఇంటి ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. సీఎం చంద్రబాబు బుద్ధి మారాలని నిరసన తెలిపారు. కాపులకు ఇచ్చిన హామీలు కొవ్వొత్తిలా కరిగిపోయాయని కాపు జేఏసీ నాయకులు మండిపడ్డారు. ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాశ్, వాసిరెడ్డి ఏసుదాసు తదితరులు ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. హోంమంత్రి చినరాజప్ప అర్థంలేని మాటలు కాపు జాతిని కించపరిచేలా ఉన్నాయన్నారు. హోంమంత్రి పదవి కాపాడుకోవడం కోసం సీఎం తొత్తుగా మారరని విమర్శించారు.

'ఎమ్మార్ టీకాలు వేయించండి'

గోకవరం: ప్రాణాంతక వ్యాధులు సోకకుండా పిల్లలకు ఎమ్మార్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీడీవో కె.రత్నకుమారి అన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం మీజెల్స్-రుబెల్లా (ఎంఆర్) అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని 15ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎమ్మార్ టీకాలు అందించాలన్నారు. ఎంఈవో బి.గౌరమ్మ మాట్లాడుతూ ఎ మ్మార్ టీకాలు పిల్లలందరికీ వేసేలా ఉపాధ్యాయులు సహకారాన్ని అందించాలన్నారు. పల్స్ పోలియో విజయవంతమవ్వడానికి విద్యాశాఖ నుంచి ఎంత సహకారం అందుతుందో ఎమ్మార్ వ్యాక్సిన్‌లో అదే తోడ్పాటును అందిస్తామన్నారు. కొత్తపల్లి ప్రభుత్వాసుపత్రి ఎంపీహెచ్‌ఈవో వైఎస్ నాయుడు మాట్లాడుతూ మండలంలో ఆగస్టు 2, 3 వారాలలో పాఠశాలల వద్ద, 3, 4 వారాలలో అంగన్‌వాడీ కేంద్రాల వద్ద 9 నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రావు

భవిష్యత్ పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీర్లదే

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓఎన్‌జీసీకి చెందిన రిటైర్డ్ జనరల్ మేనేజర్ డాక్టర్ జీఎన్ రావుతో పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్టు ఆ సంస్థల వైస్ చైర్మన్ ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. డాక్టర్ జీఎన్ రావు మాట్లాడుతూ పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీరింగ్ రానున్న వందేళ్ల వరకు కృష్ణా, గోదావరి బేసిన్‌లో తన ప్రత్యేకత చాటుకుంటుందన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లోనే పెట్రోలియం, పెట్రోకెమికల్‌కు సంబంధించిన ఎన్నో పరిశ్రమలు రానున్నాయని భవిష్యత్‌లో భూగర్భ వనరులపై యావత్ ప్రపంచం ఆధారపడి మనుగసాగించే తరుణం వచ్చేసిందన్నారు. కార్య క్రమంలో డైరెక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పెట్రోలియం టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్.గిరిప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి శ్రావన్‌కుమార్

విద్యార్థులు విద్యలో రాణించాలి

కిర్లంపూడి: విద్యార్థుల భవిష్యత్ వారి చేతుల్లోనే ఉందని, విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రత్తిపాడు కోర్టు జడ్జి శ్రావణ్‌కుమార్ అన్నారు. కిర్లంపూడి జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ దొరబాబు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో రాణించి ఉద్యోగావకాశాలు పొంది భవిష్యత్‌లో స్థిరపడాలన్నారు. కాలేజీల్లో ర్యాగింగ్ వంటి దుశ్చర్యలకు పాల్పడి భవిష్యత్ పాడుచేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది సతీష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చంటిబాబు కుటుంబానికి పరామర్శ

జగ్గంపేట రూరల్: ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటిబాబు తల్లి, టీడీపీ సీనియర్ నాయకుడు సతీమణి అన్నపూర్ణ పెద్దకార్యం శనివారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై అన్నపూర్ణ చిత్రపటం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించి పెద్దకార్యంలో పాల్గొన్నారు. కేంద్ర మాజీమంత్రి ఎంఎం పళ్లంరాజు, కాంగ్రెస్ జగ్గంపేట ఇన్‌చార్జి మరోతి శివగణేష్, కాంగ్రెస్ నాయకులు చంటిబాబు, రామస్వామిని పరామర్శించారు.



ఘనంగా తైలాభిషేక పండుగ

జగ్గంపేట: స్థానిక బైబిలు మిషన్ బేతేలు స్వస్థతశాలలో తైలాభిషేక పండుగ శనివారం ఘనంగా జరిగింది. బైబిల్‌మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ. డాక్టర్ జి.ఆర్ ఇమ్మానుయేల్ వాక్యోపదేశమందించారు. అనంత రం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. స్వస్థత శాల నిర్వాహకులు రెవ. బి.శామ్యూల్ క్రిష్టాఫర్, పుష్పామణి, పాస్టర్ బ్లెస్సీఎలీషా, బ్రదర్ జాన్ క్రిష్టాఫర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.



తైలాభిషేకం పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

జగ్గంపేట

స్ర్కీన్-1	ఫిదా
స్ర్కీన్-2	దర్శకుడు
రాజవేణి	ప్రేమలీల పెళ్లిగోల
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	గౌతమ్‌నంద

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!



జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.

"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.

2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.


'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'

"నేను మారినపుడు మారిపోతూ, నేను తలూపినపుడు తనూ తలూపుతూ ఉండే స్నేహితుడు నాకు అవసరం లేదు. నా నీడ ఆ పనిని ఇంకా మెరుగ్గా చేస్తుంది"
- ఫ్లుటార్క్, గ్రీకు తత్త్వవేత్త


"నా వెనక నడవకు - నేను నీకు దారి చూపించలేక పోవచ్చు. నా ముందు నడవకు - నేను నిన్ను అనుసరించకపోవచ్చు. నా జతగా నడు, నా స్నేహితుడిగా ఉండిపో"
- ఆల్బర్ట్ కేమస్, రచయిత, తత్త్వవేత్త

"నీ తప్పును, నీ తెలివితక్కువ పనులను నీ ముందుంచేవాడే నిజమైన స్నేహితుడు."
- బెంజిమిన్ ఫ్రాంక్లిన్


"నీవుంటే వేరే కనులెందుకు
నీకంటే వేరే బతుకెందుకు
నీ బాటలోని అడుగులు నావి
నా పాటలోని మాటలు నీవి"
- సి. నారాయణరెడ్డి



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

నవ్వుల్ నవ్వుల్



సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రితికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter listen love share together trust

f	r	i	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	l
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	e	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	l	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	i	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

a cupcake for the teacher

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

రెండు తప్ప

(ఒకటవ పేజీ తరువాయి)

నిర్వహించడంపై స్పష్టత వచ్చింది. తాజా నోటిఫికేషన్ ప్రకారం 50 డివిజన్లకు గాను గంగనాపల్లి టీచర్స్‌కాలనీ, స్వామినగర్, ఎస్.అచ్యుతాపురం గ్రామాలను చేర్చిన 42, 48 డివిజన్లకు ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ నెల ఒకటో తేదీన విడుదల చేసిన జీవో నెం.298లో పొందుపరిచిన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు యథాతథంగా వర్తించనున్నాయి. మూడు విలీన గ్రామాలను తప్పించి కార్పొరేషన్ ఎన్నికలను యథావిధిగా నిర్వహించాలని ఈ నెల 4న హైకోర్టు జడ్జి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చిన తర్వాత ఈ రెండు డివిజన్లకు ఎన్నికలు నిర్వహించవచ్చు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 7వ తేదీ ఉదయం 11 నుంచి రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుంది. 11వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ నిర్వహించనున్నారు. 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఏ బూత్‌లోనైనా అవసరమైతే ఈ నెల 31న రీపోలింగ్ నిర్వహించనున్నారు. సెప్టెంబరు 1న కౌంటింగ్ చేసి, ఫలితాలు ప్రకటిస్తారు. మొత్తం 50 డివిజన్లలో 25 డివిజన్‌లకు మహిళలకు, 25 డివిజన్‌కు పురుషులకు కేటాయించారు. ఎస్టీలకు ప్రకటించిన 1 డివిజన్ జనరల్‌కు, ఎస్సీలకు ప్రకటించిన 4 డివిజన్లలో 2 జనరల్, 2 మహిళలకు, బీసీలకు కేటాయించిన 17 డివిజన్లలో 9 జనరల్, 8 మహిళలకు కేటాయించారు. మిగిలిన డివిజన్లలో 15 మహిళా జనరల్, 13 అన్‌రిజర్వ్‌డ్ జనరల్‌కు కేటాయించారు. మొత్తం 2 లక్షల 37 వేల 844 మంది ఓటర్లకుగాను, లక్షా 17 వేల 113 మంది పురుష ఓటర్లు, లక్షా 20 వేల 645 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికల నుంచి మినహాయించిన 42వ డివిజన్‌లో 2803 ఓటర్లు ఉండగా, 1321 మంది పురుష ఓటర్లు, 1482 మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 48వ డివిజన్‌లో 6045 మంది ఓటర్లు ఉండగా, 3036 మంది పురుష ఓటర్లు, 3009 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

ఎవరికి ఏ డివిజన్ అంటే...

ఎస్టీలకు 6వ డివిజన్, ఎస్సీ జనరల్‌కు 19, 24 డివిజన్లు, ఎస్సీ మహిళలకు 7, 31 డివిజన్లు కేటాయించారు. అలాగే బీసీ జనరల్‌కు 14, 15, 16, 20, 22, 32, 18, 26, 13 డివిజన్లు కేటాయించగా, బీసీ మహిళలకు 10, 12, 25, 21, 37,42, 27, 33 డివిజన్లు కేటాయించారు. జనరల్ మహిళలకు 11, 39, 34, 44, 45, 23, 28, 38, 5, 36, 47, 41, 4,8, 40 డివిజన్లు కేటాయించగా అన్ రిజర్వ్‌డ్ జనరల్‌కు 35, 29, 43, 48, 17, 50, 1, 9, 3, 2, 30, 46, 49 డివిజన్లు కేటాయించారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం బీసీ మహిళకు కేటాయించిన 42వ డివిజన్, అన్ రిజర్వ్‌డ్ జనరల్‌కు కేటాయించిన 48వ డివిజన్‌ను ఎన్నికల నుంచి మినహాయించారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం 17 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా మరో 8 మంది అదనపు రిటర్నింగ్ అధికారులను నియమించారు.

నీళ్లోదిలారు!

(ఒకటవ పేజీ తరువాయి)

లేదు. ఎవరి ఇష్టం వారిది. వ్యాపారం చాలా ఈజీ కావడంతో పాటు లాభదాయకం కావడం వల్ల ఎక్కడపడితే అక్కడ ఇవి పుట్టుకొచ్చాయి. జిల్లాలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బీఐఎస్) సర్టిఫికెట్, ఐఎస్‌ఐ మార్కు ఉన్నవి కేవలం పది మాత్రమే. వేలాదిగా పుట్టుకొచ్చిన ఈ ప్లాంటులన్నీ అనధికారికమే.

ఎందుకిలా?

ఎక్కువ రోగాలకు కలుషితమైన నీళ్లే కారణమనే అవగాహన ప్రజల్లో పెరిగే కొలదీ రక్షిత మంచినీటి వినియోగం పెరుగుతోంది. గతంలో వేడిచేసి చల్లార్చి వడబోసి తాగేవారు. క్రమేణా మినరల్ వాటర్ పేరిట నీటిలోని అన్ని రకాల కలుషితాలతోపాటు లవణాలను కూడా వేరు చేసి మినరల్ వాటర్ మార్కెట్లోకి వచ్చింది. తాగటానికి ఇవి బాగుంటాయి. అందువల్ల అందరి దృష్టి వీటిపై పడింది. కానీ మార్కెట్లో ఈ నీటి లీటర్ బాటిల్ రూ.20 వరకూ అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో జనం బలహీనతలను పసిగట్టిన కొన్ని వర్గాలు మినరల్ వాటర్ ప్లాంటుపేరుతో జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అవతారమెత్తారు. వాస్తవానికి ఇవి మినరల్ ప్లాంట్లు కాదు. మున్సిపాల్టీలు, పంచాయతీలు ఆలం, క్లోరిన్ వంటి పదార్థాలతో కాస్త ఫిల్టర్ చేసిన నీళ్లవంటివే ఇవి. కొందరు నీటిని కొంచెం తెల్లగా ఉండేటట్టు చేస్తారు. వీటిని బాటిళ్లతోపాటు టిన్నులు రూపంలో ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ఇటీవల పాల దుకాణాల మాదిరిగా నీటి దుకాణాలు కూడా వెలిశాయి. 25 లీటర్ల నీరు రూ.30 వరకూ విక్రయిస్తారు. ప్లాంటు దగ్గరకో, విక్రయ కేంద్రం దగ్గరకో వచ్చి కొంటే ఒక ధర, ఇళ్లకు తీసుకొస్తే మరో ధర తీసుకుంటున్నారు. అపార్టుమెంట్లలో పైకి తీసుకురావాలంటే మరో ధర కూడా డిమాండ్ చేస్తున్నారు. ఇలా జిల్లాలో రూ. కోట్లాది రూపాయల నీళ్ల వ్యాపారం జరుగుతోంది. వ్యాపారం చేసుకుంటున్నారు సరే అనుకుంటే అసలు శుద్ధి చేయకుండానే నీటిని సరఫరా చేయడం గమనార్హం. చాలాచోట్ల గోదావరి నీరు కూడా ఇవ్వరు. బోరు నీళ్లు మాత్రమే ఇస్తున్నారు. వీటి ఏర్పాటుకు అనుమతి కూడా లేదు. అధికారులు కూడా చూసీచూడనట్టు ఊరుకుంటున్నారు. కొందరు లంచాలకు మరుగుతున్నారు.

ఏర్పాటు ఇలా..

ఎవరైనా వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవాలంటే విశాఖపట్నం కేంద్రంగా ఉన్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డు (బీఎస్‌ఐ) సర్టిఫికెట్ తీసుకోవాలి. సుమారు రూ.3.5 లక్షల వరకు అక్కడ కట్టవలసి ఉంటుంది. తర్వాత కాకినాడ కేంద్రంగా పనిచేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం నుంచి సర్టిఫికెట్ తీసుకోవాలి. అంతకు ముందు బోరు వేయాలంటే గ్రామాల్లో అయితే పంచాయతీ, భూగర్భజల శాఖ అధికారులు, రెవెన్యూ అనుమతి తీసుకోవాలి. వాల్టా చట్టం ప్రకారం 250 మీటర్లలోపులో ఒక బోరుకంటే ఎక్కువ ఉండకూడదు. నీరు కూడా బాగుండాలి. కానీ ఈ రకమైన అనుమతులు ఎవ్వరూ తీసుకోవడంలేదు. అధికారులకు లంచాలిచ్చి ఇష్టానుసారం ఎవరుపడితే వారు ఈ వ్యాపారం చేస్తున్నారు. నీళ్లప్రాయంగా మోసాలు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. ప్రజల జేబులు కొల్లగొడుతూ రోగాలు అంటగడుతున్నారు.

జిల్లాలో కేవలం 10 ప్లాంట్లు మాత్రమే అధికారికం

జిల్లాలో అధికారుల అనుమతిపొంది పెట్టినవి కేవలం 10 ప్లాంటు మాత్రమే ఉన్నాయి. రాజమహేంద్రవరంలో కేవలం రెండు మాత్రమే ఉన్నాయి. మిగతావన్నీ అనధికారిక ప్లాంటులే. నిబంధనలు పాటించినవే. కేవలం దొరికిన నీటిని దొరికినట్టు అమ్ముకునేవే . ఎక్కడపడితే అక్కడ ఐస్ పార్లర్లు తయారవడంతో ఐస్‌ఫ్యాక్టరీలకు డిమాండు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఇవన్నీ వాటర్ ప్లాంట్లుగా మారిపోయాయి. నీటి వ్యాపారం చేస్తున్నాయి. ఇంకా తెలివైనవాళ్లు కొందరు ట్రస్టులపేరిట ఈ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ ఉచితంగా నీళ్లు ఇవ్వాలి. కానీ వీళ్లు కూడా ధరకు అమ్మేస్తున్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరిట ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసినవి కూడా కొన్ని సరిగాలేవు.

పలు కేసులు నమోదు

జిల్లాలో నీటి అమ్మకాల మీద అజమాయిషీ లేదు. వాస్తవానికి ఎవరైనా వాటర్‌ప్లాంటు పెట్టుకోవాలంటే బీఎస్‌ఐ సర్టిఫికెట్‌తోపాటు ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ ఇచ్చే ఫుడ్‌సేఫ్టీ సర్టిఫికెట్ కూడా కావాలి. అంతేకాదు బోరు నుంచి నీరు తీసుకోవాలంటే వాల్టా చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలి. వీటిని పంచాయతీ, మున్సిపాల్టీ, భూగర్భజల శాఖ, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలి. కానీ ఎవ్వరూ పట్టించుకోవట్లేదు. విశాఖ నుంచి బీఐఎస్ అధికారులు అప్పుడప్పుడూ వచ్చి మామూళ్లు తీసుకుపోతుంటారు. బాగా ఫిర్యాదులు వస్తే, ఒకటో రెండో కేసులు నమోదు చేస్తారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు కేవలం అధికారికంగా ఏర్పాటు చేసిన ప్లాంట్లు మాత్రమే తనిఖీ చేస్తుంటారు. మిగతా వాటిని తమకు సంబంధం లేనట్టుగా చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నాణ్యతలేని నీళ్ల విక్రయ కేంద్రాలు, ప్లాంట్లు వేలాదిగా పుట్టుకొస్తున్నాయి. ఇటీవల బాగా ఒత్తిడి రావడం తో సుమారు 30 వరకు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కూడా రెండురకాలుగా పరిగణిస్తున్నారు. కొన్ని కోర్టులకు పంపిస్తారు. అక్కడ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుంది. కొన్ని జేసీ కోర్టుల్లో పెడతారు. ఆయన కేవలం జరిమానా వేసే అధికారం మాత్రమే ఉంది. కోర్టుల్లో పెట్టినవి కొన్ని నిలవడంలేదని అధికారులు వాదిస్తున్నారు. ఇటీవల సుమారు 30కి పైగా కేసులు నమోదు చేయగా, కొన్ని కోర్టు కొట్టివేసినట్టు అధికారుల కథనం. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిపెట్టకపోతే వట్టి నీళ్లతో వ్యాపారం చేయడంతో పాటు మున్సిపల్, పంచాయతీ వాటర్‌ను దోపిడి చేయడంతో పాటు భూగర్భ జలాలను కూడా హరించడం మరింత ఎక్కువవుతుంది. ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది.

ముంచిన మినుము

(ఒకటవ పేజీ తరువాయి)


అందుబాటులోకి రావడంతో కూలీలపై ఆధారపడక్కర్లేకపోవడం కూడా ఇటీవల మినుము సాగు పెరగడానికి ఓ కారణంగా చెప్పవచ్చు. గతేడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో బస్తా (100 కిలోలు) మినుముల ధర రూ. 12 వేల వరకు పెరిగింది. ధర బాగుందని రైతులంతా అమ్మేసుకున్నారు. ఏప్రిల్ నెలలో ఒక్కసారిగా బస్తా ధర రూ. 14,500 రికార్డు స్థాయికి పెరిగిపోయింది. ఈ ధర నిలకడగా లేకపోయినా.. కనీసం బస్తా రూ.10 వేలైనా ఉంటుందన్న ఆశతో ఇతర పంటలు సాగు చేయాలనుకున్న రైతులు కూడా మినుము సాగువైపు మొగ్గుచూపారు. 2016 ఏప్రిల్‌లో రూ. 14,500 ఉన్న బస్తా ధర.. నవంబరు, డిసెంబరు నాటికి రూ.7 వేలకి పడిపోయింది. రేటు పెరుగుతుందని ఆశతో ఉన్న రైతులు చాలామంది రూ.7 వేలకి కూడా అమ్ముకోలేదు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో రబీ మినుము కూడా చేతికొచ్చింది. అప్పటికే పాత మినుము నిల్వలు ఉండిపోయాయి. దీంతో ధరలు పెరగలేదు. మన జిల్లాలో పండే మినుము పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీలకు ఎగుమతి అయ్యేవి. ఇతర ప్రాంతాలలోనూ మినుము సాగు ఎక్కువగా ఉండటంతో ఆయా రాష్ట్రాలకు మన ఎగుమతులు గణనీయంగా తగ్గాయి. జిల్లాలో గండేపల్లి, రంగంపేట, జగ్గంపేట, గోకవరం, గొల్లప్రోలు, ప్రత్తిపాడు, కోటనందూరు, అడ్డతీగల, గంగవరం మండలాలలో ఎక్కువగా మినుము సాగు చేస్తున్నారు. దాళ్వా పంట కోసిన తర్వాత కోనసీమ, డెల్టాలలో మూడో పంటగా మినుము సాగు చేసేవారు. కూలీల ఖర్చు కూడా రాకపోవడంతో ఇటీవల రబీ తర్వాత మినుము సాగు గణనీయంగా తగ్గిపోయింది.

మినుము పండిన తర్వాత రెండు, మూడు నెలల వరకు నిల్వ ఉంటుంది. తర్వాత క్రమంగా పురుగుపట్టి (కేపు)పాడవుతుంది. గాదుల్లో నిల్వ చేసిన మినుమును ఎలుకలు పాడుచేస్తుంటాయి. ఐదారు నెలలుగా దాచిపెట్టిన రైతులు ఇపుడు తక్కువ ధరకు అమ్ముకోలేక.. అలా అని నిల్వ చేసుకోలేక ఆందోళన చెందుతున్నారు. రైతాంగానికి ఖరీఫ్ పెట్టుబడి సమయం కావడంతో ఇపుడు ఏదో ధరకు అమ్ముకునేందుకు చాలామంది ఎదురు చూస్తున్నారు. హైబ్రిడ్ రకాలైన టి-9, పియు-31 రకం మినుము బస్తా రూ. 4,600 నుంచి రూ. 4,800 వరకు ధర పలుకుతుండగా.. దేశవాళీ రకం మినుము బస్తా మాత్రం రూ. 3,900 ధరకే కొనుగోలు చేస్తున్నారు.

జిల్లాలో పెద్దాపురం, రాజమహేంద్రవరం, గొల్లప్రోలులలో ఎక్కువగా మినుము కొనుగోలు చేసే వ్యాపారులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో వ్యాపారులు వందల కొద్దీ బస్తాలు కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నారు. అలాగే పంట ఎక్కువగా ఉన్న రంగంపేట, గండేపల్లి, జగ్గంపేట, ప్రత్తిపాడు తదితర మండలాలలోనూ రైతుల వద్ద భారీగా మినుము నిల్వలు ఉండిపోయాయి. ఏ ధరకైనా అమ్ముకుందామనుకుంటున్నా కొనేందుకు వ్యాపారులు ముందుకు రావట్లేదు. పప్పుదినుసులకు జీఎస్టీ లేకపోయినా.. ప్యాకింగ్ చేసి విక్రయించే అపరాలు, పప్పులు సైతం జీఎస్టీ పరిధిలోకి వస్తాయి. కొనుగోలు చేసిన మినుము ఎక్కడ నిల్వ చేసుకోవాలన్నదానిపైనా వ్యాపారులు భయపడుతున్నారు. జీఎస్టీపై క్లారిటీ రాకపోవడం కూడా మినుము కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రావడంలేదని చెప్తున్నారు.


ధర పెరుగుతుందని నిల్వ చేసుకున్నాం..

వల్లభశెట్టి సత్యనారాయణ, మినుము రైతు, మల్లేపల్లి



గతంలో రూ.14 వేల వరకు కొన్నారు. ఈ ధర చూసి ఇతర పంటలు వేసేవాళ్లు కూడా మినుము సాగు చేశారు. ఎక్కువ పండినపుడూ బస్తా రూ 12 వేలకు కొన్నారు. దీంతో కనీసం పది వేలైనా అవుతుందని దాచిపెట్టాను. రెండు ఎకరాలలో సాగుచేస్తే 12 బస్తాల దిగుబడి వచ్చింది. పెట్టుబడే రూ. 40 వేల వరకు అయిపోయింది. ధర లేనపుడు ప్రభుత్వం కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 1, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నీచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

58మంది దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు : కలెక్టర్

కలెక్టరేట్: దివ్యాంగులకు ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ ఆధారంగా 58 మంది అర్హులైన వారిని ఎంపిక చేశామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందుతున్న వీరు పట్టుదల, కృషితో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాల్లో వికలాంగ సంక్షేమశాఖ నిర్వహించిన బ్యాగ్‌లాగ్ పోస్టుల భర్తీలో ఎంపికైన వారితో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. మనోధైర్యంతో పనిచేస్తే అంగవైకల్యాన్ని అధిగమించవచ్చని సూచించారు. ఎంపికైన వారిని కలెక్టర్ అభినందించారు. పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించి తాత్కాలిక జాబితా సిద్ధం చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సెప్టెంబరు మొదటివారంలో శాఖలకు కేటాయిస్తామన్నారు. ఉద్యోగాలు పొందినట్లు నియామక ఉత్తర్వులు జారీచేశామన్నారు. ఖాళీగాఉన్న మొత్తం 80పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేశామని వచ్చిన దరఖాస్తుల్లో అర్హులైన 66 మందిని ఎంపిక చేశామన్నారు. వీరిలో 50 మంది హాజరయ్యారన్నారు. మిగిలిన 8మందికి కౌన్సెలింగ్ చేసి ఎంపిక చేస్తామన్నారు. అందులో 30 పోస్టులు బధిరులకు 20 పోస్టులు, అంగవైకల్యం కలిగిన వారు 16 మందిని కౌన్సెలింగ్ చేసి ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో జేసీ2 రాధాకృష్ణమూర్తి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ కేవీవీ సత్యనారాయణ, ఎంపికైన అభ్యర్థులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా



ఉప్పాడ తీరంలో ఎగసిపడుతున్న సముద్రకెరటాలు

తీరంలో అలజడి

కొత్తపల్లి: ఉప్పాడ సముద్రతీరంలో కెరటాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనప్రభావంతో శనివారం మధ్యాహ్నం నుంచి కెరటాలు సాధారణ స్థాయి నుంచి మీటరు ఎత్తులో ఎగిసిపడుతున్నాయి. కొత్తపట్నం, సుబ్బంపేట, మాయాపట్నం గ్రామాల మధ్య కోత నివారణకు ఏర్పాటుచేసిన జియోట్యూబ్ టెక్నాలజీ రక్షణ గోడ నుంచి కెరటాలు ఎగిపడుతూ బీచ్‌రోడ్డును తాకుతున్నాయి. ఉప్పాడ నుంచి కోనపాపపేట తీరంలో మత్స్యకారులు శనివారం వేటకు వెళ్లేందుకు సాహసించలేదు. సాయంత్రం అయ్యే కొద్దీ సముద్రంలో పోటుపాట్లు ఏర్పడే సమయాల్లో సముద్రకెరటాల ఉధృతి పెరిగే అవకాశం ఉందని మత్స్యకారులు చెబుతున్నారు. ఉప్పాడ నుంచి కాకినాడకు బీచ్‌రోడ్డు మీదుగా వెళ్లే ప్రయాణికులు కెరటాలు విరుచుకుపడటంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

రేపు సత్యదేవుని ఆలయం మూసివేత

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని ఆలయం సోమవారం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేయనున్నట్లు ఈవో జగన్నాధరావు తెలిపారు. ఈగ్రహణం రాత్రి 10.50నిమిషాలకు ఏర్పడుతుందని దీంతో స్వామివారి సర్వదర్శనాలు, వ్రతాలు, పూజలు, కల్యాణం, ప్రసాదం విక్రయాలను ఉదయం 11గంటల వరకు జరిపించి ఆలయం మూసివేయాలని వైదిక కమిటీ సూచనతో ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. మంగళవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఉదయం 7గంటల నుంచి సర్వదర్శనాలు, వ్రతాలు యథావిధిగా ప్రారంభమవుతాయని భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈవో కోరారు.

ఒక్కటయ్యారు..





ఫ్రాన్స్ అబ్బాయితో యానాం అమ్మాయి వివాహం కాకినాడలో జరిగింది. కాకినాడ నాగమల్లితోట జంక్షన్ సమీపంలో ఓ ఫంక్షన్ హాలులో ఫ్రాన్స్‌కు చెందిన ఆంటోనీతో యానాంకు చెందిన వెంకట పద్మ వివాహం హిందూ సంప్రదాయ ప్రకారం ఘనంగా జరిగింది. ఫ్రాన్స్ దేశస్థులు, సినీనటుడు రాజీవ్ కనకాల, యాంకర్ సుమ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

\- కాకినాడ

అకాడమీలకు ప్రోత్సాహం

జిమ్నాస్టిక్స్ అకాడమీకి రూ.కోటి 20లక్షల క్రీడా పరికరాలు

శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ టెక్నికల్ రమణ

కాకినాడ స్పోర్ట్స్: కాకినాడ క్రీడా మైదానంలో త్వరలో ప్రారంభంకానున్న జిమ్నాస్టిక్స్ అకాడమికి రూ.కోటి 20లక్షల విలువైన అంతర్జాతీయ స్థాయి క్రీడాపరికరాలు అందిస్తున్నట్లు శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ టెక్నికల్ ఎస్‌వీ రమణ తెలిపారు. శనివారం జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అకాడమిలకు క్రీడాకారిణుల ఎంపికలకు కన్వీనర్‌గా విచ్చేసిన ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ జిమ్నాస్టిక్స్‌తోపాటు జూడో వెయిట్ లిఫ్టింగ్ అకాడమిలు కూడా ఈనెల 15వ తేదీకి ప్రారంభం కానున్నాయన్నారు. జూడో అకాడమి నిమిత్తం రూ.2కోట్లతో మల్టీ పర్పస్ హాలు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు, కాకినాడ విశాఖలో బాలికల అకాడమిలు, అనంతపురం, నర్సారావుపేట, గుడివాడలో బాలుర అకాడమిలు ఈనెల 15కి ప్రారంభం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 7ఏజెన్సీ మండలాల్లోనూ 45పాఠశాలల్లో క్రీడామైదానాల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.5లక్షల చొప్పున మంజూరయ్యాయని, త్వరలో ఈపనులు ప్రారంభమవుతాయన్నారు. మిగిలిన మండలాల్లో 220పాఠశాలలకుగాను 142 పాఠశాలల్లో ఇప్పటికే పనులు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా క్రీడామైదానాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

శ్రీకాకుళం, చిత్తూరు, కృష్ణా, కడప జిల్లాల్లో ప్యాబ్రికేటెడ్ భవనాలనిర్మాణాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. కాకినాడ క్రీడామైదానంలో ఉన్న ఇండోర్‌హాలు, గ్యాలరీ హాలు, పాతజిమ్‌హాలు, స్విమ్మింగ్‌పూల్‌లో రెన్నోవిషన్ పర్కుల నిమి త్తం రూ.2కోట్లు మంజూరయ్యా యన్నారు. హాకీ ఎస్ట్రోటర్ఫ్ పను లు కూడా త్వరలో ప్రారంభమవుతాయన్నారు. 2019 జాతీయ క్రీడలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం నూతనంగా ప్రారంభమవుతున్న అకాడమిలలో క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈఅకాడమిలకు జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కూడా ఎంపిక చేసేవిధంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, శాప్ ఎండీ, ఛైర్మన్ బంగార్రాజు ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఇన్స్యూల్ ప్రోగ్రామ్ పథకంలో భాగంగా రాజమండ్రిలో అథ్లెటిక్స్ శిక్షణ ఈ నెలలో ప్రారంభమవుతుందన్నారు.





ఎస్వీ రమణ
శాప్ ఏడీ టెక్నికల్

రాష్ట్రస్థాయి అకాడమీలకు క్రీడాకారుల ఎంపికలు

ప్రతిభావంతులకు ఉజ్వల భవిష్యత్తు

శాప్ ఏడీ టెక్నికల్ రమణ

ప్రతిభ ఉండి క్రీడల్లో రాణించాలనుకునే వారికి అవకాశాలకు కొదవ లేదని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) అసిస్టెంట్ డైరెక్టర్ టెక్నికల్, ఎంపికల కన్వీనర్ ఎస్‌వీ రమణ అన్నారు. జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో కాకినాడ క్రీడా మైదానంలో శనివారం రాష్ట్రస్థాయి అకాడమిలకు క్రీడాకారిణిల ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్వీ రమణ మాట్లాడుతూ అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, జూడో, వెయిట్‌లిఫ్టింగ్ అకాడమిలకు క్రీడాకారిణిల ఎంపికలు కాకినాడలో జరుగుతున్నాయన్నారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారిణిలలో ప్రతిభ చూపిన వారిని ఈ అకాడమికి ఎంపిక చేస్తామన్నారు. డీఎస్‌డీవో సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ కాకినాడలో ప్రారంభం కానున్న జిమ్నాస్టిక్స్ జూడో, వెయిట్‌లిఫ్టింగ్ అకాడమిలకు ఒక్కొక్క క్రీడా విభాగంలో 20 మంది చొప్పున ఎంపిక చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారిణిలకు మెడికల్ టెస్ట్‌లు నిర్వహించి జనన, జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి మెరిట్, పార్టిసిపేషన్ పత్రాలను పరిశీలించారు. బ్యాటరీ టెస్ట్‌లలో భాగంగా ఎత్తు, బరువు, వెర్టికల్ జంప్ పరీక్షలను నిర్వహించారు. మధ్యాహ్నం షెటిల్ రన్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, బాల్‌త్రో, 800 మీటర్ల పరుగు పందెం పరీక్షలను నిర్వహించారు. అథ్లెటిక్స్ విభాగంలో 31, జిమ్నాస్టిక్ విభాగంలో 7, జూడో విభాగంలో 24, వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో 26 మంది హాజరయ్యారు. ఎంపికల ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం తరపున ఉపాధ్యక్షులు బడేటి వెంకటరామయ్య, జిమ్నాస్టిక్ సంఘ కార్యదర్శి శ్రీరామరాజు, ఇండియన్ రైల్వే అథ్లెటిక్స్ కోచ్ ఎన్.రామిరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) అథ్లెటిక్స్ కోచ్ వినాయక్‌ప్రసాద్, జాతీయ జూడో ప్లేయర్ మీనా, శాప్ సీనియర్ జిమ్నాస్టిక్ కోచ్ ఎల్‌వీ రమణ, వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ ఎం.రమేష్, జూడో కోచ్, శేషగిరి, జిమ్నాస్టిక్ కోచ్ సురేష్, జూడో సంఘ కార్యదర్శి వెంకటరమణ, డీఎస్ఏ కోచ్‌లు సతీష్‌కుమార్, సురేష్, చిన్నారి, నాగేంద్ర, మనోవర్, రాజు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో గైట్ విద్యార్థికి స్వర్ణపతకం

రాజానగరం: తమ కళాశాలలోని మెకానికల్ విభాగం విద్యార్థి తుమ్మల శివప్రసాద్ రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సూర్యనారాయణరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో 65కిలోల విభాగంలో ప్రతిభ కనబర్చినందుకుగానూ ఈ పతకం లభించిందన్నారు. గుంటూరుజిల్లా తంగేడ గ్రామానికి చెందిన శివప్రసాద్ చిన్నతనం నుంచి విద్యతోపాటు ఆటపాటల్లో సైతం చురుకుగా ఉండటం గర్వించదగిన విషయంగా పేర్కొన్నారు. మూడేళ్లుగా జేఎన్టీయూకే తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సూర్యనారాయణరాజు తెలిపారు. అనంతరం క్రీడాకారుడు శివప్రసాద్ మాట్లాడుతూ 2016 సంవత్సరంలో రాష్ట్రస్థాయిలోనూ, జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించానన్నారు. ఈఏడాది స్వర్ణపతకం సాధించినట్లు శివ చెప్పారు. భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయిలో పతకాలు సాధించడానికి కృషిచేస్తానన్నారు. తన తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది ప్రోత్సాహం తనకు ఎంతోగానో సహకరిస్తుందని శివప్రసాద్ హర్షం వ్యక్తంచేశాడు. ఈసందర్భంగా శివప్రసాద్‌ను కళాశాల అధ్యాపకులు, క్రీడాకారులు, తోటి విద్యార్థులు అభినందించారు.



క్రీడా కారుడు శివప్రసాద్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నేడు ముత్యాలమ్మ జలకం



అంబాజీపేట: నందపూడిలో ఆదివారం గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ జలకం వైభవంగా నిర్వహించన్నుట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జలకం సందర్భంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు అమ్మవారి ఉత్సవాలను నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

● మినీ ఇంటర్వ్యూ



ఉపాధి వేతనాల పెంపుదలకు కృషి

పేరాబత్తుల వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ జేఈ

● **ఉపాధి కూలీలకు సగటు వేతనం ఎంత మేర వస్తోంది?**

మండలంలో ఉపాధి కూలీలకు సగటు వేతనం కింద రూ.164 చెల్లిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రూ.197 చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

● **ప్రస్తుతం ఎంత మందికి ఉపాధి కల్పిస్తున్నారు?**

వర్షాకాలం కావడంతో ఉపాధి పనులు మందగించాయి. ప్రస్తుతం మండలంలో 150 మంది మాత్రమే పనిచేస్తున్నారు. రైతుల కోరిక మేరకు గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులు చేపడుతున్నాం.

● **ప్రస్తుతం సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారా?**

వచ్చే ఏడాది బడ్జెట్ కోసం సెప్టెంబరు నెల నుంచి సిబ్బందికి శిక్షణ ఇచ్చి గ్రామస్థాయిలో ఉపాధి పనులను గుర్తిస్తాం. జంగిల్ క్లియరెన్స్ పనులు మంజూరైతే ఉపాధి కూలీలకు మరిన్ని పనులు లభించే అవకాశముంది.

● అమలాపురం రూరల్

సెల్ టవర్ పనుల అడ్డగింత

అల్లవరం: సెల్ టవర్ నుంచి విడుదలయ్యే రేడియేషన్ కారణంగా చిన్నారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున వెంటనే నిలుపుదల చేయాలని బోడసకుర్రు గ్రామస్థులు కలెక్టర్‌కు, అధికారులకు ఫిర్యాదు చేశారు. బోడసకుర్రులో జడ్పీ హైస్కూల్ పరిధిలో చుండూరు రెడ్డి స్థలంలో ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణపనులను శనివారం ప్రజలు అడ్డుకున్నారు. దీంతో పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. టవర్ నిర్మించకుండా చర్యలు తీసుకోవాలని మానుపాటి అమ్మాజీ, బండారు సతీష్, జి.ప్రసాద్, ఎస్.ఏడుకొండలు, జి.పైలమ్మ, మానుపాటి పార్వతి, అనంతసాయిప్రసాద్ తదితరులు ఫిర్యాదులో కోరారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వైశాఖం
స్క్రీన్-2 బాహుబలి
గణపతి నిన్నుకోరి
రమా శమంతకమణి
శేఖర్ స్క్రీన్-1 శమంతకమణి
స్క్రీన్-2 మాయామాల్
శ్రీలలిత దువ్వాడ జగన్నాథం
వెంకటరామ దండుపాళ్యం-2
వెంకటరమణ ఫిదా

గృహ శంకుస్థాపనలకు శ్రావణం అనుకూలం

హౌసింగ్ పీడీ వీరేశ్వరప్రసాద్



శంకుస్థాపన పనులు పర్యవేక్షిస్తున్న హౌసింగ్ పీడీ, ఆర్డీవో

అమలాపురంరూరల్: గృహ నిర్మాణాల శంకుస్థాపనలకు శ్రావణమాసం ఎంతో అనువైనదని గృహ నిర్మాణ రుణాల మంజూరైన వారంతా శంకుస్థాపనలు చేసే విధంగా క్షేత్రస్థాయి అధికారులంతా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వీరేశ్వరప్రసాద్ సూచించారు. నల్లమిల్లి, సమనస గ్రామాల్లో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద మంజూరైన గృహాల శంకుస్థాపన కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్‌యోజన(ఎన్టీఆర్ గ్రామీణ) పథకం కింద జిల్లాలో 14,189 గృహాలకు రుణాలు మంజూరు చేశామన్నారు. అయితే వాటిలో అత్యధికంగా 10,400 గృహాలు అమలాపురం డివిజన్‌లోనే మంజూరు చేసినట్లు పీడీ తెలిపారు. 2011లో నిర్వహించిన సర్వే ఆధారంగా చెక్‌డేటా ప్రకారం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద ఒక్కో ఇంటికి రూ.2 లక్షలు చొప్పున రుణం అందిసున్నట్లు వివరించారు. జిల్లాలోనే అత్యధికంగా అమలాపురం డివిజన్‌లో చెక్‌డేటాలో గృహాలు నిర్మించుకోలేని నిరుపేదల సంఖ్య ఎక్కువగా ఉందని గుర్తించామన్నారు. చెక్‌డేటా ఆధారంగా గృహనిర్మాణాలకు రుణాలు మంజూరు చేయనున్నట్టు ప్రకటించారు. ప్రజా సాధికారిక సర్వేలో 4.99 లక్షల కుటుంబాలకు గృహాలు లేవని నమోదైందని ఈనెల 11వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లోను గ్రామసభలు నిర్వహించి గృహాలు లేని నిరుపేదలకు గృహనిర్మాణ రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం

నిరుపేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో లబ్ధిదారులు సత్వరం గృహాలను నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, గృహనిర్మాణశాఖ పీడీ జి.వీరేశ్వరప్రసాద్ సూచించారు. నల్లమిల్లి, సమనస గ్రామాల్లో పీఎంఏవై(ఎన్టీఆర్) పథకం కింద మంజూరైన గృహాలకు శనివారం శంకుస్థాపన చేశారు. మండల పరిధిలో 1339 గృహాలు మంజూరు కాగా, గ్రామాలవారీగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహనిర్మాణశాఖ ఈఈ బి.సుధాకర్‌పట్నాయక్, డీఈ ఐ.రామచంద్రరావు, జేఈ బి.సువర్ణరాజు, సర్పంచ్ గోకరకొండ సుగుణ, గోకరకొండ వాసు, కార్యదర్శి రెడ్డి శిరీష పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు



విరాళాలు అందిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్: సుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం దాతలు రూ.1,57,696 విరాళంగా అందజేసినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి వీవీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ది సెంట్రల్ డెల్టా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ రూ.1,11,116 విరాళం అందించగా, కోసూరి సూర్యనారాయణాచారి, బొర్రా నాగేశ్వరరావు, నూకల వెంకన్నలు రూ.10,116 చొప్పున విరాళం అందించారు. వీరమల్లు వెంకటేశ్వరరావు సతీమణి మాణిక్యాంబ రూ.11,116, గునిశెట్టి త్రిమూర్తులు రూ.5,116 విరాళంగా అందించారు. దేవస్థానం చైర్మన్ పెద్దిరెడ్డి సాయిపుల్లయ్యానాయుడు, ధర్మకర్తలు బయ్యావరపు సత్యకృష్ణవర్మ, అరిగెల నాని, యర్రంశెట్టి మూర్తి, అరిగెల వెంకన్నాయుడులు పాల్గొన్నారు. ఈనెల 11న శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నామని కార్యనిర్వహణాధికారి మూర్తి, కె.శ్రీహరి తెలిపారు.

కార్మికుల కోసం పలు పథకాలు

అమలాపురంటౌన్: కార్మికులంతా సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలని ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమబోర్డు సభ్యుడు గళ్లా రాము సూచించారు. భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అమలాపురం కార్మికశాఖ కార్యాలయంలో కార్మికశాఖ సహాయ అధికారి బి.బాలాత్రిపురసుందరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్మికశాఖ ద్వారా గుర్తింపుకార్డు పొందేందుకు కార్మికుడిగా రిజిస్టర్ చేయించుకోవాలని, ఇందుకోసం ఫారమ్-27, పాస్ట్‌పోర్టు సైజ్ ఫొటోలు రెండు, అనుభవ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా నకలు, రూ.110 చలానా, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లను అందించాలన్నారు. సంఘం నాయకులు శీలం రమేష్, పేరాబత్తుల అన్నవరం, లంక వెంకటశ్రీదొర, సవరపు మాణిక్యం, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, పెట్టా నాగవీర వెంకటసత్యనారాయణ, గంజా శ్రీనివాస్ పాల్గొన్నారు.



దరఖాస్తులు అందిస్తున్న కార్మికులు

రైల్వేలైన్ సర్వే పనులను సత్వరం పూర్తిచేయాలి



మ్యాప్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్

అమలాపురంరూరల్: కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా భూమి సర్వే పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ ఆదేశించారు. అమలాపురం మండల పరిధిలోని కామనగరువు శివారు ఎత్తురోడ్డు సమీపంలో రైల్వేలైన్ భూమి సర్వే పనులను ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమేర సర్వే నిర్వహించారని ప్రశ్నించగా, ఆరు కిలోమీటర్ల మేర సర్వే పూర్తయిందని, మరో ఏడు కిలోమీటర్ల వరకు సర్వే చేయాల్సి ఉందని అమలాపురం, ముమ్మిడివరం సర్వేయర్లు విప్పర్తి శ్రీనివాసరావు, జేకేడీ ప్రసాద్ వివరించారు. ఎత్తురోడ్డు నుంచి భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల పక్క నుంచి పేరూరు మీదుగా సర్వే చేయాల్సి ఉందని వివరించారు. తహసీల్దార్ వెంట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు, వీఆర్వో కల్వకొలను వెంకటరమణ(బాబు) పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఖాతాలు హ్యాకింగ్ బారిన పడకుండా రక్షణ



అవగాహన కల్పిస్తున్న అవినాష్

అమలాపురం రూరల్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న కొన్ని నష్టాలను అధిగమించేందుకు రెడ్‌హేడ్ అకాడమీ రక్షణ చర్యలకు శ్రీకారం చుట్టిందని ఆసియా పసిఫిక్ హెడ్ పీవీ అవినాష్ తెలిపారు. ఆన్‌లైన్ ఖాతాలు హ్యాకింగ్ బారిన పడకుండా లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో రక్షణ చర్యలు తీసుకునే విధానాలను విద్యార్థులకు వివరించారు. భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ బహుళజాతి సంస్థ రెడ్‌హేడ్ శనివారం అకాడమీని స్థాపించింది. ఈసందర్భంగా అవినాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలను ఎంపిక చేసుకుని వాటిలో మౌలిక సదుపాయాలను పరిగణనలోకి తీసుకుని విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా అకాడమీ కృషి చేస్తుందన్నారు. విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం వెంకటరాజేష్, వైస్‌చైర్మన్ బోనం కృష్ణసతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎంవీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మదన్, సీఎస్ఈ విభాగాధిపతి రామ్‌కుమార్, టీపీవో కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైభవంగా శనిత్రయోదశి పూజలు




మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమలాపురంరూరల్: బండారులంక బిళ్లవారి వీధిలో పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శని త్రయోదశి పూజలను ప్రత్యేకంగా నిర్వహించారు. శ్రీ శ్రీనివాసా బాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. శని త్రయోదశి పూజల్లో పాల్గొన్న భక్తులకు బాలమిత్రసంఘం ఆధ్వర్యంలో పూలమొక్కలు, రాఖీలు, స్వామివారి చిత్రపటాలను పంపిణీ చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపట్ల కృష్ణరామ్మోహనరావు(బాబు), లక్కింశెట్టి ఫణిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు దంగేటి వీరవెంకటసత్యనారాయణ, చేనేత సంఘం అధ్యక్షుడు పుత్సల వరదరాజులు, ఉప్పుగంటి భాస్కరరావు, గుమ్మిడి రాజు, కామిశెట్టి శ్రీనివాసరావు, సరెళ్ల రామకృష్ణ, సంఘం సభ్యులు బిళ్ల విస్సురాజు, ఉప్పుగంటి శ్రీధర్, బళ్ల సత్తిరాజు, బుట్టే ప్రసన్న, జాన గణేష్, అంకం గిరి, దైవపు ప్రసాద్, నల్లా శేషయ్య, బిళ్ల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కాపుల నిరసనలు

- అమలాపురంలో ఎన్టీఆర్ చిత్రపటానికి వినతిపత్రం
- చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన



ఎన్టీఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందిస్తున్న కాపు సంఘం నేతలు



చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అమలాపురంటౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి కాపు ఉద్యమ నాయకులు వినతిపత్రం అందించారు. చంద్రబాబు ఇచ్చిన హామీని గుర్తుచేయడంతో పాటు పార్టీ ప్రతిష్ట ఇనుమడించే విధంగా మనసు మార్చాలని ఎన్టీఆర్‌ను వేడుకొన్నారు. కాపు ఉద్యమనాయకులు ముందుగా గండువీధిలోని దివంగత నేత నల్లా సూర్యచంద్రరావు స్వగృహం వద్దకు చేరుకున్నారు. కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, జేఏసీ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సూర్యచంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముద్రగడకు సంఘీభావంగా నినాదాలు చేశారు. చంద్రబాబు మాట నిలుపుకోకుంటే ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం సూర్యచంద్రరావు తనయుడు నల్లా అజయ్ ఆధ్వర్యంలో కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. నాయకులు సలాది నాగేశ్వరరావు, గండు రాజా, బసవా సూర్యచంద్రరావు, వాండ్రపు లక్ష్మణరావు, లంకలపల్లి సుబ్బారావు, సుంకర స్వామినాయుడు, మామిడిపల్లి రాము, సుంకర సుధ పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో నిరసన

కాపు అనుబంధ కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అమలాపురంలో కాపు ఉద్యమ నేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో చెవిలో పసుపురంగు పూలు .దరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముద్రగడ వెంటే తామంతా అంటూ నినాదాలుచేశారు. ఎప్పుడు అనుమతిస్తే అప్పుడే అమరావతి వరకు పాదయాత్ర నిర్వహిస్తామని తాతాజీ చెప్పారు. ఎంతకాలం గృహ నిర్బంధంలో ఉంచుతారని ప్రశ్నించారు. నిరసనలో నాయకులు త్సవటపల్లి రాము, కొమ్ముల త్రిమూర్తులు, యేడిద శ్రీను, పినిశెట్టి భాను, గండు రాజు, వాకపల్లి శ్రీను, అరళ్లపల్లి ముత్యం, కల్వకొలను బాబి, యాళ్ల సురేష్, అడపా సూరిబాబు, నల్లా శ్రీరంగం, సుంకర పెదకాపు, సలాది చక్రి, సాధనాల మురళి పాల్గొన్నారు.

కాపు నాయకుల ర్యాలీ

ఉప్పలగుప్తం: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా టీబీకే జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పలగుప్తంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు, యువకులు కంచాలు, గరిటెలతో శబ్దం చేస్తూ ఆకలి కేకలు వినిపించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వం వెంటనే కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలుచేశారు. చీకట్ల అబ్బాయి, మోటూరి సాయి, పొగాకు శ్రీను, శిరంగు సత్తిరాజు, మోటూరి సత్యంకాపు, ఆకుల సూర్యనారాయణమూర్తి, జిన్నూరి వెంకటేశ్వరరావు, దామిశెట్టి జయ, బద్రి బాబ్జి, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, సలాది శివాజీ, మారిశెట్టి కృష్ణమూర్తి, చిక్కం గురుప్రసాద్, చిక్కం బాలయ్య, ఆకుల వెంకటరెడ్డినాయుడు, చీకట్ల శ్రీను, పలచోళ్ల ప్రకాష్, నాగులపల్లి పరశురామ్, అనిశెట్టి అరవింద్, సలాది సతీష్, సూదా లక్ష్మీనారాయణ, కంఠంశెట్టి చిన్ని, నల్లా విజయ్ పాల్గొన్నారు.

ముద్రగడను కలిసిన నేతలు

ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తామంతా ముద్రగడ పద్మనాభం వెన్నంటే ఉంటామని నంగవరం సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయనతో పాటు పలువురు నేతలు శనివారం కిర్లంపూడిలో ముద్రగడను కలిశారు. తమ సంఘీభావాన్ని తెలియజేశారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని చెప్పినప్పటికీ ముద్రగడను అడ్డుకోవడం అన్యాయమని పలువురు నేతలు అన్నారు. మానే దుర్గారావు, గుర్లింక తమ్మేశ్వరరావు, మేడిశెట్టి సూరిబాబు, రాయపురెడ్డి నాగు పాల్గొన్నారు.

కంచాలు మోగిస్తూ నిరసన

అల్లవరం: రాష్ట్ర ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేవరకు ఉద్యమం కొనసాగిస్తామని, కాపు నేత ముద్రగడకు అండగా నిలుస్తామని అల్లవరం మండల కాపు జేఏసీ నాయకులు తెలిపారు. కాపుల ఆకలికేకలు ప్రభుత్వానికి వినబడేలా కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. అల్లవరంలో మండల కన్వీనర్ చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో నాయకులు మేడిద శంకరరావు, కంకిపాటి సుబ్బారావు, మాకిరెడ్డి సత్తిబాబు, బసవా ఆనంద్, వంగా దొరయ్యానాయుడు, మెరికల శ్రీను, దాసం శేషగిరిరావు, బండిగుప్తాపు సత్యనారాయణ, కంకిపాటి నాగన్న పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో నిరసన

గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ వీరేశ్వరప్రసాద్

ఉప్పలగుప్తం: పీఎంఏవై పథకం ద్వారా మంజూరైన గృహాలను వెంటనే నిర్మించాలని గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వీరేశ్వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. విలసవిల్లి వీవర్స్‌కాలనీలో శనివారం గృహాల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందస్తు ప్రణాళికతో బడ్జెట్‌ను రూపొందించుకుని గృహనిర్మాణం ప్రారంభిస్తే అనుకున్న సమయానికి పూర్తి చేయగలుగుతారన్నారు. అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ స్థలాల విస్తీర్ణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. హౌసింగ్ ఈఈ సుధాకర్‌పట్నాయక్, డీఈ ఇసుకపట్ల రామచంద్రరావు, ఏఈ ఎన్.ప్రసాదరావు, తహసీల్దార్ సలాది సుబ్బారావు, సర్పంచ్ గుంటు అనంతలక్ష్మీసత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు పెసల సత్యవతి, మాజీసర్పంచ్ గుంటు ఫణిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి డి.కృష్ణాజీ పాల్గొన్నారు

విద్యార్థులకు కంచాల పంపిణీ



గ్లాసులు, కంచాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


ఉప్పలగుప్తం: కూనవరంలో ప్రజావైద్యుడు తోట సత్యనారాయణ జయంతి సందర్భంగా శనివారం గ్రామంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు గ్లాసులు, కంచాలు పంపిణీ చేశారు. సత్యనారాయణ కుమారులు సిద్ధార్థ, సందీప్ సమకూర్చిన సామగ్రిని ఆకుల తాతారావు పంపిణీ చేశారు. సర్పంచ్ పండు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప్పలగుప్తం, గోపవరం సర్పంచ్‌లు పెయ్యల రమాదేవి, అయితాబత్తుల జయ, ఎంపీటీసీ సభ్యురాలు ఊటాల సుగుణామణి, ఏవీ కృష్ణారావు, ఆకుల వెంకటరమణ, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాందీ షాపు తొలగించాలని నిరసన

మామిడికుదురు: నగరంలోని కొత్తరోడ్డులో జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన బ్రాందీషాపును తొలగించాలంటూ పలువురు శనివారం బ్రాందీషాపు వద్ద నిరసన తెలియజేశారు. మద్యం సేవించి గృహాల ఎదురుగా ఉన్న వాటర్‌కుళాయి వద్ద మద్యం బాటిళ్లను పగలగొట్టి మూత్రవిసర్జన చేస్తూ నానా రభస చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

అన్న అమృతహస్తం గర్భిణులకు వరం

అల్లవరం: అన్న అమృత హస్తం పథకం గర్భిణులకు వరమని సర్పంచులు తోలేటి నానాజీ, మోకా బాలయోగి అన్నారు. యెంట్రికోనలో సర్పంచ్ నానాజీ దంపతులు, సాగర్ దంపతుల ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. చీరలు, మిఠాయిలు అందజేశారు. యెంట్రికోన, రెల్లుగడ్డ గ్రామాల్లో అన్నఅమృత హస్తం కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు సాపే సత్యనారాయణ, పచ్చిమాల వెంకటేశ్వరరావు, ఎ.భాగ్యవతి, వెంకటేశ్వరరావు, ప్రియాంక అంజలి, పి.వేముల రావు, దుర్గా భాయి పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)


రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



కొనసాగుతున్న కాపుల నిరసనలు

- అమలాపురంలో ఎన్టీఆర్ చిత్రపటానికి వినతిపత్రం
- చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన



ఎన్టీఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందిస్తున్న కాపు సంఘం నేతలు



చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అమలాపురంటౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి కాపు ఉద్యమ నాయకులు వినతిపత్రం అందించారు. చంద్రబాబు ఇచ్చిన హామీని గుర్తుచేయడంతో పాటు పార్టీ ప్రతిష్ట ఇనుమడించే విధంగా మనసు మార్చాలని ఎన్టీఆర్‌ను వేడుకొన్నారు. కాపు ఉద్యమనాయకులు ముందుగా గండువీధిలోని దివంగత నేత నల్లా సూర్యచంద్రరావు స్వగృహం వద్దకు చేరుకున్నారు. కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, జేఏసీ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సూర్యచంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముద్రగడకు సంఘీభావంగా నినాదాలు చేశారు. చంద్రబాబు మాట నిలుపుకోకుంటే ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం సూర్యచంద్రరావు తనయుడు నల్లా అజయ్ ఆధ్వర్యంలో కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. నాయకులు సలాది నాగేశ్వరరావు, గండు రాజా, బసవా సూర్య చంద్రరావు, వాండ్రపు లక్ష్మణరావు, లంకలపల్లి సుబ్బారావు, సుంకర స్వామినాయుడు, మామిడిపల్లి రాము, సుంకర సుధ పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో నిరసన

కాపు అనుబంధ కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అమలాపురంలో కాపు ఉద్యమ నేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో చెవిలో పసుపురంగు పూలు .దరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముద్రగడ వెంటే తామంతా అంటూ నినాదాలుచేశారు. ఎప్పుడు అనుమతిస్తే అప్పుడే అమరావతి వరకు పాదయాత్ర నిర్వహిస్తామని తాతాజీ చెప్పారు. ఎంతకాలం గృహ నిర్బంధంలో ఉంచుతారని ప్రశ్నించారు. నిరసనలో నాయకులు త్సవటపల్లి రాము, కొమ్ముల త్రిమూర్తులు, యేడిద శ్రీను, పినిశెట్టి భాను, గండు రాజు, వాకపల్లి శ్రీను, అరళ్లపల్లి ముత్యం, కల్వకొలను బాబి, యాళ్ల సురేష్, అడపా సూరిబాబు, నల్లా శ్రీరంగం, సుంకర పెదకాపు, సలాది చక్రి, సాధనాల మురళి పాల్గొన్నారు.

కాపు నాయకుల ర్యాలీ

ఉప్పలగుప్తం: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా టీబీకే జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పలగుప్తంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు, యువకులు కంచాలు, గరిటెలతో శబ్దం చేస్తూ ఆకలి కేకలు వినిపించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వం వెంటనే కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలుచేశారు. చీకట్ల అబ్బాయి, మోటూరి సాయి, పొగాకు శ్రీను, శిరంగు సత్తిరాజు, మోటూరి సత్యంకాపు, ఆకుల సూర్యనారాయణమూర్తి, జిన్నూరి వెంకటేశ్వరరావు, దామిశెట్టి జయ, బద్రి బాబ్జి, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, సలాది శివాజీ, మారిశెట్టి కృష్ణమూర్తి, చిక్కం గురుప్రసాద్, చిక్కం బాలయ్య, ఆకుల వెంకటరెడ్డినాయుడు, చీకట్ల శ్రీను, పలచోళ్ల ప్రకాష్, నాగులపల్లి పరశురామ్, అనిశెట్టి అరవింద్, సలాది సతీష్, సూదా లక్ష్మీనారాయణ, కంఠంశెట్టి చిన్ని, నల్లా విజయ్ పాల్గొన్నారు.

ముద్రగడను కలిసిన నేతలు

ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తామంతా ముద్రగడ పద్మనాభం వెన్నంటే ఉంటామని నంగవరం సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయనతో పాటు పలువురు నేతలు శనివారం కిర్లంపూడిలో ముద్రగడను కలిశారు. తమ సంఘీభావాన్ని తెలియజేశారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని చెప్పినప్పటికీ ముద్రగడను అడ్డుకోవడం అన్యాయమని పలువురు నేతలు అన్నారు. మానే దుర్గారావు, గుర్లింక తమ్మేశ్వరరావు, మేడిశెట్టి సూరిబాబు, రాయపురెడ్డి నాగు పాల్గొన్నారు.

కంచాలు మోగిస్తూ నిరసన

అల్లవరం: రాష్ట్ర ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేవరకు ఉద్యమం కొనసాగిస్తామని, కాపు నేత ముద్రగడకు అండగా నిలుస్తామని అల్లవరం మండల కాపు జేఏసీ నాయకులు తెలిపారు. కాపుల ఆకలికేకలు ప్రభుత్వానికి వినబడేలా కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. అల్లవరంలో మండల కన్వీనర్ చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో నాయకులు మేడిద శంకరరావు, కంకిపాటి సుబ్బారావు, మాకిరెడ్డి సత్తిబాబు, బసవా ఆనంద్, వంగా దొరయ్యనాయుడు, మెరికల శ్రీను, దాసం శేషగిరిరావు, బండిగుప్తాపు సత్యనారాయణ, కంకిపాటి నాగన్న పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో నిరసన

గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ వీరేశ్వరప్రసాద్

ఉప్పలగుప్తం: పీఎంఏవై పథకం ద్వారా మంజూరైన గృహాలను వెంటనే నిర్మించాలని గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వీరేశ్వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. విలసవిల్లి వీవర్స్‌కాలనీలో శనివారం గృహాల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందస్తు ప్రణాళికతో బడ్జెట్‌ను రూపొందించుకుని గృహనిర్మాణం ప్రారంభిస్తే అనుకున్న సమయానికి పూర్తి చేయగలుగుతారన్నారు. అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ స్థలాల విస్తీర్ణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. హౌసింగ్ ఈఈ సుధాకర్‌పట్నాయక్, డీఈ ఇసుకపట్ల రామచంద్రరావు, ఏఈ ఎన్.ప్రసాదరావు, తహసీల్దార్ సలాది సుబ్బారావు, సర్పంచ్ గుంటు అనంతలక్ష్మీసత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు పెసల సత్యవతి, మాజీసర్పంచ్ గుంటు ఫణిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి డి.కృష్ణాజీ పాల్గొన్నారు

విద్యార్థులకు కంచాల పంపిణీ



గ్లాసులు, కంచాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉప్పలగుప్తం: కూనవరంలో ప్రజావైద్యుడు తోట సత్యనారాయణ జయంతి సందర్భంగా శనివారం గ్రామంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు గ్లాసులు, కంచాలు పంపిణీ చేశారు. సత్యనారాయణ కుమారులు సిద్ధార్థ, సందీప్ సమకూర్చిన సామగ్రిని ఆకుల తాతారావు పంపిణీ చేశారు. సర్పంచ్ పండు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప్పలగుప్తం, గోపవరం సర్పంచ్‌లు పెయ్యాల రమాదేవి, అయితాబత్తుల జయ, ఎంపీటీసీ సభ్యురాలు ఊటాల సుగుణామణి, ఏవీ కృష్ణారావు, ఆకుల వెంకటరమణ, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రాందీ షాపు తొలగించాలని నిరసన

మామిడికుదురు: నగరంలోని కొత్తరోడ్డులో జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన బ్రాందీషాపును తొలగించాలంటూ పలువురు శనివారం బ్రాందీషాపు వద్ద నిరసన తెలియజేశారు. మద్యం సేవించి గృహాల ఎదురుగా ఉన్న వాటర్‌కుళాయి వద్ద మద్యం బాటిళ్లను పగలగొట్టి మూత్రవిసర్జన చేస్తూ నానా రభస చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

అన్న అమృతహస్తం గర్భిణులకు వరం

అల్లవరం: అన్న అమృత హస్తం పథకం గర్భిణులకు వరమని సర్పంచులు తోలేటి నానాజీ, మోకా బాలయోగి అన్నారు. యెంట్రికోనలో సర్పంచ్ నానాజీ దంపతులు, సాగర్ దంపతుల ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. చీరలు, మిఠాయిలు అందజేశారు. యెంట్రికోన, రెల్లుగడ్డ గ్రామాల్లో అన్నఅమృత హస్తం కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు సాపే సత్యనారాయణ, పచ్చిమాల వెంకటేశ్వరరావు, ఎ.భాగ్యవతి, వెంకటేశ్వరరావు, ప్రియాంక అంజలి, పి.వేముల రావు, దుర్గాభాయి పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ట రూ.	గరిష్ట రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

రంగంపేట: ప్రతీ అంగన్‌వాడీ సెంటర్‌లో ఆధునిక పరికరాలతో పిల్లలకు వంట చేయాలని సర్పంచ్ డి.అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ వీ.వీ. నాగేశ్వరరావు కోరారు. రంగంపేటలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం వంట సామగ్రిని సర్పంచ్ పంపిణీ చేశారు. ఎంపీడీవో కిషోర్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, కోఆప్షన్ సభ్యుడు డి.వరప్రసాద్, కార్యదర్శి సురేష్‌బాబు, సీహెచ్ సత్యనారాయణ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లను తక్షణం అభివృద్ధి చేయండి

వైసీపీ ఆధ్వర్యంలో పాదయాత్ర

అనపర్తి : మండలంలో శిథిలమైన రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతూ నియోజకవర్గ వైసీపీ ఆధ్వర్యంలో శనివారం కొప్పవరం నుంచి అనపర్తి వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కొప్పవరం చేరుకుని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించి పాదయాత్రను ప్రారంభించారు. వందలాది మంది కార్యకర్తలు వెంటరాగా డాక్టర్ సూర్యనారాయణరెడ్డి సుమారు మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనపర్తి నుంచి కొప్పవరం, కొప్పవరం నుంచి కొమరిపాలెం, లక్ష్మీనరసాపురం వెళ్లే రహదారులు ఛిద్రమైన ఏళ్ల గడుస్తున్నా, పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్లపై కనీసం సైకిల్ వెళ్లేందుకు వీలు కూడా లేదని అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. అధికారులకు కనువిప్పు కలిగించేందుకే వైసీపీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్తి వీర్రెడ్డి, మల్లిడి ఆదినారాయణరెడ్డి, వెలగల లక్ష్మీనారాయణరెడ్డి, గొలుగూరి గోవిందరెడ్డి, తాడి సూర్రెడ్డి, ఒంటిమి సూర్యప్రకాష్, కర్రి బులిమోహనరెడ్డి, చిర్ల వీర్రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొప్పవరంలో పాదయాత్ర నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

• మినీ ఇంటర్వ్యూ



66 అంగన్‌వాడీ కేంద్రాలలో

అన్న అమృతహస్తం

ఎన్.వీ. రమణాంజలి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్,

●అనపర్తి మండలంలో అన్న అమృత హస్తం పథకం పూర్తిస్థాయిలో అమలవుతుందా?

మండలంలోని 66 అంగన్‌వాడీ కేంద్రాలలో అన్న అమృత హస్తం పథకం ప్రారంభించాం.

●పథకం నిర్వహణకు అవసరమైన వంట సామగ్రిని అందించారా?

అన్న అమృత హస్తం పథకం నిర్వహణకు వంట సామగ్రిని ఆయా పంచాయతీల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేయాలని ప్రభుత్వం సూచించింది. దీని ప్రకారం పంచాయతీలు సమకూరుస్తున్నాయి.

●అన్న అమృత హస్తం పథకంలో గర్భిణులు, బాలింతలకు పాలు అందిస్తున్నారా?

గర్భిణులు, బాలింతలకు పాలు అందజేసే కార్యక్రమం ప్రారంభమైంది. రెండు మూడు రోజుల్లో అన్ని సెంటర్లకు క్రమం తప్పకుండా పాలు అందజేస్తాం.

●అంగన్‌వాడీ కార్యకర్తలకు బకాయిలు చెల్లించారా?

అంగన్‌వాడీ కేంద్రాలకు చెల్లించాల్సిన కూరగాయలు, ఇంటి అద్దె బకాయిలు చాలా వరకు చెల్లించాము. మిగిలిన బకాయిలు త్వరలో చెల్లిస్తాం.

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

బిక్కవోలు: అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని రామచంద్రపురం ఓం శాంతి ఆశ్రమ ఇన్‌చార్జి బ్రహ్మకుమారి భాగ్యలక్ష్మి అన్నారు. బిక్కవోలులోని ఓం శాంతి ఆశ్రమం ఆధ్వర్యంలో శనివారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. గోలింగేశ్వరస్వామి ఆలయంలో రాఖీ పండుగ విశిష్టతపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ సోదరి, సోదర భావంతో మెలగాలన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన వారందరికీ ఆమె రాఖీలు కట్టారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు చంద్రలేఖ, కుమారి, బిక్కవోలు ఓం శాంతి ఆశ్రమ ఇన్‌చార్జి లక్ష్మి, పరివారం వంగా రామకృష్ణ, నందిపాటి సత్యనారాయణరెడ్డి, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



బిక్కవోలులో రాఖీ కడుతున్న భాగ్యలక్ష్మి



వెంకటాపురంలో సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచ్ సత్యవతి

గర్భిణులకు సీమంతాలు

రంగంపేట: తల్లి పాలతో చిన్నారులకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వెంకటపురం సర్పంచ్ వి.సత్యవతి అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శనివారం వెంకటాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పువ్వులు, పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.రామచంద్రరావు, కె.చిన సత్యనారాయణ, అంగన్‌వాడీ వర్కర్లు ఎస్.శ్రీదేవి, కె. సూర్యావతి, దుళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరవై మంది ఉపాధ్యాయులకు బదిలీలు

బిక్కవోలు: మండలంలో అరవై మంది ఉపాధ్యాయులు బదిలీ అయినట్టు ఎంఈవో వై. శివరామకృష్ణయ్య తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు 23 మంది బదిలీ అయ్యారని, 22 మంది ఉపాధ్యాయులు మండలం నుంచి బయటకు వెళ్లారని, 15 మంది ఉపాధ్యాయులు బయట మండలాల నుంచి వచ్చారన్నారు. వీరందరికీ సోమవారం రిలీవింగ్ ఉత్తర్వులు రావచ్చునని తెలిపారు. మండలంలోని ఇల్లపల్లి, బిక్కవోలు మెయిన్, బలభద్రపురం మెయిన్, మెళ్లూరు, కొంకుదురు ఏఏ పాఠశాలలలోని పీఎస్‌హెచ్ఎం పోస్టులలో ఎవ్వరూ జాయిన్‌కాక పోవడంతో ఆ పోస్టులు ఖాళీగా వున్నాయని అన్నారు. పదోన్నతులలో ఈ పోస్టులు భర్తీ అవుతాయన్నారు.

● ఉపాధ్యాయులు, విద్యార్థులు లేని కొంకుదురు పాఠశాల

: బిక్కవోలు మండలం కొంకుదురు ఏఏ పాఠశాలలో ప్రస్తుతం ఉపాధ్యాయులు, పిల్లలు లేక అనాథగా మారింది. ఈ పాఠశాలలో మూడు ఎస్‌జీటీ పోస్టులు, ఒక పీఎస్ హెచ్ఎం పోస్టులు ఉండేవి. అయితే విద్యార్థుల సంఖ్య ఆరుకు పడిపోవడంతో, మూడు ఎస్‌జీటీ పోస్టులు రేషనలైజేషన్‌లో పోయాయి. అయితే బదిలీలలో పీఎస్‌హెచ్ఎం కూడా బదిలీ అయ్యింది. దీంతో ఉన్న ఆరుగురు విద్యార్థులు గ్రామంలోని మెయిన్ పాఠశాలలో చేరారు. దీంతో ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు లేక అనాథగా మిగిలింది. అయితే ఆ పాఠశాలలో మాత్రం పీఎస్‌హెచ్ఎం పోస్టు ఖాళీగా ఉంది.

అనపర్తి

ఆయిల్ పామ్ రైతులకు
అవగాహనా సదస్సు

రంగంపేట: తాము ప్రత్యేకంగా తయారు చేసిన ఇంటెన్సివ్ ఎరువుల వాడకం ద్వారా ఆయిల్ పామ్‌లో అత్యధిక దిగుబడి సాధించవచ్చంటూ నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సమావేశం నిర్వహించింది. రంగంపేటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రుచి సోయా కంపెనీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. నాగార్జున సంస్థ జనరల్ మేనేజర్ కే.వీ.గోపాలరాజు, రుచి సోయా మేనేజర్ రవీంద్ర, ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పీ.వీ.వీ.సత్యనారాయణరైతులు పాల్గొన్నారు.

ముగిసిన ఎమ్మార్ వ్యాక్సినేషన్

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం పట్టణ పరిధిలో తొమ్మిది నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఎమ్మార్ టీకాలు వేసినట్టు ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ ఎన్.సుదీప్తి తెలిపారు. పట్టణ పరిధిలో విజయవంతంగా పూర్తిచేశామన్నారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ ఫిదా
సత్యగౌరి గౌతమ్‌నందా

తల్లి పాలు బిడ్డలకు శ్రేష్ఠం: ఐసీడీఎస్ పీవో

రంగంపేట: తల్లి పాలతో బిడ్డలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ పీవో సీహెచ్ లక్ష్మి పేర్కొన్నారు. రంగంపేటలో శనివారం జరిగిన తల్లి పాల వారోత్సవాలలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లా డారు. శిశువులకు ఆరు నెలలు తల్లిపాలు పట్టాలని, ఏడవ నెల నుంచి అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. తల్లి పాలను అందించటం వల్ల రొమ్ము కేన్సర్ దితర వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, కోఆప్షన్ సభ్యుడు వరప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజరు పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



తల్లి పాల వారోత్సవాలలో ప్రసంగిస్తున్న పీవో లక్ష్మి.



ఊలపల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

వారానికి
మూడు గుడ్లు తప్పనిసరి

బిక్కవోలు: మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు గుడ్లు తప్పనిసరిగా విద్యార్థులకు వడ్డించాలని ఎంఈవో వై.శివరామకృష్ణయ్య ఉపాధ్యాయులను ఆదేశించారు. ఊలపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ట్రస్టు నుంచి సరఫరా చేసే భోజనాన్ని ఆయన రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వారానికి మూడు గుడ్లు సరఫరా చేస్తున్న విషయాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గుడ్లు వేయని పక్షంలో వారికి చెల్లించే బిల్లు నుంచి గుడ్లు మొత్తం తగ్గిస్తామని అన్నారు.



అనపర్తి మండల బీజేపీ మజ్దూర్ మోర్చా అధ్యక్షుడిగా ఎంపికైన రామును సత్కరిస్తున్న నాయకులు

బీజేపీ మజ్దూర్ మోర్చా కార్యవర్గం

అనపర్తి : అనపర్తి మండలం బీజేపీ మజ్దూర్ మోర్చా అధ్యక్షుడిగా వనుము రాము నియమితులయ్యారు. శనివారం అనపర్తిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మజ్దూర్ మోర్చా కమిటీని జిల్లా మజ్దూర్ మోర్చా కోశాధికారి కర్రి అచ్యుత రామారెడ్డి ప్రకటించారు. అధ్యక్షుడిగా వనుము రాము, ఉపాధ్యక్షులుగా పడాల వీర్రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోనాల శివారెడ్డి నియమితులైనట్టు ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని తమలంపూడి వెంకటరామారెడ్డి, ఊటి చిన్న, దవులూరి శ్రీను, కర్రి బుచ్చిరెడ్డి అభినందించారు.

పచ్చదనంతో కళకళ

అద్భుతమైన డిజైన్‌తో కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణం

రాష్ట్రంలోనే అతి సుందరమైన కార్యాలయంగా అవతరిస్తున్న వైనం



పురాతన రోడ్డురోలర్‌కు పెయింటింగ్‌లు వేస్తున్న దృశ్యం



కార్యాలయ ఆవరణలో తీర్చిదిద్దుతున్న ఫౌంటెన్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణం పచ్చదనంతో కళకళలాడుతుంది. రాజమహేంద్రవరాన్ని గ్రీన్‌సిటీగా తయారుచేయడం కోసం నగరపాలక సంస్థ ఇప్పటికే కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నగరంలోని పలు కూడళ్లల్లో మొక్కలు నాటి గ్రీనరీని అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తుంది. నూతనంగా రూ.20కోట్లతో నిర్మితమైన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కార్యాలయం సర్వాంగసుందరంగా ఆధునిక హంగులతో సిద్ధమౌవుతోంది. దానికి తగ్గట్టుగానే కార్యాలయ ప్రాంగణమంతా పచ్చదనంతో, పరిశుభ్రతతో కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలోనే నూతన కార్యాలయం ప్రారంభోత్సవం కాబోతోంది. దీంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కార్యాలయం నిర్మాణం పనులు దాదాపుగా పూర్తయ్యాయి.

● పచ్చదనంతో ఆహ్లాదకరంగా ప్రాంగణం

నూతన కార్యాలయం నిర్మాణంతోపాటు కార్పొరేషన్ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలతో ఉన్న వాటిని చదును చేసి ప్లాంటేషన్‌ను చేయడం, నూతన డిజైన్‌తో దాని రూపకల్పన చేయడంతో కార్పొరేషన్ కార్యాలయం వెలుపల అద్భుతమైన గ్రీనరీ ఆహ్లాదాన్ని పంచుతుంది. ఇప్పటివరకు అక్కడ గ్రీనరీ ఉన్నప్పటికీ ఒక పద్ధతి ప్రకారం లేకపోవడంతో గుబురుగా, భయానకంగా ఉండేది. కార్పొరేషన్‌కు ఈశాన్యంలో ప్రవేశ, నిర్గమ ద్వారాలు పెట్టి, ఆ ద్వారాలకు ఇరువైపులా ఉన్న ఖాళీస్థలంలో ప్లాంటేషన్ డిజైన్‌ను కార్పొరేషన్ ఇంజనీర్లు తయారు చేశారు. దాని ప్రకారం ప్లాంటేషన్ చేయడంతో ప్రాంగణం లుక్ మారింది. అంతా పచ్చదనంతో నిండింది. ప్రస్తుతం నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో అంత అద్భుతంగా ప్లాంటేషన్‌తో ఉన్న కార్పొరేషన్ కార్యాలయం రాజమహేంద్రవరం ఒకటే. ఆ ప్లాంటేషన్ నిర్వహణ, పరిరక్షణ బాధ్యతగా చేస్తే భవిష్యత్‌లో గ్రీన్‌సిటీ అనగానే ముందు కార్పొరేషన్ కార్యాలయమే గుర్తుకు వచ్చే మాదిరిగా తయారయ్యే అవకాశం ఉంది.

● బ్రిటిష్ కాలం నాటి రోడ్డు రోలర్ పరిరక్షణ

1816లో బ్రిటిష్ హయాంలో రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలకు ఇంగ్లాండ్ నుంచి రాజమహేంద్రవరం తీసుకువచ్చిన రోడ్డు రోలర్ ఇంతకాలం నిరాదరణకు గురై కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఒక మూలనపడి ఉంది. నూతన కార్యాలయ నిర్మాణం నేపథ్యంలో ఈ రోడ్డు రోలర్ విశిష్టతను కూడా చాటే విధంగాను, భవిష్యత్ తరాలకు దీని గురించి తెలిసే విధంగాను నగరపాలక సంస్థ ఆ రోడ్డు రోలర్‌ను అందరికీ కనిపించేలా కార్పొరేషన్ కార్యాలయం ప్రవేశ మార్గంలో కొంత స్థలంలో సిమెంట్‌తో చతురస్రాకారంలో ప్రత్యేకంగా నిర్మించిన స్థలంలో ఆ రోలర్‌ను ఏర్పాటు చేసి రంగులు వేసి పరిరక్షిస్తున్నారు. పురాతనమైన పరికరంగా అందరికీ తెలిసేలా దాన్ని తీర్చిదిద్దుతున్నారు.

కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో గతంలో ఒక కొలనులా ఉండే ఫౌంటెన్‌లో చేపలు కూడా ఉండేవి. అక్కడకు వచ్చిన పర్యాటకులు ఆ చేపలకు మేత వేస్తూ వాటిని చూస్తూ ఆనందం పొందేవారు. ఇప్పుడు అదే ఫౌంటేన్ శిథిలావస్థలో ఉండగా దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. నూతన కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఈ ఫౌంటేన్ అందంగా కనిపించేలా పునర్నిర్మాణం చేస్తున్నారు. మొత్తం మీద కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రతతో కూడిన గ్రీన్ ఆఫీసుగా అవతరించింది.



కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో అద్భుతంగా తీర్చిదిద్దిన గ్రీనరీ

కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాలలో

విద్యా కుసుమం

విద్యార్థినికి రెండు గోల్డ్ మెడల్స్, నగదు బహుమతి... కళాశాల చరిత్రలో మొదటిసారి



టీనా హర్షికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ తదితరులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): కందుకూరి రాజ్యలక్ష్మి ఎంబీఏ మహిళా కళాశాలలో విద్యా కుసుమం విరిసింది. ఈ కళాశాలలో 2013-15 విద్యా సంవత్సరంలో ఫైనాన్స్, మార్కెటింగ్ స్పెషలైజేషన్లతో ఎంబీఏ చేసిన పాండా టీనా హర్షిక ఆంధ్రా యూనివర్సిటీ టాపర్‌గా నిలవడమే కాకుండా రెండు బంగారు పతకాలు, నగదు బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ డాక్టర్ పి.లక్ష్మి మాట్లాడుతూ... 2008లో మహిళలకు ఎంబీఏ కోర్సు ప్రారంభించామన్నారు. మొత్తం 60 సీట్లలో 18 మేనేజ్‌మెంట్ సీట్లుగా ఉన్నాయన్నారు. ఇన్నేళ్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండు గోల్డ్ మెడల్స్ సాధించడం కళాశాలకే గర్వకారణమని, బహుశా ఎంబీఏలో ఉభయగోదావరి జిల్లాలలో ఇదే ప్రథమంగా అనుకుంటున్నామని చెప్పారు. కరస్పాండెంట్, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.పుష్పనాథం మాట్లాడుతూ... ఈ మెడల్స్‌ను యూనివర్సిటీ 83, 84 స్నాతకోత్సవంలో అందుకున్నామన్నారు. ఈ విద్యార్థికి 2015లో హితకారిణీ సమాజం కందుకూరి వీరేశలింగం పుట్టినరోజు సందర్భంగా అందజేసే నగదు బహుమతిని కైవసం చేసుకుందని చెప్పారు. చదువుల్లో రాణించే ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ టి.ప్రసాదరావు, ఎస్‌కేవీటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పేరయ్యనాయుడు, డాక్టర్ డీవీ రమణమూర్తి, టీచింగ్ స్టాఫ్ వి.విద్యాప్రతిమ, పి.శశిబాల, డీఎస్ రాజ్యలక్ష్మి, సీహెచ్ శ్రీలక్ష్మి, ఎం.శ్వేతకళ్యాణి పాల్గొన్నారు.

● గ్రూప్-1 అధికారే లక్ష్యం: టీనా హర్షిక

బీటెక్ పూర్తైన తర్వాత ఎంబీఏ 2013లో ఎన్‌కేఆర్ ఎంబీఏ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయ్యాను. రెండోసంవత్సరంలో ఉండగా వివాహమైంది. నా భర్త కందికుప్పల రఘు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఆయన ప్రోత్సాహం మరువలేనిది. అత్తామామలు కూడా ఎంతో సపోర్ట్‌గా ఉంటారు. అందుకనే చదువులో రాణిస్తున్నాను. మా బాబు లువిన్‌కు ఇప్పుడు పదినెలలు. నేను ప్రస్తుతం గ్రూప్స్ కోచింగ్ తీసుకుందామని అనుకుంటున్నాను. గ్రూప్-1 అధికారిణి కావడమే నా లక్ష్యం. నాన్న సత్యనారాయణ కాంట్రాక్టర్, అమ్మ రత్నకుమారి గృహిణి, రెండు గోల్డ్ మెడల్స్ సాధించడం చాలా ఆనందంగా ఉంది.

పట్టణాలకు నిరంతర విద్యుత్

వ్యవసాయానికి పగలు ఏడు గంటలు... 702 రోలింగ్ స్టాక్ ట్రాన్స్‌ఫార్మర్లు.. ట్రాన్స్‌కో ఎస్ఈ ప్రసాద్



దేవీచౌక్(రాజమహేంద్రవరం): జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్స్, పట్టణాలు, గ్రామాలకు 24 గంటలు, వ్యవసాయానికి 7 గంటలు పగటిపూట నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తామని ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎస్ఈ వైఎస్ఎన్ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు.

● వ్యవసాయానికి ఏడు గంటలు

2015, ఆగస్టు నుంచి వ్యవసాయ రంగానికి మూడు గ్రూప్‌ల్లో రాత్రి, పగలు విద్యుత్ సరఫరా జరిగేదన్నారు. రైతులు రాత్రిపూట విద్యుత్ వినియోగానికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఈఏడాది ఆగస్టు 2 నుంచి పగలు నిరంతరాయంగా ఒకే విడతలో ఏడు గంటల విద్యుత్‌ను రెండు గ్రూప్‌ల్లో సరఫరా చేస్తామన్నారు. 'ఏ' గ్రూప్ ఫీడర్ల కింద ఉన్న వాటికి ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 'బీ' గ్రూప్ ఫీడర్లకు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఒకే విడతలో విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రంగంపేట, గండేపల్లి, జి.దొంతమూరు ఉపకేంద్రాల పరిధిలో సాంకేతిక కారణాలవల్ల రెండు గ్రూపుల్లో ఇవ్వడం సాధ్యం కావడం లేదన్నారు.

● పట్టణాలు, గ్రామాలకు 24గంటలూ

జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణాలు, గ్రామాలకు 24గంటలూ నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ప్రతిరోజు 600 మెగావాట్స్ డిమాండ్ ఉండగా, 12.453 మిలియన్ యూనిట్లు వాడకం జరుగుతుందన్నారు.

● సాంకేతిక కారణాలతో సరఫరాకు అంతరాయం?

నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాలవల్ల అప్పుడప్పుడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, వెంటనే తమ సిబ్బంది స్పందిస్తున్నారన్నారు. విద్యుత్ ఉపకేంద్రాలో, విద్యుత్‌లైన్‌ల్లో సాంకేతిక సమస్యలు, వర్షాకాలం కారణంగా సుడిగాలుల వల్ల, మరమత్తులు ఏమైనా చేస్తున్నప్పుడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య ఏర్పడితే వెంటనే మార్పు చేయడానికి ఆయా సబ్‌స్టేషన్‌లలో 10కి తగ్గకుండా ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచామని, ఇలా జిల్లావ్యాప్తంగా 702 రోలింగ్ స్టాక్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రస్తుతం అందుబాటులో ఉంచామన్నారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించడానికి ఆయా డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లను సంప్రదిస్తే సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తారని తెలిపారు. దీంతోపాటు సెంట్రలైజ్డ్ కాల్‌సెంటర్ టోల్ ఫ్రీ నెంబరు 1912లో కూడా తెలపవచ్చన్నారు. విద్యుత్ ఉపకేంద్రాలు, లైన్‌ల మరమత్తులను వినియోగదారులకు ఇబ్బంది కలిగించకుండా శని, ఆదివారాల్లో మాత్రమే చేపడతామన్నారు. ఇందుకు వినియోగదారులు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో ఉన్న ఐదు డివిజనల్ ఇంజనీర్ల ఫోన్ నెంబర్లను తెలిపారు. రాజమహేంద్రవరం 9440812585, కాకినాడ 9440812586, రామచంద్రపురం 9440812587, అమలాపురం 9440812588, జగ్గంపేట 9440812589 నెంబర్లలో వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులుంటే సంప్రదించాలన్నారు.

● వివిధ పథకాల్లో విద్యుత్ ఉప కేంద్రాలు

విద్యుత్ సరఫరా మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ అభివృద్ధి పనులు పలు పథకాల కింద జిల్లాలో చేపట్టామన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం కింద కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 16, అమలాపురం 9, రాజమహేంద్రవరం 4, ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ పథకం కింద అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో 1, కాకినాడ 5, రాజమహేంద్రవరం 3 నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. వీటిలో మురమళ్ల విద్యుత్ ఉపకేంద్రం గతనెలలో వినియోగంలోకి రావడం జరిగిందన్నారు. మిగతా విద్యుత్ ఉపకేంద్రాలను పూర్తి చేయడానికి అక్టోబరు నెలాఖరు నిర్దేశిత లక్ష్యం కాగా సెప్టెంబరు కల్లా పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

ఆదిత్య ఉపాధ్యాయ శిక్షణా కళాశాల అధ్యాపకుడు సత్యనారాయణకు డాక్టరేట్

ప్రతాప్‌నగర్ (కాకినాడ): జగన్నాథపురం ఆదిత్య ఉపాధ్యాయ శిక్షణ కళాశాల అధ్యాపకుడు వీవీవీ సత్యనారాయణకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జయసుధాకరరెడ్డి తెలిపారు. విద్యావేత్త ప్రొఫెసర్ దిగుమర్తి భాస్కరరావు పర్యవేక్షణలో సత్యనారాయణ రాసిన 'సహజ సామర్థ్యాలు-ఎ స్టడీ ఆఫ్ టీచింగ్ ఆటిట్యూడ్ ప్రొఫెషనల్ ఆటిట్యూడ్ ఆఫ్ జాబ్ శాటిస్ఫాక్షన్ ఆఫ్ సెకండరీ స్కూల్ టీచర్స్' సిద్ధాంత వ్యాసానికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు అందజేశారన్నారు. డాక్టరేట్ సాధించిన సత్యనారాయణను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి, అధ్యాపకుడు భానుమూర్తి, భార్గవరాముడు అభినందించారు.





రామారావుపేట, ఇంద్రపాలెంలలో ఏటీఎంలను ప్రారంభిస్తున్న చిట్టూరి రవీంద్ర, ఎమ్మెల్యే అనంతలక్ష్మి

అభివృద్ధి పథంలో కేసీటీబీ

అధ్యక్షుడు చిట్టూరి రవీంద్ర

కాకినాడ సిటీ:
ది కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు (కేసీటీబీ) రూ.657 కోట్ల డిపాజిట్లు, రూ.449 కోట్ల రుణాల మంజూరుతో అభివృద్ధి పథంలో నడుస్తోందని అధ్యక్షుడు చిట్టూరి రవీంద్ర తెలిపారు. నగరంలోని రామారావుపేట బ్యాంకు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఏటీఎంను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బ్యాంకు ఖాతాదారులకు కొత్తగా ఏటీఎం సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. తొలుత రామారావుపేట, జగన్నాథపురం, ఇంద్రపాలెం, విశాఖపట్నం నగరంలోని సీతమ్మధారలతో ఏటీఎంలు పెట్టామన్నారు. యాక్సిస్ బ్యాంకు అనుసంధానంతో వీటిని నిర్వహిస్తున్నామన్నారు. తమ బ్యాంకులో పొదుపు ఖాతాలో లక్ష, ఆపై సొమ్ము వేసుకున్న ఖాతాదారులకు ఆరు శాతం వడ్డీ చెల్లిస్తామన్నారు. టౌన్ బ్యాంకు ఏ-గ్రేడ్‌లో, జిల్లాలో 48 బ్యాంకులతో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి (డీసీవో) ప్రవీణ, బ్యాంకు సీఈవో సుగుణ, మేనేజర్లు పాల్గొన్నారు.

ఇంద్రపాలెం (ప్రతాప్‌నగర్):
ఏటీఎంను బ్యాంకు ఖాతాదారులంతా సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కోరారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు వద్ద ఏర్పాటుచేసిన ఏటీఎంను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమర్షియల్ బ్యాంకులతో ఉన్న అన్ని సేవలూ ఈ బ్యాంకులో ఉన్నాయన్నారు. ఈ ఏటీఎంలో నెలకు ఐదుసార్లు డబ్బులు తీసుకునే సౌకర్యం కల్పించారన్నారు. కార్యక్రమంలో కేసీటీబీ అధ్యక్షుడు చిట్టూరి రవీంద్ర, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, సీఈవో సుగుణ, మేనేజరు, సిబ్బంది పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులతో విద్యాంజలి స్కూలు కరస్పాండెంట్ సంధ్య

విద్యాంజలి ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం

ప్రతాప్‌నగర్ (రమణయ్యపేట): రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాంజలి స్కూలులో ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. అధ్యక్షుడిగా ప్రభు సంతోష్, కార్యదర్శిగా సత్యమౌళిక, ఉపాధ్యక్షురాలిగా అమృతవర్షిణి, సహాయ కార్యదర్శిగా కుసుమాంజలి, కోశాధికారిగా కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి కాకినాడ రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షురాలు ఉదయభాను, కార్యదర్శి విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యాంజలి స్కూలు కార్యదర్శి వి.సంధ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రోటరీ గోల్డెన్‌జూబ్లీ క్లబ్, విద్యాంజలి ఇంటరాక్ట్ క్లబ్ సంయుక్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పరిసర ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు. క్లబ్ నూతన సభ్యులను సంధ్యతో పాటు విద్యాంజలి స్కూలు అకడమిక్ డైరెక్టర్ ఎం.జయబాబు, రోటరీ సభ్యులు జికె శ్రీనివాస్, డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, రవి తదితరులు అభినందించారు.

50 నివాసిత ప్రాంతాలకు ఆర్‌అండ్ఆర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలి: కలెక్టర్

కలెక్టరేట్:
పోలవరం ప్రాజెక్టు పనుల్లో భాగంగా జిల్లాలో ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో భూసేకరణ, (ఆర్‌అండ్ఆర్) పునర్నిర్మాణం, పునరావాస పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. శనివారం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆర్‌అండ్ఆర్ పనులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దినేష్‌కుమార్, పోలవరం స్పెషల్ కలెక్టర్ సీహెచ్ భానుప్రసాద్‌లు సంబంధిత ఆర్డీవోలతో కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు జిల్లాలోని దేవీపట్నం, కూనవరం, వీఆర్ పురం మండలాల్లోని 50 నివాసిత ప్రాంతాల్లో సుమారు 7,149 కుటుంబాలకు పునరావాసం కోసం ఆర్‌అండ్ఆర్ పనులు అమలు చేయాల్సి ఉండగా, 9 నివాసిత ప్రాంతాల్లో ఆర్‌అండ్ఆర్ ప్లానులు ఇప్పటికే సిద్ధం అయ్యాయని, వీటి ద్వారా 1204 కుటుంబాలకు పునరావాసం కల్పించారన్నారు. మరో 9 ప్లాన్‌లను ఆర్‌అండ్ఆర్ కమిషనర్‌కు పంపడానికి సిద్ధం చేశారని, మిగిలిన 32 నివాసిత ప్రాంతాల్లో ఆర్‌అండ్ ఆర్ ప్లానులను ఈ నెల 16వ తేదీ నాటికి తయారు చేసి గ్రామసభల ఆమోదంతో ఆర్‌అండ్ఆర్ కమిషనర్‌కు పంపాలని కలెక్టర్ సూచించారు. నిర్వాసితులకు పునరావాసంలో భాగంగా 21 గ్రామాల నిర్మాణం చేపట్టాలని లక్ష్యం కాగా ఇప్పటివరకు ఏడు కాలనీలు నిర్మించామని, మరో 9 కాలనీలకు లే అవుట్లు సిద్ధం చేశారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎటపాక డివిజన్‌లోని గ్రామాల్లో అదనపు భూసేకరణ పనులను కూడా కలెక్టర్ సమీక్షిస్తూ, ఈ భూసేకరణ పనులను ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే చేపట్టాలన్నారు. సమావేశంలో రంపచోడవరం ఆర్డీవో రామ్మోహన్, ఎటపాక ఆర్డీవో యల్లారమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



చిట్టిబాబును సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య

'కష్టించేవారికి బీజేపీలో ఎల్లప్పుడూ గుర్తింపు'

భానుగుడి: పార్టీని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వై.మాలకొండయ్య పేర్కొన్నారు. కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా కేంద్ర ప్రభుత్వం నియమించిన గరిమెళ్ల చిట్టిబాబును పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ చిట్టిబాబు రాజమహేంద్రవరం కేంద్రంగా గత 40 సంవత్సరాలుగా కార్యకర్త నుంచి వివిధ స్థాయిల్లో పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ వచ్చారన్నారు. దానికి తగిన గుర్తింపును నేడు కేంద్ర ప్రభుత్వం చిట్టిబాబుకు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నగర శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్, సీనియర్ నాయకులు పైడా భానుప్రకాష్, కవికొండల భీమశంకర్, పెండెం బాబ్జీ, పీవీ రవికుమార్, కొక్కిలిగడ్డ గంగరాజు, మచ్చా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

తమ్మవరం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం తమ్మవరంలో రూ.24 లక్షల 14వ ఆర్థిక సంఘం, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రజల కనీస అవసరాలను తీర్చే దిశగా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. అవసరమైతే నిధులను పెంచి గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, తమ్మవరం సర్పంచ్ కాదా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గొల్లపల్లి సత్తిరాజు, ఎంపీటీసీ గొల్లపల్లి పాపారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం



కరప: వేళంగిలోని శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆవరణలో పెద్దాపురప్పాడు-వేళంగి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎంపిక లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగింది. అధ్యక్షుడిగా కె.జానకిరామయ్య, కార్యదర్శిగా కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, కోశాధికారిగా కె.సాంబశివ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బొడ్డు భాస్కరరామన్, ఉపాధ్యక్షులుగా చుండ్రు శ్రీధర్, చుండ్రు వెంకన్నరావు, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ బొండా వెంకన్నరావు, డైరెక్టర్లుగా మెర్ల రాజేంద్ర, పాతూరి వీరన్నచౌదరి, టెయిల్ ట్విస్టర్‌గా డాక్టర్ బొండా సూర్యారావు, టెయిల్ టీమర్‌గా బొండా సూర్యనారాయణ, సభ్యులుగా నున్న వీర వెంకట సత్యనారాయణ, కె.సాంబశివరావు, డి.కేదారే ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు యిళ్ళ ఆదేష్, పెద్దాపురప్పాడు సొసైటీ అధ్యక్షుడు బొండా చంటిబాబు, యూత్ ప్రతినిధి శాకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న అనంతశేషదాసు

'ఆదిత్య'లో సంస్కృత భాషా దినోత్సవం

ప్రతాప్‌నగర్ (కాకినాడ): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళా కళాశాల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో శనివారం సంస్కృత భాషా దినోత్సవం నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల కో-ఆర్డినేటర్ బీఈవీఎల్ నాయుడు మాట్లాడుతూ సర్వమానవాళికి ఎంతో ఉపయోగకరమైన వేదాలు, ఉపనిషత్తులు, కావ్యాలు, పురాణాలు రచించబడ్డాయని, వీటిని చదవడానికి భాష అవసరమన్నారు. ముఖ్య అతిథి, కాకినాడ ఇస్కాన్ మందిరం కృష్ణ భక్తి తత్వ ప్రచారకుడు అనంతశేషదాసు మాట్లాడుతూ సంస్కృత భాష అన్ని భాషలకు ఆధారమని, మానవుడు తనను తాను తెలుసుకున్నప్పుడే ఆనందంగా ఉండగలడన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, నీతిశ్లోక పఠనం, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను ముఖ్య అతిథి అందజేశారు. కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ, సంస్కృత అధ్యాపకుడు దాలినాయుడు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ విఘ్నేశ్వరి మృతి



కార్పొరేషన్: కాకినాడ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ కంబం విఘ్నేశ్వరి శనివారం మృతి చెందారు. ఆమె భర్త రాజబాబు మాజీ కౌన్సిలర్‌గా ఉన్నారు. వీరి కుటుంబ సభ్యులను కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ, కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కాకినాడ సిటీ అధ్యక్షుడు కంపర రమేష్ తదితరులు పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీకి రాజబాబు కుటుంబం అందించిన సేవలు అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆమె భౌతికకాయానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వెంకయ్య ఎన్నిక పట్ల బీజేపీ శ్రేణుల హర్షం

భానుగుడి: ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికైన సందర్భంగా బీజేపీ నగర శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, పెద్దిరెడ్డి రవికిరణ్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించతగ్గ రోజు అన్నారు. వెంకయ్యను ఉప రాష్ట్రపతిగా ఎంపిక చేసిన ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు అమూల్యమైన సేవలు అందిస్తారన్నారు.

జిల్లా పరిశీలకుడిగా సాలెమ్‌రాజు

నాగమల్లితోట జంక్షన్: తూనికలు, కొలతల శాఖలో జిల్లా పరిశీలకుడిగా టి.సాలెమ్‌రాజు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పనిచేసిన జనార్ధనరావు పదోన్నతిపై విజయవాడలోని ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.



కృష్ణమూర్తికి శాలువా కప్పి సత్కరిస్తున్న దృశ్యం

లయన్స్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్‌గా 'లింగమల్లు'

కార్పొరేషన్: లయన్స్ డిస్ట్రిక్ట్ ప్రథమ వైస్ గవర్నర్‌గా కాకినాడకు చెందిన లయన్స్ జెమ్స్ క్లబ్ వ్యవస్థాపకుడు లింగమల్లు కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ కేబినెట్ ఇన్‌స్టాలేషన్ సమావేశంలో లయన్స్ గవర్నర్ వర్మ నుంచి ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా లింగమల్లు మాట్లాడుతూ తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు గల నాలుగు రెవెన్యూ జిల్లాల పరిధిలో ఉన్న లయన్స్ క్లబ్‌లన్నీ లయన్స్ డిస్ట్రిక్ట్ పరిధిలోకి వస్తాయన్నారు. సవజా సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్‌లు ఏ విధంగా భాగస్వామ్యం వహించాలో సమగ్ర సేవా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. క్లబ్‌లన్నీ పరస్పర స్నేహ సౌభాతృత్వాలతో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇందుకు రీజనల్ చైర్‌పర్సన్స్, జోన్‌చైర్‌పర్సన్స్ నియామకంతో పాటు వివిధ విభాగాలకు డైరెక్టర్లను కూడా ఆయా క్లబ్‌ల సీనియర్లతో నియమిస్తున్నామన్నారు. లయనిజం ద్వారా అంధత్వ నివారణకు అధిక ప్రా ధాన్యమిస్తూ లయన్స్ జెమ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బొత్స వ్యాఖ్యలు సరికావు

ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

కాకినాడ సిటీ: రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన బొత్స సత్యనారాయణ బీసీ కమిషన్ ఏర్పాటుకు రూ.40 లక్షలు ఇవ్వలేకపోయారని ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఎద్దేవా చేశారు. కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న సీఎం చంద్రబాబుపై బొత్స విమర్శలు చేయడం సరికాదన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజప్ప మాట్లాడారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. రిజర్వేషన్లు ఎలా ఉన్నప్పటికీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రెండు పంచాయతీలను తొలగిస్తూ 48 డివిజన్లకు ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ కోర్టులో ఈ వ్యవహారం సాగుతుందన్నారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలుపుతామన్నారు. ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలే విజయానికి కారణమవుతాయన్నారు. బెల్టుషాపులు తొలగించే చర్యలు చేపడుతున్నామన్నారు. ఇసుక ర్యాంపుల్లో అక్రమాలు జరిగితే చర్యలు చేపడతామని హెచ్చరించారు. టోల్‌ఫ్రీ నెంబరు 1100 నెంబరుకు ఫోన్ చేస్తే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్ర వల్ల కాపులకు ఒరిగేదిఏమీ లేదన్నారు. కొందరు ప్రజాప్రతినిధులు పోలీసు పోస్టింగ్‌లపై అక్రమాలకు పాల్పడుతూ సొమ్ములు తీసుకుంటున్నారన్న వార్తలు సరికావన్నారు. అటువంటి వారిపై నిఘామన్నారు. డ్రోన్ల సహాయంతో నిఘా పెట్టి పంట సాగును ధ్వంసం చేస్తామన్నారు. తూర్పు, విశాఖ, విజయనగరం జిల్లాలో గంజాయి స్మగ్లింగ్ అధికంగా సాగుతోందని,



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

పెట్టి చర్యలు చేపడతామన్నారు. డబ్బులు ఇచ్చిన వారిపైన, తీసుకున్న వారిపైన చర్యలు తప్పవన్నారు.

రాష్ట్రస్థాయిలో బీజేపీతో తమకు పొత్తు ఉందని కార్పొరేషన్ ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తు ఉండే అవకాశం ఉందన్నారు. జనసేనతో నూ పొత్తు ఉంటుందన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నా దీనిని అరికట్టేందుకు పోలీసు శాఖపరంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యాలయ సమన్వయ కార్యదర్శి మందాల గంగ సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



కాకినాడ క్రైం: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెనికి కొప్పిరెడ్డి కృష్ణవేణి (35) గత నెల 25న మందులు తీసుకునేందుకు కాకినాడ జీజీహెచ్‌కు వచ్చింది. అనంతరం తిరిగి ఇంటికి వెళ్లలేదు. అత్తారిల్లు అయినతుని కూడా వెళ్లకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్ల వద్ద వెదికినా ప్రయోజనం లేకపోయింది. దాంతో ఆమె సోదరుడు బాలబాలాజీ కాకినాడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఉమెన్ మిస్సింగ్‌గా కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 94407 96539, 0884 2379033 నెంబర్లలో తెలియపర్చాలని ఇన్‌స్పెక్టర్ ఎఎస్ రావ్ కోరారు.

● సినిమా గైడ్

ఆనంద్	నక్షత్రం
అంజని	ఇదేం దెయ్యం
గీత్	జబ్ మేరీ మీట్ సీజల్ (హిందీ)
సంగీత్	గౌతమ్‌నంద
దేవీస్ప్రీన్1	గౌతమ్‌నంద
దేవీస్ప్రీన్2	ఫిదా
దేవీస్ప్రీన్3	జబ్ మేరీ మీట్ సీజల్ (హిందీ)
శ్రీప్రియ	వశం
పద్మప్రియ	డీజే దువ్వాడ జగన్నాథం
సీ1	దర్శకుడు
సీ2	నక్షత్రం
మయూరి	నక్షత్రం
సత్యగౌరి	వాయర్ (ఇంగ్లీషు)
తిరుమల	నిన్ను కోరి
వీర్‌కమల్	అమీతుమీ
లక్ష్మి	నక్షత్రం

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఎస్పీసీఏ కమిటీ చైర్మన్ రఘుబాబు

నాగమల్లితోట జంక్షన్: జంతు హింసా నివారణ సంఘంలోని పాత కమిటీ అవినీతి బాగోతం ఇంకా కొనసాగుతున్నట్టు తెలుసుకుని కొత్త కమిటీ చైర్మన్, ఆర్డీవో ఎల్.రఘుబాబు విస్మయం వ్యక్తం చేశారు. ఎస్పీసీఏలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవో రఘుబాబు, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, అర్బన్ తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం శనివారం ఎస్పీసీఏ ఆవరణలోని షాపులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే అధికారులకు షాపులు లీజుదారులు ఎవరో అర్థం కాక కంగుతిన్నారు. పాత కమిటీ సభ్యులే షాపులను లీజుకు తీసుకుని బినామీ పేర్లతో అద్దెకు ఇచ్చినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పాతకమిటీని పూర్తిగా రద్దు చేసి, కొత్త కమిటీని నియమించినా ఇంకా పాత కమిటీ సభ్యులు విరాళాలు స్వీకరిస్తున్నట్టు చైర్మన్ విచారణలో బయటపడినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై కమిటీ చైర్మన్ రఘుబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడినట్లు మరోసారి తన దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జంతు



షాపుల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఆర్డీవో రఘుబాబు

ప్రేమికులు ఎవరైనా ముందుకు వచ్చి పశువుల సంరక్షణ కోసం విరాళాలు ఇవ్వాలనుకుంటే కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఇచ్చిన విరాళాలకు తప్పకుండా రసీదు పొందాలని సూచించారు. షాపులు నడుపుతున్న వారిని నెలకు ఒక్కో షాపునకు రూ.6,500 చెల్లించాల్సిందేనని తేల్చిచెప్పారు. షాపుల అద్దెలతో పశువుల సంరక్షణ చూడాలని కోరారు. అయితే షాపులను ఎవరు లీజుకు తీసుకున్నారో తేలాల్సి ఉంది.

16 నుంచి అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్ర

భానుగుడి: అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపడుతున్నట్టు అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక గాంధీభవన్‌లో శనివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యాత్ర శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రారంభమై ఒక్కొక్క జిల్లాలో రెండు రోజుల పాటు యాత్ర సాగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఈ నెల 22, 23 తేదీల్లో బస్సు యాత్ర జరుగుతుందన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1,180 కోట్లు కేటాయిస్తే సుమారు 13 లక్షల మంది బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అసోసియేషన్ గౌరవా ధ్యక్షుడు మీసాల సత్యనారాయణ మాట్లాడుతూ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, నక్కా కిషోర్, గని, శేషకుమార్‌రెడ్డి, అంబటి రామకృష్ణ, లోవరత్నం, రాజు, చక్రవర్తి, శ్రీను, చంటి తదితరులు పాల్గొన్నారు.



మహిళాభివృద్ధితో దేశాభివృద్ధి

ప్రతాప్‌నగర్ (కాకినాడ): మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, స్త్రీలు స్వయం సమృద్ధి సాధించాలని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ రూరల్, నగరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిల్లల స్వయం ఉపాధి శిక్షణ, ప్రోత్సాహంలో భాగంగా లయన్స్ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ తరపున క్లబ్ అధ్యక్షుడు లయన్ ఆర్‌వీ రమణమూర్తి ఆధ్వర్యంలో రెండు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ స్త్రీలు అభివృద్ధి చెందడం ద్వారా కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోమరిన్ని చేపట్టాలని కోరారు.

రేపు అధికారులు, చేనేత కార్మికుల ర్యాలీ

నాగమల్లితోట జంక్షన్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా అధికారులు, చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు ఎస్ఎస్ఎస్ఆర్కే ఆర్ ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు, జిల్లాలోని 50 చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, కార్యదర్శులు, చేనేత కార్మికులతో చేనేత వస్త్రం గొప్పతనాన్ని, చేనేత విశిష్టతను తెలియజేస్తూ నిర్వహించే ర్యాలీలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రసాద్ కోరారు.

సొసైటీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి



రుణాల పంపిణీ కార్యక్రమంలో రైతులతో ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప: ఖరీఫ్ పెట్టుబడుల నిమిత్తం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా అందుతున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సూచించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కరప బ్రాంచ్‌లో శనివారం జరిగిన రుణాల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని వినియోగించుకుని సాగులో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. సహకార బ్యాంకుల సేవలను ఉపయోగించుకుంటూనే సకాలం లో రుణాలు చెల్లించి వాటి అభివృద్ధికి దోహదపడాలన్నారు. అనంతరం జడ్.బావారం సొసైటీ పరిధిలోని 65మంది రైతులకు రూ.15 లక్షల రుణాలను ఎమ్మెల్యే అనంతలక్ష్మి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, డీసీసీబీ కరప బ్రాంచి మేనేజరు బి.రాంపండు, పసల భాస్కరసత్యం, సొసైటీ అధ్యక్షుడు గంటా వీరన్నచౌదరి, వెలుగుబంట్ల సూరిబాబు, సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, పేకేటి వెంకన్న, ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, జడ్.బావారం సొసైటీ సీఈవో చిట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

కలుపు నివారణకు సస్యరక్షణ చేపట్టాలి

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

కరప: వరిలో కలుపు మొక్కల నివారణకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ పీఎల్ఆర్జే ప్రవీణ, శాస్త్రవేత్త డాక్టర్ యం.నందకిషోర్ సూచించారు. మండలంలోని వేములవాడ, వాకాడ, కరప గ్రామాల్లో శనివారం వారు పర్యటించి వెదజల్లిక, నాట్ల పొలాలను పరిశీలించారు. వరి చేలల్లో కలుపు ఎక్కువగా ఉందని, దీని వల్ల వరి మొక్కకు పోషకాలు సక్రమంగా అందక ఎదుగుదల లోపిస్తుందన్నారు. ఊద, నక్క నరము, జర్రిఫొ తదితర గడ్డి జాతుల నివారణకు రెండు మిల్లీలీటర్ల క్లించర్‌ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. గడ్డి జాతితో బాటు వెడల్పు ఆకు కలుపు నివారణకు 0.5 మి.లీ. నామినీ గోల్డ్‌ను ఒక లీటరు నీటిలో కలిపి ఎకరాకు 100 మి.లీ. మందు పిచికారీ చేయాలన్నారు. అదే విధంగా నాట్లు వేసిన చేలల్లో దమ్ముతో బాటు సిఫారసు చేసిన ఎరువులు వేయనట్లయితే ఉడ్చిన వారంలోపు స్వర్ణ రకమైతే ఎకరాకు 35 కిలోల డీఏపీ, 15 కిలోల యూరియా, పది కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వినియోగించాలన్నారు. అదే సమయంలో కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడరాదని సూచించారు. వెదజల్లిక చేలు పిలకలు పెట్టే దశలో ఉన్నాయి కావున అడపాదడపా పొలంలో నీరు దింపి ఆరబెట్టి బాగా దుగ్గ చేస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశముంటుందని తెలిపారు.



వరిని ఆశించిన కలుపు మొక్కలను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ప్రవీణ, నందకిషోర్

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

కరప: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని అటవీ శాఖ డివిజనల్ రేంజ్ అధికారి శివకుమార్, ఉప డివిజనల్ రేంజ్ అధికారి వరప్రసాద్ సూచించారు. 68వ వనమహోత్సవం సందర్భంగా శనివారం గురజనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షిస్తే భవిష్య త్తులో అవి మానవ మనుగడకు దోహదపడతాయన్నారు. కాలుష్యరహిత సమాజాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతీ ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ పంపన కన్నారావు, హెచ్ఎం బీఆర్వీ ప్రసాదరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ సత్తిబాబు, అడపా వీరభద్రరావు, ఉపాధ్యాయుడు చింతా నారాయణమూర్తి పాల్గొన్నారు.



గురజనాపల్లిలో వన మహోత్సవ ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

వేళంగి హైస్కూలుకు శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ బీరువాల వితరణ

కరప: వేళంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం కాకినాడ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ గుంటూరు శ్యామ్ రూ.20 వేలు విలువ చేసే మూడు బీరువాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన 9, 10 తరగతుల విద్యార్థులతో సమావేశమై కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర హైపవర్ కమిటీ సభ్యులు వి.నవీన్‌రాజ్, హెచ్ఎం బీవీ శివప్రసాద్, ఎన్‌సీసీ ఆఫీసర్ వెలుగుబంట్ల వీర వెంకటరమణమూర్తి, స్టాఫ్ సెక్రటరీ పి.శ్రీనివాసకుమార్, ఉపాధ్యాయులు ఈ.బాబూరావు, వీవీ రమణమూర్తి, పి.ఆచార్యులు, పి.శ్రీనివాస్, విజయకుమార్, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	గౌతమ్‌నంద
శ్రీవీరేశ్వర	నక్షత్రం
సత్య (నీలపల్లి)	దర్శకుడు
దేవీమహల్(తాళ్లరేవు)	నక్షత్రం

యానాం సమాచారం





ఖోఖోలో తలపడుతున్న క్రీడాకారులు

ఖోఖో పోటీల్లో విజేతలు వీరే

యానాం: స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఖోఖో పోటీ రసవత్తరంగా జరిగింది. అండర్-17 బాలుర విభాగంలో విజేతగా డాక్టర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల, రన్నర్‌గా రాజీవ్‌గాంధీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిలిచాయి. పోటీలను జోనల్ గేమ్స్ కార్యదర్శి ఐవీకే మోహన్ పర్యవేక్షించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు

క్రీడాకారుల స్వచ్ఛభారత్



యానాం: కేంద్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాయ్) ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, స్విమ్మింగ్‌లలో శిక్షణ పొందుతున్న యువ క్రీడాకారులు సేవా కార్యక్రమాలపైనా దృష్టిసారించారు. ప్రతీరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు పై ఐదు విభాగాల్లో శిక్షకులు శిక్షణ ఇస్తున్నారు. సుమారు 120 మంది క్రీడాకారులు గోదావరి తీరంలోని రాజీవ్ బీచ్‌లో స్వచ్ఛభారత్ చేపట్టారు. బోటు క్లబ్ నుంచి భారతమాత విగ్రహం మధ్య ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. స్వచ్ఛ యానాం నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతపట్టి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శాయ్ నిర్వహణ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



శైవ క్షేత్రాల సందర్శన

యానాం: భీమఖండం విస్తరించియున్న నక్షత్ర పాద శైవక్షేత్రాలను సందర్శిస్తున్నట్టు శివ భక్తుడు తుపాకుల ప్రసాదరావు, చోడిశెట్టి శివకుమార్ తెలిపారు. శివుని సంకల్పంతో 12 ద్వాదశ లింగాలు, 27 నక్షత్రాలు, 108 పాదరాశి లింగాలను దర్శిస్తూ దీక్షతో సాగుతున్నారు. దర్శించిన ప్రతి ఆలయంలోనూ శివ భక్తిగీతాలు ఆలపిస్తూ ఆకట్టుకుంటున్నారు.



మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఆత్రేయపురం: మధ్యాహ్న భోజనపథకంలో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎంఈవో పి.వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మహాత్మాగాంధీ హైస్కూలు, తాడిపూడి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యతతో భోజనం అందించాలని కోరారు.

• మినీ ఇంటర్వ్యూ



గృహ నిర్మాణ లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం

జేఏ ఝాన్సీ, ఎంపీడీవో, ఆత్రేయపురం

●గృహనిర్మాణ గ్రామసభలు నిర్వహిస్తున్నారా?
17గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. గతంలో మంజూరైన ఇళ్లకు జియోట్యాగింగ్ నిర్వహించి గృహనిర్మాణాలు చేపడుతున్నాం.

●అపారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేకచర్యలు చేపడుతున్నారా?
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామానికి మండలస్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి అపారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

●ఇందిరమ్మ ఇళ్ల స్థలాలపై సర్వే నిర్వహిస్తున్నారా?
గత కొన్నేళ్ల క్రితం ఇళ్లస్థలాల పేరుతో అందించిన లబ్ధిదారుల వివరాలను సేకరించేందుకు మండలస్థాయి అధికారుల బృందం విచారణ నిర్వహిస్తున్నాం. అనర్హులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

●వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు నిర్వహిస్తున్నారా?
ఓడీఎఫ్ గ్రామాల్లో దాదాపు నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం.

వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ



ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకున్న భక్తులు

ఆత్రేయపురం: వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శనివారం త్రయోదశి సందర్భంగా అశేష భక్తజనంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గోవిందనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లు నిర్వహించారు. ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో భక్తజనసందడి నెలకొంది. ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు ఏర్పాట్లు నిర్వహించారు.

భక్తుల ఇక్కట్లు

వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు స్వామి దర్శనం కోసం అష్టకష్టాలు పడ్డారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. లొల్లవద్ద ట్రాఫిక్‌జామ్ ఏర్పడడంతో గంటలకొద్దీ భక్తులు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకున్నారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రముఖుల తాకిడి అధికం కావడంతో గంటల తరబడి క్యూలైన్ల ద్వారా భక్తులను నిలుపుదల చేశారు. చంటిపిల్లలు



ఆలయంలో పోటెత్తిన భక్తజనం (ఇన్‌సెట్‌లో) ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వెంకన్న

కిక్కిరిసిన భక్తులతో ఊపిరాడక అల్లాడిపోయారు. సుమారు రెండున్నర గంటలపాటు భక్తులు స్వామిదర్శనం కోసం పడిగాపులు పడ్డారు. భక్తులకు ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారనే ఆరోపణలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి. ఆలయ ఈవో ఏర్పాట్లపై దృష్టిసారించాల్సిన ఆవశ్యకత ఉంది.



స్వామివారి చిత్రపటాన్ని స్వీకరిస్తున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

వెంకన్నను దర్శించుకున్న డీఎస్పీ కుమార్

ఆత్రేయపురం: అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ శనివారం వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో అర్చకబృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారి ఫొటో, తీర్థప్రసాదాలను చైర్మన్, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆయనకు అందజేశారు. సీఐ పెద్దిరాజు, ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్, ధర్మకర్తలమండలి సభ్యులు ఏపుగంటి వెంకన్న, సీపీ రాజగోపాల్, పడాల పద్మావతి, తూము వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

కొత్తపేట: ప్రసిద్ధిచెందిన మందపల్లి మందేశ్వర, శనీశ్వర ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. రాష్ట్ర నలుమూలల నుంచి విశేషంగా భక్తులు తరలివచ్చారు. మాజీ మంత్రి అరుణకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు పూడి తిరుపతిరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని పాలకమండలి చైర్మన్ బండారు సూర్యనారాయణమూర్తి సాదరంగా ఆహ్వానించి స్వామివారి కండువాలతో సత్కరించారు. ఆలయానికి మొత్తం రూ.11,59,830లు ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్ వీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు శీలం శ్రీనివాసరావు, పినిశెట్టి దేవి, బండారు సత్తిబాబు, చోడపనీడి బాబు, గంధం వీరవెంకట చంద్రమౌళీశ్వరరావు, మూర్కొండ వీరబాబు, నల్లా శ్రీరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మందపల్లిలో భక్తులు రద్దీ



పెదగొల్లపాలెంలో వరి పంటపొలాలను పరిశీలిస్తున్న ఏడీఈ ప్రసాద్

రైతులు మెళకువలు పాటించాలి: ఏడీఏ

ఆత్రేయపురం: రైతులు సమగ్ర పోషక, సస్యరక్షణ యాజమాన్యంలో మెళకువలు పాటించాలని పెద్దాపురం రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ వీవీఎస్ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కొత్తపేట శివారు పెదగొల్లపాలెంలో వరి యాజమాన్య పద్ధతులపై రైతుశిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏవో వై.మధుబాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రసాద్ మాట్లాడారు. రైతులు నాణ్యమైన విత్తనో త్పత్తి చేసుకోవాలని, ముందుగా విత్తనశుద్ధి, నారుమడి యాజమాన్యం పద్ధతులు ద్వారా సాగుకు ఉపక్రమించాలన్నారు. నాణ్యమైన విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు జి.కృష్ణమోహన్, ఎంపీఈవోలు ఎ.సురేష్, సీహెచ్‌వీ రమణ, రైతులు వాసంశెట్టి సత్యనారాయణ, కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యం, అన్నం సూరిబాబు, దొంగ వీరవెంకట సత్యనారాయణ, కొత్తపల్లి ఆదినత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు



సామూహిక సీమంతాల్లో పాల్గొన్న సర్పంచ్ మిద్దే అనూరాధ

కొత్తపేట: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొత్తపేట సర్పంచ్ మిద్దే అనూరాధ గర్భిణులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎ.రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులకు వైద్యపరీక్షలు

ఆత్రేయపురం: సీజన్‌లో పశువులకు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నట్టు పశువైద్యాధికారి యు.ముఖేష్ పేర్కొన్నారు. శనివారం పులిదిండిలో పశువైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 145 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మరో 45 పశువులకు వ్యాక్సిన్లు అందించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, అన్నవరం పాల్గొన్నారు.

అర్హులకు గృహ నిర్మాణాలు

ఆత్రేయపురం: గ్రామసభల ద్వారా అర్హులకు గృహనిర్మాణాలు అందజేయనున్నట్టు డీసీసీబీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు పేర్కొన్నారు. శనివారం ఆత్రేయపురం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ చిలువూరి ధనలక్ష్మి అధ్యక్షతన గృహనిర్మాణ గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ పరబ్రహ్మం పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

ఆత్రేయపురం: తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని ఐసీడీఎస్ పీవో అనంతలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఆత్రేయపురం, ర్యాలి, పులిదిండి, ఉచ్చిలి తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వరలక్ష్మి, మాణిక్యం పాల్గొన్నారు.

సీసీరోడ్ల పరిశీలన

రావులపాలెం రూరల్: ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ సంయుక్త నిధులతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణ పనులను రావులపాలెం ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఊబలంకలో జరుగుతున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పంచాయతీ కార్యాలయం వద్ద పెన్షన్ల పంపిణీ పరిశీలించారు.

ఆత్రేయపురం

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

రావులపాలెం రూరల్: కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ పథకంలో గ్రామాలను తీర్చిదిద్దడానికి అధిక నిధులు కేటాయిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అది అమలుకు నోచుకోవడం లేదు. రావులపాలెం మండలంలోని గ్రామాల్లో అపారిశుధ్యం తాండవిస్తోంది. కొద్దిపాటి వర్షానికే డ్రెయిన్లు పొంగి ప్రవహించి వీధులు జలమయమవుతున్నాయి. అధికారులు స్పందించి పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పొడగట్లపల్లిలో గోరింకల డ్రెయిన్‌లో పడవేస్తున్న చెత్తా చెదారాలు

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	గౌతమ్‌నందా
అక్షర-2	నక్షత్రం
పద్మశ్రీ	దర్శకుడు
వెంకటేశ్వర	ఫిదా

రాహుల్‌పై దాడి అన్యాయం

రావులపాలెం రూరల్: కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో రాళ్లు రువ్వడాన్ని ఖండిస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాధనాల సత్యనారాయణ పేర్కొన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పార్టీ వైపల్యాలు బయటపడతాయని బీజేపీ కార్యకర్తలు అతనిపై రాళ్లురువ్వి దిగజారుడు రాజకీయాలకు తెరలేపారని అన్నారు. ఇటువంటి సంఘటనలను ఖండించాలన్నారు. కార్యక్రమంలో సాధనాల శ్రీనివాస్, పొనుగుపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు'

రావులపాలెం రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ అధినేత జగన్, ఆయన అనుచరవర్గం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రావులపాలెం టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందన్నారు. మళ్లీ ప్రతిపక్ష హోదాలోనే కూర్చోవలసి వస్తుందన్న భయంతోనే జగన్, ఆయన అనుచరవర్గం మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. దీనికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు వెలగల శ్రీనివాసరెడ్డి, సిద్ధిరెడ్డి శ్రీను, మండలపరిషత్ ప్రతిపక్ష నేత కుడుపూడి శ్రీనివాస్, పెచ్చెట్టి చిన్నారావు, ఆత్మా కమిటీ చైర్మన్ జక్కంపూడి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



గోపాలపురంలో కాపుల ప్రదర్శన

కాపుల అర్ధనగ్న ప్రదర్శన

రావులపాలెం రూరల్: ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడం దారుణమని కాపు జేఏసీ నాయకులు అన్నారు. గోపాలపురం వశిష్ఠ గోదావరిలో కాపుజేఏసీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు.

★★★★★

ఆంధ్రజ్యోతి

5

మండపేట

ఆదివారం 6/ 8/ 2017

మండపేట । కపిలేశ్వరపురం । రాయవరం

కోరుమిల్లిలో నేత్ర వైద్య శిబిరం

కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కపిలేశ్వరపురం ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో విజన్ టెక్నీషియన్ ఎం.సత్య 30 మందికి కంటి పరీక్షలు జరిపి అవసరం మేరకు మందులను అందజేశారు. వీరిలో 10 మందికి కేటరాక్ట్ అవసరాన్ని గుర్తించినట్టు శిబిరం మేనేజర్ వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సలాది వీరబాబు, సురేంద్ర, హుస్సేన్, కృపామయుడు, శ్రీలతబేబి, వీఆర్వో ఎస్. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ మల్లికార్జున, ఆర్డీవో

రైతుబజారు స్థలాన్ని పరిశీలించిన జేసీ

రాయవరం: రాయవరం-మహేంద్రవాడ రోడ్డులో పంచాయతీకి చెందిన బహిరంగ మరుగుదొడ్డి ఖాళీ స్థలంలో రైతుబజారు ఏర్పాటుకు నిర్ణయించిన స్థలాన్ని శనివారం జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున పరిశీలించారు. పంచాయతీ ఖాళీ స్థలంలో సుమారు 34 సెంట్లలో రైతుబజారు ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. స్థలాన్ని పరిశీలించిన అనంతరం జేసీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జేసీ వెంట రామచంద్రపురం ఆర్డీవో కె.సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ తహసీల్దారు తుమ్మల దుర్గాప్రసాద్, ఎంపీడీవో మూర్తి, ఆర్ఐ మెహర్‌బాబా, సర్పంచ్ పాలింగి చిన్నబాబు, ఉపసర్పంచ్ టి.గంగాధరరెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తమలంపూడి వెంకటరామారెడ్డి(రాము) ఉన్నారు.



మాచరలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

హౌసింగ్ లబ్ధిదారుల జాబితాపై గ్రామసభలు

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో హౌసింగ్ లబ్ధిదారుల జాబితాపై శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర, కేదార్లంక గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద గృహనిర్మాణాల కోసం ఎంపిక చేసిన జాబితాలో అర్హులను గుర్తించేందుకు ఈ గ్రామసభలు నిర్వహించినట్టు ఆ శాఖ ఏఈ ప్రేమనాథ్‌కుమార్ తెలిపారు. గతంలో జరిగిన పల్స్‌సర్వేలో భాగంగా గుర్తించిన లబ్ధిదారుల జాబితా ప్రకారం ఎంపిక జరుగుతుందన్నారు. మాచరలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కేపీ నరసింహులు, సర్పంచ్ నేల వెంకట్రావు, గ్రామ కార్యదర్శి శివచక్రవర్తి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నెరవేరిన సామాన్యుడి సొంతింటి కల



పూర్తైన రాజీవ్ గృహకల్ప ఇళ్లు ఇవే

మండపేట: మండపేటలోని ఏడిదరోడ్డులో ఉన్న రాజీవ్‌గృహకల్ప నిర్మాణాలు కాంగ్రెస్ పాలనలో నిధుల కొరతతో నిలిచిపోయాయి. 408 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది. టీడీపీ ధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వేగుళ్ల రూ.7 కోట్లను విడుదల చేయించారు. పదేళ్ల నుంచి ఎదురు చూసిన లబ్ధిదారులకు ఎటువంటి వాయిదాలు చెల్లించనవసరం లేకుండా ఇళ్లు పూర్తిచేశారు. కాలనీ సర్వ హంగులతో ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఇప్పటికే లబ్ధిదారులు తమ సొంతింటికి చేరుకున్నారు. మౌలిక వసతులను మున్సిపల్ నిధులతో కల్పించారు. సామాన్యుడి కల నెరవేరడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్థలాలు కేటాయించి ఇళ్లను నిర్మించండి

సాధ్యం కాదన్న మున్సిపల్ చైర్మన్ ప్రకాష్

మండపేట: పట్టణంలోని వేగుళ్ల వీర్రాజు నగర్‌లో నిర్మించే అందరికీ ఇళ్ల పథకంపై పలువురు వైసీపీ నాయకులు వేగుళ్ల లీలా కృష్ణ ఆధ్వర్యంలో చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాస్‌ను కలిశారు. సామాన్య, మధ్యతరగతికి చెందిన తాము ఇళ్ల వాటా సొమ్మును చెల్లించలేమని, స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం నిబంధనల మేరకు ఇళ్లు నిర్మిస్తున్నట్టు చైర్మన్ చెప్పారు. షీర్‌వాల్ టెక్నాలజీ వల్ల సామాన్యులు ఉండలేరని, అర్హులైన వారికి స్థలాలు కేటాయించి ఇళ్లను నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని లీలాకృష్ణ కోరారు. ఇప్పటికే ఇళ్ల టెండర్ పూర్తయిందని లబ్ధిదారులు కూడా తమ వంతు వాటాను చాలా మంది చెల్లించారన్నారు.



మాట్లాడుతున్న చుండ్రు ప్రకాష్

టీడీపీది నయవంచన పాలన: లీలాకృష్ణ

మండపేట: రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం నయవంచన పాలన సాగిస్తోందని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ వేగుళ్ల లీలాకృష్ణ ఆరోపించారు. సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ఎవరికీ రక్షణ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు అధికారులపై దాడులు చేసినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. తమ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూడలేక టీడీపీ లేని పోని బురదను చల్లుతోందన్నారు. టీడీపీ నాయకులు జగన్‌పై చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు కాపులను అణగతొక్కుతున్నారని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వకుండా కాపులను ఇళ్లల్లో నిర్బంధించి పోలీస్ పాలన చేస్తూ ఉక్కుపాదంతో తొక్కుతున్నారని ఆరోపించారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు గంగుమళ్ల రాంబాబు, సరాకుల అబ్బులు, ఎంపీటీసీ తుపాకుల ప్రసన్నకుమార్, అన్నదేవుల చంద్రరావు, సాయిబాబా, సత్తిబాబు, మాస్టారు, రాజు, ఎడ్ల రవి, కార్యకర్తలు పాల్గొన్నారు. గుజరాత్‌లోని గోద్రా అల్లర్లలో అప్పటి ముఖ్యమంత్రిపై చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారని ఆ పార్టీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ వేగుళ్ల పట్టాభిరామయ్య, రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ ఆరోపించారు. టీడీపీఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పార్టీ ప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ పై టీడీపీ నాయకులు కేసులు పెట్టడం సరి కాదన్నారు. వైసీపీని ఎదుర్కొనే దమ్ము లేకే టీడీపీ నాయకులు లేని పోని దుష్ప్రచారం చేస్తోందన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు పెంకే వెంకట్రావ్ పట్టణ వైసీపీ కన్వీనర్ పోతంశెట్టి ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.



ముద్రగడ పద్మనాభం, కాపులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ మండపేటలో శనివారం రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో కాపు యువత కొవ్వొత్తులతో శాంతి ప్రదర్శనను నిర్వహించారు.



కళాశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న విద్యార్థులు

కళాశాల విద్యార్థుల 'స్వచ్ఛభారత్'

మండపేట: మండపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ నారాయణరావు నేతృత్వంతో కాలేజీ పరిసరాలను విద్యార్థులు పరిశుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు రాయవరంలో తల్లిపాల వారోత్సవాలు

రాయవరం: రాయవరంలో ఈ నెల7న తల్లిపాల వారోత్సవాలు రాయవరం ప్రాజెక్టు పరిధిలో నిర్వహించనున్నట్టు శనివారం ఐసీడీఎస్ పీవో సీహెచ్ వెంకటనరసమ్మ తెలిపారు. స్త్రీశక్తి భవనంలో ప్రాజెక్టు పరిధిలో రాయవరం, అనపర్తి, బిక్కవోలు, రామచంద్రపురం మండలాల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పీవో పిలుపునిచ్చారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమైనవి

రాయవరం: తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమైనవని, పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందజేయాలని నదురుబాద సర్పంచ్ జె.సీతారామాంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని నదురుబాదలో అంగన్‌వాడీ కార్యకర్త సరస్వతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధినిరోధకశక్తి అధికంగా ఉండడం వల్ల రోగాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిరిపురపు శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు వుండవిల్లి సుబ్బారాయుడు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురంలో ప్రారంభంకానున్న ఐసీడీఎస్ కార్యాలయ భవనం

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద రూ.10లక్షలతో నిర్మించనున్న వ్యవసాయశాఖ కార్యాలయ భవనానికి మధ్యాహ్నం 3 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్టు ఏవో పి. సురేష్ తెలిపారు. రామకృష్ణనగర్‌లో నూతనంగా నిర్మించిన ఐసీడీఎస్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం చేయనున్నట్టు సీడీపీవో బి. విజయశ్రీ తెలిపారు. ఆర్‌అండ్‌బీ నిధులు రూ 2కోట్లతో నిర్మించిన కపిలేశ్వరపురం నుంచి తాతపూడి మీదుగా చింతలూరు వెళ్లే రహదారికి వారు ప్రారంభోత్సవం చేయనున్నట్టు ఆ శాఖ డీఈ మధుసూదనరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు.

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం 2
రాజారత్న మినీ	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నందా
సప్తగిరి మినీ	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	ఫిదా
శ్రీవెంకట మాణిక్యాంబ	గౌతమ్‌నంద

ఎంపీఎస్‌లో ఫ్రెషర్స్ డే

మండపేట: మండపేటలో ఎంపీఎస్ జూనియర్‌కాలేజీ విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. కాలేజీ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు ఆధ్వర్యంలో ఆలమూరు రోడ్డులోని రోటరీక్లబ్ భవనంలో ఇంటర్ విద్యార్థులు చేసిన సందడి అందరిని ఆకట్టుకుంది. యువతీ యువకుల కేరింతలతో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. మిమిక్రీ అర్టిస్టు బాబురావు చేసిన కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



'ఒప్పందం అమలు చేయకుంటే మండలమంతా సమ్మె'

ముమ్మిడివరం: ఒలుపు కార్మికులకు కొత్త వేతన ఒప్పందాన్ని తక్షణం అమలుచేయాలని, లేకపోతే మండలంలో సంఘాలన్నీ సమ్మెబాట చేపడతామని సీఐటీయూ నాయకులు జి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. కొత్తలంక గ్రామంలో శనివారం జరిగిన ఒలుపు కార్మికుల సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు నెల 1వ తేదీనాటికి వేతన ఒప్పంద గడువు ముగియడంతో కొత్తరేట్లు అమలుచేయాలని కార్మికసంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. సమావేశంలో మాదే శ్రీనుబాబు, ఎం.కృపావరం, దొంగ శ్రీను, జి.నాగబాబు, పితాని ఏడుకొండలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముమ్మిడివరం: పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ ఓ.సీహెచ్ మాల్యాద్రి తెలిపారు. చెట్ల కొమ్మలు తొలగింపు, విద్యుత్‌తీగల మరమ్మతులు వంటి కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలన్నారు.

9,10 తేదీల్లో ఇంటర్వ్యూలు

ముమ్మిడివరం: వివిధ కార్పొరేషన్ల రుణాలకు సంబంధించి లబ్ధిదారులకు ఈ నెల 9,10 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ తెలిపారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి బీసీ, ఎస్సీ, కాపు, క్రిస్టియన్, మైనార్టీ సంస్థలకు సంబంధించి రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన ముమ్మిడివరం చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు,స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, 10వ తేదీన ఆంధ్రాబ్యాంకు, ఎస్బీహెచ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తుదారులు ధృవీకరణ పత్రాలు తీసుకురావాలన్నారు. ఇంటర్వ్యూలు నగర పంచాయతీ కార్యాలయంలో బ్యాంకు అధికారులు, కార్పొరేషన్ అధికారులు, టౌన్‌కమిటీ వారు నిర్వహిస్తారన్నారు.

'జగన్ ప్రతిపక్ష నాయకుడా-ఫ్యాక్షనిస్టా'

తాళ్లరేవు: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్మోహన్‌రెడ్డి ఫ్యాక్షనిస్టులా మాట్లాడుతున్నాడని ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి విమర్శించారు. శనివారం ఎంపీపీ చాంబర్‌లో టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఎంపీపీ అనంతలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ప్రతిపక్షం బాధ్యతంగా వ్యవహరించాలని, హత్యలు చేయడం మాటలు ప్రతిపక్షనాయకుడి నోటరా కూడదని తక్షణమే సీఎం చంద్రబాబుకు జగన్మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌ను ప్రజలు అసెంబ్లీకి పంపించింది హత్యలు చేయటానికా, సేవలను చేయటానికా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి వీరబాబు, టి.లక్ష్మణరావు, కట్టా త్రిమూర్తులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

ఐ.పోలవరం: మదర్‌థెరిసా చిల్డ్రన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మురమళ్ల శాంతినికేతన్ స్కూల్‌లో శనివారం విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని స్కూల్‌కరస్పాండెంట్ గోకవరపు వెంకట్రాజు పేర్కొన్నారు. ఫలితాలు అక్టోబరు మొదటివారంలో వెలువడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రెడ్డి శ్రీనివాసరావు, వీవీ రావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2

ఎన్టీఆర్ గృహాలు త్వరితగతిన పూర్తిచేయాలి

● హౌసింగ్ పీడీ ప్రసాద్ ● ఆర్డీవో గణేష్‌కుమార్‌తో కలిసి ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల్లో పర్యటన ● గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలు


ఐ.పోలవరంలో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ ప్రసాద్


కాట్రేనికోనలో మాట్లాడుతున్న ఆర్డీవో గణేష్‌కుమార్


ముమ్మిడివరంలో ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న కాపులు

ఐ.పోలవరం: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా నిర్మిస్తున్న గృహాలను త్వరితగతిన పూర్తిచేయాలని హౌసింగ్ పీడీ జీవీవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్డీవో జి.గణేష్‌కుమార్‌తో కలిసి మండలంలో పర్యటించారు. పాతయింజరం, టి.కొత్తపల్లి, ఐ.పోలవరం గ్రామాల్లో పర్యటించి నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. కొత్త గృహాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాకు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా 14,189 గృహాలు మంజూరైనట్టు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 4,500 గృహాలు గ్రౌండ్ అయినట్టు వెల్లడించారు. అలాగే 2011లో నిర్వహించిన సర్వే లబ్ధిదారులకు సంబంధించి 9,300 గృహాలు మంజూరైనట్టు పీడీ తెలిపారు. అయితే ఈపథకం ద్వారా గృహరుణం మంజూరైన లబ్ధిదారులకు సంబంధించి నివేశన స్థలాలు సమస్య ఏమైనా ఉన్నట్లయితే వెనువెంటనే స్థలసేకరణ చేసి వారికి ఇళ్లపట్టాలు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. గృహనిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని ఆయన కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, హౌసింగ్ డీఈ డి.నాగలక్ష్మి, ఏఈ రంగనాద్, ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు, తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, కొండేపూడి కృపావరప్రసాద్, అప్పాడి గన్నియ్య, ఎంపీటీసీ వల్లభోజెట్టి గోవిందు, ఈవోపీఆర్‌డీ పి.హరికృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పి.రాధాకృష్ణ, జీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

మద్యంషాపు తొలగించాలి

గ్రామం నడిబొడ్డున ఏర్పాటుచేసిన మద్యంషాపును తొలగించాలని టి.కొత్తపల్లి గ్రామంలో మహిళలు శనివారం ఆందోళన చేపట్టారు. అయితే ఆ సమయంలో గ్రామంలో పర్యటించిన ఆర్డీవో జి.గణేష్‌కుమార్ ఎదుట మహిళలతో పాటు గ్రామస్థులు మద్యంషాపు తొలగించాలని ఏకరువు పెట్టారు. గ్రామం మధ్యంలో మద్యంషాపు ఉండటం వల్ల పలు ఇబ్బందులకు గురవుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. అంతేకాకుండా రాత్రి సమయంలో మందుబాబులు రోడ్డెక్కి నానా గొడవ సృష్టిస్తున్నారని మహిళలు ఆర్డీవో ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మద్యంషాపు తొలగింపు విషయాన్ని అమలాపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లి త్వరతగతిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

కాట్రేనికోన: పీఎంఏవై ఎన్టీఆర్ గ్రామీణ పథకంలో గృహనిర్మాణ లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని అమలాపురం ఆర్డీవో గణేష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన హౌసింగ్ అధికారులతో కలిసి నడవపల్లి, చెయ్యేరు, కందికుప్ప పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం, గుమ్మడి చెరువు, గాజులగుంటిప్ప గ్రామాల్లో పీఎంఏవై ఎన్టీఆర్ గ్రామీణ పథకంలో మంజూరైన గృహసముదాయాలకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 912 మందికి పీఎంఏవై ఎన్టీఆర్ గ్రామీణ పథకంలో గృహాలు నిర్మించుకునేందుకు ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.2లక్షలు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం పర్యవేక్షించేందుకు అమలాపురం డివిజన్‌లో ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈలను స్పెషల్‌డ్రైవ్‌గా ప్రభుత్వం నియమించినట్టు ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, నాయకులు ఆకాశం శ్రీను, చెల్లి సురేష్, కర్రి రామకృష్ణ, హౌసింగ్ పీడీ జీవీ ప్రసాద్, అధికారులు సుధాకర్‌పట్నాయక్, డి.నాగలక్ష్మి, ఎం.చంద్రశేఖర్, తహసీల్దార్ ఎన్.రమేష్, ఎంపీడీవో ఎస్ఎస్ శర్మ పాల్గొన్నారు.

పౌరహక్కులకు రక్షణ కల్పించాలి

ముమ్మిడివరం: పౌరహక్కులకు రక్షణ కల్పించి రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరుతూ ముమ్మిడివరం మండల జేఏసీ నాయకులు అయినాపురంలో ఆర్డీవో గణేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరునెలలలోపు కాపులను బీసీల్లో చేరుస్తామని ఇచ్చిన హామీని అమలుచేయాలని ముద్రగడ పద్మనాభం ప్రజాస్వామ్యపద్దతిలో శాంతియుతంగా పాదయాత్ర చేపడితే ప్రభుత్వం దానిని అడ్డుకుందన్నారు. ఆయనను గృహనిర్బంధంచేసి సెక్షన్ 144, పోలీసు యాక్ట్ 30ను ప్రయోగించి కాపునాయకులను అరెస్టులు చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతమార్గంలో నిరసన తెలియజేసే హక్కు పౌరులకు ఉందన్నారు. దానిని కాలరాయడం అప్రజాస్వామికమని అన్నారు. కార్యక్రమంలో బొర్రా విష్ణు, జి.సాయిబాబు, ఆర్.జానకిరామయ్య, యేడిద దొరబాబు, జి.లక్ష్మణ్, మట్టా చిరంజీవి, తోట రాము, వాకపల్లి బాబు, అడ్డాల సాయిరామ్, ఉద్దీశ వెంకట్రావు, రాయపురెడ్డి బాపన్న, అమరా శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

కాట్రేనికోన: విద్యార్థినులు ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించేందుకు ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు ప్రోత్సాహాలు అందిస్తున్నట్టు జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్రభుత్వం సమకూర్చిన సైకిళ్లను నాగిడి, టీడీపీ మండలాధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ఎస్ శర్మ, ఎంఈవో చిక్కం ప్రసాద్, హెచ్ఎం తోరం ఈశ్వరరావు,నీటిసంఘం అధ్యక్షుడు విత్తనాల బుజ్జి పాల్గొన్నారు.

'కొలతలకు లోబడే ఇళ్లు నిర్మించుకోవాలి'

ముమ్మిడివరం: ప్రభుత్వం నిర్ణయించిన కొలతలకు లోబడి లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలని గృహనిర్మాణశాఖ పీడీ జీవీ ప్రసాద్ సూచించారు. అన్నంపల్లి, గాడిలంక, అయినాపురం గ్రామాల్లో ఎన్టీఆర్ గృహనిర్మాణం పథకంలో చేపట్టే ఇళ్ల నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాన్ని రెండు మూడునెలలలోపు పూర్తిచేసి లక్ష్యాన్ని సాధించాలన్నారు. 2017 సంవత్సరానికి సంబంధించి నియోజకవర్గానికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 2,189ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఒక్కొక్క ఇంటికి యూనిట్ కాస్ట్ రూ.2లక్షలు కాగా, రూ.1.30లక్షలు గృహనిర్మాణశాఖ ద్వారా, రూ.70వేలు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అందిస్తామన్నారు. ప్రభుత్వ నివేశన స్థలాలు ఉన్నట్లయితే జీప్లస్‌వన్ గృహసముదాయాన్ని గృహనిర్మాణశాఖ చేపడుతుందన్నారు. లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకొచ్చి మంజూరైన ఇళ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా అన్నంపల్లికి చెందిన కడలి మంగాదేవి భర్త తన భార్య పేరిట 2011-12 సంవత్సరంలో రూ.28 వేలు నగదు, సిమెంట్ బస్తాలను దళారుల కాజేశారని, తన ఇల్లు నిర్మాణం చేపట్టకుండానే తన భార్య పేరిట సొమ్ములు, సిమెంట్ కాజేశారని ఫిర్యాదు చేశారు. ఆయన వెంట అమలాపురం ఆర్డీవో గణేష్‌కుమార్, గృహనిర్మాణశాఖ ఈఈ బి.సుధాకర్‌పట్నాయక్, హౌసింగ్ డీఈ డి.నాగలక్ష్మి, ఏఈ జగన్, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, అర్ధాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, తహసీల్దార్ ఎం.వీర్రాజు, ఎంపీడీవో డి.రాంబాబు పాల్గొన్నారు. అలాగే అనాతవరంలో 96 ఇళ్లు మంజూరుకాగా, వీటి నిర్మాణానికి డీఈ నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు.

'చిన్నారులందరికీ వ్యాక్సిన్ వేయించాలి'

తాళ్లరేవు: తట్టు-పొంగు వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుటకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని కోరుతూ నీలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవు మల్లీశ్వరి, ఆసుపత్రి కమిటీచైర్మన్ పెమ్మెత్స లక్ష్మీనారాయణరాజు, ప్రధానోపాధ్యాయుడు పి.స్వామి, హెల్త్‌ఎడ్యుకేటర్ సీతామహాలక్ష్మి, వైద్యాధికారి గోపాలరావు, నాయకులు వస్కా రెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు.


మీజిల్స్-రుబెల్లా ర్యాలీను నిర్వహిస్తున్న విద్యార్థులు

'హామీలను కాలరాస్తే సహించేది లేదు'

కాట్రేనికోన: చంద్రబాబు 2014 ఎన్నికల్లో కాపులను బీసీల్లో చేరుస్తామన్న హామీని కాలరాస్తే సహించేదిలేదని జిల్లా టీబీకే నాయకుడు త్సవటపల్లి నాగభూషణం అన్నారు. శనివారం రాత్రి చెయ్యేరులో ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకుంటున్నందుకు నిరసనగా చెయ్యేరు పురవీధుల్లో కాపుయువకులు, మహిళలు, నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం చెయ్యేరులో అమలాపురం-పల్లంకుర్రు ఆర్అండ్‌బీ రహదారిని ఆనుకునివున్న బీఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు వినతిపత్రాలు అందించారు. ఉంగరాల సత్యనారాయణ(అబ్బులు), కాయల సూర్యనారాయణ(సూరిబాబు), త్సవటపల్లి నాగేంద్ర, గవర దొరబాబు, కూనపనీడి ప్రసాద్, త్సవటపల్లి స్వామి, నంద్యాల శ్రీనివాసరావు, అధికసంఖ్యలో మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ ద్వారా డ్రిప్ పరికరాలు

పెద్దాపురం రూరల్ : బిందు, తుంపర్ల సేద్యానికి బయోమెట్రిక్ ద్వారా రైతులకు పరికరాలను అందజేయనున్నట్టు మైక్రో ఇరిగేషన్ ఏరియా ఇన్‌చార్జ్ ఎం.చిలకమ్మ పేర్కొన్నారు. స్థానిక ఏపీఎంఐపీ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామాలవారీగా రైతులకు బయోమెట్రిక్ ద్వారా డ్రిప్ పరికరాలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 120 హెక్టార్లల్లో 80 మంది రైతులకు ఈ విధానం ద్వారా పరికరాలను అందజేసినట్టు తెలిపారు. ఏడు సంవత్సరాలు పూర్తయిన డ్రిప్ పరికరాల స్థానంలో మళ్లీ రైతులకు అందించేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 7995009866 నెంబరులో సంప్రదించాలని కోరారు.

ప్రతీ కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలి

హోంమంత్రి చినరాజప్ప


రుణాలు పంపిణీ చేస్తున్న హోంమంత్రి

సామర్లకోట: బ్యాంకు రుణాలు పొందిన ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎస్.సి. బి.సి. కాపు కార్పొరేషన్ల ద్వారా మండల పరిధిలో 240 మంది లబ్ధిదారులకు రూ.మూడు కోట్ల రుణాలను హోంమంత్రి పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హోంమంత్రి రాజప్ప మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి నిమిత్తం రుణాలు మంజూరు చేశారన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రెండేళ్లలో చంద్రన్న బాట ద్వారా అన్ని రహదారులను సిమ్మెంటు రోడ్లుగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు.పనసపాడు, సామర్లకోటలో ఒక్కొక్కటి రూ.50లక్షలతో రెండు కల్యాణ మండపాలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏడీబీ రోడ్డు అచ్చం పేటలో రూ.50 లక్షలతో కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన పూర్తి చేశామన్నారు. పొలాలలో పంట రోడ్లను 50 శాతం నిర్మించామన్నారు. తొలి విడతగా సామర్లకోట, పెద్దాపురంలో నాలుగువేల గృహాలు నిర్మిస్తున్నామన్నారు. సామర్లకోట, పెద్దాపురంలో రూ.40 కోట్లతో డ్రెయిన్ల అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గుమ్మళ్ల విజయలక్ష్మి, ఎం పీపీ గౌడత మార్త, వైస్ ఎంపీపీ ఆకునూరి సత్తిబాబు, ఎంపీడీవో నాగేశ్వరరావు ప్రసంగించారు. అనంతరం మంత్రి లబ్ధిదారులకు బ్యాంకు రుణపత్రాలను అందజేశారు.చంద్రన్న బీమా పథకంలో భాగంగా హుస్సేన్‌పురం, వేట్లపాలెం గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు 30వేలు చొప్పున బీమా పరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అడబాల కుమారస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, వల్లూరి శ్రీనివాసరావు, కుర్రా నారాయణ స్వామి, చక్రవర్తి, వీరకుమారి పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహాల మంజూరు: ఆర్డీవో


గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో

పెద్దాపురం రూరల్: అర్హులందరికీ ప్రభుత్వం గృహాలను మంజూరు చేస్తోందని ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గోరింట, చంద్రమాంపల్లి, ఆనూరు, కొండపల్లి, ఆర్‌బీ పట్నం, ఆర్‌బీ కొత్తూరు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. 2016 సంవత్సరంలో గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను మరోసారి పరిశీలిస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహాలు నిర్మిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారుల జాబితాలను ఆర్డీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కరక హిమమహేశ్వరి, హౌసింగ్ ఏఈ సీహెచ్ శ్రీరామచంద్ర మూర్తి, టీడీపీ నాయకుడు పచ్చిపాల సతీష్, సర్పంచ్ వంగలపూడి వీరాయమ్మ, ఉపసర్పంచ్ కలగాడ పాపారావు, త్రిమూర్తులు, పచ్చిపాల ప్రసాదరావు (గోరింట ప్రసాద్) తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ గుడాల రమేష్


ఉపాధి పనుల బోర్డును పరిశీలిస్తున్న ఎంపీపీ

పెద్దాపురం రూరల్ : వలసలను నివారించేందుకు ప్రభుత్వం అమలు చేస్తోన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుడాల రమేష్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గత మూడేళ్లగా మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన పనుల వివరాలను ఏపీవో రాయి ప్రభాకరరావు ఎంపీపీకి వివరించారు. పనుల వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా తయారు చేసిన పట్టికలో పొందుపరిచారు. కూలీలు ఉపాధి పనులను వినియోగించుకుని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండలాధ్యక్షుడు నూనే రామారావు, ఈసీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ ప్రగతికి
గణితం కీలకమైంది

సామర్లకోట: సమాజ ప్రగతికి గణితం ఎంతో ప్రాధాన్యమైందని అయోధ్యరామపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. గణిత మేధావి ఏబెల్ జయంతి పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఏబెల్ కేవలం 20 సంవత్సరాలే జీవించినప్పటికీ గణిత అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.అరుణ, డీవీ ఆర్ఎన్.వల్లీ, ఎ.శ్రీవల్లి, ఎ.ఎల్‌వి.కుమారి పాల్గొన్నారు

పంచకర్మ
చికిత్సపై అవగాహన

సామర్లకోట: సామర్లకోట మండలం, వేట్లపాలెంలో శనివారం సాయంత్రం పెద్ద బ్రహ్మదేవం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ నీరజ ఉచిత వైద్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపసర్పంచ్ వల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచకర్మ చికిత్సలపై అవగాహన ఏర్పరిచారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాస్‌నాయక్, వి.అమ్మాజీ, ఎస్.కె.మస్తాన్, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.



రేపు స్వర్ణ దేవాలయం సిల్వర్ జూబ్లీ ఫంక్షన్


సమావేశంలో మాట్లాడుతున్న ఇమ్మానియేల్

పెద్దాపురం: స్థానిక స్వర్ణ దేవాలయం స్థాపించి 25 ఏళ్ల పూర్తిచేసుకున్న సం దర్భంగా సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ను వైభవంగా నిర్వహిస్తున్నట్టు స్వర్ణ దేవాలయం నిర్వాహకులు, బైబిల్ మిషన్ సభ్యుడు ఇమ్మానియేల్ అన్నారు. శనివారం స్వర్ణదేవాలయం ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. పలు గ్రామాల ప్రజలు స్వర్ణ దేవాలయానికి వచ్చి స్వస్థత పొందుతున్నారని తెలిపారు. బైబిల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, సజీవరావు, వై.బీ. ఇమ్మానియేల్, దైవారావు, మం త్రులు నిమ్మకాయల చినరాజప్ప, యనమల రామకృష్ణుడు, కేంద్ర మాజీ మంత్రి ఎస్. వేణుగోపాలాచారి, గోవా మాజీ సీఎం ఫ్రాన్సిస్‌కో, ఎంపీ తోట నర సింహం తదితరులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో రాజశేఖర్ సిన్హా, స్వర్ణదేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన ఎమ్మార్ వ్యాక్సినేషన్

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం పట్టణ పరిధిలో తొమ్మిది నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఎమ్మార్ టీకాలు వేసినట్టు ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ ఎన్.సుదీప్తి తెలిపారు. పట్టణ పరిధిలో విజయవంతంగా పూర్తిచేశామన్నారు. వ్యాక్సిన్ వేయించుకోని చిన్నారులు ఏరియా ఆసుపత్రిలో టీకాలు వేయించుకోవాలని కోరారు. ఏడవ తేదీ నుంచి గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు టీకాలు వేస్తామన్నారు.

95 శాతం వ్యాక్సినేషన్ పూర్తి

సామర్లకోట: పట్టణ పరిధిలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌లో భాగంగా శనివారం సాయంత్రం 9, 545 మంది లబ్ధిదారులకు టీకాలు వేయడం ద్వారా 95 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్టు ఆసుపత్రి డీసీఎస్ డాక్టర్ పి.చంద్రరావు తెలిపారు. సెప్టెంబర్ 8 వరకు సామర్లకోట ప్రభుత్వాసుపత్రి, రెండు అర్బన్ హెల్త్ సెంటర్‌లలో ఎమ్మార్ వ్యాక్సినేషన్ కొనసాగుతుందన్నారు.

16 నుంచి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు


పెద్దాపురం రూరల్ :ఈ నెల 16 నుంచి 24 వరకు కార్పొరేషన్ రుణాలకు ఇంట ర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో పల్లాబత్తుల వసంతమాధవి పేర్కొన్నారు. కాపు కార్పొరేషన్, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ఈ ఇంట ర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్పొరేషన్ రుణాలకు జూలై 31వ తేదీన దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిందని పేర్కొన్నారు. కాపు కార్పొరేషన్‌కు సుమారు నాలుగు వేల దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు.

7వ తేదీన భీమేశ్వరాలయం మూసివేత



సామర్లకోట: ఈ నెల 7వ తేదీన చంద్రగ్రహణం పురస్కరించుకుని సోమవారం మధ్యా హ్నం 12 గంటల నుంచి కుమారారామ భీమేశ్వరాలయం మూసివేయనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. తిరిగి మంగళవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించండి


ఫొటో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం

పెద్దాపురం:ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. స్థానిక ముప్పన వారి గాలిబంగ్లాలో శనివారం ఫొటోగ్రాఫర్స్ సమావేశం జరిగింది. సమావేశానికి రామారావు అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షుడు మధు(కాకినాడ) ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఫొటోగ్రాఫర్లలో ఎంతో మంది పేదలు ఉన్నారని, వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు. అనంతరం పెద్దాపురం మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా పోసిన వీరేంద్ర(బుజ్జి), కార్యదర్శిగా తోట మురళి, ట్రెజరర్‌గా అనుకుల విజయ్ ఎన్నికయ్యారు. కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని రామారావు తెలియజేశారు. అనంతరం రామారావు, జిల్లా అధ్యక్షుడు మధు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

సామర్లకోట: బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని మూడు కుటుంబాలకు చంద్రన్న బీమాలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.30వేల చెక్కులను అందజేశారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్, దూది రాజుబాబు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, మెప్మా సిజ రాజు తదితరులు పాల్గొన్నారు.


భీమా పరిహారం పంపిణీ చేస్తున్న హోంమంత్రి

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఫిదా
జయలక్ష్మి 2	నక్షత్రం
సత్యకృష్ణ	గౌతమ్‌నంద
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	నక్షత్రం
శ్రీలలిత	దర్శకుడు
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	ఫిదా

బాలబాలాజీ శనివారం ఆదాయం రూ.1.95లక్షలు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారికి శనివారం ఒక్కరోజు వివిధ సేవల ద్వారా రూ.1.95లక్షల ఆదాయంగా సమకూరినట్టు సహాయ కమిషనర్ పి.బాబూరావు తెలియజేశారు. శనివారం దేవస్థానం భక్తులతో పోటెత్తింది. సుమారు 8వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, వీరిలో అధికశాతం స్వామివారికి మొక్కుబడులుగా తలనీలాలు సమర్పించినట్టు తెలిపారు. స్వామివారికి అర్చకులు శనివారం పురస్కరించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మొల్లేటి శ్రీనివాస్, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



అంబాజీపేటలో విద్యార్థులకు టీకా వేస్తున్న ఎమ్మెల్యే పులపర్తి

15 ఏళ్లలోపు పిల్లలందరికీ రుబెల్లా టీకా తప్పనిసరి

అంబాజీపేట: 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికి మీజెల్స్, రూబెల్లా టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. పీహెచ్‌సీ ఆధ్వర్యం లో విద్యార్థులకు టీకాలను వేశారు. విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యాధికారి వి.పద్మ దీపిక టీకాలను వేశారు. పాఠశాలలోని ఓఎన్‌జీసీ నిధులతో అభివృద్ధి చేయనున్న క్రీడా ప్రాంగణాలోని కోర్టులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ కోర్టులతో పాటు రన్నింగ్ ట్రాకులను ఏర్పాటు చేయనున్నట్లు హెచ్‌ఎం బీర హనుమంతరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అరిగెల బలరామమూర్తి, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, ఎస్‌ఎంసీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిద చిన్న, ఎంపీటీసీలు ఈతకోట సత్యవతి, ఎఈంవో ఎం.సుభాష్‌బాబు, తహసీల్దార్ ఎబీవీఎస్‌బీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలపై వార్డు సభ్యుల ఆరోపణలు అవాస్తవం

అంబాజీపేట: మాచవరం పంచాయతీలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకొంటున్నాయని పలువురు పంచాయతీ వార్డు సభ్యుల ఆరోపణలు అవాస్తవాలని సర్పంచ్ సుంకర సత్యవేణి తెలిపారు. మాచవరం పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ మాచవరం పంచాయతీ పరిధిలోని కామయ్యకోడులో నిర్మించిన మంచినీటి పథకం పంచాయతీకి అప్పగించలేదన్నారు. వాటిలో జరిగిన లోపాలు తమకు తెలియదన్నారు. గ్రామంలోని ప్రజల కోసం పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులతో మాచవరంలో తాగునీటి పైపులైన్లు వేశామన్నారు. వాటిలో జిల్లా పరిషత్ నిధులతో చేసిన పనులకు జిల్లాపరిషత్ నుంచి నిధులు విడుదలయ్యాయన్నారు. వార్డు సభ్యులు అవగాహన లేక పంచాయతీ సర్పంచ్‌పై ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ తీర్మానం 59 అంశం వార్డుసభ్యులు రూ. 2లక్షల నిధులు డ్రా చేసినట్లు ఆరోపించారని ఈ అంశం అంబాజీపేట ప్రెస్‌క్లబ్ కోసం స్థలం కేటాయించిన తీర్మానమని వెల్లడించారు. గతంలో వేసిన పైపులైన్లు ధ్వంసం కావడంతో వాటిని తొలగించి కొత్తపైపులైన్లు వేశామన్నారు. పాత పైపులైన్లు పూర్తిగా ధ్వంసంకావడంతో స్థానిక పశువుల సంతలో వాటిని భద్రపరిచినట్లు తెలిపారు. దళిత కాలనీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వీటిపై ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఈ విషయాలపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు సర్పంచ్ సత్యవేణి తెలిపారు.



సిద్ధివినాయకుడి సన్నిధిలో ఆర్‌బీఐ డైరెక్టర్ పూజలు

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకుని సన్నిధిలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ పూజలు నిర్వహించారు. శనివారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఆర్. సుబ్రమణియన్, జనరల్ మేనేజర్ శ్యామ్ ఘోషరి, ఆంధ్రాబ్యాంకు విశాఖపట్నం సీజీఎంలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధానార్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరికి పండితులు వేదాశీర్వచనం చేసి శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	ఫిదా
పద్మప్రియ	ఏజెంట్ భైరవ
వెంకటేశ్వర	వాసుకి
శ్రీనివాస	గౌతమ్ నంద

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం



మామిడికుదురు మండలం లూటుకుర్రులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న కాపు జేఏసీ నాయకులు



అంబాజీపేటలో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న కాపునేతలు

ముద్రగడకు మద్దతుగా కొనసాగుతున్న ఆందోళనలు

పి.గన్నవరం రూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా బెల్లంపూడిలో కాపు యువకులు, నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాపు నాయకులు నల్లా విష్ణుమూర్తి మాట్లాడుతూ శాంతియుతంగా చేపట్టే ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో బెల్లంపూడి గ్రామ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

మామిడికుదురు: ముద్రగడ ఉద్యమానికి మద్దతుగా కాపు నాయకులు లూటుకుర్రులో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపులను బీసీల్లో చేరుస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ హామీ ఇచ్చి విస్మరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీబీకే జేఏసీ కన్వీనర్లు అడబాల తాతకాపు, జక్కంపూడి వాసు, నాయకులు తోరం భాస్కర్, బొరుసు నరసింహమూర్తి, పోతు కాశీ, వర్ధినేని తులసీరామ్, బండారు కాశీ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేట సెంటర్‌లో కాపు నేతలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అంబాజీపేట సెంటర్‌లో కొవ్వొత్తులు, కాగాడాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాపునేతలు పత్తి దత్తుడు, మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, యర్రా వెంకటేశ్వరరావు, బండారు శ్రీను, అప్పన శ్రీను తదితరులు పాల్గొన్నారు



పి.గన్నవరం మండలం బెల్లంపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మాచవరంలో గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న హౌసింగ్ పీడీ, ఆర్డీవో

నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలి

అంబాజీపేట: అర్హులైన లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పథకంపై అవగాహన కల్పించి లక్ష్యాన్ని పూర్తి చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీ జి.వి.ప్రసాద్ సూచించారు. మాచవరం పంచాయతీ పరిధిలోని జయంతినగర్‌లో గృహ నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఆయన వెంట ఆర్డీవో జి.గణేష్ కుమార్, హౌసింగ్ డీఈ ఎంజీకె.నాగరాజు, ఎఈ డి.శ్రీనివాస్, తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, నాయకులు సుంకర బాలాజీ, కత్తుల బాబులు,కోట సత్తిబాబు, మైలా ఆనందరావు, చింతా రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.



పోతుకుర్రులో టీడీపీ నాయకుల సమావేశం

టీడీపీలో సమ్మతి తెలిపిన అసమ్మతి

అయినవిల్లి: అయినవిల్లి తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అసమ్మతి నాయకుల జోక్యంతో సమ్మతించారు. టీడీపీకి చేసిన రాజీనామాలు ఉపసంహరించుకున్నారు. అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సయ్యపురాజు సత్యనారాయణరాజును ఎంపిక చేయకపోవడంపై పోతుకుర్రు గ్రామానికి చెందిన 350 మంది టీడీపీ ప్రాథమిక సభ్యత్వాలకు గతనెల 7వ తేదీన రాజీనామాలు చేశారు. టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, ఎంపీపీ సలాది పుల్లయ్యానాయుడు, గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు గ్రామశాఖతో చర్చించారు. సీనియర్ నాయకులు సయ్యపురాజు సత్యనారాయణరాజుకు మార్కెట్ కమిటీ విషయమై ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, జిల్లాపార్టీ, అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపి రాజీనామాలను ఉపసంహరింపజేశారు. సమావేశంలో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు మెల్లం సత్యనారాయణ, సర్పంచ్‌ల సమాఖ్య కార్యదర్శి గుమ్మళ్ల సాగర్, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు సరిపల్లి సత్యనారాయణరాజు, మద్దాల రామకృష్ణ, చిలువూరి రామకృష్ణంరాజు, మెండి వెంకటరెడ్డి, పాటి నాగేశ్వరరావు, మండలప్రధాన కార్యదర్శి నేదునూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలి

పి.గన్నవరం రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని తహసీల్దార్ డి.సునీల్‌బాబు కోరారు. గంటిపెదపూడిలో సర్పంచ్ కత్తుల ఉమాదేవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. 2011లో సామాజిక, ఆర్థిక కులగణన కార్యక్రమంలో ఎంపికచేసిన నిరుపేదలు ప్రతిఒక్కరికీ ఎన్టీఆర్ గ్రామీణ్ ద్వారా ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని, మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జె.శ్రీనివాస్, వీఆర్వో నారాయణ, కత్తుల విక్టర్, బొరుసు సుబ్బరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాల పంపిణీ

మామిడికుదురు: పదో తరగతిలో గత సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహకాల పంపిణీ శనివారం కరవాక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రోత్సాహకాలను అందించారు. ఈ ప్రోత్సాహకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రవికుమార్ తన వేతనం నుంచి అందించారు. కార్యక్రమంలో భాగంగా ఈ స్కూలు నుంచి బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల స్థలదాత రాపాక నరసింహస్వామి, ఎస్‌ఎంసీ చైర్మన్ టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు ఐపీడీ విద్యార్థులు

పి.గన్నవరం రూరల్: కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇన్‌స్పైర్ అవార్డుకు పి.గన్నవరం ఇందిరా ప్రియదర్శిని జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఏవీఆర్ నాయుడు శనివారం పేర్కొన్నారు. ఇంటర్ ఎంపీసీలో 985 మార్కులు సాధించిన శీలం మానసాదేవి, 983 మార్కులు సాధించిన తోలేటి వీరవెంకట నాగశిరీష ఈ అవార్డుకు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. వీరికి ఉన్నత చదువులు నిమిత్తం సంవత్సరానికి రూ.80వేలు చొప్పున ఐదు సంవత్సరాల పాటు నగదు బహుమతి కేంద్రప్రభుత్వం అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.

★★★★★★★★

ఆంధ్రజ్యోతి

6

పోర్టు సిటీ

ఆదివారం 6/8/2017

ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్

విజయం మనదే!

టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం రాజప్ప





విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమాడి, పాల్గొన్న టీడీపీ శ్రేణులు

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన టీడీపీ కాకినాడ సిటీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజప్ప పాల్గొని మాట్లాడారు.అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఐక్యమత్యంతో ఎన్నికల్లో పని చేస్తే విజయం లభిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలే విజయం చేకూరేందుకు అవకాశం ఉందన్నారు.సరైన అభ్యర్థులను కార్పొరేటర్లుగా ఎంపిక చేయాలన్నారు.ఎటువంటి విభేదాలు లేకుండా, ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేపడుతున్న గందరగోళాన్ని దృష్టిలో పెట్టుకుని విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తల్లో క్రమశిక్షణ చాలా అవసరం అన్నారు. కాకినాడ నగరం అభివృద్ధిలో టీడీపీ చేసిన పథకాల అమలే విజయం చేకూరుస్తుందన్నారు. పింఛన్ల మంజూరు, రహదారుల నిర్మాణం, డ్రైన్ల ఏర్పాటు, గృహాల లబ్ధిదారులకు కేటాయింపులు, స్మార్ట్ సిటీగా కాకినాడ నగరం అభివృద్ధి చెందుతున్న వైనం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను అందరికీ అందుబాటులో ఉంటున్న అంశం, టీడీపీ విజయానికి దారి తీస్తాయన్నారు. అభివృద్ధి పరంగా కనిపిస్తున్న ప్రగతే నిదర్శనమని అన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు సుంకర తిరుమల కుమార్, గ్రంధిబాబ్జీ, తాజుద్దీన్, అడ్డూరి లక్ష్మీశ్రీనివాస్, కలగా శివరాణి, మందాల గంగసూర్యనారాయణ, మల్లాడి గంగాధర్, చవ్వాకుల రాంబాబు, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే కార్పొరేషన్ అభివృద్ధి: కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

కార్పొరేషన్: కాంగ్రెస్ హయంలోనే కాకినాడ కార్పొరేషన్ అభివృద్ధి చెందిందని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పేర్కొన్నారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కాకినాడ సిటీ కాంగ్రెస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పళ్లంరాజు మాట్లాడుతూ నగరంలోని 50 డివిజన్లలో కాంగ్రెస్ పోటీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కాకినాడకు మూడు ఫ్లైఓవర్లు తెచ్చామని, 216వ నంబర్ రహదారి, బైపాస్ తీసుకొచ్చామన్నారు. కేంద్రం నిధులు రూ.300 కోట్లతో ఏపీఎండీపీ పథకం ద్వారా అదనపు తాగునీటి ప్రాజెక్టును తెచ్చామన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ మాట్లాడుతూ నగరంలోని మురికివాడలలో మౌలిక సదుపాయాలు, రాజీవ్ గృహకల్ప ఇళ్లు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. అభివృద్ధే నినాదంగా కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజల ముందుకు వెళతామన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలలో మాదిరిగా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ, వైసీపీ బీజేపీ జత కడతాయా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కంపర రమేష్, రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పీసీసీ కార్యదర్శులు బసవా చంద్రమౌళి, తూము బన్ను, జిల్లా మైనార్టీసెల్ చైర్మన్ జవ్వాద్ ఆలీ, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కొప్పాడి గోపాలకృష్ణ, నాయకులు గొల్లపాలెం కృష్ణ, బోనం భాస్కర్, మట్టా ప్రసాద్, మచ్చా అప్పాజీ, శిరంగు శ్రీనివాసు, పెద్దాడ సుబ్బారాయుడు,ఆకుల వెంకటరమణ, రవిరాజా, అబ్దుల్లా, రోకళ్ల సత్తిరాజు, ప్రసాద్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

బీసీలు పోటీకి సిద్ధం కావాలి

పోర్టు సిటీ: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కాకినాడలో జరగనున్న ప్రతీ డివిజన్‌లో రిజర్వేషన్ల వార్డుల మినహాయించి ప్రతీ డివిజన్‌లో పోటీకి బీసీలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉన్న కాపులను బీసీల్లో చేర్చేందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నందున ఎన్నికలలో పోటీ చేసి నగరంలో అధికంగా బీసీల సత్తా చూపించేందుకు సరైన అవకాశం వచ్చిందన్నారు. నగర పరిధిలో కనీసం ఇంటర్ చదివిన మహిళలు, పురుషులు శెట్టిబలిజ, గౌడ, యాదవ, సాలివాహన, (కుమ్మరి), పెరిక, చేనేత, రజక, మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణ,దేవతిలకుల, సగర, కొప్పలవెలమ, విశ్వబ్రాహ్మణ, కొప్పుల వెలమలతో పాటు ముస్లిం మైనారిటీ వర్గాలు అర్హులుగా ఉంటే సంఘం తరపున తమ సహకారం అందిస్తామన్నారు. దీనికి బీసీ సోదరులంతా ఐక్యంగా పోటీలో నిలిచి మన ఎస్సీ, ఎస్టీలతో కలిసి విజయ సాధిస్తే భవిష్యత్తులో పార్టీలకు గుణపాఠం చెప్పే అవకాశం ఉంటుందన్నారు. బీసీ సంఘాల నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని వెంకటేశ్వరరావు తెలిపారు. అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

కేంద్ర నిధులు సద్వినియోగం కావాలంటే

బీజేపీ గెలవాలి

జిల్లా అధ్యక్షులు మాలకొండయ్య

భానుగుడి: నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సద్వినియోగం కావాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలవాలని ఆ విధంగా ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య పార్టీశ్రేణులకు సూచించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు గురించి ప్రజలకు చెప్పాలన్నారు. స్మార్ట్‌సిటీగా కాకినాడను ఎంపిక చేసి అభివృద్ధి కోసం రూ.400 కోట్లు విడుదల చేసిన సంగతి ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటికి కుళాయి కనెక్షన్ కోసం రూ.100 కోట్లు, స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక్కొక్క గృహానికి రూ.15వేలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సంగతి వివరించాలన్నారు.కాకినాడ పిఠాపురం డ్రైన్ మెయిన్‌లైన్ నిర్మాణానికి రూ.250 కోట్లు, కాకినాడ కోటిపల్లి-నర్సాపురం రైల్ నిర్మాణ పనులకు రూ.650 కోట్లు కేటాయించిన విషయం చెప్పాలన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు వివరించి బీజేపీ విజయం సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. నగర అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేటుకూరి సూర్యనారాయణరాజు, తోట సర్వారాయుడు, పెండెం బాబ్జీ, పవన్, రవికుమార్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి క్రీడా పరికరాలు అందజేత

కార్పొరేషన్: క్రీడల్లో విశేష ప్రతిభ చూపుతున్న విద్యార్థినులకు క్రీడా పరికరాలు అందజేసి ప్రోత్సహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అజ్జరపు మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు క్లబ్ మాజీ అధ్యక్షుడు బడే గోవిందరాజు అందజేసిన టెన్నిస్ క్రీడా పరికరాలను శనివారం ఆదిత్య పబ్లిక్ స్కూలులో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని కాలూరి గాయత్రికి అందజేశారు. చల్లా ఫంక్షన్ హాలులో జరిగిన క్లబ్ సమావేశంలో బడే వాసు జ్ఞాపకార్థం ఈ క్రీడా పరికరాలను అందజేశారు. క్రీడాభివృద్ధికి వ్యక్తిగతంగా క్లబ్ ద్వారా, అనేక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని మల్లికార్జునరావు తెలిపారు. వర్ధమాన క్రీడాకారిణి గాయత్రికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విశ్వేశ్వరరావు, శ్రీరామరాజు, విరల్ జోన్ చైర్‌పర్సన్ వెంకటశాస్త్రి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థినికి క్రీడా పరికరాలు అందజేస్తున్న దృశ్యం

నగరపాలక సంస్థ ఎన్నికలకు వైసీపీ సిద్ధం

కాకినాడ (ఆంధ్రజ్యోతి): సుమారు ఏడు సంవత్సరాల తర్వాత కోర్టు జోక్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలను ప్రకటించడం మంచి పరిణామమని వైసీపీ నగర కోఆర్డినేటర్ ముత్తా శశిధర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తాము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామన్నారు. పాలక వర్గం లేక, ఇన్‌చార్జ్‌ల పాలనలో నగర అభివృద్ధి కుంటుపడిందని, జవాబుదారీతనం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్నికలు జరిగితే ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నగర అభివృద్ధి చెందుతుందన్నారు. తాము గత ఏడాది జూలై నుంచి గడప గడపకు వైసీపీ అనే నినాదంతో కాకినాడ సిటీ నియోజకవర్గంలో ప్రజల్లోకి వెళ్లామని అందువల్ల ఈ ఎన్నికలలో తమకు విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలకు కనబడే నాయకులు ఎవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాకినాడ స్మార్ట్‌సిటీ పేరు పెట్టి ఏడాది దాటిపోయింది. కానీ దాని అభివృద్ధి ఫలాలు మాత్రం నగర ప్రజలు ఇంకా చూడలేదు. ఇలాంటివెన్నో ఉన్నాయి.. ప్రచార ఆర్భాటాలే తప్ప..ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుంది. దోమలు, మలేరియా జ్వరాలు పీడిస్తూనే ఉన్నాయి. వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం..రాజీవ్ స్వగృహకి వెళ్లి చూస్తే.. నరకంలో ఉన్నట్టే అక్కడ ప్రజలు జీవిస్తున్నారు. ప్రజల్లో తమ పార్టీకి మంచి ఆదరణ ఉందని, తమ అధినేత ప్రకటించిన నవరత్నాలు పథకాలకు ప్రజలు హర్షాన్ని ప్రకటిస్తున్నారన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికలలో తమ పార్టీలో కష్టపడిన కార్యకర్తలందరికీ పోటీ చేసే అవకాశం కల్పిస్తామని, ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికలలో విజయదుందుభి మోగించి కాకినాడ కార్పొరేషన్ విజయాన్ని జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందిస్తామన్నారు.



నగర కోఆర్డినేటర్ శశిధర్

సిద్ధాంత వ్యాసానికి..

పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోదం

జేఎన్టీయూకే: పరిశీలకుల బృందం సిఫారసు మేరకు పి.సుబ్బారావు సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. ఆయనకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించిందన్నారు. సుబ్బారావు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరావు, రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్‌వర్మ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. సుబ్బారావు ప్రస్తుతం గుంటూరులోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సీఎస్ఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఏలేశ్వరం: తమకు ఇళ్ల పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కొత్త యర్రవరం గ్రామానికి చెందిన మహిళలు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపులను కోరారు. శనివారం టీడీపీ జిల్లా నేత బస్వా ప్రసాద్, ఎంపీటీసీ మైరాల కనకారావు నేతృత్వంలో పలువురు మహిళలు యర్రవరం గ్రామం నుంచి పాదయాత్రగా లింగంపర్తి గ్రామంలోని ఎమ్మెల్యే వరుపుల స్వగృహానికి విచ్చేశారు. తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు వంటివి లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పి.అరుణ, ఎన్.ఈశ్వరి, పి.రాజారత్నం, వై.ప్రభావతి తదితర మహిళలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.



రౌతులపూడి మండలం పారుపాకలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు వర్గీయులు



కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

కొనసాగుతున్న ఆందోళనలు

రౌతులపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా పారుపాకలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆయన పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గెడ్డం నాగేశ్వరరావు, దివాణం, సూరిబాబు, కూరగాయల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరంలో: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా కత్తిపూడిలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కత్తిపూడి ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద నిరసన వ్యక్తం చేసి కొరలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అధికసంఖ్యలో మహిళలు, కాపు నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌతు సుబ్రహ్మణ్యం, గౌతు దొరబాబు, గౌతు వాసు, గాబు కృష్ణ, గౌతు కృష్ణారావు, రావూరి వెంకటేశ్వరరావు, జీలకర్ర లక్ష్మణ్, గౌతు బాలాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా శనివారం రాత్రి ధర్మవరం గ్రామంలోని పల్లపు వీధిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దీనికి నాయకత్వం వహించిన కాపు జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, సానా నూకరాజునాయుడు, పుణ్యమంతుల కామరాజు, దొడ్డిపట్ల సోమన్నదొర, అప్పలరాజు మాట్లాడుతూ పాదయాత్రకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవడం సమంజసంకాదన్నారు. ఆందోళనలో కాపు యువతతో పాటు పలువురు మహిళలు కొవ్వొత్తులతో ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు.



ప్రత్తిపాడు మండలం ధర్మవరం పల్లపు వీధిలో కొవ్వొత్తుల ప్రదర్శన దృశ్యం

లారీ బోల్తా...ఇద్దరికి గాయాలు

శంఖవరం: కత్తిపూడి 16వ నెంబరు జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రాజమండ్రి నుంచి తుని వైపు వెళుతున్న లారీకి బైక్ అడ్డురావడంతో తప్పించబోయి లారీ బోల్తా పడినట్లు తెలిపారు. అకస్మాత్తుగా బైక్ అడ్డురావడంతో లారీని అదుపు చేయడంలో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. లారీ బోల్తాపడిన ప్రదేశంలో అధిక సంఖ్యలో ప్రజలు ఉన్నారని వారు పరుగులు తీయడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఈ ప్రమాదంలో రెండు మోటారు బైక్‌లు లారీ కిందపడి ధ్వంసమవగా లారీ డ్రైవరుతో పాటు మరొకరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.





లింగంపర్తిలో సామూహిక సీమంతాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల తదితరులు

మాతాశిశు మరణాల నివారణకు కృషి చేద్దాం

ఏలేశ్వరం: మాతాశిశు మరణాల నివారణకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కోరారు. శనివారం లింగంపర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శంఖవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.సరస్వతి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాలు ప్రారంభించారు. మండలంలోని 20 మంది గర్భిణిలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా 20 మంది చిన్నారులకు అన్నప్రాసన, ఒకరు లేదా ఇద్దరు ఆడపిల్లలతో కు.ని. ఆపరేషన్ చేయించుకున్న 32 మంది మహిళలకు మంజూరైన బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, ఉపసర్పంచ్ ఎస్‌జివి సుబ్బరాజు, ప్రత్తిపాడు ఏఎంసీ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఎంఈవో వి.అబ్బాయి, ఆర్ఐ పుణ్యవతి, ఎంపీటీసీలు గుత్తుల సత్యవతి, ఆనాపు నాగభూషణం, బోండు వీరబాబు, నాగులాపల్లి బాబ్జి, వాగు బాబులు తదితరులు పాల్గొన్నారు.



లింగంపర్తిలో దాతలు అందజేసిన కంచాలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల, జడ్పీటీసీ జ్యోతుల

పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వాలి

ఏలేశ్వరం: తాము చదువుకున్న పాఠశాలలను అభివృద్ధి చేయాలన్న తలంపును ప్రతీ ఒక్కరూ అలవరుచుకుని ముందుకు రావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు అన్నారు. శనివారం వారు లింగంపర్తి గ్రామ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు వాగు బాబులు, మండల నాయకులు పులవర్తి శ్రీను, ఈతకోట బ్రదర్స్ తమ ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన స్టీల్ కంచాలు, క్యారమ్ బోర్డు వంటి పలు ఆట వస్తువులను ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులకు బహుకరించారు. పాఠశాల హెచ్ఎం కెవివి స్వర్ణలత తన ఆర్థిక సహకారంతో 50 స్టీల్ కంచాలను విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎం సుభాని, జ్యోతుల చినబాబు, వాగు బాబులు, పులవర్తి శ్రీను, ఆనాపు నాగభూషణం, తోటకూర వీరబాబు, హెచ్ఎం స్వర్ణలత, ఎంఈవో అబ్బాయి, విద్యాశాఖ సీఆర్పీ తోటకూర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వైసీపీ ప్రత్తిపాడు ఇన్‌చార్జి పర్వత

ప్రభుత్వానికి గుణపాఠం చెప్పండి

ప్రత్తిపాడు: ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని వైసీపీ ప్రత్తిపాడు ఇన్‌చార్జి పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ చెప్పారు. మండలంలోని పెదశంకర్లపూడి, లంపకలోవ, ఒమ్మంగి, ఉత్తరకంచి, రౌతుపాలెం గ్రామాల్లో శనివారం బూత్‌కమిటీల ఏర్పాటు సమావేశాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు బెహరా దొరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పర్వత మాట్లాడారు. సమావేశంలో వైసీపీ మండల నాయకుడు కోఆప్షన్ మెంబర్ దలే చిట్టిబాబు, రామిశెట్టి చినబాబు, రామిశెట్టి బులిరామకృష్ణ, రెడ్నం వాసు, నిమ్మల చక్రం, ఉమ్మిడి తాతాలు, ఏలేటి శ్రీను, శెట్టి సుబ్బారావు, సూరయ్య, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హజరత్ మౌలానా వార్షికోత్సవం

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో శనివారం హజరత్ మౌలానా హాసిన్ బాబా 13వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మహ్మద్ బషీరుద్దీన్, రమిజా హాసిన్‌బాబా వార్షికోత్సవ ప్రార్ధనలు చేపట్టారు.



వైభవంగా సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం

ఏలేశ్వరం: పట్టణంలోని 12వ మున్సిపల్ వార్డు సామంతులవారి వీధిలో శనివారం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి వార్ల ఆలయ ప్రారంభోత్సవం, స్వామి, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సామంతుల రామన్న దంపతుల నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు రాగా ముఖ్య అతిథులుగా అన్నవరం ట్రస్టు బోర్డు మెంబర్లు లయన్ కొత్త కొండబాబు, శింగిలిదేవి సత్తిరాజు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ నడిశెట్టి తిరుపతిరావు, పవనగిరి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఛైర్మన్ తణుకు వెంకటరామయ్య, రాచపల్లి శ్రీరమణసేవాశ్రమం స్వాములు శ్రీరామానంద స్వామి, నిర్మలానందమాతాజీ తదితరులు హాజరయ్యారు. ముందుగా ఉత్సవ, మూల విరాట్ విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు. వేదపండితులు గాదావజుల సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణమూర్తి తదితరుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలతో షిర్డీ నుంచి తీసుకువచ్చిన శ్రీసాయిబాబా విగ్రహంతో పాటు సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ, విఘ్నేశ్వరస్వామివార్ల విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు. ఆధ్యాత్మిక కళాకారుడు ఆలమూరి సుబ్బారావు, ఆలయ నిర్మాణ, విగ్రహాల శిల్పకళాబ్రహ్మ విరోధుల రాంబాబు, స్వాములను, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు సామంతుల సూర్యకుమార్, మూది నారాయణస్వామి, విశ్వహిందూ ధర్మరక్షణ సమితి ప్రముఖ్ లయన్ అలమండ దుర్గాప్రసాద్, లయన్ సామంతుల వెంకటేశ్వరరావు, పర్వత పూర్ణచంద్రప్రసాద్, అలమండ చలమ్మయ్య, సాబే తమ్మారావు, సామంతుల భాస్కరరావు, కొప్పుల బాబ్జి, ఎల్లపు సూర్యనారాయణ తదితర ప్రముఖులతో పాటు ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఆశ్రమ స్వామీజీలు, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యులు, భక్తులు

ఏలూరులో పర్యటించిన ఆర్డీవో

ప్రత్తిపాడు: పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు శనివారం మండలంలోని ఏలూరు గ్రామంలో పర్యటించారు. ఏలూరులో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభకు విచ్చేసి మాట్లాడారు. లబ్ధిదారులు గృహనిర్మాణ పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా గజ్జనపూడి, శరభవరం, చింతలూరులో కూడా గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లో తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	నక్షత్రం

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

కృష్ణాష్టమి ఉత్సవాలకు శ్రీకారం

పిఠాపురం: పట్టణంలోని పాతయాదవ వీధిలో కృష్ణుడి గుడివద్ద కృష్ణాష్టమి ఉత్సవాల ఏర్పాట్లుకు శనివారం శ్రీకారం చుట్టారు. ఆగస్టు15న జరిగే కృష్ణాష్టమికి సంబంధించి జరుగుతున్న ఉత్సవాలకుగానూ యాదవ సంక్షేమ సంఘం పిఠాపురం పట్టణశాఖ అధ్యక్షుడు, మొల్లి నాగమరిడిరాజు రాట ముహూర్తం చేశారు. కార్యక్రమంలో విసరపు రంగారావు, ఈగల కొండబాబు, మడబాల సత్యనారాయణ, ఈగలశ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉత్సవాలకు రాటముహూర్తం చేస్తున్న దృశ్యం

గృహనిర్మాణానికి అర్హులను గుర్తించాలి: ఆర్డీవో



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రఘుబాబు

పిఠాపురంరూరల్: ప్రజాసాధికారిత సర్వే, గ్రామసభల్లో గృహ నిర్మాణాలకు అర్హుల గుర్తింపులో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పనితీరుపై కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు అసంతృప్తి వ్యక్తంచేశారు. పిఠాపురం మండల పరిషత్ కార్యాలయంలో గృహనిర్మాణంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో గృహాలులేని వారు 11,700మంది ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వీరిసంచి అర్హుల గుర్తింపు సక్రమంగా జరగలేదని ఆర్డీవో మండిపడ్డారు. తిరిగి గుర్తింపు ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో కేవీఎస్ ఎస్ సుబ్బారావు, తహసీల్దారు సుగుణ, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, ఏఈ సోమిరెడ్డి పాల్గొన్నారు.

చేపలచెరువు వేలం ద్వారా రూ.9.12లక్షల ఆదాయం



ఎఫ్‌కేపాలెంలో చేపల చెరువుకు వేలం నిర్వహిస్తున్న దృశ్యం

పిఠాపురంరూరల్: మండలంలోని ఎఫ్‌కేపాలెం గ్రామంలోని మానమ్మ చెరువులో మూడేళ్ల కాలానికి చేపలు పట్టుకునేందుకు గానూ శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించారు. 24మంది పాటదారులు పాల్గొనగా రాయుడు సూరిబాబు రూ9.12లక్షలు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. వేలం నిర్వహణలో సర్పంచ్ రాయుడు నాగమణి, ఏఎంసీ డైరెక్టరు జవ్వాది జోగేశ్వరరావు, ఈవోపీఆర్డీ కుమార్, పంచాయతీ కార్యదర్శి కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

కొండెవరంలో 'వంటా వార్పు'

కొండెవరం(కొత్తపల్లి): కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మౌన దీక్షకు మద్దుతుగా కొండెవరంలో కాపు నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటుచేస్తున్నారు. ప్రభుత్వం కాపులను బీసీల్లో చేరుస్తామన్న హామీ నిలబెట్టలేకపోవడంతో కొండెవరం కాపు నాయకులు గాది వీరభద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించే వంటా వార్పు కార్యక్రమంలో కాపు నాయకులంతా పాల్గొని మద్దతు పలకాలని పలువురు కోరారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఏజెంటు భైరవ
అన్నపూర్ణ	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	--
శివదుర్గ	రెండు రెళ్లు ఆరు
శ్రీసత్యా	నిన్ను కోరి



గొల్లప్రోలు పట్టణంలోని గాంధీనగర్‌లో మద్యంషాపు ఏర్పాటుకు నిరసనగా ఆందోళన చేస్తున్న మహిళలు, స్థానికులు, ఎక్సైజు అధికారులను నిలదీస్తున్న దృశ్యం

మద్యంషాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆందోళన

- స్తంభాల తొలగింపు
- ఇక్కడే ఏర్పాటుచేస్తే బైఠాయిస్తాం
- మహిళల హెచ్చరిక

గొల్లప్రోలు: పట్టణంలోని గాంధీనగర్‌లో రాయవరం రోడ్డుకు చేర్చి మద్యంషాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా మహిళలు, అక్కడి ప్రజలు శనివారం ఆందోళనకు దిగారు. షాపు ఏర్పాటు ప్రయత్నాలు అడ్డుకుని అక్కడ ఉన్న స్తంభాలు తొలగించారు. గతంలో ఇదే ప్రాంతంలో మద్యంషాపు ఏర్పాటుకు ప్రయత్నాలు జరగగా ఆ ప్రాంత ప్రజలు ఆందోళనలు నిర్వహించడంతోపాటు జిల్లా కలెక్టరు ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ షాపు ఏర్పాటును నిలిపివేశారు. తాజాగా ఇదే ప్రాంతంలో మరలా షాపు ఏర్పాటుకు ఎక్సైజు అధికారులు అనుమతి ఇవ్వడంపై మహిళలు, గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ప్రజలు అక్కడకు చేరుకుని ధర్నాకు దిగారు. షాపు నిమిత్తం ఏర్పాటు చేసిన స్తంభాలను తొలగించారు. నాలుగు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో నివాసగృహాల మధ్య మద్యంషాపు ఎలా ఏర్పాటు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మాటకాదని షాపు ఏర్పాటుచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఎక్సైజు అధికారులు ఇష్టారాజ్యం అనుమతులు ఇవ్వడంపై మండిపడ్డారు. వీరి ఆందోళనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పిఠాపురం ఎక్సైజు సీఐ డి.రామసురేష్, గొల్లప్రోలు ఎస్ఐ బి.శివకృష్ణలు అక్కడకు చేరుకున్నారు. నిబంధనల ప్రకారమే షాపునకు అనుమతి ఇచ్చామని ఎక్సైజు సీఐ తెలిపారు. దీనికి మహిళలు, స్థానికులు అభ్యంతరం తెలిపారు. ఇక్కడ ఏ విధమైనా షాపు, నిర్మాణం లేకుండానే అనుమతి ఎలా ఇచ్చారని నిలదీశారు. బైపాస్‌రోడ్డు నిర్మాణం పూర్తయితే షాపు మరలా మారుస్తారని సీఐ తెలిపినా వారు శాంతించలేదు. ఎట్టి పరిస్థితుల్లో షాపు ఏర్పాటును అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. తమ మాటకాదని షాపు ఏర్పాటు చేస్తే ఇక్కడే బైఠాయించి నిరవధిక ఆందోళనకు దిగుతామని తేల్చిచెప్పారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఆందోళనలో గొల్లప్రోలు సొసైటీ అధ్యక్షుడు పడాల ఏసువెంకటరమణ, మాధురి విద్యాలయ కరస్పాండెంట్ కడారి తమ్మయ్యనాయుడు, పేకేటి నాగేశ్వరరావు, సత్తిబాబు, రాపర్తి వీర్రాజు, వెన్నా సత్యనారాయణ, మొగలిదుర్గ, మోహన్, మహిళలు పాల్గొన్నారు.

పుర్హుతికా అమ్మవారికి బంగారు నెక్లెస్ బహూకరణ

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రంలో ఉన్న పుర్హుతికా అమ్మవారికి భక్తురాలు బంగారు నెక్లెస్ బహూకరించారు. గొల్లప్రోలుకు చెందిన అనిశెట్టి లక్ష్మీపాప 20.5 గ్రాముల బంగారంతో అమ్మవారికి నెక్లెస్ తయారు చేయించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో నెక్లెస్‌ను పాదగయ చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్‌కు అందజేశారు. పుర్హుతికా అమ్మవారికి నక్లెస్ అలంకరించి పూజలు చేశారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో ఈవో చందక దారబాబు, సూపరింటెండెంట్ వడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పాదగయలో పుర్హుతికాఅమ్మవారికి బంగారు నక్లెస్ బహూకరిస్తున్న భక్తురాలు, ఇన్‌సెట్‌లో నక్లెస్

ముద్రగడకు పిఠాపురం మహిళల సంఘీభావం



ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపి కంచాలు కొడుతూ నిరసన తెలుపుతున్న పిఠాపురం మహిళలు



గొల్లప్రోలు మండలం దుర్గాడలో చీపుర్లతో నిరసన తెలుపుతున్న మహిళలు

పిఠాపురం: కాపులను బీసీల్లో చేర్చాలనే డిమాండ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు, పోరాటానికి పిఠాపురం పట్టణానికి చెందిన మహిళలు సంఘీభావం తెలిపారు. వీరు శనివారం కిర్లంపూడి వెళ్లి ముద్రగడను కలిసి పోరాటానికి మద్దతు ప్రకటించారు. ముద్రగడతో కలిసి కంచాలు కొడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వకుండా పోలీసులు అడ్డుకోవడం తగదన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొజ్జా జగదీశ్వరి, తలిశెట్టి వీరకుమారి, గండేపల్లిసూర్యావతి, ముమ్మిడి సుజాత, బత్తుల రాణి తదితరులు పాల్గొన్నారు.

దుర్గాడలో మహిళల నిరసన

గొల్లప్రోలురూరల్: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో మహిళలు శనివారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వ వైఖరికి చీపుర్లు చూపిస్తూ నిరసన తెలిపారు. అనంతరం రోడ్డు ఊడ్చారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని ముద్రగడ ప్రకటిస్తున్నా అనుమతి ఎందుకు ఇవ్వడంలేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాపులను బీసీల్లో చేర్చాలని నినాదాలు చేశారు.

పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించండి

- కొత్తపల్లి ఎంపీపీ సత్యవతి



శ్రీరాంపురంలో అన్నప్రాసనలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యవతి

శ్రీరాంపురం(కొత్తపల్లి): పిల్లలకు ముర్రిపాలను ఇచ్చి వారికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కొత్తపల్లి ఎంపీపీ పిర్ల సత్యవతి అన్నారు. జీఎంఆర్ వరలక్ష్మీఫౌండేషన్, పిఠాపురం ఐసీడీఎస్ సంయుక్తాధ్వర్యంలో శ్రీరాంపురంలో శనివారంనిర్వహించిన ప్రపంచతల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తల్లులు పిల్లలకు ఆస్తులు సమకూర్చేకంటే పుట్టిన బిడ్డలకు తల్లులు ముర్రిపాలు అంద చేసి వారికి నూరేళ్ళ మంచి ఆరోగ్యాన్ని కలుగజేయాలని ఎంపీపీ సత్యవతి కోరారు. అనంతరం 6నెలలు నిండిన 15మంది శిశువులకు ఆమె సామూహిక అన్నప్రాసన చేశారు. శ్రీరాంపురం సెక్టారులో ఉన్న 31అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో వెల్‌బేబీ పోటీలో విజేతలైన తల్లులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో శ్రీరాంపురం సర్పంచ్ నాగళ్ళ సీతామహలక్ష్మి, సిబ్బంది పద్మ, పలువురు వీఎఫ్ సిబ్బందిపాల్గొన్నారు.

చేబ్రోలులో సామూహిక సీమంతాలు



గర్బిణులకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

గొల్లప్రోలురూరల్: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో గర్బిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సారమ్మ, ఎంపీహెచ్‌ఈవో పి.శ్రీను, వార్డు సభ్యుడు పార్వతి, తల్లులు, గర్బిణులు పాల్గొన్నారు.

రాపర్తిలో కాపుల కాగడాల ర్యాలీ



రాపర్తిలో కాగడాల ర్యాలీ నిర్వహిస్తున్న కాపులు

పిఠాపురంరూరల్: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో శనివారంరాత్రి కాగడాల ర్యాలీ నిర్వహించారు. కాపులను బీసీల్లో చేరుస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీని నెరవేర్చాలని ముద్రగడ డిమాండ్ చేస్తున్నారని వారు తెలిపారు. ఆందోళనలో కాపు జేఏసీ నాయకుడు గుండా వెంకటరమణ, బాలిపల్లి రాంబాబు, దేశిరెడ్డి శ్రీను, ఒరుగంటి గోపాలకృష్ణ, కర్రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాదగయలో శని త్రయోదశి పూజలు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. శని త్రయోదశి కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే పాదగయ పుష్కరిణిలో స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలోని నవగ్రహాలయాన్ని, శనీశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయంలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పుర్హుతికా అమ్మవార్లకు పూజలుచేశారు. ఆలయకమిటీ చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, ఈవో దారబాబు ఏర్పాట్లు చేశారు.



పాదగయ క్షేత్రంలో శని త్రయోదశి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పశువైద్యశిబిరాలను ఉపయోగించుకోండి

కె.గంగవరం: నెలలో మెదటి శనివారం గ్రామంలో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని గంగవరం పశువెద్యాధికారి ఎం. కృష్ణార్జున రావు అన్నారు. శనివారం తామర పల్లిలో ఆయన పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. 50 పశువులకు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు జాన్‌పాల్, నిఖిల్ వర్మ, జన్మభూమి కమిటీ సభ్యుడు గన్ని శ్రీనివాసు తదితర రైతులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



18న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

కె. రామచంద్రరావు, ఈవో
కోటిపల్లి దేవస్థానం

● శ్రావణ మాసం సందర్భంగా ఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?

శ్రావణ మాసం సందర్భంగా కోటిపల్లి ఆలయంలో అమ్మవారికి ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు చేస్తున్నాం. 18న సామూహిక కుంకుమ పూజ ఏర్పాటు చేశాం.

● పూజా విధివిధానాలు వివరించండి?

పూజ చేయించుకుకోవాలనే భక్తులు రూ. 116 చెల్లిస్తే వారి గోత్ర నామాలతో పూజ చేయిచి భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడానికి ఏర్పాటు చేశాం.

● సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఏర్పాటు చేశారా?

పామర్రు శివాలయంలో భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 18న ఆఖరి శుక్రవారం ఈ పూజ చేయనున్నారు.

● ఈ పూజ చేయించుకునే భక్తులు ఏమి చేయాలి?

ఈ పూజ చేయించుకునే భక్తులు రూ. 70 పూజా సామగ్రి కోసం చెల్లించి పూజలో పాల్గొనవచ్చును. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరుతున్నాం.

● కె.గంగవరం

ప్రారంభమైన రెవెన్యూ సమాచార కేంద్రం

రామచంద్రపురం: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన రెవెన్యూ సమాచార కేంద్రాన్ని జేసీ ఏ మల్లికార్జున్ ప్రారంభించారు. శనివారం జరిగిన ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి జేసీ మాట్లాడుతూ డివిజన్‌లోని 8మండలాల పరిధిలో ఇచ్చిన ఏ ఫిర్యాదునైనా ఏ స్టేజిలో ఉందో తెలుసుకోవడానికి ఈ సమాచారకేంద్రం ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అమరావతిలో ముఖ్యమంత్రి గ్రీవెన్స్, జిల్లాలో కలెక్టర్ గ్రీవెన్‌సెల్‌లోను, మండలంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌లోను ఎక్కడ ఫిర్యాదు ఇచ్చినా ఈ కేంద్రంలో సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవచ్చునని ఆయన చెప్పారు. ఆర్డీవో కే సుబ్బారావు మాట్లాడుతూ ఉదయం 10నుంచి సాయంత్రం 5గం.ల వరకూ ఈకేంద్రంలో సమాచారాన్ని తెలిపేందుకు ఒక ఉద్యోగిని ప్రత్యేకించి నియమించినట్లు ఆర్డీవో కే సుబ్బారావు తెలిపారు. రూ.10లక్షలతో సోలార్ విద్యుత్ ఏర్పాటుకు పంపిన ప్రతిపాదనలను ఆమోదించాలని జేసీని ఆయన కోరారు. నెడ్‌క్యాప్ నిధులతో దీనిని ఏర్పాటుచేస్తున్నామని దానిలో రెండు



ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జేసీ మల్లికార్జున్

లక్షలు సబ్సిడీ వస్తుందని ఆయన చెప్పారు. సెలవుదినాలలో ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్ ఇతరులకు విక్రయించే అవకాశం కూడా ఉందన్నారు. అలాగే జెడ్పీటీసీ జోగా భద్రరావు కార్యాలయ ప్రాంగణంలో పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో చెప్పారు. కాగా ఆర్డీవో బంగ్లాకుకూడా సోలార్ విద్యుత్‌ప్లాంట్‌ను రూ. 5లక్షలతో ఏర్పాటు చేసుకోవాలని జేసీ ఆర్డీవోకు సూచించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయాన్ని, కార్యాలయ ప్రాంగణాన్ని, ప్రాంగణంలో ఉన్న రచ్చబండను, ఆవరణలో పండిస్తున్న కూరగాయల పంటలను, పూల మొక్కలను పరిశీలించి ఆయన ఆర్డీవో సుబ్బారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జోడ్పీటీసీ జోగా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



గృహ నిర్మాణ లబ్ధిదారుల కోసం గ్రామ సభ

కె.గంగవరం: పామర్రులో గృహ నిర్మాణ లబ్దిదారుల కోసం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ పెన్నాడ త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సభలో గృహనిర్మాణ శాఖ ఏఈ జి.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ పల్స్ సర్వేలో ఉన్న జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వారణాసి సత్యనారాయణ, ఎంపీటీసీ చెలుబోయిన వెంకటలక్ష్మిలక్ష్మణరావు, వీఆర్‌వో భద్రరావు, ఎంపీఈవో రమణ చెల్లుబోయిన సత్యనారాయణ, ఎం. చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

‘కాపుల సమస్యను పరిష్కరించండి’

రామచంద్రపురం: కాపులను బీసీలో చేరుస్తామని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆవర్గం చేస్తున్న ఆందోళనను విరమింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొట్టువాడ హరిబాబు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కాపులను బీసీలో చేర్చే అంశాన్ని చేర్చడంతోనే ఈసమస్య ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కాపునేతలతో ముఖాముఖి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని లేకుంటే శాంతిభద్రతల సమస్యగా మారుతుందని ఆయన అన్నారు. దీనివలన ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి సమస్యను సాగదీయకుండా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పీ వీరబాబు, ఎం సుబ్బారావు, వై బుల్లబ్బులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న
బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొట్టువాడ హరిబాబు

‘పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం’

కె.గంగవరం: ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి దాతలు చే స్తున్న సహకారం అభినందనీయం అని పాణింగపల్లి సర్పంచ్ వైట్ల వరసుగుణ అ చ్యుతరామప్రసాద్ అ న్నారు. శనివారం పాఠశాల లో రూ. ఆరువేలు విలువ చేసే విద్యోపకరణాలు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. వీటిని పసలపూడి గ్రామానికి చెందిన ఎస్.వి.వి.ఎస్.ఎస్. ప్రభాకరరావు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వైట్ల సూర్యకుమారిరామారావు, ప్రధానోపాధ్యాయుడు మేడిశెట్టి పుల్లయ్య, ఏవీ రమణ పాల్గొన్నారు.

డోనర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిఘంటువుల పంపిణీ

ద్రాక్షారామ: ద్రాక్షారామ పీవీఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం డోనర్స్‌క్లబ్ తరపున శంకరనారాయణ ఇంగ్లీషు, తెలుగు నిఘంటువులు, ఇంగ్లీషు స్పీకింగ్ కోర్సు పుస్తకాలు పంపిణీ చేశారు. డోనర్స్ క్లబ్ కన్వీనర్ తాడాల సత్యన్నారాయణ, కరస్పాండెంట్ తొగరు సత్యన్నారాయణ మూర్తిలు 75 మంది విద్యార్థులకు రూ 12 వేలు విలువైన పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అజ్జరపు విజయలక్ష్మి, క్లబ్ సభ్యులు చందమామ వాసు, సతీష్‌రెడ్డి, కోలంక రాజు, చుండ్రు వెంకట్రావు, రంజిత్ కుమార్ జైన్, పసుపులేటి శ్రీనివాస్, గిరి. సాయిబాబు, ఉపాధ్యాయులు ఆని శ్రీనివాస్, నాగు మాస్టర్ పాల్గొన్నారు.

పీఎంజేజేవై పథకంలో రూ. రెండులక్షలు అందజేత

కె.గంగవరం: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆత్మ చైర్మన్ అల్లూరి దొరబాబు అన్నారు. శనివారం బరోడా బ్యాంకు ద్రాంచైజీ బ్రాంచిలో పీఎంజెజెవై పథకంలో లబ్దిదారులైన పెంటపాటి వీరలక్ష్మికి రూ. 2లక్షలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కరస్పాండెంట్ మేడిశెట్టి నాగబాబు, తాడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పర్యటించిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

రామచంద్రపురం: పట్టణంలో మీజిల్స్ రుబెల్లా వాక్సిన్ వేయించుకోని వారిని గుర్తించి వారికి ఆ వాక్సిన్ వేయిండానికి మోడరన్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వార్డులలో పర్యటించారు. శనివారం నాటికి పట్టణ పరిధిలోని అన్ని పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్లలో ఉన్న విద్యార్థులకు ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డా. కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో వేయడం జరిగింది. అయితే మోడరన్ విద్యార్థులు ఇంటింటికీ పర్యటించి ఇంకా మిగిలి ఉన్న చిన్నారులను శిబిరాలకు తరలించి వాక్సిన్ వేయించారు. ఈకార్యక్రమంలో మోడరన్ అధినేత జీవీ రావు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జి మాణిక్యం, జి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


దొమ్మేటిని పరామర్శించిన కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

కాజులూరు: పితృవియోగంతో బాదపడుతున్న మాజీ ఎమ్మెల్యే దొమ్మేటి వెంకటేశ్వర్లుని శనివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. కేంద్రమాజీ మంత్రి పళ్ళంరాజు, డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ దొమ్మేటిని కలిసి పరామర్శించారు. ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాజీ ఎమ్మెల్యేని కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. వైసీపీ న్యాయవాదుల సంఘ నాయకులు మాగాపు అమ్మిరాజు, బీసీ నాయకుడు మేడిశెట్టి శేషారావు కాంగ్రెస్ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు పరామర్శించారు


వెంకట రమణను పరామర్శించిన ఆర్‌ఎంపీ సంఘ నాయకులు

కె.గంగవరం: పితృవియోగంతో బాధపడుతున్న ప్రముఖ రేడియాలజిస్టు కాదా వెంకట రమణను శనివారం ఆర్‌ఎంపిల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి. శోభన్ బాబు పరామర్శించారు. వెంకట రమణ తండ్రి సత్యనారాయణ మృతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంఘ రామచంద్రపురం మండల అధ్యక్షులు ఎన్.వి. కృష్ణారావు, కార్యదర్శి సిహెచ్. దేవానందం, సభ్యుడు ఇళ్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.


ఇన్‌స్పైర్‌కు ‘మోడరన్’ విద్యార్థుల ఎంపిక



తాడి తాతారెడ్డి



బీబీ సాయిగణేష్



ఎస్ఆర్ మౌనికేశ్వరి

రామచంద్రపురం: మోడరన్ జూనియర్ కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు విద్యాసంస్థ అధినేత జీవీ రావు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తాడి తాతారెడ్డి987, బీబీ సాయిగణేష్985, ఎస్ఆర్ మౌనికేశ్వరి 984మార్కులు సాధించి ఈ ఉపకారవేతనానికి ఎంపికైనట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ఈముగ్గురు విద్యార్థులకు ఏడాదికి రూ.80వేలు వంతున ఐదేళ్ల పాటు ఉపకార వేతనాలు కేంద్రప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను జీవీ రావు, ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రాజేష్ అధ్యాపకులు, డైరెక్టర్లు అభినందించారు.

రామకృష్ణ మాస్టారు సేవలు ప్రశంసనీయం

కె.గంగవరం: పామర్రు ఉన్నత పాఠశాలలో గుబ్బల రామకృష్ణ ఉపాధ్యాయునిగా చేసిన సేవలు ప్రశంసనీయం అని వక్తలు అన్నారు. ఇటీవల పదవీ విరమణ చేసిన రామకృష్ణకు శనివారం పాఠశాల ఆవరణలో ఘన సన్మానం నిర్వహించారు. రామకృష్ణ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఏ. నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాయి దయామణి, పామర్రు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయంతి సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయనేతలు మేడిశెట్టి పుల్లయ్య, దాసరి శ్రీను, చిట్టూరి రామ్మోహన్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం

అన్నపూర్ణ	వాసుకి
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	గౌతమ్‌నంద
సూర్య స్క్రీన్-2	ఏజెంట్‌భైరవ

ద్రాక్షారామ

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	గౌతమ్‌నంద
సూర్య	డీజే

నేడు పుష్కర నుంచి నీరు విడుదల

సీతానగరం: ఆదివారం సాయంత్రం 4 గంటలకు పుష్కర నుంచి నీరు విడుదలచేసి మెట్ట ప్రాంతానికి నీరందించనున్నామని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పుష్కర నీరువిడుదల చేస్తారని ఈనెల 7న ముఖ్యమంత్రి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం సందర్శనకు వస్తున్నందున ఏర్పాట్లు పర్యవేక్షిస్తారని తెలిపారు.


మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి


చంద్రన్న బీమా చెక్కులను లబ్దిదారులకు అందచేస్తున్న ఎమ్మెల్యే పెందుర్తి

పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పంచాయతీ కార్యదర్శులపై ఎమ్మెల్యే పెందుర్తి ఆగ్రహం

రాజానగరం: విధి నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు తమ పనితీరును మెరుగుపర్చుకోకుంటే చర్యలు తప్పవని రాజానగరం ఎమ్మెల్యే, శాసనసభ హామీలు అమలు కమిటీ చైర్మన్ పెందుర్తి వెంకటేష్ పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో ఎంపీపీ బచ్చు శ్యామలా ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు కేవలం పంచాయతీ కార్యాలయాలకే పరిమితం కాకుండా ఆయా గ్రామాల్లో నెలకొంటున్న ప్రజాసమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వలేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో కలవచర్ల, కానవరం గ్రామాల్లో నెలకొన్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని గతంలో చెప్పినప్పటికీ నేటి వరకు సమస్య పరిష్కారం కాకపోవడంలో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలంటూ పలు సూచనలు, సలహాలు అందజేశారు. నిజమైన రైతుల సర్వే పనులను పక్కన పెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారుల సర్వే పనులను పూర్తిచేయడం మండల సర్వేయర్లకు తగదని, ఇకపై అవిధానాన్ని విరమించుకోవాలన్నారు. రైతులు యాంత్రీకరణ దిశగా ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మండల కేంద్రమైన రాజానగరంలోని దుకాణదారులు తమ తమ దుకాణాలు వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేసుకునేలా సూచించాలని కార్యదర్శి హనుమంతరావుకు సూచించారు. పంచాతీల్లోనూ ఎల్ఈడీ లైట్లు అమర్చితే విద్యుత్ బిల్లు భారం తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం చంద్రన్న బీమా పథకంలో భాగంగా మంజూరైన నగదు చెక్కులను ఆయా గ్రామాల్లోని లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు కొల్లం రత్నం, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వంక మల్లికార్జునస్వామి, జన్మభూమి కమిటీ మండల కన్వీనర్ బచ్చు ప్రసాద్, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోటకూర నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మహేశ్వరరావు, వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్, ఎంఈవో రూసీరాణి, వెలుగు ఏపీఎం జయంతిరాజు, హౌసింగ్ ఏఈ నగేష్, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, ఈవోపీఆర్అండ్ఆర్డీ జాన్‌మిల్లన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎమ్మార్ టీకా పంపిణీ


పాలచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్

దివాన్‌చెరువు: పాలచర్ల పీహెచ్‌సీ పరిధిలోని చిన్నారులకు ఈనెల 7నుంచి మీజిల్స్-రూబెల్లా టీకాలు వేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని పాలచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.రవికుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ 9నెలల నుంచి 15ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. తమ పీహెచ్‌సీ పరిధిలో ఈ వయస్సు గల 8వేల723మంది చిన్నారులకు వ్యాక్సిన్ అందజేసేందుకు 64బృందాలను నియమించామన్నారు. ఈబృందాలు ఈనెల 7నుంచి 30వరకు నిర్ణయించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు టీకాలు వేస్తారన్నారు. సెప్టెంబరు 8వరకూ ఈకార్యక్రమం కొనసాగుతుందన్నారు. షెడ్యూల్‌లో మిగిలిపోయిన 9అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు పాఠశాలలకు రాని పిల్లలకు కూడా ఈ వ్యాక్సిన్‌ను అందించే షెడ్యూల్‌ను మళ్లీ ప్రకటిస్తామన్నారు. టీకా విషయంలో అలసత్వం వహించవద్దని నిర్ణీత వయస్సుగల పిల్లలకు తప్పకుండా ఎమ్మార్ వ్యాక్సిన్ అందించడంలో తమకు సహకరించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తిచేశారు. 7న పాలచర్లలోని పీహెచ్‌సీ వద్ద పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తుల త్రిమూర్తులు, పాలచర్ల ఆదర్శనీయ గ్రామ భాగస్వామి గంగిశెట్టి చంటిబాబు ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ప్రతి గ్రామంలో కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

రేపు శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం

దివాన్‌చెరువు: దివాన్‌చెరువు గ్రామంలోని ఆగమాశ్రమంలో కొలువై ఉన్న కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవం సోమవారం జరుగుతుందని ఆలయ అర్చకులు ఆర్.శ్రీనివాసాచార్యులు శనివారం తెలిపారు. శ్రావణమాసంలో శ్రవణా నక్షత్ర సందర్భంగా స్వామి, అమ్మవార్లు కళ్యాణాన్ని లోక కల్యాణార్థం జరుపుతున్నామని చెప్పారు. 7న ఉదయం 10 గంటలకు జరిగే ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

బీజేపీ జిల్లా మెడికల్ కన్వీనర్‌గా నిడమర్తి


సత్తిరాజు

దివాన్‌చెరువు: బీజేపీ జిల్లా మెడికల్ కన్వీనర్‌గా దివాన్‌చెరువు గ్రామానికి చెందిన నిడమర్తి సత్తిరాజుని నియమించినట్లు రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ మోది సత్తిబాబు శనివారం తెలిపారు. సత్తిరాజు గతంలో జిల్లా రాష్ట్ర పీఎంపీ డాక్టర్ల సంఘం అధ్యక్షుడిగా సత్తిరాజు వ్యవహరించారన్నారు. దీంతో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆదేశాల మేరకు జిల్లా బీజేపీ అధ్యక్షుడు వై.మాలకొండయ్య బీజేపీ జిల్లా మెడికల్ కన్వీనర్‌గా సత్తిరాజును ప్రకటించారని చెప్పారు. ఈసందర్భంగా సత్తిరాజును బీజేపీ నాయకులు బొమ్ముల సతీష్, సుంకర చిన్నారావు, దొడ్డా అర్జున్, పెమ్మనబోయిన కాశీ విశ్వనాథ్ అభినందించారు.

బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తా

పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా, అంకితభావంతో నిర్వర్తిస్తానని బీజేపీ జిల్లా మెడికల్ కన్వీనర్ నిడమర్తి సత్తిరాజు తెలిపారు. దివాన్‌చెరువు గ్రామంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలుపరుస్తున్న వైద్య పథకాలు మందులు పంపిణీ ప్రతి పేదవానికి అందేవిధంగా నిరంతరం పాటుపడతానన్నారు. తనమీద విశ్వాసం ఉంచి పదవీ బాధ్యతలను ఇచ్చిన ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్యకు నిడమర్తి కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిపాల వారోత్సవాల ప్రారంభం


వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్యామల

రాజానగరం: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తలపెట్టిన తల్లిపాల వారోత్సవాలను నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ సమక్షంలో ఎంపీపీ బచ్చు శ్యామలా ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈర్యాలీ షిర్డీసాయి మందిరం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకుంది. ఈసందర్భంగా తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ వై.సుశీలా కుమారి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వంక మల్లికార్జునరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు, నాయకులు కల్లపల్లి రామకృష్ణ, నూనె వెంకన్న, సూరపురెడ్డి నారాయణస్వామి, పెద్దిశెట్టి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వరినాట్లు ధ్వంసంపై చర్యలకు వినతి

ఎంపీడీవో కార్యాలయం ఆందోళన చేపట్టిన రైతు కూలీలు


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేస్తున్న రైతు కూలీలు

రాజానగరం: ప్రభుత్వం తమకు కేటాయించిన ఎసైన్డ్ భూమిలో వేసుకున్న వరినాట్లును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అఖిల భారత రైతు కూలీ సంఘం సభ్యులు శనివారం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఎసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలంటూ తొలుత రాజానగరంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనుపల్లి సత్తిబాబు మాట్లాడుతూ మండలంలోని నరేంద్రపురం గ్రామంలో ఇటీవల వేసుకున్న వరినాట్లను ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవడంతోపాటు నష్టపరిహారం కూడా ఇపించాలని డిమాండ్ చేస్తూ, సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు బీమశంకర్, డివిజన్ నాయకులు కడియాల దుర్గారావు, మరుకున్ని వీరలక్ష్మి, బలిశెట్టి సత్యవతి, బాధితులు గొడ్డు సూరమ్మ, నీలా సూర్యారావు, రామవరపు సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ కౌన్సెలింగ్‌కు ఉచిత బస్ సౌకర్యం

దివాన్‌చెరువు: ఎంసెట్ బైపీసీ విభాగం వెబ్ కౌన్సిలింగ్ విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బస్ సౌకర్యం కల్పించినట్లు దివాన్‌చెరువులోని వీజేఎస్ ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వీవీ జగన్మోహనరెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 8, 9తేదీలలో కాకినాడ కౌన్సెలింగ్ కేంద్రానికి వెళ్లి విద్యార్థుల సౌలభ్యం కోసం ఈ ఉచిత బస్‌సౌకర్యం కల్పించామన్నారు. ఈనెల 8,9 తేదీల్లో ఉదయం 8గంటలకు రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్‌స్టాండ్, ఐవోసీ పెట్రోల్ బంకు నుంచి ఈబస్సు బయలుదేరుతుందన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈసౌకర్యం వినియోగించుకోవాలన్నారు. సమాచారం కొరకు 9915780077, 88 నెంబరులో సంప్రదించాలన్నారు.

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

అడ్డతీగల: అడ్డతీగల స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాస్ అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో మృతిచెందారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడు తున్న శ్రీనివాస్ చికిత్స నిమిత్తం కాకినాడ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. శ్రీనివాస్ మృతదేహాన్ని స్వస్థలమైన రాజవొమ్మంగి తరలించారు.

40 కిలోల గంజాయిని ఎవరికి అప్పజెప్పాలి?

అడ్డతీగల: అడ్డతీగల అటవీశాఖ పరిధిలో వై.రామవరం మండలం పనసలపాడు గ్రామసమీపంలో అటవీ శాఖాధికారులు కలప కోసం మాటు వేయడంతో ఆ రహదారి గుండా రెండు ద్విచక్ర వాహనాలు రావడం చూసి నిలిపారు. దీంతో దుండుగులు ఆ రెండు ద్విచక్ర వాహనాలు వదిలి పరారయ్యారు. ఆ వాహనాల్లో 40 కిలోల గంజాయి ఉన్నట్టు అధికారులు గుర్తించి అడ్డతీగల అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. దీనిపై స్థానిక ఎక్సైజ్ అధికారులను స్వాధీనం చేసుకోవాలని ఫారెస్టు అధికారులు తెలపడంతో వై.రామవరం మండలం రంప చోడవరం ఎక్సైజ్ పరిధిలోకి వస్తుందని కేసు వారికి అప్ప గించాలని అడ్డతీగల ఎక్సైజ్ అధికారులు వివరించారు. వెంటనే అడ్డతీగల ఫారెస్టు అధికారులు రంపచోడవరం ఎక్సైజ్ అధికారులను సంప్రదించగా వారు స్వాధీనం చేసు కోవడంమాని వై.రామవరం పోలీసులకు అప్పగించాలని సూచించారు. స్థానిక ఫారెస్టు కార్యాలయంలో ఉన్న గంజాయి ఎవరికి అప్పజెప్పాలో తెలియక తికమక పడు తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి తాము గుర్తించిన గంజాయిని స్వాధీనం చేసుకోవాలన్నారు.

స్థానిక లారీలకు పని కల్పించాలి

లారీ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి



మాట్లాడుతున్న లారీ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి

మండపేట: మండపేటలో ఉన్న లారీ యూనియన్ లారీలకు స్థానిక పరిశ్రమలు, రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, పేపర్ మిల్లుల్లో కిరాయిలకు పని కల్పించాలని లారీ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. 1969లో మండపేటలో ఏర్పాటు చేసిన లారీ యూనియన్‌కు మంచి పేరుందన్నారు. ప్రస్తు తం పట్టణంలోని లారీ యూని యన్ పరిధిలో 120 లారీలు కిరాయిలు లేక మూలనపడి ఉన్నా యన్నారు. సుమారు 600 కుటుంబాలు ఉపాధి లేక వీధిన పడ్డాయన్నారు. ఇక్కడ పరిశ్రమల యజమానులు వారి లారీలతో పని చేసుకున్న మిగిలిన కొద్ది పనైనా కిరాయిలకు తమ యూనియన్ లారీలకు పని కల్పించాలని ఆయన కోరారు. పలు దఫాలు తమ సంఘం ద్వారా స్థానిక మిల్లర్స్ యూనియన్‌ను కలిసినా వారు స్పందించలేదన్నారు. తమ యూనియన్ నిర్ణయం మేరకు జిల్లాలో ఉన్న 30 లారీ యూనియన్‌ల నుంచి మండపేట పట్టణానికి సంబంధించి ఎటువంటి కిరాయిలకు పంపించకూడదని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు. స్థానిక మిల్లుల్లో కిరాయి పనులను బయటి ప్రాంతాలకు సరుకును తీసుకు వెళ్లేందుకు స్థానిక యూనియన్ లారీలను వినియోగించుకోవాలని అంత వరకు జిల్లాలోనే లారీలను మండపేటకు పంపించే ప్రశ్నే లేదన్నారు. తమ సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. కష్టాల్లో ఉన్న లారీ పరిశ్రమను ఆదుకుని కిరాయి పనులు ఇప్పించాలని లేకుంటే యూనియన్ పరంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లారీ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లా రాంబాబు, రాజోలు తాలూకా లారీ యూనియన్ అధ్యక్షుడు బొక్కా త్రిమూర్తులు, మండపేట లారీ యూనియన్ అధ్యక్షుడు గరికిపాటి శేషారావు, కార్యదర్శి కాయల రమేష్, దంగేటి నాగేశ్వర రావు, ఇంటి శ్రీను, మల్లికార్జునరావు, లారీ యూనియన్ సభ్యులు , కార్మికులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించాలి

నిరసన ర్యాలీలో టీడీపీ నేతలు



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి, చల్లా శంకరరావు తదితరులు


రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. నంద్యాల బహిరంగ సభలో ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో తెలుగు యువత రాజమహేంద్రవరంలోని కోటగుమ్మం నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. దీనికి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మేయర్ పంతం రజని శేషసాయి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ తాత నుంచి మనవడు వరకు జగన్ కుటుంబం నేర చరిత్ర కలిగిన కుటుంబమని, జగన్ కూడా ఆ వారసత్వాన్నే కొనసాగిస్తున్నారని ఇటువంటి వారిని ఆదరిస్తే ప్రజలు ఇబ్బందుల్లో పడతారన్నారు. ఆర్థిక నేరగాడు జగన్ మన ముఖ్యమంత్రిని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక అక్కసుతో జగన్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఇటువంటి వ్యక్తికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం నిరసన ర్యాలీ కోటిపల్లి బస్టాండ్ వరకు జరిగింది. అక్కడ జగన్, రోజా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు గగ్గర సూర్యనారాయణ, ఇన్నమూరి రాంబాబు, మాటూరి రంగారావు, కిలపర్తి శ్రీను, పెనుగొండ విజయభారతి, నాయకులు రవియాదవ్, కురగంటి సతీష్, మేరపురెడ్డి రామకృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గృహిణి మృతి

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గృహిణి మృతి చెందారు. గుమ్మిలేరుకు చెందిన గుణ్ణం జ్యోతి (41) బైక్‌పై వెనక కూర్చుని గుమ్మిలేరు నుంచి మండపేట వెళుతుండగా వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బైక్‌పై నుంచి జారి పడిపోయింది. తలకు బలమైన గా యమై అక్కడిక్కడే మృతి చెందినట్టు ఆలమూరు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో 553 ఓడీఎఫ్ గ్రామాలు

రాయవరం: జిల్లాలో 1069 గ్రామ పంచాయతీల్లో ఇప్పటివరకు 553లను ఓడీఎఫ్ గా తీర్చిదిద్దామని మిగిలినగ్రామాలను డి సెంబరు నెలాఖరునాటికి పూర్తిచేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామని జిల్లా పంచాయ తీ అధికారి(పూర్తి అదనపు బాధ్యతలు)టీవీఎస్‌జీకుమార్ తెలిపారు. శనివారం రా యవరం రైతుబజారు ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆయన మాట్లాడారు. మార్చినెలాఖరునాటి కి జిల్లాలో రూ.127 కోట్ల ఇంటిపన్నుల డి మాండ్ ఉండగా ఇప్పటివరకు రూ.74 కో ట్లు వసూలైనట్టు చెప్పారు. 15 నుంచి 20రోజుల్లో పంచాయతీ ట్యాక్స్ కలెక్ష న్లు కంప్యూటరైజ్‌తోపాటు జియోసాధి ద్వారా జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో డ్రైనేజీలు జియో ట్యాగింగ్ చేశామన్నారు. పం చాయతీల్లో ఆదాయవనరులు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



డీపీవో టీవీఎస్‌జీ కుమార్

అట్రాసిటీ కేసులో ఒకరి అరెస్టు

ఆలమూరు: కులం పేరుతో దూషించిన నేరానికి ఆలమూరు పోలీసులు శనివారం ఒకరిని అరెస్టు చేశారు. శనివారం రామచంద్రపురం డీఎస్పీ ఎన్.మురళీకృష్ణ విచారణ వివరాలను వివరించారు. నర్సిపూడి సర్పంచ్ డెక్కపాటి పాపను అదే గ్రామానికి చెందిన మద్దిరెడ్డి కామరాజు కులంపేరుతో మే 20న దుర్భాషలాడినట్టు ఈ మేరకు మే 21న పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విచారణ చేసి శనివారం అరెస్టు చేసినట్టు డీఎస్పీ మురళీకృష్ణ చెప్పారు. మండపేట రూరల్ సీఐ కె.లక్ష్మణరెడ్డి, ఆలమూరు ఎస్ఐ పి.దొరరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ తనిఖీలు



ప్రభుత్వాసుపత్రిలో తనిఖీలు చేస్తున్న చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సీహెచ్ రాజగోపాల్

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సీహెచ్ రాజగోపాలరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంసీహెచ్ బ్లాకు (ప్రసూతి వార్డు), డయాలసిస్ కేంద్రం, ఎక్సరే, ఓపీ, ల్యాబ్ తదితర విభాగాలన్నీ పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులను వైద్యసేవలపై ఆరా తీశారు. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్ ఈ సందర్భంగా ఆసుపత్రిలో సౌకర్యాలు, ఇతర సేవలు గురించి వివరించారు. ఈసందర్భంగా మేజిస్ట్రేట్ రాజగోపాల్ ప్రసూతి వార్డులో శానిటేషన్, ఇతర సేవలపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగ్గా శానిటేషన్ నిర్వహించాలని అక్కడి సిబ్బందికి సూచించారు. పలువురు వైద్యులు ఆయన వెంట ఉన్నారు.

ఆప్యాయతకు నిదర్శనం రాఖీ

దివాన్‌చెరువు: అన్నాచెల్లెళ్ల ఆప్యాయతకు నిదర్శనంగా, కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ రాఖీ. ప్రతీ ఏటా శ్రావణమాసంలో పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగను రాఖీ పండుగ అని. రక్షాబంధనం అని పిలుస్తారు. అలాగే శ్రావణపౌర్ణమి జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. ఈ రోజున మహిళలు తమ సోదరుల వద్దకు, అలాగే అన్నదమ్ములుగా భావించే వారి కుడిచేతి మణికట్టుకు రాఖీ కట్టి తీపి తినిపిస్తారు. ఈసందర్భంగా తమ సోదరీమణులకు అన్నదమ్ములు కానుకలు ఇస్తారు. రాఖీ పండుగ సందర్భంగా పల్లె, పట్టణం అన్న తేడాలేకుండా అన్నిచోట్ల రాఖీల అమ్మకాలు సాగుతాయి. అదేవిధంగా శ్రావణ పౌర్ణమి నాడు కొంతమంది హిందువులు నూతన యజ్ఞోపవీతాన్ని ధరించడం ఆనవాయితీగా వస్తోంది. గాయత్రీ మంత్రాన్ని జపించే వారు ఈశ్రావణ పౌర్ణమి నాడు నూతన యజ్ఞోపవీతం ధరించి జీర్ణమైన యజ్ఞోపవీతాన్ని తీసివేస్తారు. ఈకారణం చేతనే శ్రావణపౌర్ణమిని జంధ్యాల పౌర్ణమిగా పిలుస్తారు. ఇదిఇలా ఉండగా కొన్ని హిందూ సంస్థలు సైతం రాఖీ సందర్భంగా పరస్పరం రక్షలను కట్టుకుని నీకు నేను అండ, నాకు నువ్వు అండ, మనం ఇద్దరం మన దేశానికి అండ అంటూ ప్రతిజ్ఞలు కూడా చేసుకుంటారు.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : శమంతకమణి

నర్సు ఉద్యోగాల కోసం దళారులను నమ్మొద్దు : డీసీహెచ్‌ఎస్

రాజమహేంద్రవరం అర్బన్: వైద్యవిధాన పరిషత్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు, బ్రోకర్లు చెప్పే మాటలు నమ్మవద్దని, కలెక్టర్ ఆధ్వర్యంలో పోస్టుల భర్తీ అంతా పారదర్శకంగా జరుగుతుందని జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి డాక్టర్ టి.రమేష్‌కిషోర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 50 స్టాఫ్‌నర్సుల పోస్టుల నియామకం చేస్తున్నారని, శనివారం గడువు ముగిసే నాటికి 2,400లకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తుదారుల అర్హతలను పరిశీలించి, మార్కుల ఆధారంగా మెరిట్ జాబితాలను సిద్ధం చేస్తామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా ఎంపిక కమిటీ ఈ పోస్టులు భర్తీచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

● మినీ ఇంటర్వ్యూ



పంచాయతీ చెరువుల్లో రెండు లక్షల చేపపిల్లల పెంపకం

కె.రామకృష్ణ, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

ప్రశ్న: మీ పరిధిలో ఏ ప్రాంతాలు ఉన్నాయి? ఎన్ని చెరువులు ఉన్నాయి?

మాపరిధిలోకి రాజమహేంద్రవరంఅర్బన్, రూరల్, సీతానగరం మండలాలు వస్తాయి. రూరల్ పరిధిలో 36, సీతానగరం పరిధిలో 27 పంచాయతీ చెరువులున్నాయి.

ప్రశ్న: గోదావరిలో చేపల వేటకు మత్స్యకారులు లైసెన్సు ఉంటుందా ?

రాజమహేంద్రవరంలో1200మంది మత్స్యకారులున్నారు. లైసెన్స్ రుసుము కింద నామమాత్రంగా పడవకు రూ.20, ఇసురు వలకు రూ.50, పెద్దవలకు రూ.100 చొప్పున ఏడాదికోసారి చెల్లించాలి.

ప్రశ్న: ఈ ఏడాది ఎన్ని హెక్టార్లలో ఎన్ని చేపపిల్లలు వేస్తున్నారు?

ఈ ఏడాది మత్స్య సంపద గణనీయంగా పెంపుదలకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు చేపడుతున్నాం. పంచాయతీ చెరువుల్లో 100 హెక్టార్లలో హెక్టారుకు 2000 పిల్లల చొప్పున 2లక్షల చేపపిల్లలను ఉచితంగా వేస్తున్నాం.

ప్రశ్న: మీరిచ్చే చేపపిల్లల సైజు ఎంత?

అవి 50ఎంఎం నుంచి 100 ఎంఎం వరకూ ఉంటాయి. వీటిని ఫింగర్‌లింగ్స్ అంటారు. ఇవి ఏడాదికి ఒక కిలో నుంచి కిలోన్నర బరువుకు చేరుకుంటాయి.

ప్రశ్న: మత్స్యకారుల అభివృద్ధికి ఏం స్కీములున్నాయి?

మంచి స్కీములున్నాయి. కొన్నింటికి 90శాతం రాయితీ అవకాశం ఉంది. ఎస్సీ కాంపోనెంట్, ట్రైబుల్ సబ్‌ప్లాన్, బ్లూ రివల్యూషన్‌వంటి ఉపయోగకర పథకాలున్నాయి.

● దేవీచౌక్

ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ

రాజమహేంద్రవరంఅర్బన్: రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని, ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టిసారించాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ అన్నారు. వైద్యుల కొరత కారణంగా ఆస్పత్రికి వచ్చే పేద రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ఎక్కువగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు పేదలను పట్టించుకోవడంలేదన్నారు. మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. కనీసం వారానికి ఒక్కసారైనా లేదా రెండువారాలకు ఒక్కసారైనా ప్రజాప్రతినిధులు ఆస్పత్రిని సందర్శిస్తే రోగులకు మంచి వైద్యం లభిస్తుందని, కానీ ఎవ్వరూ అలా చేయడం లేదని అన్నారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వాస్పత్రికి వచ్చే పేదరోగుల సమస్యలు తెలుసుకుని, వారికి సహాయ పడేందుకు బీసీ సంక్షేమ సంఘం తరపున కౌంటర్ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ కౌంటర్ పేదరోగులకు అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన మోరంపూడి హైవే వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మార్గాని రామకృష్ణగౌడ్, దొమ్మేటి శంకరరావు, బిల్డర్ చిన్న, గోలి రవి, మజ్జి అప్పారావు, చీర లక్ష్మీ, రాజేశ్వరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పలువురి నియామకాలు



సమావేశంలో మాట్లాడుతున్న నరవ గోపాలకృష్ణ

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ రాజమహేంద్రవరం సిటీ యువత అధ్యక్షుడిగా ఊర్లంక లోకేష్‌ను నియమిస్తున్నట్టు నరవ గోపాలకృష్ణ ప్రకటించారు. సంఘం కార్యదర్శిగా యలమంచిలి నాగరాజును నియమించారు. ఈ మేరకు వారికి నియామకపత్రాలు అందజేశారు.

'అధికార దాహంతో నోటికొచ్చింది మాట్లాడుతున్న జగన్'



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం అర్బన్: అధికార దాహంతో, ఉద్వేగంతో వైఎస్ జగన్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ప్రభుత్వంలోని తప్పులను విమర్శించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై చవకబారు వ్యాఖ్యలు చేయడం దారుణమని టీడీపీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. జగన్‌కు తాతల దగ్గర నుంచి ఆ గుణం వచ్చిందంటూ విమర్శించారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమని, సంప్రదాయాన్ని పక్కనబెట్టి జగన్ మాట్లాడడం శోచనీయమని అన్నారు. తానేదో అధికారంలోకి వచ్చేసినట్టు జగన్ హామీలు ఇచ్చేస్తున్నారని, నవరత్నాల హామీలు తొమ్మిది రంగురాళ్లగానే మిగిలిపోతాయని ఎద్దేవా చేశారు. 2019లో చంద్రబాబు మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. ఆయన నిత్యవిద్యార్థిగా, శ్రామికుడిగా కష్టపడుతున్నారన్నారు. వైసీపీ నాయకురాలు, సినీ నటి రోజా జబర్దస్త్ ప్రోగ్రాంకు జడ్జిగా ఉంటూ మహిళలు సిగ్గుపడేలా కామెంట్లు చేయడం సిగ్గుచేటని ఆదిరెడ్డి ధ్వజమెత్తారు. ఇందులో కొన్ని సన్నివేశాలు ద్వంద్వార్థాలతో మహిళలకు ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు. లోకేష్ పైనా, చంద్రబాబుపైనా అవాకులు చెవాకులు పేలుతూ ఉంటే రాబోయేరోజుల్లో జనాల్లో తిరగలేవని, టీడీపీ మహిళల దెబ్బకి నీకు దిమ్మతిరిగిపోద్ది అంటూ హెచ్చరించారు.

జిల్లాలో శ్రీగంధం సాగు

జగ్గంపేట మండలం రాజుపూడిలో 16 ఎకరాల్లో వేసిన రైతు



శ్రీగంధం మొక్కల సాగు దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: పూజాది కార్యక్రమాల్లోను, వివిధ రకాల ఔషదాల్లోను వినియోగించే శ్రీగంధం(గంధపు చెట్టు) జగ్గంపేట మండలం రాజుపూడిలో మూడడుగుల మొక్కల సాగుగా దర్శనమిస్తున్నాయి. శ్రీగంధం ఫామ్ ల్యాండ్‌లో 16 ఎకరాల్లో ఈ సాగు చేస్తున్నారు. జిల్లాకు చెందిన రైతు నిమ్మలపూడి విజయరామ చక్రవర్తి కర్నాటకలో ఉన్న వారి బంధువులు చేస్తున్న ఇదే సాగును చూసి ఇక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టారు. 12ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ పంట బంగారమని, టన్ను రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని రైతు చెబుతున్నారు.



● ***ప్రత్యేక శ్రద్ధతో శ్రీగంధం సాగు***

నాది వ్యవసాయ కుటుంబం. కర్నాటకలోని మా బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ మావాళ్లంతా శ్రీగంధం సాగు చేయడం చూసి దానిపై ఆసక్తి కలిగింది. వెంటనే వారిని ఇక్కడకు తీసుకువచ్చి చూపిస్తే ఈ భూమి అనుకూలంగా ఉందని, సాగు చేయవచ్చని చెప్పారు. దీంతో 16 ఎకరాల్లో శ్రీగంధం సాగు చేస్తున్నా. ఇది మంచి ఆదాయాన్నిచ్చే పంట. కాకపోతే ఆలస్యమవుతుంది.

-నిమ్మలపూడి విజయ రామచక్రవర్తి, రైతు

నేడు హ్యాపీ సండే కార్యక్రమం రద్దు

రాజమహేంద్రవరం సిటీ: నగరపాలక సంస్థ 26వ డివిజన్ కార్పొరేటర్ పల్లి శ్రీనివసరావు మృతికి సంతాపంగా ఆదివారం స్థానిక పుష్కరఘాట్‌కు వెలుపల జరిగే హ్యాపీ సండే కార్యక్రమాన్ని రద్దు చేశామని కమిషనర్ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పల్లి శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన సంతాపాన్ని ప్రకటించారు.


అనర్గళంగా చిన్నారుల గీతాపారాయణం



సింధు, శృతిలు భగవద్గీత పారాయణం దృశ్యం

గోదావరి సిటీ: గౌతమిఘాట్ దత్తక్షేత్రంలో అమెరికాకు చెందిన చిన్నారులు సింధువాగ్ధేవి, శృతివాగ్ధేవిల పండితులు, పెద్దల సమక్షంలో శనివారం అనర్గళంగా భగవద్గీత సంస్కృత శ్లోకాలను పఠించి అబ్బురపరిచారు. తెలుగు చదవడంకానీ, రాయడంకానీ, మాట్లాడడంకానీ రాని ఈ సోదరీమణులు గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆశీస్సులతో చిన్ననాటి నుంచి హనుమాన్ చాలీసా పఠించేవారు. కాలిఫోర్నియాలో ఉంటున్న విప్పర్తి ఆనందమూర్తి విజయలక్ష్మీ దంపతులు తమ పిల్లలకు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను చిన్ననాటి నుంచి తెలియజేశారు. పండితులు విశ్వనాధ గోపాలకృష్ణ, సత్యగోపీనాథ్‌దాస్,ఆడిటర్ వి.ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు మృతి



రాజమహేంద్రవరం సిటీ: నగరపాలక సంస్థ 26వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు(46) మృతి చెందారు. ఇటీవల పోశమ్మగండి ఆలయానికి వెళ్లిన ఆయన అక్కడ జరిగిన ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఆయన మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కొద్దిరోజుల క్రితమే కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో శస్త్రచికిత్స చేశారు. శనివారం పరిస్థితి విషమించడంతో పల్లి శ్రీనివాసరావును ఐసీయూలోని వెంటిలేటర్‌పై ఉంచి వైద్యసేవలు అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. పల్లి శ్రీనివాసరావు టెంట్ హౌస్ వ్యాపారం చేస్తూ టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా కష్టపడి పనిచేసేవారు. 26వ డివిజన్ కార్పొరేటర్‌గా ఆయన ఎన్నికయ్యారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి అప్పారావు, సోము వీర్రాజు, మేయర్ పంతం రజనీ శేషసాయి, గుడా చైర్మన్ గన్నికృష్ణ, టీడీపీ కార్పొరేటర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం పార్థివదేహానికి రాజమహేంద్రవరం కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

5-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	40-00
వంకాయలు (నలుపు, గులాబి)	26-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	16-00
క్యారెట్	24-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	20-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	64-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	26-00
పెండలం	----
కంద	24-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	30-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	48-00
కొత్తిమీర కట్ట	10-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	ఇదేం దెయ్యం
గీతా అప్సర	నక్షత్రం
కుమారి	ఫిదా
నాగదేవి	వశం
శ్రీ శివజ్యోతి	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	జబ్ హారి మెట్ సేజల్
అనూశ్రీ(సాయికృష్ణ)	దర్శకుడు
సూర్యప్యాలెస్	దర్శకుడు
సూర్యమినీ	జబ్ హారి మెట్ సేజల్
శ్యామల	నక్షత్రం
రాజా	నక్షత్రం

పూర్తయిన ఎంఆర్ వ్యాక్సినేషన్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగర పరిధిలో ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రక్రియ శనివారంతో పూర్తయింది. ఈనెల 1తేదీన 38వేల303మందికి, 2తేదీన 29వేల 107మందికి, 3వతేదీన 4వేల284మందికి, 5వ తేదీన 5009మందికి ఎంఆర్‌వ్యాక్సిన్ వేసినట్లు కమిషనర్ విజయరామరాజు తెలిపారు. నగరంలో 449 బృందాలు, 382 పాఠశాలలలోను, 172 అంగన్‌వాడీ కేంద్రాల్లోను చిన్నారులకు టీకా మందు వేశారని, ఈ కార్యక్రమాన్ని ఎంహెచ్‌వోలు డాక్టర్ ఇందిర, డాక్టర్ మూర్తి, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోమలీల పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బంది సమర్థవంతంగా పనిచేశారని ఆయన తెలిపారు.

హరిత నగరంగా రాజమహేంద్రవరం

9న భారీ ఎత్తున పండ్ల మొక్కల పంపిణీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీకే విశ్వేశ్వరరెడ్డి

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం నగరాన్ని హరితనగరంగా మార్చేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించామని, ఇందులోభాగంగా ఈనెల 9న సుబ్రహ్మణ్య మైదానంలో 30వేల పండ్ల మొక్కల పంపిణీ చేస్తున్నామని రాజమహేంద్రి అన్ ఎయిడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ పేర్కొంది. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుతో కలసి శనివారం అసోసియేషన్ ప్రతినిధులు టీకే విశ్వేశ్వరరెడ్డి, నున్న తిరుమలరావు, ఆదిత్య ఎస్‌పీ గంగిరెడ్డి, మురళి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి మాట్లాడుతూ వనం-మనం కార్యక్రమంలో భాగంగా దీన్ని చేపడుతున్నామని, నిమ్మ, జామ, దానిమ్మ వంటి పండ్ల మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. మొత్తం 30వేల మొక్కలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. రాజమహేంద్రవరం సిటీతోపాటు పరిసర ప్రాంతాల వారు కూడా మొక్కలు తీసుకెళ్లవచ్చున్నారు. ఆధార్‌కార్డు తీసుకురావాలని సూచించారు. తిరుమలరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్క పెంచేలా రాజమహేంద్రవరంలోని అన్ని స్కూళ్లు, కాలేజీల్లో గ్రీన్‌క్లబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కూడా మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 9న సుబ్రహ్మణ్యమైదానంలో మొక్కలు పంపిణీతోపాటు స్థానిక ఆనం కళాకేంద్రంలో డాక్టర్ కర్రి రామారెడ్డితో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఉంటుందన్నారు. స్వచ్ఛభారత్‌ను హరితభారత్ దిశగా తీసుకెళ్తున్నామన్నారు. మురళి పాల్గొన్నారు.

పడవల నిలుపుదల కోసం మత్స్యకారుల ఆందోళన

సమస్యను పరిష్కరించిన తహసీల్దార్, సీఐ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం కోటిలింగాలరేవు సమీపంలో కైలాస భూమి ఎగువ ప్రాంతంలో ఎప్పటినుంచో పడవలు నిలుపుదల చేసుకుంటున్న తమను కొత్తగా పెట్టిన ఇసుక ర్యాంప్ నిర్వాహకులు అక్కడి నుంచి వెళ్లిపోమంటున్నారంటూ స్థానిక మత్స్యకారులు ఆందోళన చేశారు. శనివారం ఉదయం మత్స్యకారులంతా గట్టు వద్దే ధర్నా నిర్వహించారు. దీంతో సమాచారం తెలుసుకున్న అర్బన్ తహసీల్దార్ రాజేశ్వరరావు, త్రీటౌన్ సీఐ మారుతీరావు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. 70 కుటుంబాలు గోదావరిలో చేపలవేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, కొత్తగా ఇక్కడ ఇసుక ర్యాంప్ తెచ్చి తమను ఖాళీ చేసి వెళ్లిపోమనడం ఎంతవరకు న్యాయమని బాధితులు వారికి విన్నవించారు. దిగువన ఒక ప్రదేశాన్ని చూపించారని, అక్కడున్న వారు తమ నావలు అక్కడ పెట్టుకోవడానికి అంగీకరించడం లేదని ఇటువంటి తరుణంలో తాము ఎలా బతికేదని అధికారులకు చెప్పారు. దీంతో ప్రస్తుతం కొత్తగా పెట్టిన ఇసుక ర్యాంప్‌కు దిగువన కొంత ప్రదేశాన్ని కేటాయిస్తున్నట్టుగా తహసీల్దార్ ప్రకటించడంతో బాధితులు ఆందోళన విరమించారు.

రాహుల్ గాంధీ కారుపై దాడి దారుణం

రాజమహేంద్రవరం సిటీ: గుజరాత్‌లో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన రాహుల్‌గాంధీ కారుపై కొంతమంది దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిపక్షానికి చెందిన రాహుల్‌గాంధీకి కనీస భద్రత కల్పించలేని స్థితిలో కేంద్రం కుట్రలు చేయడం హేయమైన చర్యని, ఇటువంటి దాడుల ద్వారా ప్రతిపక్ష నేతలను భయపెట్టాలనుకోవడం అవివేకమని అన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యలను అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు.



వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్

ఆర్థిక సహాయం

దేవీచౌక్: వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ ఎస్‌కేవీటీ డిగ్రీ కాలేజీ, ఆనందా గార్డెన్స్‌లో ప్రతినెలా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్‌లు, ప్రతిభగల పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీనికి క్లబ్ సెక్రటరీ దుబ్బారెడ్డి చినవెంకట్రావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా ఎం.సత్యనారాయణ, నట్టి సూరి అప్పారావు, ఇందిర, నూతపల్లి సుబ్బారావు, డాక్టర్ ఎస్ అజయ్ కుమార్ హాజరయ్యారు. దీనిలో భాగంగా అనాథవృద్ధులు, వికలాంగులు 130 మందికి ఒక్కొక్కరికీ రూ.350 చొప్పున పెన్షన్‌లు, ప్రతిభగల పేదవిద్యార్థులు ముగ్గురికి రూ.10వేలు వితరణ చేశారు. సభ్యుల సేవా కార్యక్రమాలను ఫౌండర్ పామర్తి గోపాలరావు దాతలకు వివరించారు. కె.ప్రభాకర్, జి.శరత్‌బాబు, అల్లు మధు, గీసాల బాబ్జి, మట్టా శేషు, శీలం రామకృష్ణ, లంకె శ్రీదేవి పాల్గొన్నారు. వృద్ధులకు అల్పాహారాన్ని జి.సతీష్, సునీల దంపతులు, పులిహోరను డాక్టర్ ఎస్.అజయ్‌కుమార్, టీ.కమల్‌కిషోర్ జావర్ ఏర్పాటు చేశారు.

ఆహ్లాదంగా 'సరదా.. సరదాగా..'



గోపికపూర్ణిమ, మల్లిఖార్జున్‌లను సత్కరిస్తున్న దృశ్యం

గోదావరి సిటీ: ఆనం కళాకేంద్రంలో ఎల్ఐసీ ఆఫ్ ఇండియా డివిజన్ ఆధ్వర్యంలో శనివారం సరదా సరదాగా కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, ఆహ్లాదంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఫేమస్ సింగర్స్ గోపికాపూర్ణిమ మల్లిఖార్జున్ వారి హుషారైన పాటలతో అందరినీ అలరించారు. ప్రత్యేకంగా మల్లిఖార్జున్ మెగాస్టార్ పాటలకి స్టెప్పులు జత చేసి ఏజెంట్స్ మధ్యలోకి వచ్చి సందడి చేశారు. ఉభయగోదావరి జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏజెంట్స్‌ని ఆహ్వానించి అభినందించారు. అనంతరం డివిజన్ తరుపున గోపికాపూర్ణిమ, మల్లిఖార్జున్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజన్ మేనేజర్ తపన్‌కుమార్ పట్నాయక్, మార్కెటింగ్ మేనేజర్, విశ్వరూప్, మేనేజర్‌సేల్స్ ఎన్‌వీ రమణ ఇతర ఆఫీసర్స్ పాల్గొన్నారు.



వృద్ధుల వద్దకు పింఛను

రాజమహేంద్రవరం సిటీ: తన డివిజన్ పరిధిలో పింఛన్లు ఉండి కదలలేని స్థితిలో గౌతమీ జీవకారుణ్య సంఘంలో ఉంటున్న వృద్ధుల వద్దకే కమిషనర్ అనుమతితో పింఛన్‌ను మూడో డివిజన్ కార్పొరేటర్, వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి బట్వాడా చేయించారు. కొంతకాలంగా పింఛను తీసుకోవడానికి రాలేక కదలలేని స్థితిలో ఉన్న వృద్ధుల పరిస్థితిని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన ఆ వృద్ధుల వద్దకే వెళ్లి పింఛను ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించడంతో శనివారం ఫ్లోర్ లీడర్ షర్మిలీరెడ్డితో కలిసి వెళ్లి వృద్ధులకు పింఛన్లు అందజేశారు.

రోగులకు పండ్లు బట్టల పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న రాంబాబు

రాజమహేంద్రవరం సిటీ: ఇటీవల స్వర్ణాంధ్రా వృద్ధాశ్రమంలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులకు శనివారం రొట్టెలు, పండ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి వారికి ప్రయాణ చార్జీలు ఇచ్చి పంపించారు. ఈ వైద్యశిబిరానికి సహకరించిన పరమహంస యోగానంద నేత్రాలయ సిబ్బంది సేవలను అభినందించారు. గుత్తుల గంగాధర్, జీవీ గౌరీవిజయలక్ష్మి, దుర్గాదేవి, శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

యథాలాపంగా అంటే అల్లరి చేస్తారా?

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న టీడీపీ... వైసీపీ సిటీ కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ సిటీ కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు

రాజమహేంద్రవరం అర్బన్: టీడీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, నంద్యాల ఎన్నికల సభలో జగన్ యథాలాపంగా విమర్శలు చేస్తే దానిపై అల్లరి చేయడం తగదని వైసీపీ సిటీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రౌతు మాట్లాడుతూ నంద్యాలలో జగన్‌కు లభించిన ప్రజాదరణతో దిక్కుతోచని టీడీపీ ప్రజల దృష్టిని మళ్లించడానికే చవకబారు అల్లరి చేస్తోందని విమర్శించారు. రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2009, సెప్టెంబర్ 1న 'రేపు ఎవరు ఫినిష్ అవుతారో చూద్దాం' అంటూ ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అన్నారని, ఆ మర్నాడే వైఎస్ఆర్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారన్నారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలుగుదేశం నాయకులే చెప్పాలన్నారు. చంద్రబాబు చేసిన మోసాలు, దారుణాలు విమర్శిస్తూ నంద్యాల సభలో జగన్ ప్రతి విమర్శలు చేశారని, ఆ విషయాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. నంద్యాల ఎన్నికల తీర్పుతో ఎవరు తప్పో, ఎవరు ఒప్పో తేలిపోతుందని ప్రజాతీర్పే అంతిమ నిర్ణయమన్నారు. ప్రజా తీర్పు కోసం అంతా ఎదురుచూద్దామని, అప్పటివరకూ నాయకులు అల్లరి మానుకోవాలని సూచించారు. సమావేశంలో నగరపాలక సంస్థ వైసీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి, కార్పొరేటర్లు బాపన సుధారాణి, మజ్జి నూకరత్నం, బొంతా శ్రీహరి, నిర్మల, పోలు కిరణ్, నరవ గోపాలకృష్ణ, మజ్జి అప్పారావు, సురేష్ పాల్గొన్నారు.

రేపు 'ఆదిత్య'లో సంస్కృత భాషా దినోత్సవం

దేవీచౌక్: ఆదిత్య డిగ్రీ కళాశాలలో సోమవారం సంస్కృత భాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్టు ఆ కళాశాలల ప్రిన్సిపాల్స్ కేసీ సాగర్, సి.ఫణికుమార్ తెలిపారు. పోటీల్లో విజేతలకు ఈ సభలో బహుమతులు అందజేస్తారని ఆదిత్య సంస్కృత విభాగాధిపతి జె.ఉమాదేవి తెలిపారు.

నర్సు ఉద్యోగాల కోసం దళారులను నమ్మొద్దు : డీసీహెచ్‌ఎస్

రాజమహేంద్రవరం అర్బన్: వైద్యవిధాన పరిషత్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు, బ్రోకర్లు చెప్పే మాటలు నమ్మవద్దని, కలెక్టర్ ఆధ్వర్యంలో పోస్టుల భర్తీ అంతా పారదర్శకంగా జరుగుతుందని జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి డాక్టర్ టి.రమేష్‌కిషోర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 50 స్టాఫ్‌నర్సుల పోస్టుల నియామకం చేస్తున్నారని, శనివారం గడువు ముగిసే నాటికి 2,400లకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తుదారుల అర్హతలను పరిశీలించి, మార్కుల ఆధారంగా మెరిట్ జాబితాలను సిద్ధం చేస్తామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా ఎంపిక కమిటీ ఈ పోస్టులు భర్తీచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

● మినీ ఇంటర్వ్యూ



పంచాయతీ చెరువుల్లో రెండు లక్షల

చేపపిల్లల పెంపకం

కె.రామకృష్ణ, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

ప్రశ్న: మీ పరిధిలో ఏ ప్రాంతాలు ఉన్నాయి? ఎన్ని చెరువులు ఉన్నాయి?

మాపరిధిలోకి రాజమహేంద్రవరంఅర్బన్, రూరల్, సీతానగరం మండలాలు వస్తాయి. రూరల్ పరిధిలో 36, సీతానగరం పరిధిలో 27 పంచాయతీ చెరువులున్నాయి.

ప్రశ్న: గోదావరిలో చేపల వేటకు మత్స్యకారులు లైసెన్సు ఉంటుందా ?

రాజమహేంద్రవరంలో1200మంది మత్స్యకారులున్నారు. లైసెన్స్ రుసుము కింద నామమాత్రంగా పడవకు రూ.20, ఇసురు వలకు రూ.50, పెద్దవలకు రూ.100 చొప్పున ఏడాదికోసారి చెల్లించాలి.

ప్రశ్న: ఈ ఏడాది ఎన్ని హెక్టార్లలో ఎన్ని చేపపిల్లలు వేస్తున్నారు?

ఈ ఏడాది మత్స్య సంపద గణనీయంగా పెంపుదలకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు చేపడుతున్నాం. పంచాయతీ చెరువుల్లో 100 హెక్టార్లలో హెక్టారుకు 2000 పిల్లల చొప్పున 2లక్షల చేపపిల్లలను ఉచితంగా వేస్తున్నాం.

ప్రశ్న: మీరిచ్చే చేపపిల్లల సైజు ఎంత?

అవి 50ఎంఎం నుంచి 100 ఎంఎం వరకూ ఉంటాయి. వీటిని ఫింగర్‌లింగ్స్ అంటారు. ఇవి ఏడాదికి ఒక కిలో నుంచి కిలోన్నర బరువుకు చేరుకుంటాయి.

ప్రశ్న: మత్స్యకారుల అభివృద్ధికి ఏం స్కీములున్నాయి?

మంచి స్కీములున్నాయి. కొన్నింటికి 90శాతం రాయితీ అవకాశం ఉంది. ఎస్సీ కాంపోనెంట్, ట్రైబుల్ సబ్‌ప్లాన్, బ్లూ రివల్యూషన్‌వంటి ఉపయోగకర పథకాలున్నాయి.

● దేవీచౌక్

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	ఇదేం దెయ్యం
గీతా అప్సర	నక్షత్రం
కుమారి	ఫిదా
నాగదేవి	వశం
శ్రీ శివజ్యోతి	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	జబ్ హారి మెట్ సేజల్
అనూశ్రీ(సాయికృష్ణ)	దర్శకుడు
సూర్యప్యాలెస్	దర్శకుడు
సూర్యమినీ	జబ్ హారి మెట్ సేజల్
శ్యామల	నక్షత్రం
రాజా	నక్షత్రం

ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ

రాజమహేంద్రవరంఅర్బన్: రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని, ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టిసారించాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ అన్నారు. వైద్యుల కొరత కారణంగా ఆస్పత్రికి వచ్చే పేద రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ఎక్కువగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు పేదలను పట్టించుకోవడంలేదన్నారు. మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. కనీసం వారానికి ఒక్కసారైనా లేదా రెండువారాలకు ఒక్కసారైనా ప్రజాప్రతినిధులు ఆస్పత్రిని సందర్శిస్తే రోగులకు మంచి వైద్యం లభిస్తుందని, కానీ ఎవ్వరూ అలా చేయడం లేదని అన్నారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వాస్పత్రికి వచ్చే పేదరోగుల సమస్యలు తెలుసుకుని, వారికి సహాయ పడేందుకు బీసీ సంక్షేమ సంఘం తరపున కౌంటర్ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ కౌంటర్ పేదరోగులకు అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన మోరంపూడి హైవే వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మార్గాని రామకృష్ణగౌడ్, దొమ్మేటి శంకరరావు, బిల్డర్ చిన్న, గోలి రవి, మజ్జి అప్పారావు, చీర లక్ష్మి, రాజేశ్వరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పలువురి నియామకాలు



సమావేశంలో మాట్లాడుతున్న నరవ గోపాలకృష్ణ

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ రాజమహేంద్రవరం సిటీ యువత అధ్యక్షుడిగా ఊర్లంక లోకేష్‌ను నియమిస్తున్నట్టు నరవ గోపాలకృష్ణ ప్రకటించారు. సంఘం కార్యదర్శిగా యలమంచిలి నాగరాజును నియమించారు. ఈ మేరకు వారికి నియామకపత్రాలు అందజేశారు.

'అధికార దాహంతో నోటికొచ్చింది మాట్లాడుతున్న జగన్'



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం అర్బన్: అధికార దాహంతో, ఉద్వేగంతో వైఎస్ జగన్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ప్రభుత్వంలోని తప్పులను విమర్శించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై చవకబారు వ్యాఖ్యలు చేయడం దారుణమని టీడీపీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. జగన్‌కు తాతల దగ్గర నుంచి ఆ గుణం వచ్చిందంటూ విమర్శించారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమని, సంప్రదాయాన్ని పక్కనబెట్టి జగన్ మాట్లాడడం శోచనీయమని అన్నారు. తానేదో అధికారంలోకి వచ్చేసినట్టు జగన్ హామీలు ఇచ్చేస్తున్నారని, నవరత్నాల హామీలు తొమ్మిది రంగురాళ్లుగానే మిగిలిపోతాయని ఎద్దేవా చేశారు. 2019లో చంద్రబాబు మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. ఆయన నిత్యవిద్యార్థిగా, శ్రామికుడిగా కష్టపడుతున్నారన్నారు. వైసీపీ నాయకురాలు, సినీ నటి రోజా జబర్దస్త్ ప్రోగ్రాంకు జడ్జిగా ఉంటూ మహిళలు సిగ్గుపడేలా కామెంట్లు చేయడం సిగ్గుచేటని ఆదిరెడ్డి ధ్వజమెత్తారు. ఇందులో కొన్ని సన్నివేశాలు ద్వంద్వార్థాలతో మహిళలకు ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు. లోకేష్ పైనా, చంద్రబాబుపైనా అవాకులు చెవాకులు పేలుతూ ఉంటే రాబోయేరోజుల్లో జనాల్లో తిరగలేవని, టీడీపీ మహిళల దెబ్బకి నీకు దిమ్మతిరిగిపోద్ది అంటూ హెచ్చరించారు.

జిల్లాలో శ్రీగంధం సాగు

జగ్గంపేట మండలం రాజుపూడిలో 16 ఎకరాల్లో వేసిన రైతు



శ్రీగంధం మొక్కల సాగు దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: పూజాది కార్యక్రమాల్లోను, వివిధ రకాల ఔషదాల్లోను వినియోగించే శ్రీగంధం(గంధపు చెట్టు) జగ్గంపేట మండలం రాజుపూడిలో మూడడుగుల మొక్కల సాగుగా దర్శనమిస్తున్నాయి. శ్రీగంధం ఫామ్ ల్యాండ్‌లో 16 ఎకరాల్లో ఈ సాగు చేస్తున్నారు. జిల్లాకు చెందిన రైతు నిమ్మలపూడి విజయరామ చక్రవర్తి కర్నాటకలో ఉన్న వారి బంధువులు చేస్తున్న ఇదే సాగును చూసి ఇక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టారు. 12ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ పంట బంగారమని, టన్ను రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని రైతు చెబుతున్నారు.



● ప్రత్యేక శ్రద్ధతో శ్రీగంధం సాగు

నాది వ్యవసాయ కుటుంబం. కర్నాటకలోని మా బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ మావాళ్లంతా శ్రీగంధం సాగు చేయడం చూసి దానిపై ఆసక్తి కలిగింది. వెంటనే వారిని ఇక్కడకు తీసుకువచ్చి చూపిస్తే ఈ భూమి అనుకూలంగా ఉందని, సాగు చేయవచ్చని చెప్పారు. దీంతో 16 ఎకరాల్లో శ్రీగంధం సాగు చేస్తున్నా. ఇది మంచి ఆదాయాన్నిచ్చే పంట. కాకపోతే ఆలస్యమవుతుంది.

-నిమ్మలపూడి విజయ రామచక్రవర్తి, రైతు

నేడు హ్యాపీ సండే కార్యక్రమం రద్దు

రాజమహేంద్రవరం సిటీ: నగరపాలక సంస్థ 26వ డివిజన్ కార్పొరేటర్ పల్లి శ్రీనివసరావు మృతికి సంతాపంగా ఆదివారం స్థానిక పుష్కరఘాట్‌కు వెలుపల జరిగే హ్యాపీ సండే కార్యక్రమాన్ని రద్దు చేశామని కమిషనర్ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పల్లి శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన సంతాపాన్ని ప్రకటించారు.


అనర్గళంగా చిన్నారుల గీతాపారాయణం



సింధు, శృతిలు భగవద్గీత పారాయణం దృశ్యం

గోదావరి సిటీ: గౌతమిఘాట్ దత్తక్షేత్రంలో అమెరికాకు చెందిన చిన్నారులు సింధువాగ్దేవి, శృతివాగ్దేవిల పండితులు, పెద్దల సమక్షంలో శనివారం అనర్గళంగా భగవద్గీత సంస్కృత శ్లోకాలను పఠించి అబ్బురపరిచారు. తెలుగు చదవడంకానీ, రాయడంకానీ, మాట్లాడడంకానీ రాని ఈ సోదరీమణులు గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆశీస్సులతో చిన్ననాటి నుంచి హనుమాన్ చాలీసా పఠించేవారు. కాలిఫోర్నియాలో ఉంటున్న విప్పర్తి ఆనందమూర్తి విజయలక్ష్మీ దంపతులు తమ పిల్లలకు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను చిన్ననాటి నుంచి తెలియజేశారు. పండితులు విశ్వనాధ గోపాలకృష్ణ, సత్యగోపీనాథ్‌దాస్,ఆడిటర్ వి.ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు మృతి



రాజమహేంద్రవరం సిటీ: నగరపాలక సంస్థ 26వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు(46) మృతి చెందారు. ఇటీవల పోశమ్మగండి ఆలయానికి వెళ్లిన ఆయన అక్కడ జరిగిన ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఆయన మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కొద్దిరోజుల క్రితమే కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో శస్త్రచికిత్స చేశారు. శనివారం పరిస్థితి విషమించడంతో పల్లి శ్రీనివాసరావును ఐసీయూలోని వెంటిలేటర్‌పై ఉంచి వైద్యసేవలు అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. పల్లి శ్రీనివాసరావు టెంట్ హౌస్ వ్యాపారం చేస్తూ టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా కష్టపడి పనిచేసేవారు. 26వ డివిజన్ కార్పొరేటర్‌గా ఆయన ఎన్నికయ్యారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి అప్పారావు, సోము వీర్రాజు, మేయర్ పంతం రజనీ శేషసాయి, గుడా చైర్మన్ గన్నికృష్ణ, టీడీపీ కార్పొరేటర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం పార్థివదేహానికి రాజమహేంద్రవరం కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

5-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	40-00
వంకాయలు (నలుపు, గులాబి)	26-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	16-00
క్యారెట్	24-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	20-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	64-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	26-00
పెండలం	----
కంద	24-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	30-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	48-00
కొత్తిమీర కట్ట	10-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

7న కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

గోదావరిసిటీ: రామహేంద్రవరం శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రం ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీబాలాజీమందిరంలో ఈనెల 7వ తేదీ ఉదయం 8.30నుంచి శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవం నిర్వహిస్తున్నారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వాడపల్లి శ్రీనివాసాచార్యులు ఈ బ్రహోత్సవం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా స్వామివారికి తిరుమంజనం (అభిషేకం) తులసీపూజ, అనంతరం శాంతికళ్యాణం నిర్వహిస్తున్నట్లు మందిర నిర్వహణ కమిటీ వారు తెలిపారు. భక్తులు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వకరించాలని వారు కోరారు.

పడాలవారి వీధిలో అపారిశుధ్యం

పట్టించుకోవడం లేదని స్థానికుల ఆవేదన



కడియం రంగా చెరువువద్ద అపారిశుధ్యంగా ఉన్న దృశ్యం



పడాలవారి వీధిలో డ్రైన్లలో కూరుకుపోయిన చెత్త

కడియం: స్థానిక పడాల వారి వీధిలో అపారిశుధ్యం తాండవిస్తున్నా పట్టించుకునే వారు లేరని ఆ ప్రాంతానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతంలో సమస్యను చెప్పడానికి వెళ్లగా తనపై పంచాయతీకి సంబంధంలేని ఓ వ్యక్తి దౌర్జన్యం చేశారని, ఇంతలో సర్పంచ్ భర్త వచ్చి తనను దుర్భాషలాడుతూ తనను పంచాయతీ కార్యాలయం నుంచి గెంటి వేశారని ఉప్పులూరి రాజేంద్రప్రసాద్ స్థానిక విలేకరులకు తెలిపారు. పడాలవారి వీధికి చెందిన స్థానికులు తమ ప్రాంత సమస్యను వివరించారు. ఈ వీధి అధ్వానంగా తయారైందని డ్రైన్లు పూడిక తీయలేదని, పందులు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. రంగా చెరువువద్ద ఉన్న అపారిశుధ్యంతో తాము నిలబడ లేకపోతున్నామని దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పడాలవారివీధి, రంగా చెరువువద్ద ఉన్న పారిశుధ్య సమస్యను పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా సమస్యను చెప్పడానికి వెళ్లిన తమ ప్రాంతానికి చెందిన ఉప్పులూరి రాజేంద్రప్రసాద్ పై దౌర్జన్యం చేయడమేమిటని గణేశుల గంగారావు, స్థానికులు ప్రశ్నించారు. ఇదిలావుండగా అపారిశుధ్య సమస్య ఉందని ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడంలేదని అమలదాసు దేవీ, గణేశుల గంగారావు, పడాల కోదండరాముడు, దాసరిదుర్గ తదితరులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని తమ ప్రాంతంలో సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

అదనపు తరగతి గది ప్రారంభం

ధవళేశ్వరం: ధవళేశ్వరం ఎర్రకొండ హైవేస్కూల్‌లో సర్వశిక్షాభియాన్ నిధులు రూ.5.8లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని శనివారం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల సమీపంలోని ఖాళీ స్థలాన్ని విద్యార్థులకు క్రీడాప్రాంగణంగా సిద్ధం చేయాలని ఇందుకు సంబంధించిన అనుమతులు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దటంలో కనీస బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు పుక్కెళ్ళ సత్తిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శీలంశెట్టి శ్రీనివాసరావు, పిన్నింటి ఏకబాబు, సావాడ శ్రీనివాసరెడ్డి, ఆళ్ళ ఆనందరావు, పండూరి అప్పారావు, అడపా శ్రీను, బర్రి సుబ్బారావు, కొడమంచిలి పోతురాజు, ఇళ్ళ రాంబాబు, నాళ్ళ రమేష్, ఎస్ నూకమ్మ తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

జగన్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించాలి

- నిరసన ర్యాలీలో టీడీపీ నేతలు



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి, చల్లా శంకరరావు తదితరులు

రాజమహేంద్రవరంసిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. నంద్యాల బహిరంగసభలో ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో తెలుగుయువత రాజమహేంద్రవరంలోని కోటగుమ్మం నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. దీనికి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మేయర్ పంతం రజనీశేషసాయి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ తాత నుంచి మనవడు వరకు జగన్ కుటుంబం నేరచరిత్రగల కుటుంబమని, జగన్ ఆ వారసత్వాన్నే కొనసాగిస్తున్నారని ఇటువంటివారిని ఆదరిస్తే ప్రజలు ఇబ్బందుల్లో పడతారన్నారు. ఆర్థిక నేరగాడు జగన్ మన ముఖ్యమంత్రిని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం అభివృద్ధి చేస్తుంటేచూసి ఓర్వలేక అక్కసుతో జగన్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. అనంతరం నిరసన ర్యాలీ కోటిపల్లి బస్టాండ్ వరకు జరిగింది. అక్కడ జగన్, రోజా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు గగ్గర సూర్యనారాయణ, ఇన్నమూరి రాంబాబు, మాటూరి రంగారావు, కిలపర్తి శ్రీను, పెనుగొండ విజయభారతి, నాయకులు రవియాదవ్, కురగంటి సతీష్, మేరపురెడ్డి రామకృష్ణ భగవాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన

చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సీహెచ్ రాజగోపాలరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంసీహెచ్ బ్లాకు(ప్రసూతివార్డు), డయాలసిస్ కేంద్రం, ఎక్స్‌రే, ఓపీ, ల్యాబ్ తదితర విభాగాలన్నీ పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులను వైద్యసేవలపై ఆరా తీశారు. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్ ఈ సందర్భంగా ఆసుపత్రిలో సౌకర్యాలు, ఇతర సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ రాజగోపాల్ ప్రసూతి వార్డులో శానిటేషన్, ఇతర సేవలపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగ్గా శానిటేషన్ నిర్వహించాలని అక్కడి సిబ్బందికి సూచించారు. పలువురు వైద్యులు ఆయన వెంట ఉన్నారు.



ప్రభుత్వాసుపత్రిలో తనిఖీలు చేస్తున్న చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ రాజగోపాల్

'విద్యాభివృద్ధికి వనిత సేవలు అభినందనీయం'

కడియం: గత ఐదేళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న విద్యావలంటీర్ వనిత సేవలు అభినందనీయమని దామిరెడ్డిపల్లి సర్పంచ్ షేక్ తానీషాబేగం తెలిపారు. దామిరెడ్డిపల్లి పాఠశాలలో పనిచేస్తున్న విద్యావలంటీర్ వనితను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రంపం గోపాలకృష్ణ, షేక్ సిద్దయ్య, హెచ్ఎం నాగవేంద్రరావు, నారపురాజు లలిత, పాస్టర్ రెవ డి.రతన్‌రాజు, ఎస్ఎంసీ పి.సుబ్బారాయుడు, నెం.1 పాఠశాల హెచ్ఎం ఎన్.శివరామకృష్ణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



విద్యావలంటీర్ వనితను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

జీవో 64ను రద్దుచేయాలని విద్యార్థుల ఆందోళన

రాజమహేంద్రవరంసిటీ: జీవో నెంబరు 64ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎస్‌కేవీటీ ప్రాంగణంలోని వ్యవసాయకాళాశాల వద్ద విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇక్కడ ఉన్న ఎన్‌జీ రంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు లేకుండా అనర్హతకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం జీవో నెంబర్ 64ను విడుదల చేసిందని, వెంటనే ఆ జీవోను రద్దుచేసి పాత జీవో 16ను అమలు చేయాలని విద్యార్థి నాయకులు శ్రీకాంత్, చాంముండేశ్వరీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్, బాలు, మదుబాబు, అశోక్, రాజేష్, సతీష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

రేపటి నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు

గోదావరిసిటీ: రాజమహేంద్రవరం స్థానిక ఇస్కాన్ మందిరంలో ఈనెల 7వ తేదీ నుంచి 16 వరకు శ్రీకృష్ణజన్మాష్టమి మహోత్సవాలు జరుగుతాయని మందిర అధ్యక్షుడు సత్యగోపినాథ్‌దాస్ తెలిపారు. శనివారం ఉదయం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు శ్రీ జగన్నాధ బలదేవ సుభద్రాదేవికి మహాకుంబాభిషేకం అనంతర ప్రవచనం 1.30 మహాహారతి మహాప్రసాద వితరణ ఉంటుందన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా 15న ఉదయం 5.30 నుంచి రాత్రి 12గంటల వరకూ స్వామి దర్శనం ఉంటుందని ఆరోజు 10గంటలకు విశ్వశాంతి యజ్ఞం మహాపూర్ణాహుతి ఇస్కాన్ నిర్వహించిన కాంపిటీషన్లలో విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. ఈ కాంపిటేషన్లలో వివిధ స్కూళ్ల నుంచి సుమారు 4800మంది విద్యార్థులు పాల్గొననున్నారు. ఆరోజు మధ్యాహ్నం 3గంటలకు ఉట్టి ఉత్సవం 5.30 నిమిషాలకు అనంత శేషవాహన సేవ, రాత్రి 7గంటలకు తెప్పోత్సవం ప్రవచననాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం 10.30నిమిషాలకు శ్రీరాధాగోపినాథ్‌లకు మహాకుంబాభిషేకం జరుగుతుందన్నారు. 16వ తేదీ ప్రభుపాధుల వారి జన్మదిన వేడుకలలో భాగంగా ఉదయం 10గంటలనుంచి మహాఅన్నధానము మధ్యాహ్నం 12గంటలకు ప్రభుపాదులవారికి మహాఅభిషేకం జరుగుతుందని అయన అన్నారు.



సమావేశంలో బ్రోచర్ ఆవిష్కరించిన సత్యగోపినాథ్‌దాస్

ఆంధ్రజ్యోతి
5
రాజోలు
ఆదివారం 6/ 8/ 2017
రాజోలు । మలికిపురం । సఖినేటిపల్లి । అంతర్వేది

రేపు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం మూసివేత

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం మూసి వేయనున్నట్టు ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఉదయం నిత్యాభిషేకం, సుదర్శన హోమం అనంతరం 12.30 గంటల నుంచి మంగళవారం ఉదయం ఉదయం 8గంటల వరకు ఆలయం మూసి వేస్తారన్నారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఆలయ సంప్రోక్షణ అనంతరం దర్శనాలు, ఆర్జిత అభిషేకాలు జరుగు తాయన్నారు. అదే విధంగా స్వామి వారి నిత్యాన్నదానం సోమవారం ఉదయం 12.30 గంటల నుంచి నిలిపి వేస్తామని భక్తులు దీన్ని గమనించాలని ఆలయ ఎఫ్ఏసీ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు

గ్రామాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సహకరించాలి

గొల్లపల్లి సూర్యారావు

రాజోలు: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించినపుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనుచూరి సునీత అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ హామీలన్నీ సకాలంలో నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానమిచ్చారు. 359 మందికి కౌలురైతు కార్డులు అందజేశామని తహసీల్దార్ జి.లక్ష్మీపతి తెలిపారు. మండలంలో 375 మందికి గృహనిర్మాణ లోన్లు మంజూరయ్యాయని హౌసింగ్ ఏఈ రమణ తెలిపారు. కార్యక్రమం లో డీసీ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, వైస్ ఎంపీపీ అడబాల జగన్నాధరావు, సర్పంచ్‌లు కసుకుర్తి రామకృష్ణ, అనుచూరి పురుషోత్తమ్, పొలమూరి శ్యామ్‌బాబు, కుంపట్ల మంజులతాదేవి, రాయుడు భాగ్యలక్ష్మి, మట్టా కృష్ణకుమారి, కోఆప్షన్‌మెంబర్ షేక్ ఇస్మాయిల్, ఎంపీటీసీలు చాగంటి శిరీష, చెల్లింగి జాంబవతి, గటిగంటి రాఘవేంద్రరావు, మెడబల రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

రాజోలు: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సోంపల్లి సర్పంచ్ పొలమూరి శ్యామ్ బాబు తెలిపారు. తాటిపాక, సోంపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. తాటిపాక సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు అమృతం వంటివన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



సోంపల్లిలో సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్యామ్‌బాబు



ఆకట్టుకున్న బుర్రకథ

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కృష్ణాజిల్లా నూజివీడుకు చెందిన ఎం.రత్నరాజు బృందంచే పార్వతీకల్యాణం అనే బుర్రకథను ఆలపించారు. ఆలయంలో ప్రతి శనివారం జరిగే ఈ కళారాధనలో భాగంగా అధికసంఖ్యలో భక్తులు బుర్రకథను తిలకించారు. స్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడగా, అధికసంఖ్యలో భక్తులు అన్నదాన ప్రసాదం స్వీకరించారు.

సక్రమంగా తాగునీరు సరఫరాకు చర్యలు

అంతర్వేది: అంతర్వేది తీరప్రాంతంలో కొత్తపేట వద్ద తాగునీరు సక్రమంగా అందించేందుకు సర్పంచ్ పోతురాజు నాగేంద్రకుమార్ పైపులైన్ మరమ్మతు పనులు చేపట్టారు. గ్రామ పరిధిలో గునిశెట్టివారి పుంతలో కొత్త పైపులైన్ వేసి చుట్టుపక్కల ప్రాంతాలకు నీరందేలా సిద్ధం చేశారు. అదేవిధంగా కొత్తపేట, దారికొడప ప్రాంతాలకు కూడా రోజువారీ విడతలలో భాగంగా ప్రతి ఒక్కరూ తాగునీటిని సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్టు సర్పంచ్ తెలిపారు. అక్రమ కుళాయిలను తొలగించి పూర్తిస్థాయిలో అంతర్వేది గ్రామస్తులకు నీరందేలా చూస్తానని సర్పంచ్ తెలిపారు.



అంతర్వేది కొత్తపేట వద్ద పైపులైన్ మరమ్మతులు చేస్తున్న దృశ్యం



శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వెండి పళ్లెం, చెంబును బహూకరిస్తున్న సత్యనాగప్రసాద్ దంపతులు

వెండి పళ్లెం, చెంబు అందజేత

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామివారి దర్శనానంతరం వీరవాసరం మండలం మెండిపూడి గ్రామానికి చెందిన కోళ్ల వీరవెంకట సత్యనాగప్రసాద్ దంపతులు 945 గ్రాముల వెండి పళ్లెం చెంబును బహూకరించారు. వీటిని అర్చకస్వాములు సంప్రోక్షణ చేసి అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులు వీరా మల్లిబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణ ఎంపిక

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామానికి చెందిన ఉండపల్లి రామకృష్ణ బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారని జిల్లా అధ్యక్షుడు పెండెం సత్యనారాయణ తెలిపారు. బీజేపీలో విశేష సేవలందించిన ఆయనకు జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపికైనందును జిల్లా బీజేపీ నాయకులు మాలే శ్రీనివాసనగేష్, మండల అధ్యక్షులు చంపాటి శివరామకృష్ణంరాజు, మండల నాయకులు అభినందనలు తెలిపారు.



కాగడాలతో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

కాగడాలతో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

రాజోలు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అమరావతిలో తలపెట్టిన పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రాజోలులో కాపు నాయకులు కాగడాలతో శనివారం సాయంత్రం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆకుల మధు, యేడిద నానాజీ, ఆకుల మోహన్, బండారు బాబు, ఆకుల సత్తిబాబు, దారపురెడ్డి ఫణి, కాట్న రాజు, దారపురెడ్డి మురళి, రేకపల్లి శ్రీను, జడ్డు చిన బాబు తదితరులు పాల్గొన్నారు.



అంతర్వేది ఆలయంలో గోశాలకు విరాళం అందిస్తున్న దాతలు

గోశాలకు దాతల విరాళం

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనానంతరం హైదరాబాద్‌కు చెందిన మల్లెల గోవర్ధన్, వెంకటపద్మ దంపతులు మల్లెల రాజేశ్వరీ శివకుమార్‌ల జ్ఞాపకార్థం గోశాలకు రూ.50వేలను విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణకు అందించామని వారు తెలిపారు. అనంతరం ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదివారం నుంచి గోశాల పనులు ప్రారంభిస్తామని, గోశాలలో ఉన్న గోవులకు సబ్సిడీపై ప్రత్యేక ప్యాకేజీతో కూడిన దాణాను రప్పిస్తున్నామని తెలిపారు. ఆలయ ప్రదేశంలో పారిశుధ్యంపై దృష్టి పెట్టామని ఆయన తెలిపారు.

ఎస్సీ సొసైటీల అభివృద్ధికి పూర్తి సహకారం

మలికిపురం: రాజోలు నియోజకవర్గంలోని ఎస్సీ సొసైటీల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శనివారం నియోజకవర్గంలోని ఎస్సీ సొసైటీల సంఘ అధ్యక్షులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని సొసైటీ భూములు అభివృద్ధి చెందితే ఎందరికో ఉపాధి కలుగుతుందని కోరారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఓగూరి టాండన్‌రాజు, తాడి శివాజీ, నల్లి అంబేద్కర్, జంపన ప్రసాదరావు, నల్లి శివ, గంటా ప్రకాశరావు, చింతా శేషు తదితరులు పాల్గొన్నారు.



రాజోలు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్సీ సంఘ అధ్యక్షులు

వెంకటరత్నం కుటుంబ సభ్యులకు పరామర్శ

మలికిపురం: రాజోలు ఆత్మా ఛైర్మన్ అడబాల సాయిబాబు సోదరుడు, తూర్పుపాలెం సొసైటీ అధ్యక్షుడు అడబాల వెంకటరత్నం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, శనివారం పరామర్శించారు. వీరివెంట సెంట్రల్ డెల్టా ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, మంగెన నాని, అనుచూరి పురుషోత్తమ్, కాకి లక్ష్మణ్, అడబాల యుగంధర్, మట్టా రాజబాబు తదితరులు పాల్గొన్నారు. విశ్వేశ్వరాయపురంలో మాతృ వియోగంతో బాధపడుతున్న టీడీపీ బీసీసెల్ అధ్యక్షుడు దొంగ సతీష్‌ను ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు పరామర్శించారు.



• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఫిదా
శంకర్	గౌతమ్‌నంద
పద్మజ	వాసుకి
సత్యజ్యోతి	రైల్వే ఆంటీ

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద



దిండిలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు దుస్తుల పంపిణీ


మలికిపురం: దిండిలో 200 మంది పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ గొల్ల రమేష్ దంపతులు సమకూర్చిన ఏకరూపు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు దేవ దేవీచిన్నమ్మ, ప్రధానోపాధ్యాయుడు వైవీ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రోక్తంగా శ్రావణమాస పూజలు

తునిరూరల్: మండలంలో తిమ్మాపురంలో వెలసియున్న మహాలక్ష్మి సమేత మహావిష్ణువు దేవస్థానంలో శ్రావణమాస పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. వివిధ రకాల పల, పుష్పాలు, పత్రాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితుల రెగడమిల్లి ప్రదీప్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి అష్టోత్తరశతనామాలతో పూజించి విశేష పదార్థాలతో నివేదించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ధర్మకర్తలు తగు ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

● మినీ ఇంటర్వ్యూ



నీటి తీరువా వసూలు వేగవంతం

సత్యనారాయణ, వీఆర్వో
కాకరాపల్లి

●గ్రామంలో నీటి తీరువా పరిస్థితి ఏమిటి?
కాకరాపల్లి గ్రామంలో 2016-17కు సంబంధించి రూ. 1.75లక్షలు వసూలు చేశాం. మిగిలినవి రూ. 1.25లక్షలతో పాటు పాతది 75వేలు ఉంది. ఈ వసూలు వేగవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం.

●పాస్ పుస్తకాలు పెండింగ్‌లో ఉన్నాయా?
గ్రామంలో రైతుల పాస్ పుస్తకములు పెండింగ్‌లో లేవు. ఎప్పటికప్పుడు రైతులకు అందజేస్తున్నాం.

● భూ రికార్డులు పరిస్థితి ఏమిటి?
గ్రామంలో భూ రికార్డులు సక్రమంగా ఉన్నాయి. మొత్తం ఆన్‌లైన్ చేసి ఉంచాం.

● విద్యార్థుల సర్టిఫికెట్స్ పరిస్థితి ఏమిటి?
ప్రస్తుతం విద్యార్థుల సర్టిఫికెట్స్ ఏమి పెండింగ్‌లో లేవు ఎప్పటికప్పుడు అందిస్తున్నాం.

● కోటనందూరు

9నుంచి 11 వరకూ ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ

తొండంగి రూరల్: ఈనెల 9నుంచి 11 వరకు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు. త్వరలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 9,10 తేదీలలోను, ఉన్నత పాఠశాలకు 11న టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తారన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 9న సగం మంది 10న మిగిలిన సగం మంది శిక్షణకు హాజరు కావాలన్నారు. హైస్కూల్‌లో పనిచేస్తున్న తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టు టీచర్లు హాజరు కావాల్సి ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయులు శిక్షణకు హాజరు కావాలన్నారు.

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద

పాయకరావుపేట:

గౌతమ్	నిన్నుకోరి
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	శమంతకమణి
సూర్యమహల్	దండుపాళ్యం2
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

ఎస్.అన్నవరంలో కాపుల అర్ధనగ్న నిరసన

తునిరూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కాపులను బీసీల్లో చేర్చాలంటూ ఎస్.అన్నవరంలో నిరసన హోరు కొనసాగుతూనే ఉంది. అరెస్టుల పర్వం కొనసాగుతున్నా రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు నిరసనలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. తాజాగా శనివారం సాయంత్రం అర్ధనగ్న ప్రదర్శనతో గ్రామంలో ర్యాలీగా కదిలిన కాపులు వేంకటేశ్వరస్వామి ఆలయం దగ్గర రోడ్డుపై బైఠాయించిన కాపులను బీసీల్లో చేర్చాలంటూ రోడ్డుపై బైఠాయించి రాకపోకలకు అంతరాయం ఏర్పరచడంతో రూరల్ ఎస్‌ఐ సుధాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలు రాకపోకలు లేకుండా శాంతియుతంగా నిరసన చేసుకొనేందుకు సహకరించారు.



ఎస్.అన్నవరంలో రోడ్డుపై బైఠాయించి నిరసనలు చేపడుతున్న కాపు జేఏసీ సభ్యులు

రేపటినుంచి వివిధ కార్పొరేషన్ల రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

తుని: 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ కార్పొరేషన్‌ల నుంచి రుణాలు మంజూరికై అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి జరిగే ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు తెలిపారు. ఈనెల 7వ తేది నుంచి 11వతేది వరకు సంబంధిత బ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తుదారుల మొబైల్ నంబరు నిర్ణయించిన తేదిని తెలియజేస్తారన్నారు. ఆయా తేదీలలో తప్పని సరిగా బ్యాంకులలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరవ్వాలన్నారు.

బోల్ బేబీ బోల్‌కు ఎంపికైన 'లయోల' విద్యార్థిని



విద్యార్థిని సాయి సహస్రను అభినందిస్తున్న దృశ్యం

తుని: జెమిని టీవీలో నిర్వహిస్తున్న బోల్‌బేబీ బోల్ ప్రోగ్రామ్‌కు లయోల విద్యాసంస్థల విద్యార్థి సాయి సహస్ర ఎంపికయ్యింది. ఈసందర్భంగా స్థానిక స్కూల్‌లో అభినందన సభను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా లయోల విద్యాసంస్థల కరస్పాండెంట్ దండెం రామకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న చిన్నారి సాయి సహస్ర పాటల పోటీకి అర్హత సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలను చేజిక్కించుకుని తన ప్రతిభను కనబర్చాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెకు సాలువకప్పి పుష్పగుచ్ఛం అందించి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దండెం రామచంద్రరావు, ఏవో దండెం మధుసూదన్, హెచ్‌ఎం కృష్ణ, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

మినీ జాబ్‌మేళాలో 27మంది ఎంపిక



తునిరూరల్: నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నా సంకల్పంతో యనమల ఫౌండేషన్, వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుంచి 120మంది అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 27మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ ప్రతినిధులు నియామక పత్రాలను అందజేశారు.

టీకాపై ప్రచారం ఏది?

కోటనందూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న టీకాపై వైద్యశాఖ అధికారులు సరైన ప్రచారం చేయటంలేదు. ఇప్పటికే ప్రభుత్వ పట్టణంలో టీకాలు వేస్తుంది. గ్రామీణ ప్రాంతంలో ఇంకా సమయం ఉంది. అయినా ఇంతవరకు ప్రచారం చేయలేదు. వైద్య సిబ్బంది సరియైన ప్రచారం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికే వైద్య సిబ్బంది చాలా చోట్ల ర్యాలీలు, ప్రజలకు అవగాహన, అభివృద్ధి కమిటీలకు సమావేశాలు నిర్వహిం చాలి. ఇంతవరకు ఒక్క గ్రామంలో కూడా ప్రజలకు తెలియజేయకపోవడం గమనార్హం. అలాగే ప్రజలు ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలు, టీవీల ప్రచారంతో తెలుసుకుంటున్నారు. కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంత కూడా తెలియలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే గ్రామస్థాయిలో పని చేసే సిబ్బంది, ఆసుపత్రిలో పనిచేసే వైద్యసిబ్బంది మొక్కుబడిగా వచ్చి వెళ్లిపోవటం పరిపాటి తప్పితే ప్రజలకు ఆరోగ్య విషయాలు తెలియజేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'క్రైస్తవుల సంక్షేమానికి కృషి'

తొండంగి రూరల్: క్రైస్తవ సోదరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు అన్నారు. శనివారం గోపాలపట్నంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కృష్ణుడికి ఘన సన్మానం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోం దన్నారు క్రిస్టియన్, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొం దించి వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సమాజహితాన్ని కోరుతూ క్రీస్తు సందేశాన్ని ప్రజలకు అందిస్తూ సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పాస్టర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. పాస్టర్లకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తనని కలిసి పరిష్కారం పొందాలని ఆయన సూచించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు యడ్ల బేతాళుడు మాట్లాడుతూ యనమల సోదరులు నిరంతరం ప్రజా సేవ పరమావధిగా పనిచేస్తున్నారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రైస్తవ సోదరుల అభిమానం చూర గొన్న నేతలు యనమల సోదరులన్నారు. ఈసం దర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కృష్ణుడ్ని పాస్టర్లు ఆశీర్వదించారు. కార్యక్ర మంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు జార్జిముల్లర్, ఉపాధ్యక్షులు అబ్రహం, దివాకర్, పాల్‌సన్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణుడ్ని సన్మానిస్తున్న పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధులు



23వ వార్డులో ప్రజాభిప్రాయులు సేకరిస్తున్న అధికారులు

మెట్రో పాలిటన్ నగర ప్రణాళికపై ప్రజాభిప్రాయ సేకరణ

తుని: మెట్రోపాలిటన్ నగరబృహత్ప్రణాళిక 2036పై ఉడా అధికారులు ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్నారు. స్థానిక 23,5వ వార్డుల్లో శనివారం ప్రజలను అభిప్రాయాలు, సలహాలు అధికారులు నమోదు చేశారు. ఈసందర్భంగా భూమి వినియోగించే సర్వే, ట్రాఫిక్ సర్వేలు, ట్రంక్ అవస్థాపన మ్యాపింగ్, పర్యావరణ అధ్యయనాలు, వారసత్వం, సాంస్కృతిక ధర్మాల సర్వే తదితర అంశాలతో పాటు ప్రస్తుత పరిస్థితులను అంచనాలు వేస్తున్నారు.

అనంతరం ప్రజాభిప్రాయాలు సేకరించే వేదికపై ప్రజలతో మాట్లాడి వారిని నుంచి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో అధికారులు కె.రమేష్‌బాబు, సమీర్‌నిశ్రా, డి.వర్మ, ప్రేమాంజలి, కౌన్సిలర్ సిద్ధాంతపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మెట్టసీమ
5
ఆదివారం 6/8/2017
ఆంధ్రజ్యోతి ప్రాంతీయం



ఊరిస్తున్న మబ్బులు

● వర్షంకోసం రైతులు ఎదురుచూపు

తుని: జూలై నెలలో అరకొరగా కురిసిన వర్షాలకు రైతులు సంతోషంగా నారుమళ్లు, పత్తి విత్తునాటారు. అయితే సకాలంలో వర్షాలు కురిశాయి ఈఏడాది పంటలు పుష్కలంగా పండుతాయని ఆశలు పెంచుకుని జీవిస్తున్న రైతులకు కాలం వర్షాలు పడకుండా ఎండగట్టేస్తుంది. అయితే శనివారం మాత్రం కోటనందూరు మండలంలో భారీ వర్షం కురిసినప్పటికి తుని మండలంలో పట్టుమని చినుకులు కూడా రాలలేదు. మబ్బులు మాత్రం ఊరిస్తూ ప్రాంతాన్ని దాటాయి తప్ప వర్షం పడకపోవడంతో రైతుల ఆశలన్నీ ఆడియాసలయ్యాయి. నారుమళ్లలో నారు పూర్తిగా ఎదిగి ఊడ్పులకు సిద్ధంగా ఉంది. అయితే వర్షాలు లేకపోవడంతో నారుమళ్ల పాడైపోయే అవకాశాలున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.



తునిలో మబ్బులతో ఊరిస్తున్న ఆకాశం

ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయండి



కేపీ మ ల్లవరంలో రైతుల సమావేశంలో మాట్లాడుతున్న జేడీ ప్రసాద్

కోటనందూరు: రైతులు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడుల సాధించవచ్చునని వ్యవసాయ శాఖ జేడీ కేఎస్‌వీ ప్రసాద్ అన్నారు. శనివారం ఏఏ మల్లవరంలో సర్పంచ్ గాడి శైలజ అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా జేడీ మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. అలాగే మారుతున్న కాలానుగుణంగా వాణిజ్య పంటలను వేయాలని కోరారు. కౌలుదారు రైతుల కోసం రుణాలిచ్చేందుకు చర్యలు చేపట్టమన్నారు. రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీడీ మాదవరావు, ఏడీ మల్లికార్జున, ఏవో ఎం.వాణి, ఏఏవో జగ్గప్పరావు, చిటికెల అచ్చిపాత్రుడు, సాదన, కల్యాణి, ఉమ, సురేష్ పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో పేద ప్రజల జీవితానికి ధీమా



చంద్రన్నబీమా మొత్తం అందిస్తున్న చంద్రరావు

తొండంగి రూరల్: చంద్రన్న బీమా పథకం ద్వారా పేద ప్రజల జీవితాలకు ధీమా ఏర్పడిందని వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు అన్నారు. శనివారం హుకుంపేట గ్రామానికి చెందిన పి. శాంతకుమారి కుటుంబానికి మంజూరైన మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సహజ మరణానికి 30వేలు, ప్రమాద మరణానికి 5లక్షలు ఈపథకం ద్వారా అందుతోందన్నారు. దీని వలన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పేద ప్రజలను అనేక విధులుగా ఆదుకొనేందుకు వివిధ పథకాలు రూపొందించి అమలు చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని లాభపడాలని ఆయన సూచించారు.చవల రాజేంద్ర ప్రసాద్, అపర్ణ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి కావడం తెలుగువారికి దక్కిన గౌరవం

తొండంగి అర్బన్: భారతదేశ 13వ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం తెలుగువారికి దక్కిన అతిపెద్ద గౌరవ మని బీజేపీ రాష్ట్ర నాయకుడు చోడ్రాజు సత్యకృష్ణంరాజు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తరాదిన ఎంతోమంది ఉద్దండులున్నప్పటికీ వెంకయ్యను నిలబెట్టి గెలిపించి మోదీ తెలుగువారి పట్ల తనకున్న గౌరవభావాన్ని చాటుకున్నారన్నారు. తెలుగు వారు దీనిపై బీజేపీకి ఎంతో రుణపడి ఉన్నార న్నారు. త్వరలోనే తెలుగువారికి మరింత ప్రాధాన్యం దక్కనుందని అదెంటనేది త్వర లోనే ప్రధాని మోదీ ప్రకటిస్తారన్నారు. వెంకయ్య ఎన్నికను తెలుగువారంతా వేడుక చేసుకోవాలని మోదీ ఔదార్యాన్ని అందరూ అ భినందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని దాన్నుంచి బయట పడేందుకు తెలుగువారు నేడు ఎన్ని కష్టాలు పడాల్సి వస్తుందో అందరూ గుర్తించాల న్నారు. రాష్ట్రాన్ని విడగొట్టినా విభజన చట్టంలో ఎటువంటి ప్రయోజనాలను చేర్చ కుండా అన్యాయం చేసి తెలుగువారి ఉసురు పోసుకుని కాంగ్రెస్ పతనావస్థకు చేరింద న్నారు. భవిష్యత్తులో కూడా తెలుగువారు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతార న్నారు. అందులో సందేహం లేదన్నారు.

సాగునీటి కోసం ఘర్షణ ఇరువర్గాలపై కేసుల నమోదు

తొండంగి అర్బన్: పి. అగ్రహారం గ్రామంలో ఇరువర్గాల మధ్య శనివారం సాగు నీటి కోసం జరిగిన ఘర్షణలో తొండంగి పో లీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. బెక్కం జోగినాథం, కొండి సత్యనారా యణలకు పొలం నీరు కట్టువిషయంలో ఘర్షణ పడ్డారు. దీంతో చినికి చినికి గాలివా నగా మారి చివరకు కొట్లాటకు దిగారు. గాయాల పాలైన వారిని తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిం చారు. దీనిపై తొండంగి హెచ్‌సీ బి. మాణిక్యం కేసు నమోదు చేశారు.

ఎంసెట్ కౌన్సెలింగ్‌కు ఉచిత బస్సు

దివాన్‌చెరువు: ఎంసెట్ బైపీసీ విభాగం వెబ్ కౌన్సిలింగ్ విద్యార్థులు సౌకర్యార్థం ఉచిత బస్ సౌకర్యం కల్పించినట్టు దివాన్‌చె రువులోని వీజేఎస్ ఫార్మసీ కళాశాల కర స్పాండెంట్ డాక్టర్ ఎన్‌వీవీ జగన్మోహనరెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 8, 9తేదీలలో కాకినాడ కౌన్సెలింగ్ కేంద్రానికి వెళ్లి విద్యా ర్థుల సౌలభ్యం కోసం ఈ ఉచిత బస్‌సౌకర్యం కల్పించామన్నారు.

జిల్లా వాలీబాల్ జట్టుకి ఎంపికైన నరేంద్ర



తునిరూరల్: జిల్లా వాలీబాల్ జట్టుకు గ్రామీణ విద్యార్థి ఎంపికై సత్తాచాటాడు. ఇటీవల కాకినాడలో జరిగిన ఎంపిక పోటీల్లో ఎంపికైన టి.వెంకటాపురం గ్రామానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 9వత రగతి చదువుతున్న గోర్లి నరేంద్ర అద్భుత ప్రతిభను కనబర్చి జయకేతనం ఎగరవేశాడు. నె ల్లూరులో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొనే జిల్లా జ ట్టుకు నరేంద్ర ప్రాతినిధ్యం వహించనున్నాడు. నరేంద్ర ఎంపికపట్ల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కాత గోవిందు, ఎంపీటీసీ సభ్యులు కలగా శ్రీనిబాబు, పప్పు బాలాజీ నెహ్రూ, కామిశెట్టి కృష్ణ, గోర్లి సత్యనారాయణ, బందం బుజ్జి తదితరులు అభినందించారు. ముమ్ముందు మరింత ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికై ప్రతిభ చాటాలని వారు ఆకాంక్షించారు.

ఉపాధ్యాయునికి విద్యార్థుల సత్కారం



కొత్తపాకలు ప్రధానోపాధ్యాయుడు వనమాడి జగన్నాధాన్ని సత్కరిస్తున్న దృశ్యం

తొండంగి అర్బన్: బది లీపై వెళ్తున్న తొండంగి మండలం కొత్తపాకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వన మాడి జగన్నాధాన్ని పాఠశాల విద్యార్థులంతా ఘనంగా సత్క రించారు. జగన్నాధం ఏడేళ్ల పాటు కొత్తపాకలు పాఠశాలలో పని చేశారు. ఇటీవల బదిలీల్లో ఆయన చేబ్రోలు వెళుతున్నారు. పాఠశాల విద్యార్థులు శనివారం ఘనంగా సత్కరించారు. ముందుగా దుశ్శాలువా కప్పి ఆపై పూలమాలలతో సత్కరించారు. సాటి ఉపాధ్యాయుడు కలగాల రవి మాట్లాడుతూ ఇన్నాళ్లు ఉపాధ్యాయుడిగా పనిచేసిన జగ న్నాధం అందరి ఆదరణ పొందడం అభినంద నీయమన్నారు. ఆయన అడుగు జాడల్లోనే తాము కూడా పనిచేసి విద్యార్థులను ఉత్తము లుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తా మన్నారు. జగన్నాధం కూడా భవిష్యత్తులోనూ విద్యార్థులను ఆదర్శనీయంగా తీర్చిదిద్ది అందరికీ మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.

గాయిత్రీదేవిగా రత్నగిరి దుర్గమ్మ



అన్నవరం: రత్నగిరిపై జరుగుతున్న శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా శని వారం రత్నగిరిరక్షకి అయిన వనదుర్గమ్మ అమ్మవారు గాయిత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పంచ ముఖాలతో వేదా లను పండితులకు అందించే వేదమయి గా భక్తులను అనుగ్రహించారు. ఈసం దర్భంగా ఆలయంలో అమ్మవారికి చండీ సప్తశతి పారాయణలు, జ పాలు, సూర్యనమస్కారాలను రుత్విక్‌లు నిర్వహిం చారు. చివరగా వేదపండితులు మహదాశీ ర్వచనం అందించారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించారు.

నేటితో మరుగుదొడ్ల నిర్మాణ దరఖాస్తులకు గడువుపూర్తి



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో భమిడి శివమూర్తి

తొండంగి అర్బన్: మరుగుదొడ్ల నిర్మాణ దరఖాస్తులకు ఆదివారంతో గడువు పూర్తి కానున్నట్లు ఎంపీడీవో భమిడి శివ మూర్తి తెలిపారు. శనివారం ఆయన మండ లాధికారులతో సమీక్షా, సమావేశం నిర్వహిం చారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఆదివారంతో గడువు ముగియనున్నందున ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను పూర్తిచేసి అధికారులకు అందజేయాలన్నారు. అలాగే ఇప్పటి వరకు మండలంలో 6282 దరఖాస్తులు అందాయని అందులో 5వేల దరఖాస్తుల ఆన్ లైన్ పూర్త యిందన్నారు. మిగిలినవి కూడా ఆన్‌లైన్ పూర్తయితే నెలకు ఎన్ని మరుగుదొడ్లు నిర్మిస్తా రనే దానిపై అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తెలియజేయాలన్నారు. దీనిపై ప్రతిగ్రామంలోనూ ఒక వాలంటీరును నియ మించి ప్రత్యేక వేతనం చెల్లిస్తామన్నారు. మరుగుదొడ్డి నిర్మాణం పూర్తయితే వారికి రూ.150 చెల్లిస్తామన్నారు. దాన్ని 6నెలలు వి నియోగించేలా చేస్తే మరికొంత వేతనం ఇస్తామన్నారు. అలాగే గ్రామస్థాయిలో కొంత మందిని నియమించి పనులను పర్య వేక్షించేలా చేస్తామన్నారు. అదేవిధంగా నూరు శాతం డ్రైయిన్లను శుభ్రం చేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. ఏపీఎం స త్తిబాబు, బి. చిరంజీవిరావు యాదవ్, పర్యవేక్ష ణాధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాతేరు సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజానగరం ఐసీడీఎస్ పరిధిలోని కాతేరు గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సీహెచ్ హెలెన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తల్లులు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, పుట్టిన ఒక గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలలో రోగ నిరోధకశక్తి ఉంటుందని, తల్లిపాల శ్రేష్టత గురించి వివరించారు.

● మినీ ఇంటర్వ్యూ



మెరుగైన పారిశుధ్యానికి చర్యలు తీసుకుంటున్నాం

డి.సుబ్బారావు, ఈవోపీఆర్డీ(ఇన్‌చార్జి), కడియం

●గ్రామాల్లో పారిశుధ్యంపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం ఉండేలా ఆయా గ్రామాల కార్యదర్శులకు ఆదేశాలు చేశాం. డ్రైన్లలో షిల్టు తొలగింపు, చెత్తలేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులచేత శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకున్నాం.

●మండలంలో అన్ని గ్రామాల్లోను చెత్త నుంచి సంపదయూనిట్‌లు ఉన్నాయా?

కడియంలో ప్రారంభమైంది. దుళ్ళ, వేమగిరి గ్రామాల్లో చెత్తనుంచి సంపద యూనిట్‌లు ఏర్పాటయ్యాయి. మిగతా ఏడు గ్రామాల్లో స్థల పరిశీలన జరుగుతుంది. త్వరలో మిగిలిన గ్రామాల్లో ఏర్పాటవుతాయి.

●ఇంటిపన్నులు ఎంతశాతం వసూలు చేశారు?

2016-17లో 85శాతం ఇంటి పన్నులు వసూలు సాధించాం. ఈఏడాది 2017-18కిగాను అన్ని గ్రామాల్లోను డిమాండ్‌లు ఇచ్చాం. త్వరలో వసూలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

●కడియం

పాకల తొలగింపులో ఉద్రిక్తత



పాకలు తొలగించేందుకు వెళ్లిన అధికారులను అడ్డుకుంటున్న స్థానికులు

వెనుతిరిగిన అధికారులు
రెవెన్యూ సిబ్బంది గైర్హాజరు

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడింగొయ్యి పంచాయతీ పరిధిలోని సాయినగర్ నుంచి వెంకటగిరికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా పాకలు వేసుకొని నివాసం ఉంటున్నారు. పాకలకు ఆను కొని ఉన్న సిరమిక్ ఫ్యాక్టరీ యాజమాన్యం తమ ఫ్యాక్టరీలోకి వెళ్లడానికి వీలులేకుండా పాకలు వేసుకున్నారని, అదీ కూడా ప్రభుత్వ స్థలంలోనే పాకలు వేసుకున్నారని, వీటిని తొలగించాలని హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఏర్పాటు చేసుకున్న పాకలను తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పంచాయతీ అధికారులు, పోలీసుల సహాయంతో పాకలను తొలగించేందుకు వెళ్లిన క్ర మంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక నాయకులు అడ్డుపడి తొలగించడానికి వీలు లేదంటూ అధికారులను అడ్డగించడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. గతంలో పాకలు తొలగించేందుకుగాను తమకు సిరామిక్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం కొంత సొమ్ము ఇస్తానని తెలిపారని, ఇప్పుడు ఆ సొమ్ములు ఇవ్వకుండా తాము ఎలా ఖాళీచేస్తామని అధికారులపై బాధితులు దాడికి దిగారు. రెవెన్యూ అధికారులు అందుబాటులో లేకపోవడంతో పంచాయతీ అధికారులు, పోలీస్ సిబ్బంది వెనుతిరగాల్సి వచ్చింది. రెవెన్యూ అధికారులకు, పాకలు వేసుకుని ఉంటున్న వారికి వారం రోజుల క్రితమే తెలిపారు. దీంతో పాకల తొలగింపు కార్యక్రమం శుక్రవారానికి వాయిదా పడింది.



ఆర్‌బీఐ జీఎంకు మొక్కను అందజేస్తున్న దృశ్యం

సత్యదేవ నర్సరీని సందర్శించిన
ఆర్‌బీఐ అధికారులు

కడియం: కడియపులంక సత్యదేవ నర్సరీని శనివారం ఆర్‌బీఐ జీఎం ఎం.సుబ్బయ్య, ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఆర్.సుబ్రహ్మణ్యియన్‌లు సందర్శించారు. నర్సరీలో వివిధ రకాల మొక్కలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీల అభివృద్ధికి అన్ని బ్యాంకులు ముందుంటాయని తెలిపారు. కార్యక్రమంలో పుల్లా సత్యనారాయణ(చంటి), పుల్లా వీరవెంకట్రావు, పుల్లా సత్యనారాయణ, పుల్లా వీర్రాజు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పెరల్స్ బాధితులకు న్యాయంచేయాలని వినతి

● ఎమ్మెల్యే గోరంట్లను కలసిన బాధితులు



ఎమ్మెల్యే గోరంట్లకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంరూరల్: పెరల్స్ కంపెనీ బాధితులను ఆదుకోవాలని పీఏసీఎల్ పెరల్స్ ఇన్వెస్టర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఉభయగోదావరిజిల్లాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పెరల్స్ కంపెనీ 1966లో రాజస్థాన్‌లోని జైపూ ర్ కేంద్రంగా ప్రారంభించారని, దేశవ్యాప్తంగా సుమారు రూ.6కోట్ల మంది కస్టమర్లవద్ద నుంచి వివిధ పథకాలద్వారా రూ.49వేల కోట్ల రూపాయలు సేకరించిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 30లక్షలమంది కస్టమర్ల వద్ద నుంచి సుమారు వెయ్యి కోట్ల రూపాయల వరకు వసూలు చేశారన్నారు. 2014నుంచి సెబీ ఉత్తర్వులు ప్రకారం కంపెనీ వ్యాపార లావాదేవీలునిలిపివేయడంతో కస్టమర్లకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే విషయమై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి ఆర్‌ఎం లోధీ అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేసి పెరల్స్ ఆస్తులను విక్రయించి కస్టమర్లకు డబ్బులు తిరిగి చెల్లించాల్సిందిగా సూచించారన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా లోధీ కమిటీ సమక్షంలో ఎలాంటి చెల్లింపులు జరగలేదని ఆదేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా తమకు సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే గోరంట్లకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉభయగోదావరిజిల్లాల పెరల్స్ ఇన్‌వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు కడలి లక్ష్మణస్వామి, వాసర్ల సుబ్బారావు, కట్ట నాగ పోతురాజు, పి.సుధాకర్, చిటికెన స్వామి, గారపాటి నాగేశ్వరరావు, ఆలపాటి రామకృష్ణ, పెండ్యాల ప్రభాకరరావు, పీవీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం

● ఎమ్మెల్యే గోరంట్ల

కడియం: రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయల అభివృద్ధి చేశామని, త్వరలో మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. శనివారం వేమగిరి సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్‌ను, ఆయన సోదరులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే గోరంట్ల వచ్చారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. నియోజవర్గంలో రహదారులు, తాగునీరు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలకు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అక్కడక్కడా రోడ్లు, కొన్ని గ్రామాల్లో డ్రైన్లు వంటి కొద్దిగా అభివృద్ధి పనులు జరగాల్సి ఉందన్నారు. వాటికి కూడా ప్రణాళికలు చేస్తున్నామని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీ పీ వెలుగుబంటి నాని, టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు, మార్ని వాసుదేవరావు, డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం, వాసిరెడ్డి రాంబాబు, రావిపాటి భూపతిరాజు, ఈడుపుగంటి అబ్బాస్, చెల్లబోయిన శ్రీను, జంగా శ్యామ్, మాకే భూషణం, పితాని శివ, మామిడిశెట్టి పనసరాముడు, వాసంశెట్టి నాగబాబు, నేలపూడి కింగ్, అప్పారి అన్నవరం ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

రేపటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా రోడ్‌షో మేళా

రాజమహేంద్రవరంఅర్బన్: జిల్లాలోని అన్ని సబ్ డివిజనల్ ఇంజనీర్ పరిధిలోని అన్ని ముఖ్యప్రదేశాల్లో బీఎస్ఎన్ఎల్ రోడ్డు షో మేళా ఉచితసిమ్‌తో నిర్వహిస్తున్నామని ఏజీఎం (సేల్స్ అండ్ మార్కెటింగ్) సీహెచ్ శివ భాస్కర్ తెలిపారు. ఈనెల 7, 8, 9, 10 తేదీల్లో ఈ మేళాలు ఉంటాయని తెలిపారు. ఈమేళాలో బీఎస్ఎన్ఎల్ సిమ్‌లు ఉచితంగా పొందవచ్చన్నారు. ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లుఇస్తామని, వినియోగదారులు అంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బ్రహ్మకుమారీస్ రక్షాబంధన మహోత్సవం

గోదావరిసిటీ: రాజమహేంద్రవరం బ్రహ్మకుమారీస్ మెయిన్‌రోడ్డుశాఖ ఆధ్వర్యంలో ఈరోజు రక్షాబందన మహోత్సవం స్థానిక హిందూ సమాజంలో నిర్వహించనున్నారు. పవిత్ర రాఖీని ధరించి ప్రేమ, శాంతితో జీవించండి అనే నినాధంతో బ్రహ్మకుమారీస్ శివానీ, దేవి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ధవళేశ్వరం, బాలాజీపేట, కవలగొయ్యి, చక్కద్వారబందం, సీతానగరం పరిధిలో బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొనున్నారు.

హౌసింగ్ స్కీమ్‌కు
ప్రభుత్వ ఐటీఐ స్థలం సేకరించడం దారుణం

భవిష్యత్‌లో ఐటీఐ అభివృద్ధికి స్థలం ఉండదు
వైసీపీ రూరల్ కోఆర్డినేటర్ గిరిజాల బాబు విమర్శ



ఐటీఐ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

ధవళేశ్వరం: అర్బన్ హౌసింగ్ స్కీమ్‌లో ఇళ్ల నిర్మాణానికి ధవళేశ్వరంలోని ప్రభుత్వ ఐటీఐకి చెందిన 5.44 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడం దారుణమని వైసీపీ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గిరిజాల బాబు విమర్శించారు. శనివారం వైసీపీ నాయకుడు నక్కా రాజబాబుతో కలిసి ఐటీఐ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకచోట్ల ప్రభుత్వ భూమి ఉండగా ఐటీఐకి సంబంధించిన భూమిని స్వాధీ నంచేసుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టడం ఏమిట న్నారు. స్థలాన్ని సేకరించే విషయంలో స్థానిక నాయకులతో చర్చించకపోవడం వారి అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి కమిషనర్ ఎలా ఉత్తర్వులు ఇస్తారని ప్రశ్నించారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్‌లో ఐటీఐలో మరిన్ని ట్రేడ్‌లను ఏర్పాటు చేయడానికి, ఐటీఐ అభివృద్ధికి అవ కాశం లేకుండా పోతుందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఐటీఐకి చెందిన స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చెప్పకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిక్కాల ఉమా మహేశ్వరరావు, తోరాటి ప్రభాకరరావు, ఎన్‌వి. శేఖర్, కెవి.రావు, హమీద్ భాష, యడ్ల మహేష్, శ్రీరంగం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఐటీఐలో పలు ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు రెండవ దఫా దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రధానాధికారి పి.రజిత పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులంతా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రాం అసిస్టెంట్, డ్రెస్ మేకింగ్, ఆర్‌ఎన్‌డీ ఏసీ మెకానిక్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ మెకానిక్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయన్నారు. దరఖాస్తులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐ (ఇండస్ట్రియల్ ఎస్టేట్, ధవళేశ్వరం)లో లభిస్తాయని, రూ.10లు చెల్లించి దరఖాస్తులు పొందవచ్చన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులు ఈనెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా తమకు అందజేయాలన్నారు. వివరాలకు 0883-2417727లో సంప్రదించాలని కోరారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	నక్షత్రం
శ్రీవిజయాటాకీస్	ఫిదా
శ్రీవెంకటసూర్య	నక్షత్రం
మురళీకృష్ణ	నక్షత్రం